


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:84:- శనివారం 8 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## రూ. 1,01,899 కోట్ల పెట్టుబడులు

## 85870 ఉద్యోగాలు



పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు తీసుకోవడంతో పాటు... అవి కార్యరూపం దాల్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పరిశ్రమల కోసం అవసరమైన భూములు.. విద్యుత్ లభ్యత కూడా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 26 పరిశ్రమలకు సంబంధించిన ప్రతిపాదనల్ని ఎస్ఐపీబీ ఆమోదించింది. వీటి ద్వారా రూ. 1,01,899 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా 85,570 ఉద్యోగాలు దక్కనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 16 నెలల్లో జరిగిన 12 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా మొత్తంగా రూ. 8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05,870 ఉద్యోగాలు రానున్నాయి.

అమరావతి, (మనసులో మాట) నవంబర్ 7 : రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చేలా చూడటం అధికారుల బాధ్యత. పెట్టుబడిదారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుని సమయం వృధా కాకుండా తక్షణం ఆమోదం తెలియచేయాలి. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన పరిశ్రమలు, ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. పెట్టుబడులు పెట్టే పరిశ్రమల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి. క్షేత్ర స్థాయిలో ఆయా పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అనుమతులను త్వరితగతిన వచ్చేలా శ్రద్ధ పెట్టాలి. గత పాలకులు

మిగతా 2

- మూడు మెగా సిటీలు,15 ఇండస్ట్రియల్ జోన్లు అభివృద్ధి
- 12వ ఎస్ఐబీపీలో ఆమోదం
- పెట్టుబడుల సదస్సు కంటే ముందే కొన్ని పరిశ్రమలకు శంకుస్థాపనలు
- రాష్ట్రంలో క్లస్టర్ వారీ విధానంలో పారిశ్రామికాభివృద్ధి
- 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సీఎం చంద్రబాబు
- 16 నెలలుగా ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ. 8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05870 ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్



### భారతీయుల్లో స్ఫూర్తి నింపిన

## వందేమాతరం

- జాతీయ గీతానికి 150 ఏళ్ళు సందర్భంగా ఏడాది పాటు కార్యక్రమాలు
- గీతంలో కొన్ని ముఖ్యమైన చరణాలు తొలగించారు
- తపాలా బిళ్ళ, నాణెం లను ఆవిష్కరించిన ప్రధాని నరేంద్ర మోదీ

స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి నేటితో 150 ఏళ్లు. ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో స్మారక కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఒక తపాలా బిళ్ళ, నాణెంను కూడా ఆవిష్కరించారు.



మిగతా 2



### మోదీ - షాలకు

## ఈసీ సాయం చేస్తోంది

'ఒక వ్యక్తి - ఒక ఓటు' సూత్రాన్ని కాపాడడం కోసమే తమ పోరాటమని రాహుల్ గాంధీ వ్యాఖ్య



ఢిల్లీ (మనసులో మాట) నవంబర్ 7 : ఎన్నికల సంఘాన్ని ఏమీ అనడానికి, ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీలులేకుండా కేంద్రం 2023లో ఓ చట్టాన్ని తీసుకువచ్చిందని, ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఈసీ సాయం చేయడం వల్లే ఇలా చట్టం చేసిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటర్ల జాబితా అవకతవకలపై ప్రతిపక్షాల ఆరోపణల పట్ల ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఆయన ఆరోపణలు చేశారు. బిహార్‌లో ఓట్ల చోరీకి ఇది ఒక మార్గం కావచ్చని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు ఎన్నికల సంఘం సహాయం చేస్తోందని విమర్శించారు. హరియాణాలో హోల్‌సేల్‌గా ఓట్ల చోరీ జరిగిందని పేర్కొన్నారు. బిహార్‌లో కూడా ఇదే ఘటన పునరావృతం కాబోతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, గుజరాత్‌లోనూ ఇదే జరిగిందని వివరించారు. ఓట్ల చోరీపై బీజేపీ ఆత్మరక్షణలో పడిందే తప్ప వ్యతిరేకించట్లేదని చెప్పారు.



### స్వచ్ఛ జలం.. గుంతలు లేని రోడ్లు

## ఇదే లక్ష్యం

### సాస్కీ నిధులతో పల్లె పండగ 2.0

- ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం
- త్వరలో అందుబాటులోకి 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం'
- అడవితల్లి బాట పనులను వేగవంతం చేయండి
- జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలి
- నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మిగతా 2

పల్లె ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం' ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు.




### డయాబెటీస్, ఒబేసిటీ ఉంటే

## నో వీసా..!

ట్రంప్ యంత్రాంగం కొత్త వీసా మార్గదర్శకాలను విడుదల చేసింది. డయాబెటిస్, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న విదేశీయులకు వీసా నిరాకరించే అవకాశం ఉంది. దరఖాస్తుదారులు,వారిపై ఆధారపడినవారు తమ వైద్య ఖర్చులను ప్రభుత్వ సహాయం లేకుండా భరించగలరా లేదా అని వీసా అధికారులు అంచనా వేస్తారు.ఆరోగ్య సమస్యల కారణంగా వారు ప్రభుత్వ వనరులపై భారం అవుతారనే ఉద్దేశంతో ఈ మార్పులు తెచ్చారు.ముఖ్యంగా ఇది అమెరికాలో ఉండే పిల్లల కోసం వచ్చే పేరెంట్స్ కు ఇబ్బందిగా మారవచ్చు.



### రూ.2.5 కోట్లు

## నజరానా

- మహిళా క్రికెటర్ శ్రీ చరణికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహకం
- ఇంటి నిర్మాణం కోసం 1000 చ.గ. స్థలం
- గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం
- మహిళా క్రికెటర్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్

మిగతా 2

### రైతు బాంధవుడిగా



## ఎన్జీ రంగా అందరికీ ఆదర్శం

- అన్నదాతకు అండగా ఉండటానికి
- ఎన్జీ రంగానే మాకు స్ఫూర్తి
- గత పాలకులు రైతుల్ని రోడ్డున పడేశారు - పంటల బీమా ఎగ్గొట్టారు
- రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ అధైర్య పడొద్దు
- ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం
- ఎన్జీ రంగా 125వ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆధునిక రాజ్యాంగ సంస్థలు పుస్తక ఆవిష్కరణ

మిగతా 2

## తెలంగాణలో తెరపైకి మరో డిప్యూటీ సీఎం!

ఢిల్లీ (మనసులో మాట) నవంబర్ 7 : తెలంగాణలో బీసీ వర్గాన్ని ఓటు బ్యాంకుగా మార్చే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహం రచిస్తోంది. బీసీ నేతకు డిప్యూటీ సీఎం హోదా ఇవ్వాలని ఆలోచనలో ఉంది. అయితే ఈ రేసులో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేరే ఎక్కువగా వినిపిస్తోంది. ఆయనకు ఆ హోదా ఇస్తే, టీపీసీసీకి కొత్త అధ్యక్షుడిని నియమించే అవకాశం ఉంది. స్థానిక ఎన్నికల తర్వాత మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని.. అప్పుడు బీసీలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తున్నట్టు సమాచారం.





### 55 మంది సైబర్ నేరగాళ్లు అరెస్ట్..

# రూ.107 కోట్లు రికవరీ

**హైదరాబాద్, (మనసులో మాట) నవంబర్ 7:** సైబర్ నేరగాళ్ల వలలో అనేక మంది చిక్కుతున్నారు. మాయ మాటలతో అమాయకులను ఈజీగా మోసం చేసి వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో సైబర్ నేరగాళ్లు డబ్బులు కాజేస్తున్నారు. రోజుకో రకంగా కొత్త ఎత్తుగడలతో ప్రజలను మోసం చేస్తూ నగదును దోచుకుంటున్నారు. సోషల్ మీడియాలో పెట్టుబడుల పేరుతో, ఫోన్ కాల్స్, ఫేక్ యాప్‌లు, మెసేజ్ లింక్‌ల ద్వారా ప్రజల బ్యాంక్ వివరాలను సేకరించి డబ్బులు దోచుకుంటున్నారు. రోజు రోజుకు సైబర్ నేరాలు ఎక్కువవడంతో పోలీసులు వాటిపై ఫోకస్ పెట్టారు. అక్టోబర్‌లో సైబర్ నేరాలకు సంబంధించి భారీగా కేసులు నమోదు అయ్యాయి. వీటిని ఛాలెంజ్‌గా తీసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు.. వివిధ రాష్ట్రాల్లో గాలించి మరీ సైబర్ కేటుగాళ్లను అరెస్ట్ చేశారు. సైబర్ నేరాలకు పాల్పడుతున్న 55 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 107 కోట్లను రికవరీ చేశారు. అక్టోబర్ నెలలో సైబర్ నేరాలకు సంబంధించి 196 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా 55 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి నగదు కోల్పోయిన బాధితులకు వారి సొమ్మును తిరిగి అప్పజెప్పారు. దాదాపు 66 లక్షల రూపాయలను బాధితులకు అందజేశారు. అరెస్ట్ అయిన 55 నిందితులపై దేశవ్యాప్తంగా 136 కేసులు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు 8 రాష్ట్రాలకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో ఎక్కువ శాతం ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చెందినవారని సైబర్ పోలీసులు వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి సెల్ ఫోన్లు, ల్యాప్ ట్యాప్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు..

# రూ.2.5 కోట్లు నజరానా



## ఇట్లు ఓ అభిమాని

### నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్

మంత్రి నారా లోకేష్ భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ ప్లేయర్ శ్రీచరణి, మాజీ క్రికెటర్ మిథాలీ రాజ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి సెల్ఫీ దిగారు. మహిళల వన్డే వరల్డ్ కప్ విజయం అనంతరం రాష్ట్రానికి చేరుకున్న శ్రీ చరణి సీఎం చంద్రబాబు ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ ఈ సెల్ఫీ తీసుకున్నారు. ఇద్దరు మ్యాచ్-విన్నర్లు, ఒక లెజెండ్, అండ్ జీవితకాల ఓ అభిమాని అని క్యాప్షన్ పెట్టి నారా లోకేష్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఈ సెల్ఫీని పోస్టు చేస్తూ, శ్రీచరణి విజయాన్ని అభినందించారు. మిథాలీ రాజ్ లాంటి దిగ్గజం, రాజకీయ దురంధరుడు, సీఎం చంద్రబాబులు ఉండటం ఈ సెల్ఫీకి మరింత ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సెల్ఫీ రాష్ట్రంలో మహిళల క్రికెట్ అభిమానులను, క్రీడాభిమానులు ఆకట్టుకుంటుంది. అదేవిధంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

మొదటి పేజి తరువాయి...
**అమరావతి, (మనసులో మాట) నవంబర్ 7 :** మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీ చరణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచుకున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రీ చరణిని అభినందించారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళల సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు.



భవిష్యత్‌లో మరిన్ని విజయాలు భారత జట్టుకు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మహిళా క్రికెటర్లు సంతకాలు చేసిన టీ షర్ట్ ను ముఖ్యమంత్రికి అందించారు. దానిని ఆప్యాయంగా స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీచరణి బృందం భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

శ్రీ చరణితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఉన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీ చరణికి ఘన స్వాగతం పలికిన మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు... ఆమెతో పాటు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ శ్రీ చరణికి స్వాగతం పలికారు.



### భారతీయుల్లో స్ఫూర్తి నింపిన

# వందేమాతరం

మొదటి పేజి తరువాయి...
**న్యూఢిల్లీ ( మనసులో మాట) :** వందేమాతరం జాతీయ గీతానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన సంస్మరణ ఉత్సవంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం గీతంలో కొన్ని ముఖ్యమైన చరణాలు తొలగించినట్లు ఆరోపించారు. వందేమాతరం 150 ఏళ్లకు చెందిన సంస్మరణ స్టాంపు, నాణాన్ని ఆయన విడుదల చేశారు.

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గీతం దేశ స్వరంగా మారింది. 1937లో ఈ గేయంలో కొన్ని చరణాలను తొలగించారు. ఇదే దేశ విభజనకు కారణం అయ్యింది. జాతి నిర్మాణం కోసం రూపొందించిన ఈ గీతానికి ఎందుకు అన్యాయం చేశారో ఈ తరం యువత తెలుసుకోవాలి. ఇలాంటి విభజన మైండ్ సెట్ ఇప్పటికీ దేశానికి సవాలే. ఉగ్రవాదం పేరుతో శత్రువులు భద్రత, గౌరవంపై దాడి చేస్తే అప్పుడు దేశం దుర్గ అవతారాన్ని ఎత్తింది. దీన్ని ప్రపంచ దేశాలు చూశాయి. వందేమాతర గీతం కొత్త స్ఫూర్తిని ఇస్తుంది. ఇది ఓ శక్తి, కళ, పట్టుదల. భారతమాత పట్ల భక్తికి ఈ గీతమే నిదర్శనం. మన చరిత్రకు ఇది కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని" ప్రధాని మోదీ అన్నారు. 1875, నవంబర్ 7న బంకించంద్ర ఛటర్జీ దీన్ని రచించారు. ఇది ఆయన రాసిన ఆనంద్ మఠ్ నవలలో ప్రచురితమైంది.

# రూ. 1,01,899 కోట్ల పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి... భూమి కేటాయించినా ఇప్పటికీ ప్రారంభం కాని ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయో సమీక్షించాలి. ఏ ప్రాజెక్టులైనా నిర్మాణ పురోగతి లేకపోతే అనుమతులు రద్దు చేయాలి. ఎలక్ట్రానిక్ పార్క్ ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలి. భవిష్యత్తులో ఎలక్ట్రానిక్ రంగంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. చిప్, సెమీ కండక్టర్లు, డ్రోన్ వంటి పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాష్ట్రంలో సుమారు 15 పారిశ్రామిక జోన్లను ఏర్పాటు చేసుకుని... క్లస్టర్ వారీ విధానంతో పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలు ఇస్తుంది. ఇలాంటి వాటిని గుర్తించి ప్రమోట్ చేయాలి. కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాలు కొంచెం ఆలస్యమైనా... రాష్ట్ర ప్రభుత్వం వైపు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పెట్టుబడులు చేజారకుండా చూడాలి. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలపై సంప్రదింపులు జరుపుదాం. పారిశ్రామిక అవసరాల నిమిత్తం... పరిశ్రమలకు విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి. కేంద్రంతో కలిసి పని చేసే అంశాన్ని పరిశీలించాలి. ఇక ప్రభుత్వం కూడా పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేసుకోవాలి. అలాగే ఎవరైనా ప్రైవేట్ ల్యాండ్ ఓనర్లు తమ భూములను పరిశ్రమలకు, కంపెనీలకు ఇవ్వడానికి ముందుకు వస్తే.. అలాంటి వారిని ప్రోత్సహించాలి."అని ముఖ్యమంత్రి అన్నారు

**మెగా సిటీలు... మాస్టర్ ప్లాన్లు**

"రాష్ట్రంలో మూడు మెగా సిటీలు అభివృద్ధి చేయాలి. అనకాపల్లి నుంచి విజయనగరం వరకు విశాఖను మెగా సిటీగా అభివృద్ధి చేయాలి. అలాగే తిరుపతి, అమరావతి నగరాలను కూడా మెగా సిటీలు చేయాలి. ఇప్పటికే అమరావతికి మాస్టర్ ప్లాన్ ఉంది. విశాఖ, తిరుపతి మెగా సిటీలకు కూడా మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ఈ మెగా సిటీలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా చూడాలి. ఈ మేరకు టూరిజం, ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖలు సమన్వయం చేసుకుని ఈ మెగా సిటీలు అభివృద్ధి జరిగేలా చూడాలి. అలాగే వీటికి టౌన్ షిప్స్ ఇంటిగ్రేషన్ జరగాలి, నివాసయోగ్యమైన నగరాలుగా తీర్చిదిద్దాలి. గూగుల్ డేటా సెంటర్ వల్ల విశాఖకు మరిన్ని కంపెనీలు, పరిశ్రమలు రానున్నాయి. భవిష్యత్తులో విశాఖకు వచ్చే కంపెనీలకు భూ లభ్యత ఉండేలా చూసుకోవాలి. టూరిజం అభివృద్ధికి ఆతిథ్య రంగాన్ని ప్రోత్సహించాలి. ప్రముఖ బ్రాండ్ లకు చెందిన హోటళ్లు నిర్మించేలా చూడాలి. రాష్ట్రంలో మూడు ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయి. దీనికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు చేసుకోవాల్సి ఉంది. ఈ మేరకు మూడు కారిడార్లకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తాం. బీచ్ టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేయాలి."అని సీఎం చెప్పారు.

సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు :

1. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ - రూ.202 కోట్లు - 436 మందికి ఉద్యోగాలు.
2. ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.700 కోట్లు - 1,000 మందికి ఉద్యోగాలు.
3. ఎన్సీపీఎల్ అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,081 కోట్లు - 600 మందికి ఉద్యోగాలు
4. క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ - రూ.1,154 కోట్లు - 1500 మందికి ఉద్యోగాలు
5. ఎస్సిఐసి వెంచర్స్ ఎల్ఎల్పీ - రూ.550 కోట్లు - 1130 మందికి ఉద్యోగాలు.
6. ఇండిచిప్ సెమీ కండెక్టర్స్ లిమిటెడ్ - రూ.22,976 కోట్లు - 1241 మందికి ఉద్యోగాలు.
7. ఫ్లూయింట్‌గ్రిడ్ లిమిటెడ్ - రూ.150 కోట్లు - 2,000 మందికి ఉద్యోగాలు
8. మథర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ - రూ.110 కోట్లు - 700 మందికి ఉద్యోగాలు
9. క్వార్బ్జ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.115 కోట్లు - 2000 మందికి ఉద్యోగాలు
10. కె.రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,172 కోట్లు - 9,681 మందికి ఉద్యోగాలు
11. విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,200 కోట్లు - 30 వేల మందికి ఉద్యోగాలు
12. ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.119 కోట్లు - 2,000 మందికి ఉద్యోగాలు
13. ఎస్ సిఇఎల్ సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1728 కోట్లు - 860 మందికి ఉద్యోగాలు
14. నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ - రూ.7972 కోట్లు - 2,700 మందికి ఉద్యోగాలు
15. మైరా బే వ్యూ రిసార్ట్స్ - రూ.157 కోట్లు - 980 మందికి ఉద్యోగాలు.
16. విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.51 కోట్లు - 750 మందికి ఉద్యోగాలు
17. సుగ్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1247 కోట్లు - 1,100 మందికి ఉద్యోగాలు
18. సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ - రూ.8570 కోట్లు - 1000 మందికి ఉద్యోగాలు
19. వాల్సన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1682 కోట్లు - 415 మందికి ఉద్యోగాలు
20. ఏఎమ్‌జీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ లిమిటెడ్ - రూ.44,000 కోట్లు - 3000 మందికి ఉద్యోగాలు
21. వాసంగ్ ఎంటర్ ప్రైస్ - రూ.898 కోట్లు - 17,645 మందికి ఉద్యోగాలు
22. బిర్లాను లిమిటెడ్ - రూ.240 కోట్లు - 588 మందికి ఉద్యోగాలు
23. సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ - రూ.1,090 కోట్లు - 1250 మందికి ఉద్యోగాలు
24. భారత్ డైనమిక్స్ - రూ.489 కోట్లు - 500 మందికి ఉద్యోగాలు
25. డాక్జో ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1234 కోట్లు - 1454 మందికి ఉద్యోగాలు
26. శ్రీవేదా ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.12 కోట్లు - 1500 మందికి ఉద్యోగాలు

**పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించాలి**

ఈ నెల, 14,15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఎస్ఐపీబీ ఆమోదించిన పరిశ్రమల్లో వేగంగా శంకుస్థాపనలు జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. తనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖల మంత్రులు ఆయా జిల్లాల్లో పరిశ్రమలకు శంకుస్థాపనలు చేస్తామని తెలిపారు. ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇక ఇటీవల తాను జరిపిన విదేశీ పర్యటనల్లో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులను భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించానని.. వారు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నారని.. అలాగే భాగస్వామ్య సదస్సుకు వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని వివరించారు. విశాఖలో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, నారాయణ, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసం శెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### రైతు బాంధవుడిగా

# ఎన్జీ రంగా అందరికీ ఆదర్శం





మొదటి పేజి తరువాయి...
**గుంటూరు, (మనసులో మాట) నవంబర్ 7:** రైతు సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "వందేమాతర గేయానికి 150 ఏళ్లు పూర్తయిన రోజునే ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి జరుపుకోవడం ఆనందంగా ఉంది. రంగా జీవితం మనందరికీ ఆదర్శం. స్వాతంత్ర్య పోరాటంలో వెనకబడిపోతామనే కారణంతో పిల్లలనే వద్దనుకున్నారు రంగా దంపతులు. ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకున్నప్పటికీ ఆయన జీవితమంతా స్వాతంత్ర్య సాధనకు, రైతు సంక్షేమానికి కృషి చేశారు'అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ఎన్జీ రంగాతో నాది ప్రత్యేక అనుబంధం**

'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ వ్యవసాయ యూనివర్సిటీకి ఎన్జీ రంగా పేరు పెట్టాం. విభజన తర్వాత నవ్యాంధ్రలో వ్యవసాయ వర్సిటీకీ ఆయన పేరు పెట్టాం. రూరల్ డెవలప్ మెంట్‌పై నేను పీహెచ్‌డీ చేయాలనుకున్నప్పుడు రంగా రచనలు, అధ్యయనాలే నాలో స్ఫూర్తిని నింపాయి. 33 ఏళ్ల వయసులోనే ఆయన ఆంధ్ర రైతాంగ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. వెంకటగిరి జమీందారీ అణచివేతకు వ్యతిరేకంగా రైతుల పక్షాన నిలిచారు. 1964లో 17వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో ప్రసంగించి రైతు భూమిని కట్టడి చేసే చట్టాన్ని ఆయన ఆపారు. ఎన్జీ రంగా 50 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్ గా చేసిన సేవలకు గాను గిన్నిస్ వరల్డ్ రికార్డులకు ఎక్కడం అరుదైన గౌరవం'అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**

'తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉన్నా రైతు సంక్షేమం కోసమే పనిచేస్తుంది. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోంది. రైతుకు ఆదాయం పెరగాలంటే ఖర్చు తగ్గి ఉత్పత్తి పెరగాలి. 2014-2019 మధ్య కాలంలో వ్యవసాయ రంగం జీఎస్ డీపీలో 16.6 శాతం వృద్ధి రేటు సాధించింది. గత ఐదేళ్ల పాలనలో 10 శాతానికి తగ్గిపోయింది. 2024-25లో 15.45 శాతానికి పెంచాం. గత ప్రభుత్వ అసమర్థ పాలనతో రైతులు రోడ్డున పడ్డారు. రబీలో 48 లక్షల ధాన్యం కొనుగోలుకు రూ. 6 వేల కోట్లు మాత్రమే చెల్లించి రూ. 1,674 కోట్లు బకాయిలు పెట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బకాయిలు క్లియర్ చేశాం. 2024 -25లో 55 లక్షల 79 వేల టన్నుల ధాన్యాన్ని రూ. 12,857 కోట్లకు కొనుగోలు చేశాం. 8 లక్షల రైతులకు 24 గంటల్లోనే వారి అకౌంట్లకు నగదు జమ చేశాం. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.7 వేలు జమ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

**95 శాతం పంట బీమా చెల్లించాం**

ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో టెక్నాలజీ వినియోగించి ఇటీవల తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. విపత్తుల్లో నష్టపోయిన రైతులకు 2014-19లో హెక్టారుకు రూ. 20 వేలు అందిస్తే గత ప్రభుత్వం దాన్ని రూ. 17 వేలకు తగ్గించింది. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే రూ. 25 వేలకు పెంచాం. మూడేళ్లు పంటల బీమా సొమ్ము ఎగ్గొట్టినవారు విమర్శలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే 95 శాతం పంట బీమా చెల్లించాం. మామిడికి రూ. 240 కోట్లు అదనంగా గిట్టుబాటు ధర ఇచ్చాం. పొగాకుకు రూ. 273 కోట్లు ఖర్చు చేశాం. కోకో రైతుకు రూ. 14 కోట్లు ఇచ్చాం. కాఫీకి 50 కేజీల చొప్పున ఎకరాకు రూ. 5 వేలు ఇచ్చాం. మిర్చికి రూ. 130 కోట్లు, టమాటాకు రూ. 12 కోట్లు, ఉల్లి దెబ్బ తిన్న చోట హెక్టారుకు రూ. 50 వేల చొప్పున రూ. 100 కోట్లు వ్యయం చేశామని ముఖ్యమంత్రి వివరించారు.

**సమర్థ నిర్వహణతోనే నీటి భద్రత**

సమర్థ నీటి నిర్వహణ, ముందస్తు చర్యల వల్ల రిజర్వాయర్లు 95 శాతం నిండాయి. గత ప్రభుత్వంలో రిజర్వాయర్ల గేట్లను కూడా నిర్వహించలేకపోయారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో జలాశయాలను పూర్తిచేశాం. రాయలసీమలో కరువును జయించాం. రైతులు పండించిన పంటకు గిట్టుబాట ధర కల్పిస్తున్నాం. డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీ , మిగిలిన వారికి 50 నుంచి 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. కౌలు రైతులు అధైర్యపడొద్దు. ఆత్మహత్యలు చేసుకోవద్దు. అన్ని విధాలా ఆదుకుంటాం. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల మార్పిడి చేసుకోవాల్సిన అవసరం ఉంది. మనం పండించిన పంటలను కొన్ని దేశాలు దిగుమతి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. అందుకు కారణం రసాయన ఎరువుల వాడకమే. సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు, పంటలకు సేంద్రీయ ఎరువులను మాత్రమే వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు సూచించారు. అనంతరం ఆధునిక రాజ్యాంగ వ్యవస్థలు అనే పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కె.అచ్చెన్నాయుడు, ఎంపీ లావు కృష్ణ దేవరాయలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ రంగ నిపుణులు, తదితరులు హాజరయ్యారు.



# స్వచ్ఛ జలం.. గుంతలు లేని రోడ్లు ఇదే లక్ష్యం

మొదటి పేజి తరువాయి...
**అమరావతి (మనసులో మాట) :** మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్ర పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అడవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి. మనం ప్రయాణం చేసే మార్గంలో రోడ్డు ఉందా? లేదా? ఉంటే ఎలా ఉంది? అనే వివరాలు ప్రజల చేతిలో అందుబాటులో ఉండే వ్యవస్థను తీసుకురావాలి. అసలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని రహదారులు ఉన్నాయి? అవి ఎలా ఉన్నాయి? అనే వివరాలు కూడా ప్రతి ఒక్కరికీ తెలియాలి. కొత్త రహదారి నిర్మిస్తే అందుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులోకి రావాలి. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ సాంకేతికత ఉండాలి. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. అధునాతన సాంకేతికత సాయంతో ఆ విధమైన వ్యవస్థకు రూపకల్పన చేయండి. 48 గంటల్లో అందుకు సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలి. ఈ అంశంలో ఆర్టీజీఎస్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి. అడవి తల్లి బాటను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంచుకుని ఈ సిస్టంకు అనుసంధానించండి. తద్వారా ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల్లో పనుల పరోగతిని పరిశీలించే అవకాశం కలుగుతుంది. ఏ పని చేసినా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి అన్నదే తమ ఉద్దేశం అని పవన్ అన్నారు.

**అడవి తల్లిబాట పట్ల అలసత్వం వద్దు**

గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనబడడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి రూ.1,158 కోట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించాం. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయండి. ఎక్కడైనా అటవీ శాఖతో గాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోండి. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలి. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలి.

**పల్లె పండగ 2.0ని పట్టాలెక్కిద్దాం**

పల్లె పండగ 2.0 కోసం సాస్కీ నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలి. తక్షణం పల్లె పండగ 2.0ని పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు చేయాలి. రూ.2,123 కోట్ల సాస్కీ నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలి

**త్వరలో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి**

పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మినష్ పనులు ముందుకు తీసుకువెళ్తున్నాం. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమణాలు పక్కాగా అమలు చేయాలి. నీటి నాణ్యత పక్కగా ఉండాలి. అదే అందరి ప్రథమ బాధ్యత కావాలి. నవంబర్ మూడో వారం నుంచి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి సారించాలని నిర్ణయించాం. 17వ తేదీ తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనుల్లో పురోగతి, ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న నీటి సరఫరా వ్యవస్థల వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరిశీలన చేస్తాను. గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రోడ్లు, తాగు నీటికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించాం.

**మార్చినాటికి కోటి మందికి స్వమిత్వ యాజమాన్య హక్కు పత్రాలు**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం ద్వారా వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా ముందుకు వెళ్లాలి. స్వమిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 613 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 5.18 లక్షల మందికి యాజమాన్య పత్రాలు అందించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. రెండో విడత మరో 5,847 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెలాఖరుకి మరో 45.66 లక్షల మందికి వారి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేస్తాం. డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించి మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు నిర్దేశించాం. అందుకోసం సర్వే విభాగం గ్రామ సర్వేయర్ల సేవలను పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలి. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు స్వమిత్వ సర్వేను నిరంతరం పర్యవేక్షించాలి. క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా స్వమిత్వ పథకం కింద నిర్వహిస్తున్న సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల అభిప్రాయం సేకరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే, గత ముఖ్యమంత్రి ఫోటోతో కూడిన పాసు పుస్తకాల కారణంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. మన ప్రభుత్వంలో అలాంటి తప్పులకు తావుండదు. రీ సర్వే తర్వాత ఎవరి భూములు వారికి అప్పగిస్తూ ప్రాపర్టీ కార్డులు ఇస్తాం. రాజ ముద్రతో కూడిన కార్డులు అందిస్తాం. ఈ ప్రాపర్టీ కార్డులు వచ్చిన తర్వాత ఆయా స్థలాలు అమ్ముకునేందుకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, సర్వే విభాగం కార్యదర్శి కూర్మనాథ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన చీఫ్ ఇంజినీర్ బాలూ నాయక్, గాయత్రి, ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# తగని పేర్ల కోసం తగవులు తగునా..!?

కేంద్రంలో అయితేనేమి.. రాష్ట్రాల్లో అయితేనేమి.. ప్రభుత్వ పథకాలకు, కార్యాలయాలకు వ్యక్తుల పేర్లు పెట్టే సంప్రదాయానికి స్వస్తి పలకాలి. ఈ పేర్లు రాజకీయం అయిపోయి తద్వారా కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. అందుకే..అందుకే.. ఈ పద్ధతికి ఇకనైనా ముగింపు చెబితే మంచిది.

ఇప్పుడేదో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సచివాలయాలు పేరును విజన్ సెంటర్స్ గా మార్పు చేస్తున్నందుకు కాదు. ఇదంతా చాలాకాలంగా జరుగుతున్నదే. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే.. గృహాలతో పాటు చాలా పథకాలకు నెహ్రూ (ఇది తక్కువే), ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ పేర్లు పెడతారు. అలాగే మన రాష్ట్రంలో చెన్నారెడ్డి మొదలుకుని రాజశేఖరరెడ్డి వరకు ఈ పేర్లు ఉంటాయి. ముఖ్యంగా 2009 లో వైఎస్సార్ హెలికాప్టర్ మరణించినప్పటి నుంచి రాజన్న పేరిటా పథకాలు మోత మోగిపోయాయి

సరే..కేంద్రం విషయం పక్కన బెట్టి మన రాష్ట్రం సంగతే మాట్లాడుకుంటే..ఇక్కడ ఇంచుమించు 1983 నుంచి రాజకీయాల్లో అయితేనేమి. ప్రభుత్వాలు ఏర్పాటు చేసే విషయంలో అయితేనేమి. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల మధ్యనే ప్రధాన పోటీ. అయితే కాంగ్రెస్.. లేదంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తూ ఉన్నాయి..1983..84 లో తెలుగుదేశం..1989 లో కాంగ్రెస్..మళ్ళీ 94..99 ఎన్నికల్లో తెలుగుదేశం. 2004..09 జమిలి ఎన్నికల్లో కాంగ్రెస్..2014 లో రాష్ట్ర విభజన పుణ్యమాని తెలుగుదేశం..అటు తర్వాత 2019 ఎన్నికల్లో అదే కాంగ్రెస్ పార్టీకి పిల్ల వంటి వైసీపీ.. మొన్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం అధికారం చెలాయించాయి..ఇదీ వరస..!

ఇలా అధికార మార్పిడి జరిగిన ప్రతిసారి ఇంచుమించు పథకాల పేర్లు రూపాంతరం చెందుతూనే ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్లు, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, అది పేరు మారి ఇప్పుడు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ.. అన్న క్యాంటీన్లు.. ఇలా రకరకాల పేర్లు. అధికారం చెయ్యి మారినప్పుడల్లా పేర్ల మార్పు అనివార్యం. ఈ మార్పు పేర్లతో ఆగిపోదు. ఆయా పథకాలకు సంబంధించిన పోస్టర్లు, రేషన్ పంపిణీ విషయంలో అయితే సంచులు..ఇలా ఎన్నో..ఉన్నవి వదిలేసి కొత్తవి ముద్రించడానికి కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేయడం పరిపాటైపోయింది.

మొన్నటికి మొన్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇంటింటికీ రేషన్ పంపిణీ కోసం వాహనాలు కొనుగోలు చేస్తే తెలుగుదేశం అధికారంలోకి రాగానే వాటిపై ఉన్న జగన్ బొమ్మను కప్పించేసి కొన్నాళ్ళ పాటు ఇంటింటికీ రేషన్ పథకాన్ని కొనసాగించింది.ఇప్పుడా పథకానికి స్వస్తి చెప్పటంతోఆ వాహనాలన్నీ నిరుపయోగం అయిపోయాయి. ఇదంతా ఎవరి సొమ్ము వృథా.. ప్రజాధనం కాదా? రూపాయల్లో కాదు.. వందల్లో.. వేలల్లో..లక్షల్లోనూ కాదు..కోట్లలో..!

అదే గనక నాయకులు పథకాలకు పార్టీల రంగులు..నాయకుల పేర్లు వినియోగించి సొంత ప్రచారాలకు వాడుకోకుండా చిత్తశుద్ధిగా వ్యవహరిస్తే ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉంటుంది కదా.. ఊహు ..అలా ఎందుకు చేస్తారు మన నాయకులు.. ఉరఫ్ పాలకులు..జగనన్న పథకం..చంద్రన్న పథకం అంటూ తెగ ఊదరగొట్టి వాటి మీద కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఆనక ఇంకో పార్టీ అధికారంలోకి వచ్చాక అన్నీ పక్కన పడేసి కొత్త దుకాణాలు తెరవడమే..! ఈ వృథా.. పథకాల పేర్లతో జరిగే ప్రచారంతో ఆగిపోదు. ఆస్పత్రులు.. యూనివర్శిటీలు.. క్రీడా మైదానాలు.. విమానాశ్రయాల పేర్ల విషయంలో కూడా ఇలాంటి పోకడలే..వీటి వల్ల ప్రజాధనం దుర్వినియోగం కావడం మాత్రమే గాక.. ఆయా పథకాల విషయంలో జనాల్లో కొంత అయోమయం.. పథకాల ఉనికిపై సందేహాలు..వాటి తీరు పట్ల అనుమానాలు.. మొత్తంగా గందరగోళం. అవసరమా ఇదంతా? ప్రజల సొమ్మును ప్రజలకు పంచుతూ పాలకులు దానకర్ణుల్లా పోజులు కొడుతుండడమే పెద్ద తప్పు. మళ్ళీ పేర్ల విషయంలో ఇన్ని రాజకీయాలు. ఇంత ప్రజాధనం వృథా. గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కొన్ని పథకాలను రద్దు చెయ్యడం మరో రోకటిపోటు.. ఒక్కోసారి అవే పథకాలను పేరు.. తీరు మార్చి కొత్తగా తామే మొదటిసారి

ప్రవేశ పెడుతున్నట్టు కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఊకదంపుడు ప్రచారాలు. ఎప్పటికి మారతారో ఈ పాలకులు..అంతకంటే ముందుగా..అసలు ప్రజలు ఎప్పటికి మేలుకుని పథకాల పేరిట పార్టీలు చేసుకుంటున్న ప్రచారాలను తిప్పికొట్టి ఒక కొత్త మార్పునకు నాంది పలుకుతారో..!?

**డాక్టర్ కంచర్ల అచ్యుత రావు**
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక



# ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, నా మిత్రుడు

- 2026లో భారత్ లో పర్యటిస్తా
- వాణిజ్య సంబంధాలను పటిష్టం చేస్తా
- డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబర్ 7 (మనసులో మాట):** అమెరికా– భారత్ మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తన మిత్రుడు అంటూ కొనియాడారు. అలాగే, ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా, వచ్చే ఏడాది తాను భారత్‌ను సందర్శించే అవకాశం ఉందని ట్రంప్ ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్‌తో వాణిజ్య చర్చలపై విలేకరులు ప్రశ్నలు అడిగారు. ఈ క్రమంలో మోదీతో తన చర్చలు అద్భుతంగా సాగుతున్నాయని ట్రంప్ సమాధానం చెప్పారు. ప్రధాని మోదీ రష్యా నుంచి ఇంధన కొనుగోలును చాలా వరకు ఆపేశారు. ఆయన నాకు మిత్రుడు, మేము మాట్లాడుతుంటాం. మోదీ గొప్ప వ్యక్తి. ఆయన నాకు మిత్రుడు, ఆయన నన్ను అక్కడికి రావాలని ఆహ్వానించారు. నేను తప్పకుండా వెళతాను. పర్యటనను ఖరారు చేస్తామని అన్నారు. తాను భారత్‌కు వెళతానని ట్రంప్ చెప్పిన నేపథ్యంలో వచ్చే ఏడాది వెళ్లే అవకాశం ఉందా? అని విలేకరులు అడిగారు. దీనికి ట్రంప్ బదిలిస్తూ ' అవును, వచ్చే ఏడాది ఉండొచ్చు' అని సమాధానం చెప్పారు. వాస్తవానికి భారత్?లో జరగాల్సిన క్వాడ్ మీటింగ్‌కు ట్రంప్ రావాల్సి ఉంది. అయితే ట్రంప్ ఇకపై క్వాడ్ సమ్మిట్ కోసం భారత్‌కి రాకపోవచ్చని అన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక వ్యాసంలో పేర్కొంది. భారత్‌తో వాణిజ్య సుంకాల (టారిఫ్) వివాదాల నేపథ్యంలో ఆ ప్రయాణాన్ని వాయిదా వేసినట్లు ఆ రిపోర్ట్ తెలియజేసింది. అయితే ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ సానుకూల దిశలో సాగుతున్నాయనే సంకేతంగా భావించవచ్చు. ప్రస్తుతం భారత్ – అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కీలక దశలో ఉన్నాయి. ఈ క్రమంలో ట్రంప్ నుంచి ఇలాంటి కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకొన్నది. రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో అమెరికా అదనంగా 25 శాతం సుంకాలని విధించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యాను ఆర్థికంగా ఒంటరి చేయాలని భారత్‌పై ట్రంప్ అదనపు సుంకాలను విధించారు. అయితే, తాజాగా భారత్ రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు ఇటీవల ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతేకాకుండా, ఆగిపోయిన వాణిజ్య చర్చలు కూడా ఫలప్రదంగా సాగుతున్నట్లు వెల్లడించారు. దీపావళి రోజు కూడా మోదీకి కాల్ చేసి ట్రంప్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రష్యా చమురు కొనుగోలు, వాణిజ్యంపై చర్చించినట్లు ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా దీనిపై క్లారిటీ ఇచ్చారు. అధ్యక్షుడు ట్రంప్ భారత్–అమెరికా సంబంధాలపై సానుకూలంగా ఉన్నారని, వైట్‌హౌస్‌లో జరిగిన దీపావళి వేడుకల సందర్భంగా ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడారని ధృవీకరించారు. అయితే రష్యా నుంచి భారత్ ఇంధన కొనుగోళ్లను తగ్గించుకుంటుందన్న ట్రంప్ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నెల ప్రారంభంలో స్పందించింది. తమ దేశం ఇంధన విధాన నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలు, వినియోగదారుల సంక్షేమం ఆధారంగా మాత్రమే ఉంటాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

# వందేమాతరం జాతీయవాద జ్వాలను రగిలిస్తోంది

## అమిత్ షా కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబర్ 7 (మనసులో మాట):** వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండాయి. స్వాతంత్ర్యోద్యమంలో ఆ గేయం ప్రజల్లో ఎంతో స్ఫూర్తి నింపింది. అయితే ఆ గేయం దేశ ప్రజల్లో ఇప్పటికీ నిరంతరం జాతీయవాద జ్వాలను రగిలిస్తోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. దేశ ఐక్యత, దేశభక్తి, యువతలో ఉత్తేజానికి ఆ గేయం ఇంకా మూలంగానే ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా ఓ పోస్టు చేశారు. నవంబర్ 7వ తేదీ నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7వ తేదీ వరకు వందే మాతరం ఉత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. వందేమాతర గేయం కేవలం పదాల అల్లిక కాదు అని, అది భారత దేశ అంతరాత్మను అందించిన స్వరమన్నారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా వందేమాతర గీతం దేశాన్ని ఐక్యంగా నిలిపిందన్నారు. స్వాతంత్ర్యోత్సవ జాగరణను బలోపేతం చేసిందన్నారు. మాతృదేశం కోసం అంకితమయ్యేలా, గర్వపడేలా, స్ఫూర్తి పొందేలా ఆ గేయం విప్లవకారుల్ని ఆకట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదితో మన జాతీయ గీతానికి 150 ఏళ్లు నిండుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ గేయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి బలమైన స్వరంలో పూర్తి పాటను పాడాలని, భవిష్యత్తు తరాలకు వందేమాతర గేయం ప్రేరణగా నిలుస్తుందని అమిత్ షా తెలిపారు. వందేమాతర గీతాన్ని బంకిమ్ చంద్ర ఛటర్జీ కంపోజ్ చేశారు. సాహిత్య జర్నల్ బంగదర్శన్‌లో నవంబర్ 7, 1875లో ఈ గేయం పబ్లిష్ అయ్యింది. ఆ తర్వాత 1882లో ప్రచురించిన ఆనందమట్ నవలలోనూ ఈ గేయాన్ని ఆయన పొందుపరిచారు. రబీంద్రనాథ్ ఠాకూర్ ఈ గేయానికి మ్యూజిక్ అందించారు.

## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో
# సాంకేతిక సమస్య

విమానాల రాకపోకలకు అంతరాయం



**న్యూఢిల్లీ, నవంబర్ 7 (మనసులో మాట):** దేశ రాజధాని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం సాంకేతిక సమస్య తలెత్తింది. ఎయిర్–పోర్టులోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతికలోపం తలెత్తడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీని కారణంగా దా దాపు 100కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ సమ స్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటైన ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోజుకు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తున్న ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు. తాము ప్రయాణిస్తున్న విమానం రన్‌వేపై అరగంటకు పైగా నిలిచిపోయిందని, ఏటీసీ సిస్టమ్‌లో సమస్య వల్లే ఈ జాప్యం జరిగిందని సిబ్బంది తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. ఈ గ్లిచ్ కారణంగా విమానాల రాకపోకలు రెండింటికీ కొంతసేపు అంత రాయం ఏర్పడింది. దీంతో బోర్డింగ్ గేట్ల వద్ద ప్రయాణికుల రద్దీ పెరిగి పోయింది. సాంకేతిక బృందాలు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్ని స్తున్నాయని, త్వరలోనే కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని ఎయిర్ ఇండియా సిబ్బంది ప్రయాణికులకు సర్దిచెప్పారు. ఆశ్చర్యకరంగా ఇదే విమానాశ్రయంలో ఇలాంటి సాంకేతిక సమస్య తలెత్తడం ఈ వారంలో ఇది రెండోసారి. కేవలం రెండు రోజుల క్రితం, బుధవారం కూడా ఇదే తరహాలో సమస్య తలెత్తగా, దాన్ని పరిష్కరించినట్లు, కార్య కలాపాలు సాధారణ స్థితికి వచ్చాయని విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలతో ముందుకు సాగవచ్చని కూడా సూచించారు. బుధవారం నాటి సమస్యపై ఎయిర్ ఇండియా స్పందిస్తూ.. థర్డ్–పార్టీ కనెక్టివిటీ నెట్‌వర్క్‌లో సమస్య కార ణంగా కొన్ని ఎయిర్‌లైన్స్‌తో పాటు తమ చెక్–ఇన్ సిస్టమ్‌లు కూడా ప్రభావితమయ్యాయని, అందుకే విమానాలు ఆలస్యమయ్యాయని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపింది. సిస్టమ్‌ను పునరుద్ధరించామని, అయితే పరిస్థితి చక్కబడే వరకు కొన్ని విమానాలు ఆలస్యంగా నడవొచ్చని వివరించింది. అయితే, అంతా సర్దుకుందని ప్రకటించిన రెండు రోజులకే అదే తరహా సమస్య పునరావృతం కావడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. తాజా ఘటనపై ఎయిర్‌లైన్స్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



## రష్యాలో భారతీయ విద్యార్థి
# అనుమానాస్పద మృతి

**లక్ష్మణ్‌గఢ్, నవంబర్ 7 (మనసులో మాట):** పాలు కొనడానికి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు. 19 రోజుల తర్వాత అతని మృతదేహం ఓ నదిలో దొరికింది. రాజస్థాన్‌లోని లక్ష్మణ్‌గఢ్ పరిధిలోని కఫన్‌వాడ గ్రామానికి చెందిన అజిత్ సింగ్ చౌధరి అనే యువకుడు.. రష్యాలోని బష్కిర్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. యూఫా నగరంలో ఉంటున్న అతడు అక్టోబర్ 19న ఉదయం 11 గంటల సమయంలో పాలు కొనుగోలు చేయడానికి వెళ్తున్నానని చెప్పి హాస్టల్ నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాలేదు. దీంతో అదృశ్యమైన అతని గురించి పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం అతని మృతదేహం వైట్ రివర్ డ్యామ్‌లో లభించింది. అయితే దీనిపై రష్యాలోని ఇండియన్ ఎంబసీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. కానీ అతని మృతికి సంబంధించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. 19 రోజుల క్రితమే నది ఒడ్డున అతని దుస్తులు, మొబైల్ ఫోన్, బూట్లు లభించాయని విదేశాంగ శాఖ మాజీ మంత్రి జితేంద్ర సింగ్ అల్వార్ వెల్లడించారు. అనుమానాస్పద పరిస్థితుల్లో యువకుడితో ఏదో అసహ్యకరమైన ఘటన జరిగిందని ఎక్స్ వేదికగా ఆయన ఆరోపించారు. ఎన్నో ఆశలతో అతని కుటుంబ సభ్యులు వైద్యవిద్యను అభ్యసించేందుకు 2023లో రష్యాకు పంపించారు. అయితే అతని మృతదేహం నదిలో లభించిందని ఈ రోజు వచ్చిన వార్త దిగ్భ్రాంతి కలిగించిందని పేర్కొన్నారు.

# పాక్ పత్రిక ది ఫ్రాంటియర్ కథనాలు

## ఆగ్రహం వ్యక్తం చేసిన రష్యా

**మాస్కో, నవంబర్ 7(మనసులో మాట):** పాకిస్థాన్‌కు చెందిన పత్రికల తీరుపై మాస్కో మండిపడ్డది. వ్యతిరేక, అసత్య కథనాలు రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ది ఫ్రాంటియర్ పోస్టు అనే ఆంగ్ల భాషా దిన పత్రికపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. మాస్కోకు వ్యతిరేకంగా ఈ పత్రిక కథనాలు ప్రచురిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు పాక్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. ది ఫ్రాంటియర్‌లో రష్యన్ వ్యతిరేక కథనాలను మేం గమనించాం. ఈ పత్రికకు సంబంధించిన ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉన్నందున దీన్ని పాకిస్థానీ అని పిలువలేము. పత్రిక తన సంపాదకీయంలో నిరంతరం రష్యా విదేశాంగ విధానం, నాయకత్వాన్ని విమర్శిస్తూ కథనాలు ప్రచురిస్తుందని పేర్కొంది. ఇతర దేశాల అజెండాపై కథనాలను ఎంపిక చేసే విషయంపై అమెరికనైజ్డ్ బృందం బాధ్యత వహిస్తుందని.. అది రష్యా విదేశాంగ విధానాలకు, అధ్యక్షుడు పుతిన్ విమర్శకులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించింది. తమ దేశానికి సానుకూలంగా ఉండే ఒక్క కథనం కూడా ఈ పత్రికలో రాలేదని పేర్కొంది. వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే ఈ వార్తా పత్రిక.. మాస్కో ఫార్మాట్ ఆఫ్ కన్సల్టేషన్స్‌ను పూర్తిగా విస్మరించడం గమనార్హం అని వెల్లడించింది.

# అఫ్గాన్-పాక్ సరిహద్దులో కాల్పుల మోత

- ఐదుగురు పౌరుల మృతి



**కాందహార్ ప్రావిన్స్, నవంబర్ 7 (మనసులో మాట):**

ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు జరుగుతున్న తరుణంలోనే గురువారం సరిహద్దుల్లో కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఐదుగురు ఆఫ్ఘన్ పౌరులు మరణించగా, మరో ఆరుగురు గాయపడ్డారు. ఈ కాల్పులకు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఇరు దేశాలు ప్రకటనలు విడుదల చేశాయి. ఆఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్ ప్రావిన్స్‌కు చెందిన స్పిన్ బోల్డాక్ జిల్లా ఆసుపత్రి అధికారి ఈ వివరాలను వెల్లడించారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ వైపు ప్రాణనష్టంపై తక్షణ సమాచారం అందుబాటులో లేదు. టర్కీలోని ఇస్తాంబుల్‌లో పాకిస్థాన్‌తో మూడో విడత చర్చలు ప్రారంభమైన సమయంలోనే పాక్ దళాలు తమపై కాల్పులు జరిపాయని తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ఆరోపించారు. "చర్చల బృందానికి గౌరవం ఇచ్చి, పౌర నష్టాన్ని నివారించేందుకు మా దళాలు సంయమనం పాటిస్తున్నాయి" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. "ఆఫ్ఘన్ వైపు నుంచి వచ్చిన ఆరోపణలను మేము తోసిపుచ్చుతున్నాం. ఆఫ్ఘనిస్థాన్ వైపు నుంచే కాల్పులు ప్రారంభమయ్యాయి. మా భద్రతా దళాలు బాధ్యతాయుతంగా, పరిమితంగా స్పందించాయి" అని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కాల్పులు సుమారు 10 నుంచి 15 నిమిషాల పాటు జరిగినట్లు స్థానిక అధికారులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చిందని, కాల్పుల విరమణ అమలులో ఉందని పాకిస్థాన్ ధ్రువీకరించింది. ఇరు దేశాల మధ్య ఘర్షణలను నివారించేందుకు టర్కీ వేదికగా శాంతి చర్చలు జరుగుతున్నాయి. అయితే కాల్పుల విరమణ ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకోవడంలో గత వారం చర్చలు ప్రతిష్టంభనలో పడ్డాయి. పాకిస్థాన్‌లో దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) వంటి ఉగ్రవాద గ్రూపులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండిస్తోంది. గత అక్టోబర్‌లో జరిగిన ఘర్షణల్లో ఆఫ్ఘన్ వైపు 50 మంది పౌరులు మరణించగా, పాకిస్థాన్‌కు చెందిన 23 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో తాజా ఘటన మరోసారి ఆందోళన కలిగిస్తోంది.

## అమెరికాను ఎదుర్కొనేందుకు 'ఫుజియాన్'



**చైనా, నవంబర్ 7 (మనసులో మాట):**

అంతర్జాతీయ నావికాదళ రంగంలో చైనా తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంటోంది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన 'ఫుజియాన్' (టైప్-003) యుద్ధ నౌకను విజయవంతంగా ఆవిష్కరించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించబడిన ఈ విమాన వాహక నౌక, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ చేతుల మీదుగా ప్రారంభమైంది. హైనాన్ ద్వీపంలోని సైనిక నౌకాశ్రయంలో జరిగిన ఈ అట్టహాసమైన వేడుకల్లో జిన్‌పింగ్ యుద్ధ నౌకను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫుజియాన్, చైనాకు చెందిన మూడవ అత్యంత అధునాతన యుద్ధ నౌక కావడం విశేషం. ఇందులో విద్యుదయస్కాంత ఆధారిత వ్యవస్థ అయిన ఇమాల్స్ ను వినియోగించారు. 316 మీటర్ల పొడవు, 80వేల టన్నుల బరువు కలిగిన ఈ ఫుజియాన్, సుమారు 50 విమానాలను మోయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ అత్యాధునిక వ్యవస్థను ప్రస్తుతం అమెరికాకు చెందిన 'గెరాల్డ్ ఆర్ ఫోర్డ్' శ్రేణి విమాన వాహక నౌకలు మాత్రమే వాడుతున్నాయి. ఈ సాంకేతికతను చైనా స్వంతంగా అభివృద్ధి చేసుకోవడం వారి ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని చాటి చెబుతుంది. ఈ నౌక గురించి జిన్‌పింగ్ మాట్లాడుతూ, ఇది సాయుధ దళాల ఆధునికీకరణలో ఒక కీలకమైన మైలురాయి అని, బీజింగ్‌కు ఇది ఒక వ్యూహాత్మక సాధనంగా మారి దేశ గౌరవాన్ని పెంచుతుందని అభివర్ణించారు. కాగా, చైనా ఇప్పటికే మరో విమాన వాహక నౌక, టైప్-004ను నిర్మించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఈ నౌకలో సాంకేతికతతో పాటు అణు సామర్థ్యాన్ని కూడా అందించాలని బీజింగ్ ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఇది చైనా నావికాదళ శక్తిని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్తుందని భావిస్తున్నారు.

## టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ

### తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశం



**న్యూయార్క్, నవంబర్ 7 (మనసులో మాట):**

ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితిలో ఎలాన్ మస్క్ తొలి స్థానంలో ఉన్నారు. ఆయన అపర కుబేరుడిగా నిలిచారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ మరో ఘనత సాధించేందుకు సిద్ధమవుతున్నారు. టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ ఇచ్చేందుకు కంపెనీ వాటాదారులు అంగీకరించారు. దీంతో త్వరలోనే ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశాలు కన్పిస్తున్నాయి. టెస్లా ఇప్పటికే భారత్‌లోనూ అడుగిడింది. టెస్లా కార్లకు ఇక్కడా గిరాకీ ఏర్పడింది. దీనికితోడు ఎగిరే కార్లను ప్రవేశ పెడతానని అన్నారు. గురువారం టెస్లా (కంపెనీ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలో మస్క్‌కు భారీ ప్యాకేజీ ఇచ్చేందుకు 75 శాతం మందికి పైగా షేర్ హోల్డర్స్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్యాకేజీ ప్రకటన వెలువడిన అనంతరం మస్క్ ఆనందంలో మునిగిపోయారు. ఈ క్రమంలో రోబోతో కలిసి వేదికపై డ్యాన్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఈ క్రమంలో మస్క్ మాట్లాడుతూ.. తనకు మద్దతుగా ఓట్లు వేసిన వాటాదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ ప్రకటన నేపథ్యంలో టెస్లా షేర్లు పెరిగినట్లు రాయిటర్స్ పేర్కొంది. మస్క్ కనీసం ఏడున్నర సంవత్సరాలు టెస్లాలో ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా తాజా ప్యాకేజీని ప్రకటించినట్లు తెలుస్తోంది. సెప్టెంబరులో దీన్ని ప్రవేశపెట్టినప్పుడు టెస్లాలో మస్క్ వాటా 12 శాతంగా ఉంది. అది ఇప్పుడు 25 శాతానికి పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా అయితే ఆయన వేతనం రోజుకు 237 మిలియన్ డాలర్లకు చేరుతుంది. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద వేతన డీల్‌గా ఇది రికార్డు సృష్టించనుంది. మస్క్ ప్యాకేజీని పెంచే విషయంపై టెస్లా బోర్డు వాటాదారులకు కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. దీనికి మద్దతిచ్చేందుకు తిరస్కరిస్తే.. ఆయన కంపెనీ నుంచి వైదొలగవచ్చని పేర్కొంది.



## మినిట్‌మ్యాన్-3 క్షిపణి ప్రయోగం

### శక్తిమంతమైన క్షిపణిని పరీక్షించిన అమెరికా

**కాలిఫోర్నియా, నవంబర్ 7 (మనసులో మాట):**

అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, అమెరికా తన అణు సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. కాలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నవంబర్ 5న 'మినిట్‌మ్యాన్-3' అనే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఇది కేవలం ఆయుధ వ్యవస్థల విశ్వసనీయతను అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని అధికారులు ప్రకటించినప్పటికీ, దీని వెనుక బలమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎస్ ఎయిర్ ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ ఈ ప్రయోగాన్ని ధ్రువీకరించింది. ఈ క్షిపణి సుమారు 7,500 కిలోమీటర్లు ప్రయాణించి, పసిఫిక్ మహాసముద్రంలోని మార్షల్ దీవుల సమీపంలో ఉన్న రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ టెస్ట్ సైట్‌లోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని అధికారులు తెలిపారు. ఇది కేవలం వ్యవస్థల పనితీరు, వేగం, కచ్చితత్వాన్ని అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని, ఇందులో ఎలాంటి అణు వార్‌హెడ్‌లు ఉపయోగించలేదని పెంటగాన్ స్పష్టం చేసింది. రష్యా, చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, ఈ పోటీలో అమెరికా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో అధ్యక్షుడు ట్రంప్ ఈ పరీక్షలకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎలాంటి పేలుడు పదార్థాలతో కూడిన అణు పరీక్షలు నిర్వహించబోమని అమెరికా ఇంధన శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందని నిపుణులు అంటున్నారు. మినిట్‌మ్యాన్-3 అమెరికా అమ్ములపొదిలో అత్యంత పురాతనమైన, భూమి నుంచి ప్రయోగించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. 1970ల నుంచి ఇది సేవలో ఉంది. నిమిషం వ్యవధిలోనే ప్రయోగించగలదు కాబట్టే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది సుమారు 13,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి 400 క్షిపణులు ఉన్నాయి. 2030 నాటికి వీటి స్థానంలో కొత్త క్షిపణులను ప్రవేశపెట్టాలని అమెరికా యోచిస్తోంది. ఈ ప్రయోగం అణ్వాయుధాల భయానక విధ్వంసాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన %దీ%83 అణు బాంబు సామర్థ్యం 1.2 మెగాటన్నులు. అంటే హిరోషిమా బాంబు కంటే 80 రెట్లు ఎక్కువ. ఇది ఒక నగరంపై పడితే 10-15 కిలోమీటర్ల పరిధిలోని ప్రతిదీ బూడిదైపోతుంది. ఇటీవల, ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేయగల అణ్వాయుధాలు తమ వద్ద ఉన్నాయని అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. నిపుణుల అంచనా ప్రకారం, నాగరికతను నాశనం చేయడానికి 100-400 అణు వార్‌హెడ్‌లు చాలు. ఈ నేపథ్యంలో, మినిట్‌మ్యాన్-3 వంటి పరీక్షలు ఒకవైపు అమెరికా సైనిక సన్నద్ధతను చాటుకోవడానికే కాకుండా, ప్రత్యర్థి దేశాలకు ఒక హెచ్చరికగా కూడా ఉపయోగపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## స్టాక్ మార్కెట్ నష్టాలతో ఇంజనీర్ ఆత్మహత్య

**అరిహంత్ విహార్, నవంబర్ 7 (మనసులో మాట):**

స్టాక్ మార్కెట్లో భారీ నష్టాలతో ఒక ఇంజనీర్ పొగతో నిండిన గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, ఆస్తి తగాదాల కారణంగా తాను ఈ తీవ్రమైన చర్య తీసుకుంటున్నానని లవ్ కుమార్ రాసిన సూసైడ్ నోట్ గది నుండి లభించిందని పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటన బుధవారం ఉత్తరాఖండ్‌లోని అరిహంత్ విహార్ ప్రాంతంలో జరిగింది. వృత్తిరీత్యా కెమికల్ ఇంజనీర్ అయిన లవ్ కుమార్ తన గదిలోని హీటర్‌పై బొగ్గును మండించి పొగను సృష్టించి, లోపల ఉండి తాళం వేసుకుని ఊపిరాడక మరణించాడు. దీనికి ముందు కుమార్ తన భార్యకు వాట్సాప్‌లో కార్బన్ మోనాక్సైడ్ తాగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ సందేశం పంపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమార్ స్టాక్ మార్కెట్ నష్టాలతో తీవ్ర మనస్తాపానికి గురై మద్యానికి బానిసయ్యాడు. ఈ అలవాటుతో ఇబ్బంది పడిన అతని భార్య తన పిల్లలతో కలిసి తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది. కుమార్ సందేశాన్ని వాట్సాప్‌లో చూసిన తర్వాత ఆమె పదేపదే అతనికి ఫోన్ చేసింది. కానీ అతను ఫోన్‌కు సమాధానం ఇవ్వకపోవడంతో అతని కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు వచ్చి తలుపు పగలగొట్టి చూసేసరికి గది పొగతో నిండిపోయింది, కుమార్ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లారు, అక్కడ వైద్యులు అతను చనిపోయినట్లు ప్రకటించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## విమానయాన రంగంపై షట్‌డౌన్ తీవ్ర ప్రభావం

### సిబ్బంది కొరతతో వందలాది విమానాల రద్దు




**చికాగో, నవంబర్ 7 (మనసులో మాట):**

అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ ప్రభావం విమానయాన రంగంపై తీవ్రంగా పడింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పెరగడంతో దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తమ ప్రయాణాలను రీ షెడ్యూల్ చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా దేశంలోని రద్దీ ఎక్కువగా ఉండే 40 ప్రాంతాల్లో విమాన సర్వీసులను 10 శాతం వరకు తగ్గించాలని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ విమానయాన సంస్థలను ఆదేశించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నాటికి 750కి పైగా విమాన సర్వీసులను ముందుగానే రద్దు చేసినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌అవేర్ వెల్లడించింది. ప్రముఖ విమానయాన సంస్థ అమెరికన్ ఎయిర్‌లైన్స్ రోజుకు 220 విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించగా, డెల్టా ఎయిర్‌లైన్స్ శుక్రవారం 170 సర్వీసులను, సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ 100 సర్వీసులను నిలిపివేసినట్లు తెలిపాయి. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, విమానాశ్రయ భద్రతా సిబ్బంది సహా వేలాది మంది కీలక ఉద్యోగులకు జీతాలు అందడం లేదు. దీంతో సిబ్బంది కొరత ఏర్పడింది. చాలామంది అనారోగ్య కారణాలతో సెలవులు పెడుతుండటంతో ఏటీసీ సేవలకు అంతరాయం కలుగుతోంది. ఇప్పటికే గురువారం 6,400కు పైగా విమానాలు ఆలస్యంగా నడవగా, 200 సర్వీసులు రద్దయ్యాయి. బోస్టన్, నెవార్క్ విమానాశ్రయాల్లో ప్రయాణికులు రెండు గంటలకు పైగా, షికాగో, వాషింగ్టన్ ఎయిర్‌పోర్టుల్లో గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చింది. "ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందే మేల్కోవడం మంచిదని భావిస్తున్నాం. పరిస్థితులు దిగజారకముందే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం" అని ఎఫ్ఏఏ అడ్మినిస్ట్రేటర్ బ్రయాన్ బెడ్‌ఫోర్డ్ తెలిపారు. కొన్ని వారాల్లో థ్యాంక్స్‌గివింగ్ సెలవులు రానున్న నేపథ్యంలో ప్రయాణాల రద్దీ మరింత పెరగనుంది. ఈ సమయంలో విమానాల రద్దు ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయనుంది. అట్లాంటా, డెన్వర్, చికాగో, హ్యూస్టన్, లాస్ ఏంజిల్స్ వంటి ప్రధాన విమానాశ్రయాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉండనుంది. అయితే, విమాన ప్రయాణాలు సురక్షితమేనని, ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రవాణా శాఖ కార్యదర్శి సీన్ డఫీ భరోసా ఇచ్చారు. కాగా, తన 35 ఏళ్ల సర్వీసులో ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ చూడలేదని, ప్రభుత్వ షట్‌డౌన్‌ల విషయంలో ఇది ఒక కొత్త అనుభవమని బెడ్‌ఫోర్డ్ వ్యాఖ్యానించారు.

## వెనిజులా తీరం వెంబడి అమెరికా బాంబర్ల చక్కర్లు

**కరాకస్, నవంబర్ 7 (మనసులో మాట):**



అమెరికా, వెనిజులా మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. రెండు అమెరికా %దీ%-52 బాంబర్లు కరేబియన్ సముద్రంలో వెనిజులా తీరం వెంబడి ప్రయాణించాయి. ఇటీవలి వారాల్లో అమెరికా సైనిక విమానాలు ఈ ప్రాంతంలో శక్తి ప్రదర్శన చేయడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న వైరాన్ని మరింత పెంచింది. విమాన కదలికలను ట్రాక్ చేసే వెబ్‌సైట్ 'ఫ్లైట్ రాడార్ 24' డేటా ప్రకారం, ఈ రెండు బాంబర్లు వెనిజులా తీరానికి సమాంతరంగా ప్రయాణించాయి. ఆ తర్వాత రాజధాని కరాకస్‌కు ఈశాన్య దిశలో కాసేపు చక్కర్లు కొట్టి, తిరిగి తీరం వెంబడి ప్రయాణిస్తూ ఉత్తర దిశగా సముద్రంలోకి వెళ్లిపోయాయి. అక్టోబర్ మధ్య నుంచి అమెరికా సైనిక విమానాలు వెనిజులా సమీపంలో ప్రయాణించడం ఇది నాలుగోసారి. గతంలో ఒకసారి %దీ%-52, రెండుసార్లు %దీ-1దీ% బాంబర్లు ఇలాంటి విన్యాసాలు చేశాయి. ఈ ప్రాంతంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సైనిక చర్యలు చేపడుతున్నామని వాషింగ్టన్ చెబుతోంది. ఇందులో భాగంగానే యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ యుద్ధనౌక బృందాన్ని లాటిన్ అమెరికాకు పంపింది. ప్యూర్టోరికోలో %ఖీ%-35 స్టెల్త్ యుద్ధ విమానాలను, కరేబియన్ సముద్రంలో ఆరు నౌకాదళ నౌకలను మోహరించింది. సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు డ్రగ్స్ రవాణా చేస్తున్నాయనే ఆరోపణలతో 17 నౌకలపై దాడులు చేశామని, ఈ దాడుల్లో 67 మంది మరణించారని అమెరికా పేర్కొంది. అయితే, లక్ష్యంగా చేసుకున్న నౌకలు మాదకద్రవ్యాల రవాణాకు ఉపయోగించబడ్డాయని గానీ, అవి దేశానికి ముప్పుగా పరిణమించాయని గానీ అమెరికా ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలను విడుదల చేయలేదు. ఈ సైనిక కదలికలు, దాడులతో ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. డ్రగ్స్ నిరోధం అనేది కేవలం ఒక సాకు మాత్రమేనని, అధ్యక్షుడు నికోలస్ మాదూరో ప్రభుత్వాన్ని కూలదోయడానికే వాషింగ్టన్ కుట్ర పన్నుతోందని వెనిజులా తీవ్రంగా ఆరోపిస్తోంది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
గురువారం 8 నవంబర్ 2025 పేజీ :5


# వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు



**అనకాపల్లి, నవంబర్ 7 మనసులో మాట :**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో "వందేమాతరం" గీతాలపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు , పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల్లో అజేయ స్ఫూర్తిని నింపిన జాతీయ గేయం "వందేమాతరం"కు నేటితో 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించారు. 1875 నవంబర్ 7న మహాకవి బంకించంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం తొలిసారిగా ఆయన రచించిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. దేశభక్తిని పెంపొందించే ఈ గేయాన్ని స్మరించుకుంటూ, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు "వందేమాతరం" గీతాన్ని ఏక స్వరంతో ఆలపించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ తరపున పోలీసులు దేశభక్తి భావనతో సేవలందించాలని, ప్రజలు కూడా స్వాతంత్ర్య పోరాట చరిత్రను స్మరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు తో పాటు ఇన్స్పెక్టర్లు లక్ష్మి, రమేష్, ఎస్సైలు సురేష్ బాబు, గిరి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భువనేశ్వర్ బెంగళూరు ఎక్స్‌ప్రెస్ కి అనకాపల్లి లో హాల్ట్



**అనకాపల్లి, నవంబర్ 7 (మనసులో మాట):**దక్షిణ రైల్వే ప్రకటించిన పండుగ ప్రత్యేక రైళ్లకు అదనపు హాల్ట్ లు ఇవ్వాలనే అంశంపై రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ రైల్వే ఉన్నతాధికారులకు చేసిన వినతి మేరకు అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో భువనేశ్వర్ – బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ ఖరారైనట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. భువనేశ్వర్ – బెంగళూరు, భువనేశ్వర్– యశవంత్‌పూర్ మరియు భువనేశ్వర్ – చెన్నై ప్రత్యేక రైళ్లు ఇప్పుడు అనకాపల్లి, నర్సాపురం, మార్కాపురం రోడ్ స్టేషన్ల లలో ఆగనున్నాయని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ కి చేసిన వినతులను పరిగణనలోకి తీసుకుని,జిల్లా ప్రజల అవసరాలను గుర్తించి రైల్వే శాఖతో నిరంతరంగా చర్చలు జరిపి హాల్ట్ కోసం కృషి చేసిన ఎంపీ సి.ఎం. రమేష్ కి కూటమి నాయకులు, స్థానిక ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ ప్రకాష్ లో రిమ్-జిమ్ 2025 వేడుకలు




**పాయకరావుపేట నవంబర్ 7 మనసులో మాట:**శ్రీ ప్రకాష్ లో రిమ్–జిమ్ 2025 వేడుకలు ఉల్లాసంగా ఉత్సాహంగా జరుగుతున్నాయి. తుని,పాయకరావుపేట,అన్నవరం శ్రీ ప్రకాష్ విద్యార్థులు సుమారు 5500 మంది ఈ రిమ్ జిమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్యం,సంగీతం, ఆటలు,క్రీడలు,లలిత కళలు,థియేటర్ ఆర్ట్స్,సైన్స్ వంటి అనేక అంశాల మీద జూనియర్,సబ్ జూనియర్, సీనియర్,సూపర్ సీనియర్ విభాగాలలో 31 రకాల పోటీలు నిర్వహిస్తున్నారు.విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ప్రతీ సంవత్సరం రిమ్ జిమ్ వేడుకలు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు.ముగింపు కార్యక్రమం శనివారం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా ది హిందూ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ ఆర్నాల,జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపల్ డా. జి.వి.ఎస్.ఆర్ దీక్షితులు హాజరవుతున్నారని తెలిపారు.సీనియర్ ప్రిన్సిపాల్ ఎం.వి.వి.ఎస్.మూర్తి,ప్రోగ్రాం కన్వీనర్ నీళాదేవి, అకడమిక్ ఇంచార్జిలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నష్టపోతున్నాం మార్జిన్ పెంచండి మహాప్రభో



**ఎస్. రాయవరం, నవంబర్7,(మనసులో మాట):**మద్యం దుకాణాలు నిర్వహించడం భారంగా మారిందని,ఎంఆర్ పి ధర పై 20 శాతం మార్జిన్ ఇవ్వాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను మద్యం దుకాణాల యాజమానులు కలిసి కోరినట్లు జిల్లా మద్యంవ్యాపారులు వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి,ఎస్. రాయవరం కుచెందిన మద్యంవ్యాపారి కోయిలాడ కమల్ తెలిపారు. అనకాపల్లి జిల్లా లో ఉన్న వైన్ షాపుయాజమానుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ జిల్లావైన్స్ సిండికేట్ అసోసియేషన్ తరుపున శుక్రవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి తమ సమస్యలను తెలియ చేసామని ఆయన తెలిపారు.ప్రస్తుత పరిస్థితి లో వైన్ షాపులు నడపడం భారంగా మారిందని, ఖర్చులు పెరిగినందున ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న మార్జిన్ చాలటంలేదని, దీనిని 20 శాతం కు పెంచాలని కోరినట్లు కమల్ తెలిపారు.దీనిపై మంత్రి రవీంద్ర సానుకూలంగా స్పందించారని,మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామి ఇచ్చారని తెలిపారు. మంత్రి ని కలిసిన వారిలో సంఘం ఉపాధ్యాక్షుడు రవివర్మ, సంఘసభ్యులు కొండబాబు, విజయ్ పాల్గొన్నారు.

# పాఠశాలలో వందేమాతరం వేడుకలు



**కోటవురట్ల(మనసులో మాట) నవంబర్ 7:**కోటవురట్ల మండలంలో గల పలు ప్రభుత్వ పాఠశాలల్లో వందేమాతరం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. పాములవాక జడ్పీ హైస్కూల్లో జరిగిన వందేమాతరం జాతీయగీతాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ జాతీయ గీతాన్ని రచించారని పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమకారుల్లో ఈ గీతం స్ఫూర్తి నింపిందని అన్నారు. జాతీయ గీతాల్లో వందేమాతరం గీతానికి ఓ ప్రత్యేకత ఉందన్నారు. ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని అన్నారు.కోడవటిపూడి, తంగేడు, కే వెంకటాపురం, కోటవురట్ల, జల్లూరు తదితర ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలను నిర్వహించారు.

# ఉపకార వేతనాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**అనకాపల్లి, నవంబరు 7 (మనసులో మాట):** కేంద్ర ప్రభుత్వ ఉపకారవేతనాల మంజూరు కొరకు 2025–26 విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థులు ఈ నెల 15 వ తేదీ లోపు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారిణి కె. శ్రీదేవి తెలిపారు. బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదలచేస్తూ నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ (పీ.ఎం.యశస్వీ ) నందు అనకాపల్లి జిల్లా లోని అన్ని మండలాల పాఠశాల, కళాశాలలో 9 వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సరం చదువుతున్న బీ.సీ.ఈ బీ.సీ. మరియు డి.ఎన్.టి. (సంచార జాతులు) విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వారి తల్లిదండ్రుల వార్షికాదాయం 2.50 లక్షల రూపాయల లోపు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ధరఖాస్తు చేసుకొనేటప్పుడు తమ గత సంవత్సరపు మార్కులు జాబితా, విద్యార్థి బ్యాంక్ ఖాతా వివరంలు, ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వంచే ఎంపిక చేయబడిన పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. కావున అర్హులైన విద్యార్థులు సంబంధిత పాఠశాల, కళాశాల ద్వారా ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. సంబంధిత సమాచారం కొరకు డివిజన్ పరిధిలో సహాయ సంక్షేమాధికారుల కార్యాలయా లకు సంబంధించి (చోడవరం, నర్సీపట్నం 9989458416, ఎలమంచిలి, అనకాపల్లి 9701399963, నెంబర్లను సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

### 36 వ అల్ ఇండియా పోస్టల్ కబడ్డీ పోటీలకు

# విశాఖ పోస్టల్ విభాగం క్రీడా కారులు ఎంపిక

గాజువాక (మనసులోమాట)నవంబర్ 7 :36 ఆల్ ఇండియా పోస్టల్ కబాడీ టోర్నమెంట్ ఈనెల 10 నుంచి 14 తారీకు వరకు కురుక్షేత్ర, హరియన్ లో జరగబోయే కబడ్డీ పోటీలు కు ఆంధ్ర ప్రదేశ్ పోస్టుల కబడ్డీ జట్టుకు విశాఖ పోస్టల్ డిపార్ట్మెంట్ నుంచి సెలెక్ట్ అయినా కే లక్ష్మణరావు ఉక్కనగరం పోస్ట్ ఆఫీస్ వి సత్యనారాయణ నావెల్ బేస్ పోస్ట్ ఆఫీస్, కే నూకరాజు గాజువాక పోస్ట్ ఆఫీస్ నుంచి ఈ టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. వీరి ముగ్గురిని విశాఖపట్నం డివిజన్ సూపర్డెంట్ ప్రసాద్, డిప్యూటీ సూపర్డెంట్ కోమల కుమార్, ఏ ఎస్ పి ప్రసాద్ అలాగే ఉక్కనగరం పోస్ట్ మాస్టర్ సుదర్శన్,నేవల్ బేస్ పోస్టుమాస్టర్ తిరుపతిరావు అలాగే మేనేజర్ చందర్ రావు శ్రీకాకుళం జిల్లా కోచ్ శ్రీనివాసరావు లు అభినందనలు తెలిపారు.

### ఆదివారం బ్రాహ్మణ సేవా సంఘం

# ఆత్మీయ కలయిక



**అనకాపల్లి రూరల్ నవంబర్ 7 (మనసులో మాట):**"అనకాపల్లి బ్రాహ్మణ సేవా సంఘం" ఆధ్వర్యంలో వన సమారాధన, ఆత్మీయ కలయిక, ఈనెల 9 ఆదివారం కొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న ఏ ఎం ఏ ఏ హైస్కూల్ వద్ద , అంగరంగ వైభవంగా సంఘ పెద్దలు బాపట్ల ప్రకాష్, డాక్టర్, ధర్మాల సాంబమూర్తి, కొడుకుల సూర్యనారాయణ సహాయ సహకారాలతో సంఘ గౌరవ అధ్యక్షులు కె.వి గౌరీపతి, రేజేటి రామాచార్యులు, కే ఎస్ ఎస్ శర్మ సూచనలతో నిర్వహిస్తున్నామని అనకాపల్లి సంఘ అధ్యక్షులు గంటి రవికుమార్, కార్యదర్శి కొడుకుల ఫణి సుబ్రహ్మణ్యం, తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో శుక్రవారం రవికుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడుతూ అనకాపల్లి అసెంబ్లీ, మునగపాక మండలంలో నివసిస్తున్న బ్రాహ్మణ కుటుంబాలకు ఆహ్వానం అందజేశామన్నారు. ఒకవేళ ఎవరికైనా అందని పక్షంలో ఇదే ఆహ్వానంగా స్వీకరిస్తారని, పత్రిక ముఖంగా తెలియజేస్తున్నామని తెలిపారు.! ఈ ఆత్మీయ సమావేశమునకు దాదాపుగా 4000 మంది హాజరు అవుతారని, దానికి తగ్గట్టు ఏర్పాట్లు అన్ని, ఏటువంటి లోటుపాట్లు లేకుండా, ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారన్నారు! మాకు అన్ని విధాల సహకరిస్తున్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు "కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ లకు ప్రత్యేకమైన అభినందనలు, కూటమి నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు . ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు తమ్మి రాజు మల్లీ బాబు, పేరూరి బుజ్జి, ఎన్ ప్రశాంత్,(కశింకోట) సహాయ కార్యదర్శి దొరబాబు, కోశాధికారి మంగిపుడి కామేశ్వర రావు, సహాయ కోశాధికారి పరిటి సోమశేఖర్ (మునగపాక) , తమ్మీ రాజు శ్యాం కుమార్ కార్యవర్గ సభ్యులు, కార్యక్రమ ప్రోత్సాహకులు పాల్గొన్నారు.

### పెందుర్తి సిహెచ్ సిలో

# క్యాన్సర్ అవగాహన దినోత్సవం




**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 07 :** జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా పెందుర్తి కమ్యూనిటీ ఆసుపత్రిలో ఉద్యోగులు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కమ్యూనిటీ ఆసుపత్రి సలహా కమిటీ డైరెక్టర్ బండారు వరూధిని నాయుడు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వరూధిని నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు పెందుర్తి గవర్నమెంట్ హాస్పిటల్లో ర్యాలీ నిర్వహించి, క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. క్యాన్సర్ పై విజయం..స్క్రీనింగ్ తో సాధ్యం అంటూ బ్యానర్లు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. దొర, గైనికాలజిస్టు డాక్టర్. అరుణ, కౌన్సిలర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపకార వేతనాలకు

# ధరఖాస్తుల ఆహ్వానం



**అనకాపల్లి, నవంబరు 7 (మనసులో మాట):** కేంద్ర ప్రభుత్వం ఉపకారవేతనముల మంజూరు కొరకు 2025–26 విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థులు ఈ నెల 15 వ తేదీ లోపు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారిణి కె. శ్రీదేవి తెలిపారు. బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదలచేస్తూ నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ (పీ.ఎం. యశస్వీ ) నందు అనకాపల్లి జిల్లా లోని అన్ని మండలాల పాఠశాల, కళాశాలలో 9 వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సరం చదువుతున్న బీ.సీ.ఈ బీ.సీ. డి.ఎన్.టి. (సంచార జాతులు) విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వారి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ధరఖాస్తు చేసుకొనేటప్పుడు తమ గత సంవత్సరపు మార్కులు జాబితా, విద్యార్థి బ్యాంక్ ఖాతా వివరములు, ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వంచే ఎంపిక చేయబడిన పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే అర్హులని కావున అర్హులైన విద్యార్థులు సంబంధిత పాఠశాల, కళాశాల ద్వారా ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. సంబంధిత సమాచారం కొరకు డివిజన్ పరిధిలో సహాయ సంక్షేమాధికారుల కార్యాలయాలకు సంబంధించి (చోడవరం, నర్సీపట్నం 9989458416, ఎలమంచిలి, అనకాపల్లి 9701399963, నెంబర్లను సంప్రదించవచ్చు అని ఆమె తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ విశ్వనాథ్ ను సన్మానించిన వాసవి క్లబ్ ప్రతినిధులు



**పరవాడ నవంబర్ 07 , మనసులో మాట:** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం ఆర్యవైశ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్వనాథ్ ను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసే విధంగా జర్నలిస్టులు ఎంతో సహకారము అందిస్తున్నారని జిల్లా గవర్నర్ కే పూర్ణిమ కొనియాడారు. అనకాపల్లి జిల్లా లో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య జర్నలిస్టులను సత్కరించారు. అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ కూడా వీసీఐ తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపిక సర్టిఫికెట్ అందజేశారు. అలాగే జిల్లాలో గల ఆర్యవైశ్య జర్నలిస్టులు అందరినీ సత్కరించారు ఈ కార్యక్రమంలో యలమర్తి నర సింగరావు ఐ ఈ సి మెంబర్ పాల్గొని జ్ఞాపికలు అందజేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకారణ పై కోటి సంతకాల సేకరణ



**గొలుగొండ, నవంబర్ 7(మనసులో మాట ):**మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం చోద్యం గ్రామం లో మండల వైస్ ఎం పి పి సుర్ల ఆదినారాయణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు పార్టీ అధ్యక్షులు కొరుప్రోలు ఫాణి శాంతారం అనకాపల్లి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఏ ఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత, లింగంపేట సర్పంచ్ తోకల సంతోష్ గాదం పాలెం సర్పంచ్ నల్లబెల్లి శ్రీను పరవాడ కపిలేశ్వరరావు నాని పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఏఎస్ శతజయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 07:** మంత్రిగా, ఎంపీగా, జిల్లా పరిషత్ అధ్యక్షునిగా ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించి పెందుర్తి సమగ్రాభివృద్ధికి ఎంతో క్రుషి చేసిన స్వర్గీయ ఎస్ఆర్ఏఎస్ అప్పలనాయుడు శత జయంతి ఉత్సవాలను పెందుర్తి ప్రజలు, ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పెందుర్తి కమ్యూనిటీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బండారు వరూధిని నాయుడు చేతుల మీదుగా రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వరూధుని నాయుడు మాట్లాడుతూ పెందుర్తి ప్రాంతం అభివ్రుద్ధిలో ఎస్ఆర్ఏఎస్ అప్పలనాయుడు పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల హ్రుదయాలలో ఆయన చిరస్మరనీయుడిగా నిలిచిపోయారని తెలిపారు. కార్యక్రమంలో అప్పలనాయుడు కుమార్తె అన్నపూర్ణ కుమారుడు శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు అప్పారావు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### యూనిక్ హైస్కూల్లో

# 150 సంవత్సరాల వందేమాతర ఉత్సవం




**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 07**: వందేమాతరం 150 వసంతాల వేడుకలు పెందుర్తి, ఆదిత్యనగర్, యూనిక్ హైస్కూల్ లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా 150 మీటర్ల భారీ జాతీయ పతాకంతో విద్యార్థులు, అధ్యాపకులు పాఠశాల నుండి పెందుర్తి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు భారత్ మాతకు జై, వందేమాతరం నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా పెందుర్తి అప్ప ప్రెసిడెంట్ బీవీఎస్ రావు, పెందుర్తి లైబ్రరీ ప్రెసిడెంట్ పెంటకోట గణేష్ పాల్గొని దేశభక్తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన యూనిక్ హైస్కూల్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. పాఠశాల ప్రిన్సిపాల్ కోనేటి ఆదినారాయణ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి విప్లవ గీతం వందేమాతరం కూడా ముఖ్య కారణం అని పేర్కొన్నారు. దేశంలో ఎన్నో కులాలు, ఎన్నో వర్ణాలు, ఎన్నో భాషలు ఉన్నా భారతీయుల్ని అందరిని ఒకే తాటిపైకి తీసుకుని వచ్చిన విప్లవ గీతం వందేమాతరం అని స్పష్టం చేసారు. బంకిమ్ చంద్రచటర్జీ కలం నుండి జాలువారి, రవీంద్ర నాథ్ ఠాగూర్ గాత్రం నుండి వెలువడి నేటికి నూట యాభై వసంతాలు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. నేటి విద్యార్థులు,యువకులు వందేమాతరం యొక్క విశిష్టతను గుర్తుంచుకొని భారతదేశం గొప్పతనం తెలుసుకొని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డీన్ విశాలాక్షి, ఇంచార్జి శాంతకుమారి, కో ఆర్డినేటర్ హరి, అకాడమిక్ ఇంచార్జి లక్ష్మి కళ్యాణి, రమణ, కృష్ణవేణి, ప్రశాంతి, నీలిమ, జ్యోతి కుమారి, ఇందిర, శకుంతల, మహాలక్ష్మి, విజయ,గౌరి, భవాని, మాలతి, దేవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేవి మృతికి కారణం ఆక్సిజన్ అందకపోవటం కాదు

**విశాఖపట్టణం(మనసులోమాట)నవంబర్07:** స్థానిక మద్రిపాలెంలో ఉన్న బంధువుల సాయంతో హైదరాబాద్ లోని ధూమకొండ ప్రాంతానికి చెందిన వి. దేవి చికిత్స పొందుతూ మృత్యువాత పడిన ఘటనపై, కొన్ని టీవీ చానల్స్, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై కేజీహెచ్ వైద్యాధికారులు స్పందించారు. మృతికి గల కారణాలను వెల్లడించారు. సూపరింటెండెంట్ డా. ఐ. వాణి మాట్లాడుతూ "దేవి అనే మహిళ 06వ తేదీ తెల్లవారు ఝాము 2.45 గంటలకు అడ్మిట్ అయ్యారని వెంటనే ఆమె పరిస్థితిని డ్యూటీ డాక్టర్ చూశారన్నారు. ఆమెను అక్కడ నుంచి రాజేంద్రప్రసాద్ వార్డుకు తరలించారు. ప్రాథమిక పరీక్షల అనంతరం చికిత్స మొదలైందని వాణి తెలిపారు. ఆమె జ్వరం, ఒళ్లునొప్పులు, వాంతులు తదితర కారణాలతో జాయిన్ అయ్యారని పేర్కొన్నారు. ఆల్కహాల్ కు అడిక్ట్ అయి ఉన్నట్లు అర్థమయ్యింది. దేవి ఆక్సిజన్ లెవెల్స్ బాగున్నాయని 93% నుంచి 97% వరకు ఉందని పేర్కొన్నారు. బీపీ కూడా బాగానే ఉంది. కాకపోతే పల్స్ కొంచెం ఎక్కువగా ఉంది. ఆమెను సాధారణ వార్డులోనే చికిత్స అందించారు. గురువారం మధ్యాహ్నం ఇన్వెస్టిగేషన్ లో లివర్ సామర్థ్యం తగ్గటం గమనించామని పల్స్ పెరగడానికి ఆల్కో హాలే కారణంగా అర్థమయ్యింది. లివర్ గాల్ బ్లాడర్లో స్టోన్స్ ఉన్నట్లు అల్ట్రా సౌండ్ రిపోర్టులో తేలిందని సూపరెంటెండెంట్ తెలిపారు. ఆమె జ్వరానికి వివిధ కారణాలు ఉండి ఉండొచ్చు కాని పూర్తి స్థాయి రిపోర్టులు రావాల్సి ఉందన్నారు. ఆమెకు ఆక్సిజన్ సపోర్టు అవసరం లేదు. అయితే ఆమె పరిస్థితి రాత్రికి ఉన్నట్టు ఉండి ఒక్కసారిగా మారిపోయింది. సీపీఆర్ చేశారు. అయినప్పటికీ ఆమెను మృతి చెందారు. ఆమె ఆక్సిజన్ లెవెల్స్ బాగానే ఉండటంతో బయట నుంచి ఆక్సిజన్ ఇవాలిన అవసరం రాలేదు. 06వ తేదీ తెల్లవారు ఝాము 2.45 గంటలకు అడ్మిట్ అయిన దేవి, గురువారం రాత్రి 11.10కి చనిపోయారు. ఆమె చనిపోవడానికి ఆక్సిజన్ లేకపోవటం అనేది కారణమే కాదు" అని వివరించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడానికి, ఆక్సిజన్ అందకపోవడానికి సంబంధం లేదని సూపరింటెండెంట్ స్పష్టం చేశారు. అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకున్నామని వివరించారు.

## మాజీ మేయర్లు డీవీ, సబ్బం
# సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాలు ఏర్పాటు చెయ్యండి



**విశాఖపట్నం(మనసులోమాట)నవంబర్ 7:** విశాఖనగర అభివృద్ధికి పాటుపడిన మాజీ మేయర్లు డివి సుబ్బారావు, సబ్బం హరి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కోరారు. వారితోపాటు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన కారణంగా ఇటీవల జగదాంబ జంక్షన్ లో తొలగించిన సీనియర్ నటుడు కృష్ణ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని కోరుతూ మేయర్ పీలా శ్రీనివాసరావుకు శుక్రవారం జీవీఎంసీ లో వినతి పత్రం అందించారు. మాజీ మేయర్ దివంగత శ్రీ ఎన్.ఎస్.ఎన్ రెడ్డి కి గౌరవసూచకంగా, ఆయన మరణానంతరం జివిఎంసి లోని ప్రముఖ ప్రదేశంలో ఆయన విగ్రహాన్ని నిర్మించడానికి జివిఎంసి అనుమతి ఇచ్చిందని, ప్రజలకు చేసిన విలువైన సేవలను సక్రమంగా గుర్తించిందని గుర్తు చేశారు. అదేవిధంగా దివంగత డి.వి.సుబ్బారావు విశాఖపట్నం మేయర్ గా పనిచేశారని 1982 వరకు టిడిపితో అనుబంధంగా ఉన్నారని , రెండుసార్లు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ గా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఏపీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డీవీ అనేకసార్లు పనిచేశారని మూర్తియదవ్ తెలిపారు. అలాగే దివంగత నేత సబ్బం హరి మేయర్ గా అనకాపల్లి లోక్ సభ సభ్యునిగా సేవలందించారని ఆయన టిడిపితో అనుబంధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ ఇద్దరు మాజీ మేయర్ల విగ్రహాలను బీచ్ రోడ్ లేదా శివాజీ పార్క్ వద్ద వారి గౌరవార్థం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, వైజాగ్‌తో పాటు తెలుగు రాష్ట్రాలలో కూడా ఎంతోమంది అభిమానులను కలిగి ఉన్న ప్రముఖ తెలుగు సినిమా సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని బీచ్ రోడ్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. మహావిశాఖ నగరపాలక సంస్థ అనుమతులు మంజూరు చేసినట్లయితే విగ్రహాలకు ఏర్పాటుకు అయ్యే ఖర్చును దాతల నుంచి స్వీకరించ వచ్చని మూర్తి సూచించారు.

## వందేమాతరం నినాదం లేనిదే
# స్వాతంత్ర్య ఉద్యమం ఊహించలేదు

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు



**అనకాపల్లి ,నవంబర్ 7(మనసులో మాట):**వందేమాతరం గీతం 150 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా జాతీయ జెండాకు వందనం చేసి వందేమాతరం నినాదాలు పార్లమెంట్ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ వందేమాతరం నినాదం లేని స్వాతంత్ర ఉద్యమం ఊహించలేమని, బ్రిటిష్ వారు 1000 ఫిరంగు లు ఎత్తి పెడితే మన భారతీయులు వందేమాతరం నినాదంతో 1000 ఫిరంగలకు మించిన భయాన్ని బ్రిటిష్ వారు గుండెల్లో పుట్టించారని నాగ జగదీష్ అన్నారు. తాతయ్య బాబు మాట్లాడుతూ వందేమాతరం అని పిల్లల నుంచి వృద్ధులు దాకా నినదించేవారని, అంత గొప్ప స్ఫూర్తిని, ఉద్యమాన్ని రగిలించిందని, ఆ శక్తివంతమైన గీతమే మన జాతీయ గీతం అయిందని తాతయ్య బాబు అన్నారు. శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ మన జాతీయ గీతాన్ని 1875 నవంబర్ 7న బకించంద్ర చటర్జీ రాశారని, ఇతను బెంగాలీ కవి, వ్యాస రచయిత, సంపాదకుడు అయిన రాసిన ఆనందమఠ అనే నవల నుంచి ఈ అజరామర వందేమాతరం గీతాన్ని సంగ్రహించారని, ఈ గీతం భారత స్వతంత్ర సంగ్రామంలో సమర శంఖారావం గా పనిచేస్తుందని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో మల్ల గణేష్ ఎలమంచిలి బంగార్రాజు పెంటకోట వెంకటరమణ కాండ్రేగుల గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి



**గూడెం/ సీలేరు నవంబర్ 07(మనసులో మాట):** గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల సీలేరులో మౌలిక వసతులు, విద్యాబోధనపై గురువారం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో అనేక లోపాలను గుర్తించిన అధికారి, పాఠశాల ప్రిన్సిపల్ పర్యవేక్షణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ఉల్లంఘన, నిరుపయోగంగా కంప్యూటర్లు సందర్శనలో భాగంగా అధికారి విద్యార్థులను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల వసతి స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం భోజనం అందించడంలో లోపాలు ఉన్నట్లు గుర్తించి ప్రిన్సిపాల్ కు హెచ్చరించారు. అంతేకాకుండా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించిన అధికారి, కంప్యూటర్లు నిరుపయోగంగా ఉన్నాయని, విద్యార్థులకు కంప్యూటర్ ప్రాక్టికల్స్ చేయించడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధునిక విద్యను అందించాల్సిన చోట ఈ నిర్లక్ష్యం సరికాదని హెచ్చరించారు. ప్రిన్సిపల్ పర్యవేక్షణ సరిగా చేయటం లేదని గుర్తించి ఇకపై ఇలాంటి లోపాలు జరగకూడదని స్పష్టం చేశారు. "విద్యార్థుల ఆరోగ్యముపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మెనూ, ప్రాక్టికల్స్ విషయంలో నిర్లక్ష్యం తగదు" అని ప్రిన్సిపల్‌కు కఠినంగా సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందు ఉండాలన్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రిన్సిపల్ ఉన్నతాధికారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా, బోరు రిపేరు చేయించాలని, అలాగే వాటర్ ట్యాంకులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, ప్రమాణాలతో కూడిన విద్య అందించడానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం జిల్లా విద్యశాఖ అధికారి బ్రహ్మాజీ



పాడేరు నవంబర్ 7, ( మనసులో మాట ): అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరు తలార్సింగ్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజీ ఆధ్వర్యంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బిఎస్‌జి) వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. బ్రహ్మజీ మాట్లాడుతూ స్వాతంత్రానంతరం 1950 నవంబర్ 7న భారతదేశంలోని వివిధ స్కౌటింగ్ సంస్థలు విలీనమై ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనే ఏకీకృత సంస్థ ఏర్పడింది. ఈ చారిత్రక సంఘటనకు గుర్తుగా ఈ రోజు జరుపుకుంటారు. స్కౌటింగ్ మరియు గైడింగ్ ఉద్యమం యొక్క ముఖ్య ఆదర్శాలైన క్రమశిక్షణ, సేవా విలువలు మరియు ఐక్యతను యువతలో పెంపొందించడం ఈ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. స్కౌట్స్ మరియు గైడ్స్ సభ్యులు, తమ సంస్థ యొక్క కార్యక్రమాలకు మద్దతుగా ప్రజా అవగాహన కోసం ప్రజలకు జెండా స్టిక్కర్లను పంపిణీ చేసి నిధులు సేకరించి స్కౌట్స్ మరియు గైడ్స్ జెండాను ఎగురవేసి, సంస్థ ఉనికిని, ఆశయాలను గుర్తు చేసుకుంటన్నారు. కార్యక్రమం అనంతరం జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్యాన్సర్ గురించి పూర్తి అవగాహన అవసరమని వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం క్యాన్సర్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని గుర్తు చేస్తుంది. విద్య, నివారణ మరియు ముందస్తు గుర్తింపు ద్వారా, ఈ వ్యాధి భారాన్ని తగ్గించడానికి మనం కలిసి పని చేయవచ్చు. కారణాలను గుర్తించడం మరియు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా, క్యాన్సర్‌తో పోరాడడంలో మనం గణనీయమైన పురోగతి సాధించవచున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు టి.నాగేశ్వర రావు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ బాకా లవకుశ, సహాయక ఆచార్యులు వివేక వర్ధిని, వ్యాయామ ఉపాధ్యాయలు పి. సింహాచలం విద్యార్థులు పాల్గొన్నారు.

## గోమంగి పంచాయతీ లో పలు గ్రామాలకు
# రోడ్డు సౌకర్యం కల్పించాలి




**దబయలు (మనసులో మాట )నవంబర్ 7**పెదబయలు లో మండలం మారుమూల ప్రాంతమైన గోమంగి గ్రామపంచాయతీ పలు గ్రామాలలో రోడ్ సౌకర్యం కల్పించాలని పాడేరు ఐటిడి ఎ గ్రీవెన్స్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ మాట్లాడుతూ: వన్నాడా గ్రామం ఎగువ వీధిలో 13 కుటుంబాలు నివసిస్తున్నారు ఆ గ్రామంలో వెళ్ళటానికి, సుమారు రెండు కిలోమీటర్లు రోడ్డు సౌకర్యం లేక వన్నాడా ఎగువ వీధికి వెళ్ళటానికి అనేక ఇబ్బందులుపడవలసిన పరిస్థితి ఎదుర్కొంటున్నాం.గోమంగి నుండి కరుగోండా సుమారు 6 కిలోమీటర్లు రోడ్డు గత 20 సంవత్సరాల క్రితం ఫార్మేషన్ రోడ్డు పనులు చేసి వదిలేయడంతో 6 కిలోమీటర్ల రోడ్డు మొత్తం పాడైపోయి రోడ్డు ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి కనీసం ప్రజలు నడవడానికి కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. పంగళం గ్రామం నుండి వంక రాయి గ్రామానికి వెళ్లాలంటే రోడ్ సౌకర్యం లేక సుమారు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లాలంటే నరకయాతన పడవలసిన పరిస్థితి.పంగళం గాటి నుండి బొడ్డపుటు గ్రామానికి రోడ్డు సదుపాయం లేక సుమారు రెండు కిలోమీటర్ల వరకు ప్రజలు నడవవలసిన పరిస్థితి పరిస్థితి ఉంది. వన్నడ మెయిన్ రోడ్డు నుండి నేరేడుపుటు వరకు 1/2 కిలోమీటర్ రోడ్డు సదుపాయం లేక ఆ గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.పర్యటక ప్రాంతమైన పంగళం గ్రామానికి ఆనుకుని ఉన్న అన్నా, చెల్లెలు చెరువుకొండ రోడ్డు సౌకర్యం కల్పించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి.గోమంగి మెయిన్ రోడ్డు నుండి రావడికొండ 1/2కిలోమీటర్ రోడ్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. గోమంగి పంచాయతీ రోడ్డు లేని గ్రామాల ప్రజలు కష్టాలను తీర తీర్చి రోడ్డు రోడ్డు సమస్య పరిష్కరించాలని వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కొర్ర బొంజుబాబు, సన్యాసిరావు, కోటిబాబు, రామకృష్ణ, తదితరులు వన్నాడ ఎగువవీధి గ్రామస్తులు పాల్గొన్నారు.

# 66వార్డు లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక (మనసులోమాట )నవంబర్7 : 66 వార్డులో రెండు కోట్ల 50 లక్షల రూపాయల జీవీఎంసీ నిధులతో పెద్ద గడ్డలు సిసి డ్రైనేజీలు కల్వర్టు, సిసి రోడ్స్ కి సీతారాం నగర్ లో ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగినంది.పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ సీతారాం నగర్ లో ఉన్న 250 గజాల ప్రభుత్వ భూమిలో యువత గురించి బాక్స్ క్రికెట్ మైదానం ఏర్పాటు చేయాలని ఇంకా ఏమైనా పెండింగ్లో ఉంటే ఆ పనులన్నీ కూడా పూర్తి చేయాలని జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 66 వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ 66 వార్డు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోమాడ వాసు, జనసేన నాయకులు గంధం వెంకట్రావు జనసేన వార్డు అధ్యక్షులు పోలారవుతు వెంకటరమణ మైనార్టీ నాయకులు ఆన్సర్ వల్లి 66 వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి సాయిరాం మున్వర్ అన్వర్ మిశ్రా రమణారావు అలమంద ఖాదరవల్లి పోలాకి మహేష్ కుమార్ నెల్లి సాదు రావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు గూడెం సత్యనారాయణ,పెంటకోట పవన్ కుమార్, సరోజినీలత మరియు జీవీఎంసీ అధికారులు ఈ ఈ, డిఈ, ఏఈ గారు కూటమి నాయకులు పాల్గొన్నారు

# పిఆర్ టియు మరో సేవా కార్యక్రమంకు శ్రీకారం



**ఎస్. రాయవరం, నవంబర్ 7,(మనసులో మాట):**ఉపాధ్యాయ లుగా తమ వంతు విధినిర్వహణ చేస్తూ పేద విద్యార్థులు కు తమ వంతు సహకారం అందిస్తూ ముందుకుసాగుతున్న ఎస్. రాయవరం మండలంలోని పిఆర్ టియు ఉపాధ్యాయ సంఘం సభ్యులు మరో సేవా కార్యక్రమం చేపట్టారు.ఎస్. రాయవరం పిఆర్ టియు శాఖ అధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ కేంద్రం నిర్వహించటంతోపాటు పదవ తరగతి విద్యార్థులుకు అవసరమైన స్టడీ మెటిరయల్ పుస్తకాలును ఏటా ఉచితంగా అందచేస్తున్నారు. విద్యార్థులులో ఉన్న క్రీడాప్రతిభను గుర్తించేందుకు పోటీలను నిర్వహించడం విశేషం. మరో అడుగు ముందుకు వేస్తూ అల్లూరి జిల్లాలోని మారుమూల గిరజన గ్రామాల్లో ని పాఠశాల విద్యార్థులు కు అవసరమైన పుస్తకాలు, పలకలు, ఇతర అభ్యసన సామాగ్రిని సంఘం సభ్యులునుండి సేకరించి స్వయంగా ఆపాఠశాలలుకు వెళ్ళి విద్యార్థులు,అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులుకు అంద చేసారు. ఎస్. రాయవరం పిఆర్ టియు ప్రతినిధులు ఈ అభ్యసనాసామాగ్రిని మారుమూల సుదూర ప్రాంతంలో ఉన్న రాళ్ళగెడ్డ, కుడుముల, కోరుకోండ, బలపం, దిగజనభ పాఠశాల కు అందచేసారు. ఈసందర్భంగా ఈకార్యక్రమంకు సలహాలు అందచేసిన ఎ ఎస్ అర్ జిల్లా పిఆర్ టియు జిల్లానేత యు వి గిరి, చింతపల్లి మండలసంఘ అధ్యక్ష, కార్యదర్శులు ను ఎస్. రాయవరం ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక పిఆర్ టియు ప్రతినిదులు. లక్ష్మినారాయణ, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కేన్సర్ దినోత్సవం



**గూడెం/ సీలేరు నవంబర్ 07( మనసు లో మాట):**జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు, గూడెం కొత్త వీధి ఆసుపత్రి పరిధిలో గల రింతాడ 1 ఉప కేంద్రం లో కేన్సర్ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, , ప్రతి ఒక్కరూ కేన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉంటూ, వైద్య సిబ్బంది, ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. పరీక్షలు చేసుకోవడం వలన కేన్సర్ యొక్క లక్షణాలు ముందుగానే తెలుసుకుని, జాగ్రత్త పడటానికి, దోహద పడుతుంది, ఏ దశలు ఉందో, తెలుస్తోంది, కేన్సర్ మూడు రకాలు, (1)గర్భాశయం కేన్సర్, (2)నోటి కేన్సర్, (3)బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయం, కేన్సర్, కడుపులో ఎక్కువ నొప్పి రావటం, గర్భ సంచి నుంచి ఎక్కువగా రక్త స్రావం అవ్వటం, దీని లక్షణంలినోటి కేన్సర్‌లినాలుక పై తెల్లని మచ్చులు, ఎర్రటి మచ్చులు, నోటిలో పండ్లు, నోటి నుండి రక్తం పడుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్‌లిరొమ్ము భాగంలో, కనతలు, రొమ్ము భాగంలో చిన్నగా, పెద్దగా మార్పులు, రావటం, ఇవి కేన్సర్ యొక్క లక్షణాలు. ఈ వ్యాధిని, 1,2, దశలలో గురించ గలిగితే, ట్రీట్మెంట్ చేసుకోవటానికి, అవకాశం ఉంటుందని, కనుక ప్రజలు అందరూ హెల్త్ సిబ్బంది మీ ఇంటికి వచ్చినపూ డు, స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి, మరియు వారికి సాకరించండి . ఈ కార్యక్రమానికి పోతురాజు, శ్రావణి గారు, నిర్మల , హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, యోగిత, సచివాలయం పద్మ, ఆశలు, పాల్గొనడం జరిగింది.

# నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త విధానం



**గూడెం/సీలేరు నవంబర్ 07 ( మనసు లో మాట):**అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు, ఈ రోజు పెదవలస ఆసుపత్రి వైద్యాధికారులు ప్రుద్విష, చందన కుమార్ ఆధ్వర్యంలో , ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన కొత్త విధానం, డ్రోన్ సహాయం తో, దోమల నియంత్రణ కోసం, డ్రోన్ ద్వారా(బీటిఐ) ( డబ్లియ్ పి) మందు, పెదవలస చెరువులో డ్రోన్ సహాయం తో, (బీటి ఐ) ( డబ్లియ్ పి) అనే మందు పిచికారీ చేయడం జరిగింది. ఈ విధంగా డ్రోన్ సహాయం పిచికారీ చేయడం వలన దోమల లార్వా ను,పూర్తిగా తగ్గించడానికి , మలేరియా, డెంగ్యూ, చిగున్ గున్యా, వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా, ఉంటుంది. ఈ డ్రోన్ నూతన విధానాన్ని అన్ని ఆసుపత్రిలో , త్వరలో చేపట్టే అవకాశం ఉంటుందని అధికారులు తెలియ జేశారు. మరియు ఫ్రై డే, డ్రై డే, చేసి, ప్రజలకు, అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెదవలస డాక్టర్ ప్రుద్విష,చందన కుమార్ కే, పోతురాజు, మలేరియా టెక్నిషన్ సూపర్వైజర్, శ్రావణి వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

## నేల కొరిగిన విద్యుత్ స్తంభం
# తృటిలో తప్పిన ప్రమాదం



**ఎస్. రాయవరం, నవంబర్7,(మనసులో మాట):**ఎస్. రాయవరం మండలం వేమగిరి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ స్తంభం నేలకూలటంతో భారీ ప్రమాదం తృటిలోతప్పినట్లు ఆగ్రామస్తులు తెలిపారు. ఇటీవల కురిసిన భారీవర్షాలుకు కొండవాలు నుండినీరువచ్చినిల్వ ఉండటంతో స్తంభం వొరిగిందని, విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం గా వదలటంతో నేలకూలి విద్యుత్ తీగలు నేల పడినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులువిద్యుత్ సిబ్బంది కి సమాచారంఇవ్వటం తో విద్యుత్ సరఫరా నిలుపు చేసి విద్యుత్ తీగలును పక్కకుతొలగించారు.దీనితో ప్రమాదం తప్పినట్లుఅయ్యింది.

## ఏ ఆర్ కె 1 పీఎం జన్ మాన్ పథకం ద్వారా పివిటీజి గ్రామాల్లో పూర్తి స్థాయిలో
# అభివృద్ధి కార్యక్రమాలు



**అరకులోయ, నవంబర్ 7 (మనసులో మాట):** అరకులోయ అసెంబ్లీ పరిధిలో గలఅరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయితీ పరిధిలోని పి వి టీ జి గ్రామల్లో పీఎం జన్ మాన్ పథకంలో భాగంగా గ్రామాల్లో 11 రకాల మౌలిక సదుపాయలను ఆయాగ్రామాలకురోడ్డుకనెక్టివిటీ,సీసీ రోడ్డు, డ్రైనేజీ, అంగన్వాడీ భవనాలు, విద్యుత్ స్తంబాలు ఏర్పాటు మొదలైన సదుపాయం కల్పించాలని శుక్రవారం పాడేరు గ్రీవెన్స్ లో సుంకరమెట్ట సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు ఆధ్వర్యంలో పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు జి. బుజ్జిబాబు, పి.రంజిత్, పి. రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఫిడే ఆర్బిటర్ ఎస్ మణికంఠ రావుకు అభినందనలు




**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 07**: ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ సెక్రెటరీ ఎస్ మణికంఠరావు చెస్ లో ఎస్ఎన్ఎ చేసిన తర్వాత ఎఫ్ ఏ కోసం ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ నిర్వహించిన ఎఫ్ఎ పరీక్షలో దీక్షతో కృషితో పట్టుదలతో ఉత్తీర్ణుడై, మన విశాఖకు ఆరోవాడై నందున చాలా ఆనందంగా ఉందని డాక్టర్ రంగాల బాబురావు ప్రెసిడెంట్ ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్. బాలకృష్ణారావు చైర్మన్, ఉమామహేశ్వరరావు ట్రెజరర్, చిరంజీవి జాయింట్ సెక్రెటరీ, శ్రీకాంత్ సీఏవో పేర్కొన్నారు. విశాఖ జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, అంతర్రాష్ట్రస్థాయి చదరంగ పోటీలలో ఆర్బిటర్ గా సేవలు అందించారని వారు వెల్లడించారు. భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ఆర్బిటర్ అవ్వాలని కోరుకుంటున్నట్లు అభినందన వ్యక్తపరిచారు.

## జిల్లా వ్యాప్తంగా జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ
# ర్యాలీలు నిర్వహణ

**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 11:**జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవంలో భాగంగా ప్రతి మండల స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో గ్రామస్థాయిలో జిల్లా వ్యాప్తంగా గురువారం నాడు ప్రజలను అవగాహన కల్పించుటకు ర్యాలీలు మీటింగులు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగినదని జిల్లా కలక్టరు జిల్లా కలక్టరు ఎస్ రాంసుందర్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించదన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యంగా ప్రజల ఆరోగ్యంపై ద ృష్టి పెట్టి అందులోను క్యాన్సర్ల మీద ముందస్తుగా తనిఖీలు చేయటం ప్రారంభించినదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ, ఏఎన్ఎం, సిహెచ్ఓ, ఇంటింటికి వెళ్లి ప్రజలను క్యాన్సర్పై అవగాహన కల్పించి వారిని తనిఖీలు చేసి ఒకవేళ ప్రాథమిక లక్షణాలు ఉన్నచో జిల్లా స్థాయిలో ఉన్న ఆసుపత్రికి ఉచితముగా పంపటం మరియు చికిత్స అందించటం జరుగుతుందన్నారు. . గత సంవత్సరం ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 18 సంవత్సరాలు పైబడిన 15 లక్షల మందికి స్క్రీనింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా గత నెల రోజులుగా ఇంటింటికి తిరిగి అవగాహన చేయుట మరియు ప్రాథమిక లక్షణాలను గుర్తించుట జరుగుతోందన్నారు.. ప్రధానంగా నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సరు, గర్భాశయంయొక్క ద్వార క్యాన్సరు మీద అవగాహన కల్పించి ప్రాథమికంగా గుర్తించుట ముందస్తుగా నివారించుట జరుగుతుందని జిల్లాలో ఉన్న ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా కలక్టరు జిల్లా కలక్టరు ఎస్ రాంసుందర్ రెడ్డి కోరారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

### కూటమి ప్రభుత్వంలోనే

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



**అనకాపల్లి, నవంబర్ 7 (మనసు లో మాట):**అనకాపల్లి పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిదులుగా రాష్ట్ర అర్బన్ పైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డవెలఫ్మెంటు కార్పొరేషన్ ఛైర్మెన్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర పాల్గొని టీడీపీ శ్రేణులు, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్బంగా అనకాపల్లి మండలంలోనిఅక్కిరెడ్డిపాలెం, కశింకోట మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సమస్యలు, రేషన్ కార్డులు,ఇండ్ల స్థలాలు, పింఛన్లు, సిసి రోడ్లు, కాలువల కోసం వినతులు అందాయి. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి,శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రీ వెంకట సన్యాసి నాయుడు (బాబీ), 83 వ వార్డు టిడిపి ఇంచార్జీ బొద్దపు ప్రసాద్, 82 వ వార్డు టీడీపీ ఇంచార్జీ పోలారపు త్రినాధ్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మన్ బోలిశెట్టి శ్రీనివాసరావు, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జీ లు తలారి కాశీనాయుడు, బత్తుల రమేష్,ఆనాల తాతిలనాయుడు, అధికసంఖ్యలో టీడీపీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## 'వందేమాతరం' గీతం భారతీయుల్లో దేశభక్తిని, స్పూర్తిని రగిల్చింది



**విజయనగరం: (మనసులో మాట) నవంబర్ 11:**వందే మాతరం గీతంకు 150సం.లు పూర్తయిన సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో విజయనగరం పట్టణం కోట జంక్షను, పోలీసు సంక్షేమ పాఠశాల, పోలీసు పరేడ్ గ్రౌండులో నవంబరు 7న సమైఖ్యంగా జాతీయ గీతాన్ని ఆలపించి, జాతీయ సమైఖ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిధిగా హాజరై, జాతీయయోద్యంలో వందేమాతం గీతం భారతీయులమధ్య ఐక్యతను పెంచిందన్నారు.-భారతీయులను వందేమాతర గీతం సమైఖ్యపర్చిందన్నారు. భారత జాతీయోద్యంలో ఈ గీతం ఆలపించుట ద్వారా భారతీయుల మధ్య ఐక్యత,స్పూర్తిని రగిలించిందన్నారు. వందేమాతం గీతాన్ని భంకిం చంద్ర చటర్జీ 1870లో రచించారని, ఆనంద్ మఠ్ అనే నవలలో ప్రచురించడం జరిగిందన్నారు. బెంగాల్ రాష్ట్ర విభజన సమయంలోను, భారత స్వాతంత్ర్య సంగ్రామంలోను వందేమాతర గీతం భారతీయుల్లో దేశభక్తిని పెంపొందించిందన్నారు. జాతీయ నాయకులు చేపట్టిన విదేశీ వస్తువుల బహిష్కరణ ఉద్యమంలోను వందేమాతర గీతం భారతీయుల్లో ఉత్తేజాన్ని నింపి, స్వదేశీ వస్తువుల వినియోగం పెరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. వందేమాతం గీతానికి 150 సం.లు పూర్తయిన సందర్భంగా యువ తరాలకు గీతం ప్రాశస్త్యాన్ని వివరించి, భారతీయుల్లో జాతీయ సమైఖ్యతను పెంపొందించేందుకు మనమందరం ఒక్కట్కై గీతాన్ని ఆలపించడంతో భావి తరాల్లో దేశభక్తిభావం పెరుగుతుందని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, సిఐలు ఆర్.వి.ఆర్.కే.చౌదరి, టి.శ్రీనివాసరావు,సిహెచ్.సూరి నాయుడు, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు, టి.శ్రీనివాసరావు, పోలీసు సంక్షేమ పాఠశాలఉపాధ్యాయులు, వివిధ కళాశాలలు, పోలీసు సంక్షేమ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని,వందేమాతర గీతంను సమైఖ్యంగా ఆలపించారు.

# ఉపాధ్యాయుడిగా అవతారమెత్తిన కలెక్టర్



కలెక్టర్ రాంసుందర్ రెడ్డి శుక్రవారం గంట్యాడ మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ముందుగా తరగతి గదిలోకి వెళ్లి ఆంగ్ల ఉపాధ్యాయుడు డిజిటల్ స్క్రీన్ ద్వారా చెబుతున్న పాఠాన్ని విన్నారు. అదే పాఠాన్ని తాను కూడా కొంతసేపు విద్యార్థులకు బోధించారు. విద్యార్థులతో ముచ్చటించి వివిధ అంశాలపై ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజన

విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 7: ఆయన జిల్లాకు సర్వోన్నతాధికారి. మొత్తం యంత్రాంగాన్ని శాసించే అత్యుత్తమ ఉన్నతాధికారి. అయినప్పటికీ ఒక సామాన్య వ్యక్తిలా విద్యార్థులతోబాటు క్యూలో నిల్చొని భోజనం పట్టుకున్నారు. వారితో కలిసి నేలపైనే కూర్చొని భోజనం చేశారు. ఆయనే జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి. ఈ అరుదైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.జిల్లా పథకాన్ని పరిశీలించారు. తాను కూడా విద్యార్థులతో కలిసి క్యూల్కైన్లో నిల్చొని పల్లెంలో భోజనం పట్టుకున్నారు. వారితో కలిసి నేలపైనే కూర్చొని భోజనం చేశారు. ఆహారాన్ని రుచికరంగా తయారు చేయాలని, విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టాలని ఆదేశించారు.ఈ పర్యటనలో డిఈఓ యు.మాణిక్యంనాయుడు, తాహసీల్దార్ నీలంతేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### డిజిటల్ నేరానికి పాల్పడిన

# నలుగురు నిందితులు అరెస్టు

**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 7:** విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలో సైబరు మోసంకు పాల్పడిన నలుగురు ప్రధాన నిందితులను బొబ్బిలి పోలీసులు అరెస్టు చేసినట్లుగా గజపతినగరం పోలీసు స్టేషనులో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ వెల్లడిరచారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - బొబ్బిలి పట్టణంకు చెందిన చింతరమణ అనే ప్రభుత్వ టీచరుకు తే. ఈఏడాది సెప్టెంబర్ 15న సి.బి.ఐ. నుండి మాట్లాడతున్నామని సైబరు నేరగాళ్ళు ఆన్లైనులో వాట్సాప్ కాల్ చేసి, మానవ అక్రమ రవాణకు పాల్పడినట్లుగా, ఆధార్ కార్డునుదుర్వినియోగం చేసినందుకుగాను కేసు నమోదైనట్లు, డిజిటల్ అరెస్టు చేస్తున్నట్లుగా బెదిరింపులకుపాల్పడి, దఫదఫాలుగా రూ.22,18,000/- లను కాజేసినట్లుగా బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేయగా,బొబ్బిలి పోలీసులు గతనెల 9వ తేదీన కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసారని తెలిపారు.ఈ కేసులో సైబరు మోసంకు పాల్పడినట్లుగా చెన్నైకు చెందిన (ఎ-1) సునీల్ సుతార్ (23 సం.లు) (ఎ-2) సతీష్ (19 సం.లు) (ఎ-3) రాజేష్ పాల్ (26 సం.లు) (ఎ-4) డి.మహ్మద్ ఇరాన్ (21 సం.లు) అనేనలుగురు నిందితలను అరెస్టు చేసినట్లుగా తెలిపారు. ఈ కేసులో అరెస్టుకాబడిన నలుగురు నిందితులు మరో ప్రధాన నిందితుడు అయిన రాజస్థానుకు చెందిన వినోద్ చౌదరితో కలసి బెదిరింపులకు పాల్పడినట్లుగా విచారణలో వెల్లడయ్యిందన్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న వినోద్చౌదరిని అరెస్టు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, అతడిని కూడా త్వరలో అరెస్టు చేస్తామన్నారు. ఈకేసులో ఫిర్యాది పోగొట్టుకున్న నగదు, నిందితులకు చెందిన వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ అయినట్లుగాగుర్తించామని, ఈ నగదును ఫ్రీజ్ చేస్తున్నామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.ప్రజలు సైబరు మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబరు నేరగాళ్ళు ఫోనులు చేసి,మనం పంపిన ఒక పార్సిల్ మాదక ద్రవ్యాలున్నాయని, బయట ప్రాంతాల్లో చదువుకుంటున్న లేదా ఉద్యోగాలు చేస్తున్న పిల్లలు క్రిమినల్ కేసుల్లో ఇరుక్కున్నారని, పెద్ద మొత్తంలో లాటరీ గెలుచుకున్నామని, బెదిరింపులకు పాల్పడతారని, సిబిఐ లేదా పోలీసు అధికారులు, న్యాయమూర్తులవేషాల్లో వీడియో కాల్స్ చేసి, చివరకు మనకు సహాయపడుతున్నట్లుగా నమ్మించి పెద్ద మొత్తంలో నగదును వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయించుకుంటారన్నారు. ఈ కేసులో రూ.22,00,000 లను ఫ్రీజ్ చేశామన్నారు. ఇటువంటి నేరస్థులు ఎవరికైనా ఫోను చేసినట్లయితే వెంటనే సమాచారాన్ని స్థానిక పోలీసులకు లేదా 1930కు అందించాలని ప్రజలకు జిల్లా ఎస్పీవిజ్ఞప్తి చేసారు.ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి సిఐ కే.సతీష్ కుమార్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అభినందించారు.

### 7 ఏ ఆర్ కె3 మంచు వాకిట్లో

# అందాల అరకులోయ

### ఆంధ్ర ఊటీ ఆహ్లాదభరితులవుతున్న దేశ, విదేశ పర్యాటకులు



**అరకులోయ, నవంబర్ 7 (మనసులోమాట):** దేశ విదేశాల్లో పేరు ప్రఖ్యాతగాంచిన ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్రఊటి అందాల అరకులోయ మంచు ముసుగులో దర్శనమిస్తూ పర్యాటకులను స్థానికులను మంత్రముగ్ధులకు గురిచేస్తుంది. ప్రతి ఏడాది కార్తీక మాసంలో ప్రారంభంలోనే మంచు కురవడం సర్వ సాధారణం అయినప్పటికీ గతంలో ఎన్నడు లేని విధంగా ప్రతిరోజు దట్టంగా మంచు కురుస్తూ పర్యాటకులను స్థానికులను ఆనంద అనుభూతులకు గురిచేస్తుంది. అపర కాశ్మీర్ గా పేరు ప్రఖ్యాతలు పొందిన ఆంధ్రఊటి అందాలఅరకులోయ సీజన్ ప్రారంభంలోనే మంచు దుప్పటి కప్పుకుని పర్యటకులను స్థానిక ప్రజానీకానికి అబ్బుర పరుస్తూ ఆచార్యానికి గురిచేస్తుంది. గతంలో మంచు కురిస్తే ఉదయం ఏడు గంటలకు సూర్యోదయం కనిపించేది అయితే ప్రస్తుతం ఉదయం 10 గంటలు కావస్తున్న సూర్య దర్శనం లేక పట్టపగలే హెడ్లైట్లు వేసుకొని వాహనాలు నడపవలసిన పరిస్థితిలు ఈ ప్రాంతంలో నెలకొన్నాయని చెప్పక తప్పదు. దట్టంగా కురిసే మంచు వలనపర్యాటకులుఆహ్లాదభరితులు అవుతుండగా స్థానికులు సకాలంలో కూలి పనులకు వెళ్లలేక పలు ఆగచాట్లు పడుతున్నారు. ఇది ఇలా ఉండగా మంచు ముసుగులో దర్శనమిస్తున్న అరకులోయ అద్భుత అందాలను తిలకించి సందర్శకులుపులకించిపోతున్నారు. మంచు దృశ్యాలలో సెల్ఫీలు దిగుతూ తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.ఆంధ్రఊటి అరకులోయ అంటేనే ఒక అద్భుతమని ఈ అద్భుతానికి మంచు అందాలు తోడైతే మహా అద్భుతం అని సందర్శకులు గొప్పగా చర్చించుకుంటున్నారు. అరకులోయలో రెండు రోజుల విహారానికి వచ్చి ఇక్కడ అద్భుత అందాలు తిలకించి మరో రెండు రోజులుపొడిగించుకునిఆహ్లాదభరితంగా గడుపుతున్నామని పర్యాటకులుపేర్కొంటున్నారు.ఇటువంటి అద్భుత అందాల మధ్య ఎన్ని రోజులు విహరించిన అద్భుత అందాలను వర్ణించడం వర్ణనతీతమని పర్యాటకులు చెప్పుకుంటున్నారు.

## మండలానికి వెయ్యిమందికి తక్కువ కాకుండా ఉపాధి పని

### జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి




**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 11**:ప్రతిరోజూ మండలంలో కనీసం వెయ్యిమందికి తక్కువ కాకుండా ఉపాధిపనులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలుపై శుక్రవారం టెలీకానారేటన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు. పనుల పురరోగతిని తెలుసుకున్నారు.ఈ సమావేశమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధిహామీ పనుల వేగాన్ని పెంచాలని, పనిలో పాల్గొనే వేతనదారులను సంఖ్యను గణనీయంగా పెంచాల్సి ఉందని చెప్పారు. ముఖ్యంగా తక్కువ ప్రగతి ఉన్న మండలాలపై ప్రత్యేక ద ృష్టి సారించి, పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. వందరోజుల పనికల్పనలో వెనుకబడిన మండలాలపై అసంత ృప్తిని వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపడాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో ఫారం పాండ్స్ పనులను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. వచ్చేవారం నాటికి కనీసం 20 శాతం పనులన్కైనా మొదలు పెట్టాలని ఆదేశించారు. హార్టీ కల్చర్, అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, 12వ తేదీ తరువాత ఆమోదం తీసుకోవాలని సూచించారు. ఈ వారాంతానికి ఈ కెవైసి పనులను 95 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సరాసరి వేతనం పెంచేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకోవాలని, వారానికి కనీసం 10 రూపాయల్కైనా పెరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్లో డ్వామా పిడి ఎస్.శారదాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన గంగాధర్



**కొయ్యూరు, నవంబర్ 7 (మనసులో మాట):** తాడేపల్లి లోని వైసీపీ పార్టీ కార్యాలయంలో గురువారం విద్యార్థి విభాగం రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ నాయకులకు వైసీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి గంగాధర్ తెలిపారు. విద్యార్థుల సమస్యలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వంటి పలు ముఖ్యమైన అంశాలపై మాజీ ముఖ్యమంత్రి మాట్లాడారని చెప్పారు.కార్యక్రమం అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లోని మారుమూల గ్రామం అయిన కొత్తపల్లి గ్రామంలో ఉన్న నన్ను, పార్టీకి నేను చేస్తున్న సేవలను గుర్తించి వైసీపీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా నన్ను నియమించిన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు కు నేను ఎప్పుడూ ఋణపడి ఉంటానని, పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## జాతీయ స్థాయి కరాటేలో హుకుంపేట యువ సత్తా



**హుకుంపేట(మనసులో మాట) నవంబర్ 7:** మండలం సంతారి పంచాయతీ రూడి గ్రామానికి చెందిన తాంగుల రామ్ సాయి జాతీయ స్థాయి కరాటే పోటీలలో బ్రౌన్ బెల్ట్ కుమిటే విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. రామ్ సాయి విశాఖపట్నంలోని ఇండియన్ నేవీ అకాడమీ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు.అలాగే పాడేరు మండలం సలుగు పంచాయతీ చీడిమెట్ట గ్రామానికి చెందిన తామర్ల రమేష్ బాబు కూడా బ్రౌన్ బెల్ట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఇతను సబ్బవరం ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో చదువుతున్నాడు.ఈ విషయం గురించి వరల్డ్ ఫునాకోషి షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ (వఫస్కో) జిల్లా కోచ్ నందదొర రామారావు పత్రిక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం గర్వకారణమని ఆయన అభినందించారు. ఇంకా మరెందరో విద్యార్థులు క్రీడా రంగంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.విజయవాడ రవీంద్ర కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన "నిస్కిన్ యంక్ అకాడమీ ప్రెజెంటద అమ్మ కప్ 2025" నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్లో ఈ యువకులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలను టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు ప్రారంభించారు.కోచ్ నందదొర రామారావు వీరి శిక్షణనందించి అభినందనలు తెలిపారు



## పోలీసు సిబ్బంది సంక్షేమంపై చర్చించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, నవంబర్ 07 (మనసులో మాట):** అనకాపల్లి జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సంఘం సభ్యులు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమాల విస్తరణపై సానుకూల చర్చలు జరిపారు.ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తూ ఈ ఏడాది ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు సంఘం తరపున ప్రతిపాదనలు సమర్పించారు. జిల్లా ఎస్పీ శ తుహిన్ సిన్హా ఉత్సాహంగా స్పందిస్తూ, పోలీస్ కుటుంబాలకు అండగా నిలిచే కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ప్రకటించారు. అదేవిధంగా, భవిష్యత్తులో కూడా సిబ్బంది శ్రేయస్సుకు దోహదపడే ప్రణాళికలు రూపొందించేందుకు సంఘం పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో సంఘ అధ్యక్షుడితో పాటు ఎస్సై శేషగిరి రావు, సత్యనారాయణ, అచ్చయ్య, శేషాద్రి, శ్రీధర్, లలిత, మల్లేశ్వరి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణంలో వందేమాతరం ర్యాలీలు




**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 7**: పట్టణంలోని అయ్యకోనేరు ఉత్తరగట్టు మహారాజనగరపాలక ప్రాథమిక పాఠశాలలో వందేమాతరంగీతం 150 ఏళ్ళు అయిన సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయుడు ఎం.లక్ష్మణరావుఆధ్వర్యంలో రాలీనిర్వహించారు. మహారాణిపేటలోని పలువీధుల గుండా రాలీలోపాల్గొన్న విద్యార్థులు అధ్యాపకులతోకలసి వందేమాతరం గేయం ఆలపించారు. జాతీయజెండాలు చేతపట్టి జైభారత్ అంటునినదించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశాన్ని ఒకేపదజాలంతో దేశభక్తిని, ఒకేజాతి భావజాలాన్ని తెలిపే పదజాలం వందేమాతరం .1875లో బెంగాలీరచయిత బకించంద్రఛటర్జీ రాసిన వందేమాతరం గీతం భారతీయులలో నినాదమైందని ప్రజలలో ఐక్యతను పెంచిందని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయినులు ధవళ వరలక్ష్మి, డి.సుజాత, ఎంకె.మాలతి, కె.రాజయ్య,ఎం.శ్రీరామమూర్తితదితరులుపాల్గొన్నారు. ఇదిలా వుండగా భారతదేశ జాతీయగీతం వందేమాతరం .దేశభక్తితో బెంగాలీరచయిత బంకీం చటర్జీ 1875 నవంబర్ 7న రచించి150ఏళ్ళుఅయిన నేపద్యంలో విజయనగరం పట్టణంలోని అయ్యకోనేరు గట్టు విజ్ఞాన భారతి హైస్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులతో రాలీ నిర్వహించారు. విద్యార్థులు ఘోష్,వేణుగానవాద్యాలతో పయనించగా పాఠశాల కరస్పాడెంట్ జివెంకటపతిరాజు.ప్రధానోపాధ్యాయిని విమల, పతివాడ రాజేష్, ఉమాశంకర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అనకాపల్లి అయ్యప్ప స్వామి

# భక్తులకు అన్నదానం



**అనకాపల్లి, నవంబర్ 7 (మనసు లో మాట)**:అనకాపల్లి గవరపాలెం పార్క్ సెంటర్ లోని రైతు సంఘం అయ్యప్ప స్వామి ఆశ్రమం లో భక్తులకు అన్నదాన కార్యక్రమానికి అనకాపల్లి టీడీపీ ఇంచార్జ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలెఫ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర తదితరులు అయ్యప స్వామి ని దర్శించుకొని పూజలు జరిపారు. అనంతరం శ్రీ గౌరీ సంఘం అయ్యప్ప స్వామి భక్తుల అన్నదాన కమిటీ కి ఏభై వేల రూపాయలు విలువ చేసే బియ్యం బస్తాలు,నూనె డబ్బాలు రైతు సంఘం ఆశ్రమం తరుపున అందజేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల పూర్ణ చందరావు, కొణతాల జగ్గారావు నాయుడు, పీలా రాముడు, కొణతాల పాండు,మద్దాల నారాయణరావు,మళ్ళ సంతోష్, పొలిమేర నాయుడు, కొణతాల అప్పలరాజు,కాంద్రేగుల సురేష్,బుద్ధ రాజేష్,కాంద్రేగుల రమణ అప్పారావు పాల్గొన్నారు.

### అధ్వాన్న రోడ్లను అర్జంట్ గా

# నిర్మించండి

**చోడవరం ,నవంబర్ 07(మనసులో మాట ):** అధ్వాన్నంగా మారి ప్రజలకు నరకయాతన చూపుతున్న రోడ్లను తక్షణమే పువర్నర్మించాలని బహుజన సమాజ్ పార్టీ అనకాపల్లి జిల్లా ఇంచార్జీ సూదికొండ మాణిక్యాలరావు డిమాండ్ చేశారు . చోడవరం కేంద్రం గా ఇటు అనకాపల్లి, విశాఖపట్నం అటు మాడుగుల, పాడేరు, నర్సీపట్నం ప్రాంతాలకు పోయే రహదారుల తక్షణ నిర్మాణాలను కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో పన్నెండు రోజులుగా స్థానిక మండల రెవెన్యూ అధికారి కార్యాలయం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నారు . శుక్రవారం పట్టణంలో జరుగుతుంది దీక్షా శిబిరాన్ని మాణిక్యాలరావు దళిత బహుజన ఆదరణ సేవా సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి సత్యారావు తో కలసి సందర్శించారు . అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల దుస్థితి ని నిరసిస్తూ అకుంఠిత దీక్ష తో అలుపెరగని పోరాటం చేస్తున్న ఆమ్ ఆద్మీ పోరాట యోధులకు తమ సంఘీభావం తెలిపారు . ఈ సందర్భంగా ఆందోళనకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు వేలాదిమంది ప్రయాణీకులు రాకపోకలు సాగించే ప్రధాన రహదారులు ఛిన్నాభిన్నం కావడంతో దారుణంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు . దారి పొడవునా పెద్ద పెద్ద గోతులతో, కంకరతేలిన రాళ్లరోడ్డుతో, దుమ్ము ధూళి తేలిపోతు వాహనాలు నడపడం కత్తి మీద సాముగా మారిపోయింది ఆంధోళన వ్యక్తం చేశారు . కొద్ది నిమిషాల వ్యవధిలో చేరుకోవలసిన గమ్యస్థానాలు రోడ్ల అధ్వానం కారణంగా గంటల సమయం తీసుకోవడం, గంటల తరబడి ట్రాఫిక్ జామ్ లు పరిపాటిగా మారాయని వాపోయారు. ప్రభుత్వం రహదారుల మరమ్మతులు పట్ల నిర్లక్ష్యం వహించడం అత్యంత ఆవేదనను కలిగిస్తుందన్నారు. ఏప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే అది ఆ ప్రాంత రోడ్ల అభివృద్ధి పై ఆధారపడి ఉంటుందన్న సంగతి గుర్తెరగాలన్నారు. రహదారులు సాఫీగా ఉంటే రాకపోకలు సజావుగా సాగి వ్యాపారాలు విస్తరించి ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి ముందుకు సాగు తుందన్న వాస్తవం పాలకులకు తెలియనిదా అని ప్రశ్నించారు . ప్రభుత్వం యుద్ధము ప్రాతిపదికన ప్రధాన రహదారుల నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాగా 12వ రోజు నిరవధిక దీక్ష లో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరినాధ్ బాబు, చోడవరం నియోజకవర్గ కన్వీనర్ వేగి మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు .

## విజయనగరం జిల్లాకి ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి కావాలి



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 7:** విజయనగరం,శ్రీకాకుళం, పార్వతీపురం జిల్లాల్లో పెరుగుతున్న క్యాన్సర్ బాధితులను ఆదుకోవడానికి విజయనగరం కేంద్రంగా ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి కోసం మూడు జిల్లాలలోని ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు,కృషి చెయ్యాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ కోరారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం నేపద్యంలో జిల్లా పౌర వేదిక కార్యాలయంలో ప్రత్యేక కరపత్రాలను విడుదల చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ నివేదికలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి విజయనగరం ముందు వరుసలో ఉందని,శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా, విజయనగరం జిల్లాలోని క్యాన్సర్ బాధితులు సమయానికి సరియైన వైద్యం అందక ఆర్థిక ఇబ్బందులతో ప్రాణాలు కోల్పోతున్నారని చాలా కుటుంబాలు వీధిన పడిపోయాయని ముఖ్యంగా మహిళల్లో గర్భాశయ ముఖద్వార మరియూ రొమ్ము క్యాన్సర్ లు విపరీతంగా పెరిగిపోయాయని, విజయనగరం జిల్లా కేంద్రం గా కీమోథెరపీ,రేడియో థెరపీ, క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలు అత్యవసరమని,ప్రారంభ దశలో గుర్తించి వైద్యం చేయించుకుంటే మంచిదని,విజయనగరం జిల్లాలో ప్రతి 50 ఇళ్ళకి ఒక క్యాన్సర్ రోగి ఉన్నట్టు నివేదికలు చెపుతున్నాయని భీశెట్టి అన్నారు,యువగళం పాదయాత్ర లో తెలుగుదేశం పార్టీ నాయకుడు,ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తాము రాష్ట్రంలో అధికారంలో కి వస్తే విజయనగరం జిల్లాలో ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి ని నిర్మిస్తామని బొబ్బిలి, గంట్యాడ బహిరంగంగా సభల్లో ప్రకటించారని భీశెట్టి అన్నారు,ఈ సమావేశంలో పౌర వేదిక జిల్లా కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,మాత భూమి సేవాసంఘం కార్యదర్శి ఇప్పిలి సన్యాసిరావు, గోపి,వెలిశెట్టి లక్ష్మణరావు,భీంపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పివిఎస్ఎస్వి ప్రసాద్



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 7:** వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి గత 30 దశాబ్దాలుగా నిరంతరం కృషిచేస్తున్న పి.ఎస్ఎస్.వి.ప్రసాదరావుకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపియుడబ్ల్యుజె) యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బాధ్యతలు అప్పగిస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ నేపధ్యంలో శనివారం స్థానిక జిఎస్ఆర్ సమావేశ మందిరంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ కట్టుబడే ఉన్నానని మరోసారి ప్రకటించారు. అలాగే విజయనగరం జర్నలిస్టుల కోసం సంక్షేమ సంఘానికన ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎవరికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారని వారి ఐక్యత వల్ల నేను ఈపదవిలోకి రావడం జరిగిందని తెలిపారు. చిన్నపత్రికల సమస్యలని సమాచార శాఖ ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టానని సాధ్యాసాధ్యాలతో వాటిని కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అక్రెడిటేషన్ కమిటీ రాష్ట్ర యూనియన్ కమిటీల్లో జిల్లాకి ప్రాధాన్యత కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పదవి ఒక బాధ్యతగా భావించి పనిచేస్తానని తెలియజేశారు. ఈ నెలలో జరగబోయే జర్నలిస్టుల వనభోజన సమయానికి కొన్ని కార్యక్రమాలను కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పివిఎస్ఎస్వి.ప్రసాదరావుని యూనియన్ సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఈ సభ్యులు ఎం.ఎస్.ఎస్.రాజు, కౌన్సిల్ సభ్యులటి.రాధాకృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు వేదుల సత్యనారాయణ, జిల్లా కమిటీ అధ్యక్షులు మహపాత్రో, కార్యదర్శి డేవిడ్రాజు, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు పంచాది అప్పారావు, చిన్నపత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు కె.జె.శర్మ, విజయనగరం జర్నలిస్టు సంక్షేమ సంఘ అధ్యక్షులు లింగాల నరసింగరావు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయం సిబ్బందికి శానిటేషన్ విధులు



**ఎస్. రాయవరం, నవంబర్ 7,(మనసులో మాట):**సచివాలయ సిబ్బందికి ప్రతిరోజు శానిటేషన్ విధులు అప్పగించాలని,గ్రామంలో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ద చూపాలని ఎస్. రాయవరం ఎంపిడిఓ పి. మీనాకుమారి ఆదేశించారు. దార్లపూడి సచివాలయంలో శుక్రవారం గ్రామకార్యదర్శి, పారిశుద్ధ్య సిబ్బంది, సచివాలయ సిబ్బందితో ఎంపిడిఓ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఇంటిపన్నులు సకాలంలో వసూలు చేయాలని, సంపద తయారీ కేంద్రాలు నిర్వహణ పై శ్రద్ధ చూపాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ సుభాషిణీ, గ్రామకార్యదర్శి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి అఖండ నామ సంకీర్తన



**కె కోటపాడు, నవంబర్ 7 ( మనసులో మాట ):** సత్య సాయి శత వర్ష వేడుకలలో భాగంగా 8న. నిర్విరామ అఖండ నామ సంకీర్తన కార్యక్రమం జరుగుతుందని కన్వీనర్ బండారు నారాయణ పాత్రుడు అన్నారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా శత వర్ష వేడుకలలో భాగంగా జరుగుతున్న " ప్రపంచవ్యాప్త అఖండ నామ సంకీర్తన ( భజన) కార్యక్రమం మండల కేంద్రం కోటపాడు కోదండ రామాలయంలో గల సత్యసాయి మందిరంలో శనివారం సాయంత్రం 6 గంటలకు స్వామి గారు కార్యక్రమాలతో ప్రారంభమై నిర్విరామంగా 24 గంటల పాటు భజన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. కోటపాడు సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి మండలంలో సత్యసాయి భజన మండలి సుమారు 15 గ్రామాల నుండి భక్తులు విచ్చేసి ఈ అకౌంట్ నామ సంకీర్తనలో పాల్గొంటారని తెలిపారు. ఈ సత్యసాయి భక్తి కార్యక్రమానికి భక్తులు ప్రజలు విచ్చేసి స్వామివారి అనుగ్రహం పొందుతారని కన్వీనర్ నారాయణ పాత్రుడు తెలిపారు.

## మెనూ అమలు చేయకపోతే కఠిన చర్యలు తప్పవు



**హుకుంపేట నవంబర్ 07( మనసులో మాట ):** హుకుంపేట మండలంలోని ఉప్ప గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో సహాయక గిరిజన సంక్షేమ అధికారి జి. అఖిల శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న భోజన నాణ్యత, టాయిలెట్ పరిశుభ్రత, హాస్టల్ పరిస్థితులు, మెనూ అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏ.టి.డబ్ల్యూ జి.అఖిల మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన మరియు రుచికరమైన భోజనం అందించడం ప్రతి పాఠశాల నిర్వాహకుల బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం ఆమోదించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, దానిలో ఏవైనా మార్పులు లేదా నిర్లక్ష్యాలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల ప్రాంగణం, వంటశాల, స్టాక్ రూమ్‌లను స్వయంగా పరిశీలించి అందులోని పదార్థాల నిల్వ విధానాలను, ఆహార పదార్థాల గుణాత్మకతను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశమై విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలపై సూచనలు చేశారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో మెనూ చార్ట్‌ను స్పష్టంగా అతికించి, విద్యార్థులు మరియు సిబ్బంది చూసేలా ఉంచాలని ఆమె ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు మంచి విద్యతో పాటు ఆరోగ్యవంతంగా ఎదగాలంటే పాఠశాలల్లో అందించే భోజన నాణ్యత అత్యంత కీలకమని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం, సురక్షిత నివాస సదుపాయాలు కల్పించడమే గాక, విద్యార్థుల మనోభావాలను అర్థం చేసుకుని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండేలా పాఠశాలలు పనిచేయాలి. ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించకపోతే చర్యలు తీసుకోవడం తప్పదు" అని అన్నారు. ఈ తనిఖీలతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా స్పందించగా, అధికారులు ఆమె సూచనలను పాటించేందుకు హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**హుకుంపేట (మనసులో మాట ) నవంబర్ 7:** హుకుంపేట మండలంలోని తెలుగుదేశం పార్టీ అరకు ఇన్‌చార్జి ఏపీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన "స్పందన" కార్యక్రమంకు ప్రజల నుంచి విశేష స్పందనలభించింది.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దొన్ను దొర అన్నారు "ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ తరహాలో స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. గిరిజన ప్రాంతాల్లో ఎదురవుతున్న సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం."ఆయన ఇంకా పేర్కొంటూ ం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తున్నదని, మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం అందరూ సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. "పార్టీకి అంకితభావంతో కష్టపడి పనిచేసే వారికి తప్పక గుర్తింపు, పదవులు దక్కుతాయి" అని అన్నారు.ఇక రానున్న స్థానిక ఎన్నికలపై దృష్టి సారించాలని, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల గెలుపుకోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని దొన్ను దొర పిలుపునిచ్చారు. "టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామస్థాయి అభివృద్ధి పనులు వేగంగా సాగుతాయి, అభివృద్ధికి చార్జింగ్ అవుతుంది" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు శతక బొంజు బాబు, మండల ప్రధాన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాన్ తర్వాత పంటల నష్టం: మడుతూరు రైతులు అధికారంపై ఆగ్రహం



**అచ్యుతాపురం, నవంబర్ 7 మనసులో మాట:**ముంతా తుఫాన్ దాటిపోయి పది రోజులు గడిచినా అచ్యుతాపురం మండలంలోని మడుతూరులో పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. తుఫాన్ కారణంగా బొప్పాయి, మిరప, అరటి తోటలు పెద్దఎత్తున దెబ్బతిన్నాయి. వర్షాల అనంతరం భూమి తేమను నిలుపుకోలేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతుల పంట నష్టాన్ని పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు, సీఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు గురువారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు సుమారు 30 నుండి 50 ఎకరాల మేర పంటలు తుఫాన్ ప్రభావంతో నాశనమయ్యాయని గుర్తించారు."తుఫాన్ దెబ్బకు పంటలునేలమట్టమయ్యాయి. కానీ అధికారులు ఒక్కరూ గ్రామానికి రాలేదు. వ్యవసాయ, హార్టికల్చర్, రెవెన్యూ శాఖలు ఎలాంటి అంచనా వేయకపోవడం రైతులను తీవ్రంగా నిరాశపరుస్తోంది. త్వరగా నష్టపరిహారం నమోదు చేయకపోతే ఎంఆర్ఓ కార్యాలయాన్ని ముట్టడించాల్సి వస్తుంది" అని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తోట వెంకటేశ్వరరావు, నడిపూరి సోములు, మోటు భద్రాద్రి, నడుపురి నాగేశ్వరరావు, పప్పల రాము, చిన్ని నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు



నర్సీపట్నం ,నవంబర్ 7 (మనసులో మాట) నియోజకవర్గం, నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం ఈనాటికి బక్రీ చంద్ చటర్జీ రచించిన వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈరోజు నర్సీపట్నం లో గల పాఠశాలలు, మరియు కళాశాలలో సామూహిక వందేమాతర గేయాన్ని విద్యార్థిని, విద్యార్థులు మరియు యువతీ, యువకులతో ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు శీరం రెడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతర గీతం స్వాతంత్ర సమరయోధులకు ఉత్సాహాన్నిస్తూ భారతదేశానికి స్వాతంత్రం రావడానికి ఈ గీతం ఎంతో తోడ్పడిందని దీనిని రచించిన బక్రీద్ చంద్ చటర్జీ గారికి ధన్యవాదాలు తెలిపారు. వందేమాతర గీతంలో ఉన్న అర్థాన్ని ఆయన యువతి యువకులకు వివరించి ప్రతిరోజు ప్రతి ఒక్కరూ కూడా తమ పాఠశాలలు మరియు కళాశాలలో ఈ గీతాన్ని ఆలపించాలని తెలిపారు. తరువాత స్వదేశీ ఉద్యమంలో భాగంగా భారత ప్రభుత్వం తీసుకున్న విదేశీ వస్తువులు వద్దు స్వదేశీ వస్తువులు ముద్దు అనే కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోగల శారదానగర్లో ఇంటింట ప్రచారం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కిల్లాడ సత్యనారాయణ గారు ప్రారంభించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ స్వదేశీ వస్తువులు వాడడం వలన మన దేశం అగ్రదేశాలైన అమెరికా రష్యా చైనా తదితర దేశాలతో పాటు ఆర్థికంగా పోటీ పడొచ్చని అంతేగాక స్వదేశీ వస్తువులు మనదేశంలోనే తయారు అవుతాయి కాబట్టి తద్వారా మన దేశంలో ఉన్న నిరుద్యోగాన్ని కూడా వెళ్లగొట్టొచ్చని తద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు బాసటగా నిలుస్తుందని కావున ప్రతి ఒక్కరూ కూడా స్వదేశీ వస్తువుల్ని వాడాలని విదేశీ వద్దు స్వదేశీ ముద్దు అని ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది ఈ పై రెండు కార్యక్రమాలు భారతీయ జనతా పార్టీ నర్సీపట్నం అర్బన్ కన్వీనర్ బోనం అప్పన్న దొర ఆశ్రయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ నిద్ర శ్రీను, సీనియర్ నాయకులు బొలెం శివ, యువ మోర్చా నాయకులు గవరెడ్డి త్రినాథ్, మాకవరపాలెం మండలం అధ్యక్షులు మద్రి నాయుడు, అరవింద రాజు, ఆంజనేయ మూర్తి, సత్యనారాయణ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆర్థిక సహాయంతో



**మునగపాక, నవంబర్ 7, మనసులో మాట:**యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక గ్రామంలో ఉన్న రైతులు ,మహిళలు సాయంత్రం తర్వాత పాలు పట్టుకుని ఇంటికి మరియు పాలకేంద్రానికి వెళ్తున్న సమయంలో చీకటిలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ , రాజకీయాలకు అతీతంగా సొంత నిధులతో 12 మూల సంఘాలకు వీధి దీపాలను ఏర్పాటు చేస్తానని గత నెలలో జరిగిన మునగపాక రైతు సంఘం సమావేశంలో హామీ ఇచ్చారు. ఆ హామీని నేటి రోజు నెరవేర్చారు. యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక గ్రామంలోని ములబంద గోడి రైతు సంఘానికి స్వయంగా వెళ్లి, అక్కడి రైతులతో కలిసి సొంత నిధులతో వీధి దీపాల ఏర్పాటు చేపట్టారు. రాత్రి నాటికి దీపాల అమరిక పూర్తవ్వడంతో, సాయికృష్ణ రైతు సంఘం సభ్యులతో కలిసి వీధి దీపాలను స్విచ్ ఆన్ చేశారు. చేల దాకా వెలిగిన లైట్లతో గ్రామం ప్రకాశమానమై, ప్రజల్లో ఆనందం నెలకొంది. సాయికృష్ణ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో పాటు, ప్రజల అవసరాలను గుర్తించి సొంత నిధులతో చేసిన ఈ సేవా కార్యక్రమానికి గ్రామ ప్రజలు, ముఖ్యంగా ములబంద గోడి రైతులు మరియు మునగపాక రైతు సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సాయికృష్ణ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, గ్రామా శాఖ అధ్యక్షుడు దాడి శివ, ములబంద గోడి రైతు సంఘం అధ్యక్షుడు తెలుగు దొడ్డి నుకరాజు, కార్యదర్శి దాడి శివ నాగ అప్పారావు, సురిసేట్టి దుర్గినాయుడు, సురిసేట్టి శ్యాం మరియు ములబంద గోడి రైతులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి, ప్రజా సేవ పట్ల నిబద్ధతతో ఉన్న కర్రి సాయికృష్ణ గారి ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో విశేషంగా ప్రశంసలు అందుకుంది.

## స్వాతంత్రోద్యమ స్ఫూర్తి వందేమాతర గీతం

భారతదేశ జాతీయగీతం వందేమాతరంను బకించంద్ చటర్జీ రచించి నేటికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అనకాపల్లి దాడి వీరునాయుడు కళాశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ద్వారపురెడ్డి పరమేష్ మాట్లాడుతూ వందేమాతర గీతాన్ని 1875వ సంవత్సరంలో భకించంద్ చటర్జీ రచించారని భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో దేశభక్తిని పెంచడంలో ఈ గీతం ఎంతో కీలక పాత్ర పోషించిందని అన్నారు. కళాశాలకు చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ గేయాన్ని అనేక సార్లు నిషేధించినప్పటికీ దేశ ప్రజలలో నిరంతరం స్ఫూర్తిని రగిలిస్తూ దేశ స్వాతంత్రానికి ఒక దిక్సూచిలా నడిచిందని అన్నారు. ఈ గేయానికి సంగీతాన్ని సమకూర్చి ప్రజలందరూ పాడుకునే విధంగా వాడుకులోకి తీసుకువచ్చిన ఘనత రవీంద్రనాద్ టాగూర్ గారికి దక్కుతుందన్నారు. అంతటి మహోన్నతమైన పూర్తి గేయాన్ని నేర్చుకొని ప్రజలందరూ గుర్తుపెట్టుకుని ప్రతిరోజు పటిస్తూ ఉండాలన్నారు. అలా 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవడం జరిగిందని ఆనాటి స్వాతంత్ర్యాన్ని మనం ఈనాటికి అనుభవిస్తున్నామని అన్నారు. మన దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా నిరంతరం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. దేశాన్ని ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశముగా నిలపడానికి ఆయన అనేక సంస్కరణలను చేపట్టి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. దేశభక్తి యొక్క స్ఫూర్తిని విద్యార్థులలో పెంపొందించాలని ఉద్దేశంతో నరేంద్ర మోడీ ఈరోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అదేవిధంగా విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించే విధంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లను ఏర్పాటు చేసి వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వాటిలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, ఎం జె పి కొండలరావు, జి భానుమతి, స్వరూప్, కళాశాల ప్రిన్సిపల్ కే. రమేష్, అధ్యాపకులు ఎస్ఆర్ జమీర్, యు. నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో
## డి. పి. ఎన్. విద్యార్థి ప్రతిభ



**కశింకోట, నవంబర్ 7 ( . మనసులో మాట):**ఈ నెల 4వతేది నుంచి 6వతేది వరకు విజయవాడ (ఎన్. టి. అర్. జిల్లా ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన 69వ ఎస్. జి. ఎఫ్. అండర్ 17 బాలుర కుస్తీ పోటీలలో పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థి షేక్ అబ్దుల్ అజీజ్ ఖాదరి షా రజిత పతకము సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. జె. వి. ప్రసాద్ తెలిపారు. ఈ విద్యార్థినిని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వి. ప్రభాకర్, పి. కమల, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నక్కా నాగమణి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## టెన్త్ పరిక్ష కేంద్రాలను పరిశీలించిన శ్రీధర్ రెడ్డి




**అచ్యాతాపరం నవంబర్ 7 మనసులో మాట,:** మండల కేంద్రమై అచ్చుతాపురం జిల్లా పరిషత్ హెస్కుల్ పదవతరగతి పరీక్ష కేంద్రాలను అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంటు ఎగ్జామ్స్ ఏ శ్రీధర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు పాఠశాల కమిషనర్ విజయరామరాజు ఆదేశాల మేరకు జిల్లాలోని ఉన్న పరిక్షాకేంద్రాలను పరిశీలిస్తున్నట్టు ఆయన తెలిపారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో డెస్కులు, విద్యుత్, మంచినీటి సౌకర్యం తోపాటు ఫ్యాన్లు తదితర అంశాలను పై ఆరా తీసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రదానోపాద్యాయులు, తదితరులు పాల్గోన్నారు

## ఉపాధి బకాయి బిల్లులు చెల్లించాలి



**దుంబ్రిగుడ, నవంబర్ 7, (మనసులో మాట):** ఉపాధి హామీ పథకం పనులు చేసిన ఉపాధి కూలీలకు బకాయి పడ్డ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆదివాసీగిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండల, పంచాయతీ పరిధిలో గల గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన గోతులు,మొక్కలు నాటిన పనుల బకాయిలు బిల్లులు అందక ఉపాది కూలీలు ఆర్థకలితో ఇబ్బందులు పడుతున్నారన్నారు.సుమారు తొమ్మిది వారాలు చేప్పట్టిన బకాయిలు బిల్లులు చెల్లించాలని అయన కొరారు.ఈ కార్యక్రమంలో పి మోహన్ దాస్,సద్దు,దనుర్జాయ్,జగన్నాధం పాల్గొన్నారు.

### అద్వాన రహదారులపై
## మండిపడ్డ అధికార పార్టీ ఎంపీటీసీలు

**రావికమతం నవంబర్ 7( మనసులో మాట):** మండలంలో అద్వాన రహదారులు నరకాన్ని తలపిస్తున్నాయని,అధికారపార్టీకి చెందిన ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ, తట్టబంద సర్పంచ్ గోకివాడ రమణ మండల సర్వ సభ్య సమావేశంలో ధ్వజమెత్తారు.. ఎంపీపీ పైలరాజు అధ్యక్షతన శుక్రవారం మండలపరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్బంగా వీరు మాట్లాడుతూ బి. ఎన్ రోడ్డు, రావికమతం నుంచి తోటకూరపాలెం ఆర్ ఈ సి రోడ్డు గతుకులమయంగా మారిందని ఎన్నిసార్లు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని, సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలే ప్రభుత్వ చేతగానితనాన్ని విమర్శించడంతో ప్రతిపక్ష ఎంపీటీసీ సర్పంచ్ లు విస్మయం వ్యక్తం చేశారు. పాఠశాల భవనం శిదిలమై ,ప్రస్తుతం దేవాలయం లో పాఠశాలను కొనసాగిస్తున్నామని ఫిర్యాదు చేసిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదని సర్పంచ్ రవికుమార్ మండిపడ్డారు. కొత్తకోట పి హెచ్ సి లో రెండో వైద్యాధికారి సక్రమంగా విధులకు హాజరు కాలేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తనిఖీలు గుర్తించినప్పటికీ ఈ వైద్యాధికారిపై ఎటువంటి చర్యలు లేకపోవడంపై , ఎంపిటిసి దేవా ఆగ్రహం వ్యక్తం చేశారు. తట్టబంద పంచాయతీ శివారు బూరుగుపాలెం గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు గుర్రై నెలలు గడుస్తున్నా ఏ ఈ పట్టించుకోలేదని తట్టబంద సర్పంచ్ గోకివాడ రమణ ఆరోపించారు. గత సర్వ సభ్య సమావేశంలో ప్రతి ఎరువుల దుకాణాలు ముందు ధరలు, వివరాలు తెలిపే బోర్డు లు ప్రదర్శించాలనన్న డిమాండ్ చేసాను నేటికీ అమలు కాలేదని రావికమతం ఎంపీటీసీ వేపాడ లక్ష్మి నాగేశ్వరరావు ఆక్షేపించారు. అక్రమ కట్టడాలు, బెల్ట్ షాప్ లపై చర్యలు కు, సంబంధిత అధికారులు కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వైస్ ఎంపీపీ భవాని ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు .. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలు ఉన్నతదికారులకు తెలియజేసి తగిన చర్యలకు కృషి చేస్తా మని ఎంపీడీఓ మహేష్ తెలిపారు ఈకార్యక్రమంలోతహసీల్దార్ అంబేద్కర్, డిప్యూటీ ఎంపీడీఓ స్వామి, వైస్ ఎంపీపీ భవాని ప్రసాద్, దంట్ల రమణ,మండల శాఖ అధికారులు, ఎంపీటీసీ, సర్పంచ్ లు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

శనివారం 8 నవంబర్ 2025





కాకినాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# వందేమాతరం

## గీత రచనకు ఘనంగా 150 సంవత్సరాల వేడుకలు

**కాకినాడ (మనసులో మాట) నవంబరు 7:** స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిన వందేమాతరం గీతం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం కాకినాడలోని పోలీసులు శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగింది. కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అధ్యక్షత వహించారు. వందేమాతరం గీత రచయిత బంకిమ్ చంద్ర చటర్జీ జయంతిని పురస్కరించుకొని భారతమాత చిత్రపటానికి ఎస్పీ, పోలీస్ అధికారులు పుష్పాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వందేమాతరం గీతం దేశభక్తి స్ఫూర్తికి ప్రతీక. స్వాతంత్ర్య పోరాట యోధులకు ఈ గీతం మనోబలాన్ని ఇచ్చింది. .కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, కాకినాడ ఎస్‌డిపిఓ ఏఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్,ఎఆర్ అదనపు ఎస్పి ఎస్. శ్రీనివాస్, పెద్దాపురం డీఎస్పి డి. శ్రీ హరిరాజు, ఎఆర్ డీఎస్పి వి. శ్రీహర్రావు,సర్పవరం ఇన్స్పెక్టర్ బి. పెద్దిరాజు, కాకినాడ రూరల్ సిఐ డి. చైతన్య కృష్ణ,పీసీఆర్ ఇన్స్పెక్టర్ కె. సన్యాసిరావ్,ఐటి కోర్ ఇన్స్పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగ దుర్గారావ్,సీసీఎస్ ఇన్స్పెక్టర్ వి. కృష్ణ,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు డి. రామరావ్, ఎన్. రమేష్,ఆర్ఐ లు మూర్తి, వెంకటరావ్ ఎస్సైలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది సమిష్టిగా పాల్గొన్నారు. సామాజిక భాగస్వామ్యం కార్యక్రమంలో విద్యార్థుల విభాగం నుండి కూడా విశేష స్పందన లభించింది. ఆదిత్య కాలేజీ, ప్రభుత్వ ఐటీఐ, మోహన్ కాలేజీ, ప్రభుత్వ హై స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు దేశభక్తి నినాదాలతో పాల్గొన్నారు.ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు కూడా కార్యక్రమానికి హాజరై పుష్పాంజలి సమర్పించారు.వందేమాతరం గీతం ప్రాధాన్యం, చరిత్రపై అవగాహన కల్పించబడింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. భారతమాత చిత్రపటానికి పోలీస్ అధికారులు, విద్యార్థులు, ప్రజలు పూలమాలలు సమర్పించారు. దేశభక్తి గీతాలతో కార్యక్రమ ప్రాంగణం నిండిపోయింది.

# భరత్ ఫేక్ ప్రచారాలలో సిద్ధ హస్తుడు

- ▶▶ వెంటనే అతనిని విచారించి చర్యలు తీసుకోండి
- ▶▶ సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుపై అసత్య ప్రచారం, ఆరోపణలు చేస్తున్నాడు
- ▶▶ వైసీపీ హయాంలోనే బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ పెట్రేగిపోయాయి..
- ▶▶ వాసు నాయకత్వంలో ప్రజలకు సురక్షితమైన పాలన
- ▶▶ రాజమండ్రి ఈస్ట్ జోన్ డీఎస్పీ, బొమ్మూరు పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేసిన టీడీపీ లీగల్ సెల్ నేతలు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)పై అసత్య ప్రచారాలు చేస్తున్నాడని, లేనిపోని ఆరోపణలతో ఆయనను అగౌరవపరుస్తున్నాడని టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం మాజీ ఎంపీ భరత్ పై రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీకి, బొమ్మూరు పోలీసు స్టేషన్లోను టీడీపీ లీగల్ సెల్ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు వాసిరెడ్డి బాబీ, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచపల్లి ప్రసాద్, టౌన్ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు నూకల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతలు వీక్ అని, వారు మాట్లాడేది ఫేక్ అన్నారు. నగరంలో ఏ చిన్న ఘర్షణ జరిగినా దాని వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందని ప్రతిపక్ష వైసీపీ మాజీ ఎంపీ భరత్ ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అవాస్తవాలను వాస్తవాలుగా భరత్ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడాన్ని తూర్పారబట్టారు.

ఈ నెల 5న బొమ్మూరు పోలీసు స్టేషన్ పరిధిలోని రామకృష్ణ థియేటర్ సమీపంలో ఒక దుకాణం వద్ద జరిగిన సంఘటలో ఎలకల ధనుంజయరావు అనే వ్యక్తిపై మరో వ్యక్తి దాడి చేసిన నేపథ్యంలో తీవ్రంగా గాయపడ్డాడని, గాయపడిన వ్యక్తిని వెంటనే రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం అతని సోదరుడే తీసుకుని వెళ్లాడన్నారు. మరుసటి రోజు దాడిచేసిన వ్యక్తిపై (క్రైం నెంబర్ 349/25 అండర్ సెక్షన్ 118 క్లాజ్ 1 బిఎన్ఎస్‌గా) కేసు నమోదు చేశారని, జరిగిన సంఘటనపై పోలీసులు వెంటనే స్పందించి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు కూడా పంపించారన్నారు. అయితే మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అవాస్తవాలను వాస్తవాలుగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం నిత్యం పరిపాటిగా మారిదన్నారు. పైన పేర్కొన్న ఘటనలో కూడా ఆయన ఇదే పద్ధతిని అనుసరించి జరిగిన వాస్తవానికి విరుద్ధంగా ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియాలో ఒక వీడియో పోస్టింగ్ పెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. సదరు ముద్దాయి బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌కు చెందిన వాడని, రాజమహేంద్రవరంలో బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లు పెరిగిపోయాయని, వీటిని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని ఈవూఎం ఎమ్మెల్యే అని సంభోధిస్తూ ఆయన ఏం పట్టించుకోవడం లేదని ప్రచారం చేస్తున్నారన్నారు. అసలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఈ బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లు పెట్రేగిపోయన్న సంగతి అందరికీ తెలుసునని, వీరి కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కూడా భయభ్రాంతులకు గురైన ఘటనలు నగర వాసులకు తెలుసన్నారు. ప్రజలంతా అభద్రతా భావంతో జీవించిన రోజులు వైసీపీ పాలనలోనే అన్నారు. అటువంటి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గడిచిన 16 నెలల్లో లా అండ్ ఆర్డర్‌ను సక్రమంగా నిర్వర్తించడం జరుగుతోందని, ప్రజలకు సురక్షితమైన పాలన అందుతున్న తరుణంలో ఇటువంటి తప్పుడు ప్రచారాన్ని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం శోచనీయం అన్నారు. దీనివల్ల అటు రాజమండ్రి ప్రజల్లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజల్లో కూడా అభద్రతా భావాన్ని పెంపొందించి ప్రజలను భయభ్రాంతుల్లోకి నెట్టే విధంగా ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇటువంటి ఫేక్ ప్రచారాలు చేయడంలో భరత్ రామ్ చాలా సిద్ధ హస్తుడని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మొదటిగా చేపట్టిన కార్యక్రమమే బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లను నియంత్రణపై దృష్టి సారించారని తెలిపారు. 'మీ భద్రత మా బాధ్యత' కార్యక్రమం ద్వారా నగరంలోని ప్రతి డివిజన్‌లో పోలీసు శాఖతో, ఎక్సైజ్ అధికారులతో ఇతర అధికారులతో మహిళలు, ప్రజల్లో అవగాహన కలిగించారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని రోల్ మోడల్‌గా తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో కూడా నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు నిర్మూలనకు దోహదపడిందన్నారు. ఎవరో వ్యక్తి ఒక వ్యక్తిపై దాడి చేస్తే గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ దాడి చేశారని తప్పుడు ప్రచారం చేసిన మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌ని విచారించి అతనిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ లీగల్ సెల్ కార్యదర్శి కుందేటి రాణి తదితరులు ఉన్నారు.

## తూర్పు గోదావరి రెడ్‌క్రాస్‌కి కొత్త కమిటీ

**- కలెక్టర్ కీర్తి చేకూరి అభినందనలు**

**- ప్రజా సేవలో సృజనాత్మకత చూపించాలని సూచనలి)**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అభినందించారు. శుక్రవారం రాత్రి రాజమహేంద్రవరం కలెక్టర్ ఛాంబర్‌లో కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఇప్పటికే తన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నదని, ఇకపై ప్రజల మధ్య మరింత చురుకుగా సేవా కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శంగా నిలవాలని సూచించారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ విపత్తుల సమయంలో స్పందన, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, ప్రజల సంక్షేమం కోసం కార్యక్రమాలు నిర్వహించే విషయంలో సొసైటీ సృజనాత్మక దృష్టితో ముందుకు సాగాలని సూచించారు. నూతన కమిటీ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్‌గా డాక్టర్ జి. తరుణ్, వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ కేవీ రమణ, కోశాధికారిగా డాక్టర్ జీవీఎస్వీఏబీఎస్ మహాలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీలో సభ్యులుగా డాక్టర్ ఎంఏ బేగ్, డాక్టర్ లంకా సత్యనారాయణ, బీ రామకృష్ణ, బీ పద్మావతి, జే సురేష్, డాక్టర్ జీ రాజేశ్వరి, నరేష్ కుమార్‌రాజు, బల్లా శ్రీనివాసులు ఉన్నారు. జిల్లా ప్రజల సేవలో ఈ కొత్త కమిటీ చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆశాభావం వ్యక్తం చేశారు.




# వందేమాతరం గేయం

## 150 ఏళ్ల స్ఫూర్తి, భావితరాలకు మార్గదర్శి

**- వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించడం మన బాధ్యత**

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం ఉదయం 'వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవ' సందర్భాన్ని పురస్కరించుకుని గేయ ఆలాపన ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా హాజరై వందేమాతరం గీతం యువత, విద్యార్థులు, ప్రజల్లో దేశభక్తి, ఏకత్వం, త్యాగస్ఫూర్తిని నింపే ప్రధాన్యతను వివరించారు. "వందేమాతరం కేవలం గీతం కాదు, భారతీయుల అస్థిత్వ, గౌరవం, అభిమానం, ఏకత్వానికి ప్రతీక అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పవిత్ర గీతాన్ని ఆలపిస్తూ స్వాతంత్ర్య వీరుల త్యాగాలను స్మరించుకోవాలని దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక విధి నిర్వహణలో నిబద్ధతతో, సమయ పూర్వకంగా ప్రతి కార్యక్రమాన్ని సాఫీగా నిర్వహించడం అత్యంత కీలకం" అన్నారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి సమావేశంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణ ఇచ్చిన వందేమాతరం గీతం ప్రాముఖ్యతను పంచుకున్నారు. నాడు పరిస్థితులు భిన్నంగా ఉండేవని, జైలు శిక్ష విధించబడిందని, నేడు స్వేచ్ఛగా గీతం ఆలపిస్తున్నాం అన్నారు. యువత ఈ స్ఫూర్తితో దేశ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు.

**విద్యార్థులతో ముఖాముఖి, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి పంచుకున్న కలెక్టర్, జేసీ..**

కార్యక్రమం ద్వారా ప్రజలకు వందేమాతరం గీతం పవిత్రత, దేశభక్తి, సమర స్ఫూర్తిని అనుభూతి పరిచే కార్యక్రమం ఏర్పాటు చేయడం ద్వారా దేశ ప్రజలకు వందేమాతరం గీతం పవిత్రత, దేశభక్తి, సమర స్ఫూర్తిని అనుభూతి పరచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి బీ శశాంక్, వైస్ ప్రిన్సిపాల్ వీ గీతా, టీజీటీ ఉమ, గిరిజన సంక్షేమ వసతి గృహ ఉపాధ్యాయులు కే వెంకట లక్ష్మి, బీ సత్య ప్రియ, గిరిజన, సాంఘిక సంక్షేమ, బీసీ వసతి గృహాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతకు వేదిక

## వివేకానంద క్విజ్-2026 పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** స్వామి వివేకానంద యువజన సమితి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'వివేకానంద క్విజ్-2026' పోటీల్లో పాల్గొని విద్యార్థులు తమ సృజనాత్మకతను, ప్రతిభను ప్రదర్శించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో క్విజ్-2026 బ్రోచర్‌ను కలెక్టర్ కీర్తి చేకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించే దిశగా యువజన సమితి చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంపై జిల్లా విద్యా శాఖ అధికారి ద్వారా అన్ని పాఠశాలలకు సమాచారం చేరేలా చూడాలని ఆమె సూచించారు. నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం క్విజ్ పోటీలు జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, స్వామి వివేకానంద రచనలు వంటి అంశాలపై నిర్వహించనున్నారని తెలిపారు. మూడు కేటగిరీల్లో పాఠశాల స్థాయిలో పోటీలు జరుగుతాయి. విజేతలకు 2026 జనవరి 12న వివేకానంద జయంతి సందర్భంగా ల్యాప్‌టాప్‌లు సహా విలువైన బహుమతులు అందజేయనున్నారు.

**నాలుగు దశల్లో పోటీలు..**

6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ఈ పోటీలు. నాలుగు దశల్లో.. స్క్రీనింగ్, ప్రిలిమినరీ, సెమీఫైనల్, ఫైనల్ విధానంలో జరుగుతాయని ఎస్ రాఘవేంద్రరావు తెలిపారు. ప్రతి తరగతికి సంబంధించి సబ్జెక్టు జ్ఞానం, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, వివేకానంద సాహిత్యం వంటి విభాగాలపై ప్రశ్నలు ఉంటాయని చెప్పారు.

**స్క్రీనింగ్ టెస్టులు పాఠశాలల్లోనే**

ప్రతి విద్యా సంస్థలో కనీసం వంద మంది విద్యార్థులు ఉంటే స్క్రీనింగ్ టెస్టులు ఆయా పాఠశాలల్లోనే నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి పది మందిలో ఒకరు ప్రిలిమినరీ టెస్టుకు ఎంపికవుతారని చెప్పారు.

**పరీక్షల సమయాలు, నిర్ణయం..**

జనవరి 12న ఉదయం 9 గంటలకు ప్రిలిమినరీ టెస్ట్, ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 వరకు సెమీఫైనల్స్, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 వరకు ఫైనల్ క్విజ్ నిర్వహించనున్నారు. విజేతలతో పాటు ప్రిలిమినరీ టెస్టులో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

**ఉచితంగా కౌటిల్య యాప్..**

ప్రిలిమినరీ టెస్టుకు ఎంపికైన విద్యార్థులందరికీ రూ.1000లు విలువైన కౌటిల్య ఎడ్యుకేషన్ యాప్ ఉచితంగా ఇవ్వబడుతుందని నిర్వాహకులు తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 94417 81525 నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సమితి కార్యదర్శి, క్విజ్ నిర్వాహకులు ఎస్ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.



మొంథా తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాన్ని అధికారులు శాఖల వారీగా

# నివేదిక సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అమలాపురం (మనసులోమాట) నవంబరు 7:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొంథా తుఫాన్ వలన జరిగిన నష్టాన్ని శాఖల వారీగా అధికారులు నేడు శనివారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వ హించనున్న జిల్లా సమీక్ష కమిటీ సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు పూర్తి సమాచారం నివేదికలతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి అధికారులతో ముందస్తు సమీక్షను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లా సమీక్ష కమిటీ సమావేశం ప్రాధాన్యత అంశాలుగా మొంథా విపత్తు ప్రభావం ద్వారా జరిగిన నష్టపరిహార అంచనాల నివేదికలు వ్యవసాయ, ఉద్యాన, మత్స్య పశుసంవర్ధక మార్కెటింగ్ శాఖతదితర శాఖలకు సంబంధించి ప్రధానమైన సమీక్ష జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ తమ శాఖలకు సంబం ధించిన పూర్తి సమాచారం తో హాజరు కావాలన్నారు. కమిటీ సభ్యులు ప్రజాప్రతి నిధులు అడిగిన అంశాలపై సమగ్రమైన వివరణ సూటి గా సమాధానాలు ఇవ్వా లని అధికారులు ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి వి బో సుబాబు , జిల్లా ఆర్థిక గణాంక శాఖ అధికారి మురళీకృష్ణ, మార్కెటింగ్ శాఖ ఏడి కె విశాలాక్షి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకట్రావు పాల్గొన్నారు.

## 11న మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ

# ర్యాలీ

- ▶▶ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబు
- ▶▶ నగరంలో మితిమీరిన బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు
- ▶▶ అరికడతామని ప్రగల్బాలు పలికిన ఉత్తర కుమారుడు ఏమయ్యాడు
- ▶▶ ఇలాంటి ఘటనలకు 24 గంటలూ మద్యం అమ్మకమే కారణం
- ▶▶ వీళ్లు చెప్పేదొకటి .. చేసేదొకటి
- ▶▶ నగర టీడీపీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వాయిస్ లపై దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలి
- ▶▶ ఏఐ అనే సాకు చూపించి చేతులు దులిపేస్తే కుదరదు
- ▶▶ ఏఐ అని ప్రభుత్వ సంస్థలతో చెప్పిస్తే, అప్పుడు చెబుతా
- ▶▶ ప్రజల తరపున పోరాటంచేసి నిజం నిగ్గు తేలుస్తాం
- ▶▶ 45, 46వార్డుల రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి ఈ నెల 11న పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, బాబు షూరిటీ మోసాలపై 45, 46 అవార్డులలో రచ్చబండ కార్యక్రమాన్ని స్థానిక క్వారీ సెంటర్ శివాలయం దగ్గర శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం 45, 46 వార్డులకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని ఇక్కడున్న నాయకులు ముఖ్యంగా మురళి, అతని మిత్ర బృందం కష్టపడి ఏర్పాటు చేశారని భరత్ చెప్పారు. ఇక నగరంలో బ్లేడ్ బాచ్ ఆగడాలు మితిమీరిపోయాయని ఆయన విమర్శించారు. నిన్నటికి నిన్న రామకృష్ణా థియేటర్ ఎదురుగా బ్రాందీ షాపు ప్రాంతంలో ఒక చిన్న కుర్రాడిని బ్లేడ్ బ్యాచ్ వాళ్ళు అడ్డగించి, రూ.100లు ఇమ్మని అడిగితే ఇవ్వలేదని తలపై గాయం చేశారని, ఇదేమిటని అతడి తండ్రి ప్రశ్నిస్తే అతడిపై కూడా కత్తులతో బ్లేడ్ లతో దాడికి తెగబడ్డారని భరత్ ఆందోళన వ్యక్తం చేశారు. చివరకి ఆసుపత్రికి తీసుకెళ్లినా అక్కడ వైద్యం చేయకుండా, విషయం రట్టు కాకుండా ఇంటికి వెళ్ళిపోమంటే, తమ పార్టీ కార్యకర్త మళ్ళీ తీసుకెళితే సరిగ్గా వైద్యం కూడా చేయలేదని తెలిసిందని అన్నారు. మరి బ్లేడ్ బ్యాచ్ ని అరికడతామని ప్రగల్బాలు పలికిన ఉత్తర కుమారుడు ఏమైపోయాడని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలకు కారణం 24గంటలూ మద్యం అమ్మకాలు యథేచ్ఛగా సాగించడమేనని భరత్ అన్నారు. ప్రతి షాపు దగ్గర బెల్ట్ షాపులు పెట్టి అమ్మిస్తున్నారని ఆరోపించారు. ఇలా మద్యం అమ్మకాలు సాగిస్తూ, తాగిస్తుంటే, క్రైం రేటు పెరుగుతుందన్న జ్ఞానం లేదా అని ఆయన ప్రశ్నించారు. చెప్పే మాటలకూ చేసే పనులకు పొంతన లేకుండా పోయిందన్నారు. దానికి తోడు ఎమ్మెల్యే బంధువైన మాజీ కార్పొరేటర్ వాయిస్ కూడా వైరల్ అయిందన్నారు. దీనిపై దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలని భరత్ డిమాండు చేశారు. మీ దర్యాప్తు సంస్థల ద్వారా అది ఒరిజినలా డూప్లికేటా అనేది తేల్చండి, ఒకవేళ డూప్లికేట్ అని సర్టిఫికెట్ ఇప్పించండి, అప్పుడు నా తడాఖా ఏమిటో చూపిస్తా, అంతేకాని అది ఏఐ అని అభాండాలు వేసి తప్పించుకుందామంటే కుదరదని అన్నారు. ప్రజలకు కల్లబొల్లి కబుర్లు, మాయమాటలు చెప్పేసి పబ్బం గడిపేద్దామంటే కుదరదని భరత్ అన్నారు. నగర టీడీపీ అధ్యక్షుడు, ఆ తర్వాత మాజీ కార్పొరేటర్ మాటల్లో షాపునకు ఒక లక్షా 40 వేలు ఎమ్మెల్యేకి ఇవ్వాలని, డిపార్ట్ మెంట్ కి, ఇంకా ఇతరులకు ఇవ్వాలని ఆ వాయిస్ ల్లో ఉందని ఆయన ప్రస్తావించారు. పార్టీ నుంచి సస్పెండ్ చేశారా, పార్టీకి ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పారా, ఇవేమీ చేయకుండా ఏఐ అంటూ చేతులు దులిపేసుకుంటే కుదరదని భరత్ అన్నారు. మీడియా కూడా దీనిపై ప్రశ్నిస్తే నిజా నిజాలు బయటకు వస్తాయన్నారు. తమ పార్టీ ప్రజల పక్షాన పోరాడి అన్నీ బయటకు తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఉప్పొంగిన దేశభక్తి

## మార్మోగిన 'వందేమాతరం' గీతం





**ధవళేశ్వరం (మనసులో మాట), నవంబరు 7:** దేశభక్తి గీతం 'వందేమాతరం' గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఆలపించిన 'వందేమాతరం' గీతం మార్మోగింది. పాఠశాల పరిసర ప్రాంతాల ప్రజలు ఎక్కడికక్కడ నిలిచిపోయి వందేమాతెం గీతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆసక్తిగా వింటూ..వారు కూడా శృతి కలపడం గమనార్హం. కళాశాల ప్రిన్సిపాల్, కాకినాడ జిల్లా ఇంటర్ విద్యా అధికారిణి ఐ శారద అధ్యక్షతన అధ్యాపకులు, విద్యార్థులు అంతా కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని బెంగాలీ రచయిత బంకిం చంద్ర ఛటర్జీ 1875 నవంబరు 7న 'ఆనంద మఠ్' నవలలో పొందుపరిచారని, ఈ నవల 1882లో ప్రచురింపబడిందని తెలిపారు. ఈ గీతానికి గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ సంగీతం సమకూర్చారని, 1896లో కలకత్తాలో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో మొదటి సారిగా ఈ గీతాన్ని ఆలపించారని ఆమె గుర్తు చేశారు. వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య పోరాటంలో దేశ భక్తిని, జాతీయ భావాన్ని ప్రజల్లో పెంపొందించిదని, వందేమాతరం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బేటి బచావో-బేటి పడావో అవగాహన



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 7** అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా బేటి బచావో - బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో జగ్గంపేట హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ జగ్గంపేట ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్షేత్రస్థాయి కార్యక్రమంలో విద్యార్థులు మండలం లోని ప్రభుత్వ కార్యాలయాలైన పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఎం.అర్.ఓ ఆఫీస్, ఎంపీడీఓ ఆఫీస్, ఫైర్ స్టేషన్, వ్యవసాయ శాఖ,సి.హెచ్. సిలను సందర్శించి ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎలా చేరుతున్నాయి, అధికారులు పారదర్శకంగా ఎలా పనిచేస్తున్నారు అనే అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ సోషల్ సబ్జెక్ట్ పాఠ్యాంశాలను వాస్తవికతతో అనుసంధానం చేసుకునే అవకాశాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీ.డీ.పీ.ఓ పూర్ణిమ మరియు ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

### 150 సంవత్సరాల క్రితం రచించిన వందేమాతరం గీతం

# భారత జాతిని జాగృతం చేసింది

### కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు




**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 7..** భారత స్వాతంత్ర్య పోరాటం లో దేశ ప్రజల్లో జాతి చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన గీతం వందేమాతరం అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. కాకినాడ సాలిపేట గర్ల్స్ హై స్కూల్ లో వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 2 వేల మంది విద్యార్థినిలు సమూహగానం ద్వారా వందేమాతరం ఆలపించగా, ఆ దృశ్యం దేశభక్తి జ్వాలలను రగిలించింది. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ వందేమాతరం ఉద్యమ స్ఫూర్తితో ఏడాది పాటు వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం దేశవ్యాప్తంగా కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య యోధులకు ప్రేరణగా నిలిచింది. ఈ గీతం దేశమంతటా రణనినాదంలా మారి, స్వతంత్ర సమరయోధులకు మనోబలం ఇచ్చింది" అని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వందేమాతరం అనే మాటే భయపెట్టేది. ఆ గీతం భారతీయుల నోట మంత్రంలా మారింది. దానిని పలికిన వారిని జైళ్లలో వేయడం జరిగింది అని గుర్తు కు చేశారు.వందేమాతరం గేయంలో ఉన్న శక్తి, ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు కూడా ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, కాకినాడ సిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఉపవిద్యాశాఖాధికారి కె.వి.వి. సత్యనారాయణ, మండల విద్యాశాఖాధికారి-1 తాడి గణపతి సుబ్బారావు ప్రధానోపాధ్యాయురాలు విశాలాక్షి, కౌశల్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిబాబు, గంగరాజు, బరయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పాదయాత్ర..


- ◆ భద్రతా చట్టం సాధనే లక్ష్యంగా
- ◆ డోన్ నుంచి గుంటూరు జిల్లాలో సీఎం కార్యాలయం వరకూ..
- ◆ పాదయాత్ర సారధులు లక్ష్మిశెట్టి కృష్ణ ప్రసాద్, కే ఈశ్వరయ్యలకు బాసటగా నిలుద్దాం..
- ◆ ఆంధ్రా లాయర్స్ అసోసియేషన్ (అలా) పిలుపు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** న్యాయవాదుల రక్షణకై ప్రత్యేక రక్షణా చట్టం తక్షణమే అమలు చేయాలని 'అలా'అధ్యక్షుడు, సీనియర్ హై కోర్టు న్యాయవాది ఎంవీ రాజారామ్ స్ఫూర్తితో డోన్ ప్రాంతం నుండి నాయవాదులు లక్ష్మిశెట్టి కృష్ణ ప్రసాద్, కే ఈశ్వరయ్య లు యాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర అంకుటిత దీక్షతో గుంటూరు జిల్లాలో గల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యాలయం వద్దకు చేరుకుని ముగుస్తుంది. ఈ పాదయాత్రకు అనేక అవాంతరాలు ఎదురైనప్పటికీ 'అలా' అధ్యక్షుడు ఎంవీ రాజారామ్ కృషితో న్యాయ స్థానం ద్వారా అనుమతి సాధించారు. న్యాయవాదులు అనేక సమస్యలతో సతమత మవుతున్నారనే యదార్థన్ని గమనించిన లక్ష్మిశెట్టి కృష్ణ ప్రసాద్, కే ఈశ్వరయ్యలు న్యాయవాదుల భద్రత కోసం పాదయాత్ర చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటానికి సిద్ధపడి ఎన్ని ప్రయాసలనైనా తట్టుకుని పాదయాత్ర చేయటానికి ముందుకు సాగుతున్నారు. ఈ పాదయాత్ర కు సంఘీభావంగా అనేక ప్రాంతాల నుండి కృష్ణ ప్రసాద్, ఈశ్వరయ్య లకు మద్దతు తెలుపుతున్నారు. న్యాయవాదుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆవిర్భవించిన "ఆంధ్రా లాయర్స్ అసోసియేషన్" (అలా) కచ్చితంగా న్యాయవాదులకు అవసరమయ్యే ప్రత్యేక భద్రతా చట్టం, ప్రైవేట్, కార్పొరేట్, ఆసుపత్రుల్లో మెరుగైన ఉచిత ఆరోగ్య సేవలు సాధిస్తామని, అలా వ్యూహ రచనతో మున్ముందు అద్భుతమైన మంచి రోజులు న్యాయవాదులకు వస్తాయని, పూర్తి స్థాయి భద్రత, సంక్షేమం, ఇతర మెరుగైన సౌకర్యాలు తప్పక సాధిస్తామని ఎంవీ రాజారామ్, మేడా శ్రీనివాస్ లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వున్నటువంటి 'అలా' సభ్యులు కృష్ణ ప్రసాద్, ఈశ్వరయ్య లు చేస్తున్న పాదయాత్రకు అండగా నిలిచి వారి పాదయాత్రను విజయవంతం చేయాలని, అలా గ్రూపు సభ్యులు అందరు తోటి సహచర న్యాయవాదులకు పాదయాత్ర కోసం తెలియజేసి న్యాయవాదుల భద్రతకు తోడ్పడాలని ఎంవీ రాజారామ్, మేడా శ్రీనివాస్ లు అలా సభ్యులకు పిలుపునిచ్చారు.కృష్ణ ప్రసాద్, ఈశ్వరయ్య ల పాదయాత్ర న్యాయవాదుల చరిత్రలో నిలిచిపోతుందని, వీరి పాదయాత్ర ను ఒక స్ఫూర్తిగా తీసుకుని తోటి న్యాయవాదులందరు మన ఐఖ్యతను తెలియజేసే విధంగా మద్దత్తు తెలపాలన్నారు. న్యాయవాదుల కోసం పాదయాత్ర ద్వారా చేస్తున్న పోరాటం మరువలేనిదని, త్వరలో న్యాయవాదుల భద్రత, సంక్షేమం, ఇతర సమస్యలపై ఒక అంతర్గత సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ సిద్ధం చేస్తామని రాజారామ్, శ్రీనివాస్ లు తెలిపారు .



## జిల్లా సెషన్స్ జడ్జి ప్రశంసలు పొందిన చిత్రకారుడు పుప్పాల




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** స్థానిక ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు, ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ పుప్పాల బాపిరాజు జిల్లా సెషన్స్ జడ్జి గంధం సునీత చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సెషన్స్ జడ్జి గంధం సునీత.. పుప్పాల బాపిరాజుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ నిర్వహించిన పోటీల్లో.. 'జస్టిస్ ఫర్ ఆల్' అనే థీమ్ కు బాపిరాజు వేసిన చిత్రం అందరినీ అలరించింది. జడ్జి మేడమ్ సునీత కూడా బాపిరాజు వేసిన చిత్రాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి తోపుడు బండి బహూకరణ



**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 7:** గాడిమొగ గ్రామ పంచాయతీ గోపాలపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు దడాల సత్యనారాయణకు రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ తరపున స్టీలు తోపుడు బండిని బహుకరించారు. ఈ తోపుడు బండిని రిలయన్స్ సిఎస్ఆర్ హెడ్ సుబ్రహ్మణ్యం శుక్రవారం సత్యనారాయణకు అందజేశారు. 2015 లో జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్యనారాయణ కి తీవ్ర గాయాలై అంగవైకల్యానికి గురయ్యాడు. నడవలేని స్థితిలో ఉన్న అతనికి రిలయన్స్ వారు మందులు, ఆర్థిక సహాయం అందించారు. ప్రతి రోజూ గాడిమొగ పాఠశాల వద్ద పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు అమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో అతనికి ఈ బండి ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ బండిని బహుకరించినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు వి.యు.యస్.కె.ఈశ్వరి, స్థానిక నాయకులు నల్లి బాలకృష్ణ, దడాల శ్రీనివాసరావు, నల్లి గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పాఠ్యాంశాలు స్థిరంగా నిలిచేందుకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

### నారాయణ విద్యా సంస్థల ఏజీఎం అలిషా




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** స్థానిక ఆర్యాపురం ఏబీ నాగేశ్వరావు రోడ్డులో ఉన్న నారాయణ విద్యా సంస్థలో నిర్వహించిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఏజీఎం అలీషా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఆర్ అండ్ హెడ్స్ సుస్మితరాజ్, మోహిని, జోనల్ కోఆర్డినేటర్స్ హరిత, మాధురి హాజరవ్వగా కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యం, సృజనాత్మకతను వెలుగులోకి తీసుకురావచ్చని విద్యా సంస్థల అధినేత పొంగూరు నారాయణ, రమా తెలిపారు. పిల్లల్లో ప్రతిభను, అభ్యసించిన పాఠ్యాంశాలను వారు జూమ్ లైవ్ లో వీక్షించారు. దీని ద్వారా పిల్లల్లో బోధనా ప్రాముఖ్యత, బోధనా వివరణ పిల్లలకు స్థిరంగా నిలిచి ఉంటుందని రాజమండ్రి ఏజీఎం అలీషా తెలిపారు. ఇందులో ఫస్ట్ అండ్ సెకండ్ క్లాస్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొని వారి పిల్లల ఉన్నతిని స్వయంగా వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ స్కూల్ హెడ్, బోధనా, బోధనేతర సిబ్బంది విజయవంతం చేశారు.





## రూ. 7.6 కోట్ల సీఎస్సార్ నిధులతో

# అభివృద్ధి పనులు

- ▶ ఐడీబీఐ బ్యాంకు సహకారంతో తుమ్మలోవ ఆసుపత్రికి రూ.10లక్షల విలువైన అధునాతన పరికరాలు
- ▶ ప్రభుత్వ నిధులతో పనులు చేస్తూనే బాధ్యతగా సీఎస్సార్ పనులు చేస్తున్నాం
- ▶ గత పాలకులకు చిత్తశుద్ధి లోపించడంతో ఆసుపత్రి నిర్లక్ష్యానికి గురైంది
- ▶ ప్రజల కోరిక మేరకు రిఫరల్ ఆసుపత్రికి సౌకర్యాలు... పరికరాలు సమకూర్చాం
- ▶ ప్రజల్లో నమ్మకం పెంచేవిధంగా సిబ్బంది పనిచేయాలి
- ▶ తుమ్మలోవ ఆసుపత్రిలో పరికరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వాసు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** ఒక పక్క రూ. 250 కోట్ల ప్రభుత్వ నిధులతో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా చేస్తూనే, మరోపక్క సీఎస్సార్ నిధులు రూ. 7.6కోట్లతో పనులు చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. ఇలా సీఎస్ఆర్ నిధులతో పనులు చేయడం తమ బాధ్యతే కాకుండా సంస్థల బాధ్యత అన్నారు. స్థానిక తుమ్మలోవ ఫస్ట్ రిఫరల్ హాస్పిటల్ లో ఐడీబీఐ బ్యాంకు సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన వైద్య పరికరాలను కమిషనర్ రాహుల్ మీనా, ఐడీబీఐ బ్యాంకు జీఎం కణ్వదీప్ దాస్, హితకారిణి సమాజం చైర్మన్ యాళ్ల ప్రదీప్ తదితరులతో కల్సి శుక్రవారం ఎమ్మెల్యే వాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ తుమ్మలోవలో బాలల ఆసుపత్రిగా పిలవబడే ఫస్ట్ రిఫరల్ ఆసుపత్రి ఎంతో మంచి సేవలు అందించేదని, అయితే గత పాలకుల హయాంలో నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో పట్టించుకునే నాధుడు లేడన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మున్సిపల్ కార్పొరేషన్ నుంచి రూ.10 లక్షలతో మౌలిక వసతులు అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. ఐడీబీఐ బ్యాంకు సహకారంతో రూ 10లక్షలు వెచ్చించి ప్రసవానికి సంబంధించిన అధునాతన పరికరాలు సమకూర్చామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. పోర్టబుల్ అల్ట్రా సౌండ్ స్కాన్ మిషన్, హైడ్రాలిక్ ఆపరేషన్ థియేటర్ టేబిల్, లేబర్ టేబిల్, సింపుల్ ఎగ్జామినేషన్ టేబిల్, ఎగ్జామిషన్ లైట్, ఐరన్ రాక్ ఫార్మసీ, డాక్టర్ ఛాంబర్ టేబిల్, వీల్ చైర్, ఫీటర్ డ్రాపులర్, ఎస్ ఎస్ గ్రెస్ మీడియం లాంజ్ వంటి అధునాతన పరికరాలను అందించారని తెలిపారు. ఇప్పటికే నేషనల్ సీనియర్ బేసిక్ స్కూలుని హైస్కూలు స్థాయికి తీసుకొచ్చాక రూ. 2 లక్షలతో పరికరాలు ఐడీబీఐ బ్యాంకు సమకూర్చిందని ఆయన ప్రస్తావించారు. బ్యాంకు జీఎంకి నగర ప్రజల తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెల్పారు. గతంలో ఇక్కడికి సందర్శనకు వచ్చినపుడు ఇక్కడ సక్రమంగా ప్రసవాలు అయ్యేలా చూడమని ఈ ప్రాంత మహిళలు విజ్ఞప్తి చేశారని ఎమ్మెల్యే వాసు గుర్తు చేశారు. అయితే అధునాతన పరికరాలు, సరైన టీమ్ లేకపోవడం వలన ఇబ్బంది కలిగినట్లు గుర్తించామని ఆయన అన్నారు. దీంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ని అడిగిన వెంటనే డాక్టర్ పోస్టు భర్తీ చేశారని ఆయన పేర్కొంటూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఐడీబీఐ బ్యాంకు పరికరాలు ఇవ్వడానికి ముందుకొచ్చినప్పటికీ సరైన సౌకర్యాలు లేనందున మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్వరితగతిన రూ. 10 లక్షలతో సౌకర్యాలు సమకూర్చారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకం వలన ప్రజల్లో నమ్మకం కూడా పోయిందని, మళ్ళీ నమ్మకం కల్గించేలా సిబ్బంది పనిచేయాలని ఎమ్మెల్యే వాసు సూచించారు.

కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ కార్పొరేషన్ తరపున రూ.10 లక్షలు ఖర్చుచేసి, రిఫరల్ ఆసుపత్రికి మౌలిక వసతులు సమకూర్చామని చెప్పారు. ఐడీబీఐ బ్యాంకు ముందుకొచ్చి పరికరాలు సమకూర్చడం, తగినంత సిబ్బంది కూడా ఉండటం వలన ఈ ప్రాంత ప్రజలు ఈ ఆసుప్రతి సేవలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

ఐడీబీఐ బ్రాంచి మేనేజర్ మాట్లాడుతూ గతంలో ఈ ఆసుపత్రిలో ఎక్కువ డెలివరీలు జరిగినప్పటికీ, కొన్నాళ్లుగా సౌకర్యాలు లేక మూత పడటం వలన ఇక్కడ పరికరాలు సమకూర్చాలని ఎమ్మెల్యే వాసు కోరడంతో జీఎంతో మాట్లాడి రూ.10 లక్షలతో పరికరాలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10 నుండి సమ్మేటివ్ -1 పరీక్షలు

### మండల కేంద్రానికి చేరిన ప్రశ్నా పత్రాలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** అన్ని యాజమాన్య పాఠశాల లకు ఈ నెల 10వ తేదీసోమవారం నుండి సమ్మేటివ్ -1 పరీక్షలు నిర్వహించనున్నట్టు అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ తెలిపారు. మండల కేంద్రానికి చేరిన ప్రశ్న పత్రాల బండిల్స్ ను, ప్రధానోపాధ్యాయులు సరిచూసుకున్న తరువాత బాక్స్ లలో భద్రపరచినట్టు డీఐ తెలిపారు. పరీక్షకు గంట ముందు ప్రధానోపాధ్యాయులకు మాత్రమే ప్రశ్నాపత్రాల బండిల్స్ ను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎంవీఎం సుబ్రహ్మణ్యం, సీఆర్ఎంటీ లు జయంతి శాస్త్రి, జే శ్రీనివాసరావు, పబ్బినీడి ప్రసాద్, కుమారి, ఇందిర, నాగలక్ష్మి, కోటేశ్వరి, అర్బన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**టైమ్ టేబుల్..**

**6 నుండి 10వ తరగతి వరకూ..**

10-11-2025 సోమవారం తెలుగు
11-11-2025 మంగళవారం.. హిందీ
12-11-2025బుధవారం ఇంగ్లీష్
13-11-2025 గురువారం గణితం
14-11-2025 శుక్రవారం జనరల్ సైన్స్/ భౌతిక శాస్త్రం
15-11-2025 శనివారం.. జీవశాస్త్రం
17-11-2025 సోమవారం.. సోషల్ స్టడీస్..

**1 నుండి 5 తరగతులు..**

11-11-2025 మంగళవారం.. తెలుగు
12-11-2025 బుధవారం. ఇంగ్లీషు
13-11-2025 గురువారం.. గణితం..
14-11-2025 శుక్రవారం.. పరిసరాల విజ్ఞానం



## పుట్టిన రోజున సప్పా సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**-జీవకారుణ్య సంఘంలో అన్నదానం, పండ్లు, పెన్నులు పంపిణీ**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు7:** ఆలయ నృత్యం, యజ్ఞనర్తనం పునఃసృష్టి చేసి నాట్య రంగాన్న రాజమహేంద్రవరానికి అంతర్జాతీయ ఖ్యాతినందించిన విఖ్యాత నాట్య పండితుడు, సంగీత, చిత్ర కళాకారుడు, రచయిత, నర్తనయోగి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, హెూమాదిక్రతువులు, మధ్యాహ్నం శ్రీ గౌతమీ జీవ కారుణ్య సంఘం అనాథ బాలలకు అన్న సమర్పణ చేసి, పండ్లు పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం శిష్యులందరికీ బహుమతుల ఒందించారు. ఇతర రాష్ట్రాలలోను, విదేశాలలో ఉన్న సప్పా శిష్యులు, పలువురు ప్రముఖులు ఫోన్లు, వాట్సాప్ తదితర ప్రసార మాద్యమాల ద్వారా తమ గురువు సప్పాకు జన్మదిన శుభాకాంక్షలు అందించి ఆశీస్సులు పొందారు. నగరంలోని ప్రముఖులు, శిష్యులు, వారి తలిదండ్రులు స్వయంగా సప్పా దుర్గాప్రసాద్ ను శ్రీ నటరాజ పీఠంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ సిబ్బంది సేవలు ప్రశంసనీయం

**ఆర్యవటం ఏఈ ఎస్ దుర్గా వీర్రెడ్డి**



**కాజులూరు (మనసులో మాట), నవంబరు7:** ఇటీవల సంభవించిన తుఫానులో విద్యుత్ శాఖ సిబ్బంది అందించిన సేవలు ప్రశంసనీయమని ఆర్యవటం సబ్ స్టేషన్ ఇంజనీర్ ఎస్ దుర్గా వీర్రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్యవటం సబ్ స్టేషన్ నందు ఒక ప్రకటనలో తెలుపుతూ గత నెలాఖరులో సంభవించిన తుఫానులో స్థానిక సిబ్బంది 16, కాంటాక్ట్ సిబ్బంది 12 మంది తో పాటు కడప జిల్లా నుండి 23 మంది సిబ్బందిని మండలానికి కేటాయించారని వీరందరూ కలిసి ప్రజాసేవ ధ్యేయంగా సంయుక్తంగా టీం గా ఏర్పడి 24 విద్యుత్ స్తంభాలు, ఆరు విద్యుత్తు ట్రాన్స్ఫర్ దెబ్బతినగా వైర్లపై పడిన చెట్లను యుద్ధ ప్రాతిపదిగిన గ్రామస్తులు సహకారంతో తొలగించి విద్యుత్తును గంటల్లోనే పునరుద్ధరించడం పునరుద్ధరించడం జరిగిందన్నారు. రెండు కిలోమీటర్ల మీర వైర్ ను కొత్తగా బిగించడం జరిగిందన్నారు.కాకినాడ జిల్లా కాజులూరు మండలంలోని మండల పరిధిలోని 26 గ్రామాలు, 26 శివారు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయిందనీ చెట్లు కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు విరగడం, వైర్లు తెగిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.ఈ పరిస్థితిని గమనించిన తమ శాఖ అధికారులు వెంటనే సిబ్బందిని రంగంలోకి దించారు. రాత్రింబగళ్లు శ్రమిస్తూ యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. తడి నేలల్లో, వర్షపు చినుకుల్లోనూ విద్యుత్ లైన్మెన్లు, టెక్నీషియన్లు ప్రమాదాలను లెక్కచేయకుండా పనిచేశారన్నారు.ఎత్తైన స్తంభాలపైకి ఎక్కి వైర్లు సరిచేయడం, కొత్త స్తంభాలు అమర్చడం, చెట్ల మధ్య చిక్కుకున్న కేబుళ్లను మార్చడం వంటి పనులు నిరంతరం కొనసాగించారన్నారు. మండలంలోని కాజులూరు, దుగ్గుదుర్రు కుయ్యేరు పల్లిపాలెం కోలంక అంద్రంగి తణుకు బాడ తోపాటు పరిసర శివారు ప్రాంతాల్లో విద్యుత్ సిబ్బంది చూపిన కృషిని స్థానికులు ప్రశంసించారన్నారు.తుఫాను తరువాత గంటల వ్యవధిలో గ్రామాలలో మళ్లీ వెలుగులు పునరుద్ధరించడం విద్యుత్ సిబ్బందికి సాధ్యమైందన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకూడదనే లక్ష్యంతో మా సిబ్బంది రాత్రింబగళ్లు కష్టపడ్డారని ప్రతి గ్రామంలో పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తయ్యాయి" అని తెలిపారు.కాజులూరు మండల ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బంది అంకితభావాన్ని ప్రశంసిస్తూ, వారిని నిజమైన వెలుగు సైనికులుగా ప్రజా ప్రతినిధులు అభివర్ణిస్తున్నారన్నారు. ప్రజల సౌకర్యం కోసం ప్రమాదాలను లెక్కచేయని ఈ సిబ్బంది సేవలు అందరి అభినందనీయమైనవిగా నిలిచాయి. మండల పరిధిలో ఎక్కడ లోవోల్టేజ్ సమస్య ఉన్నా యుద్ధ ప్రాతిపదికన అక్కడ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు . అలాగే విద్యుత్ వినియోగదారులు విద్యుత్తు కలెక్షన్ కోసం దరఖాస్తు వినియోగదారునికి గడువులోగా మీటర్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

### చైర్మన్‌గా పైడిపాల సూరిబాబు, కమిటీ సభ్యులు

# వైభవంగా ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారం



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు7:** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో జగ్గంపేట బ్లాక్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు,24 మంది కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి శ్రీనివాస్ చైర్మన్ పైడిపాల సూరిబాబు,24 మంది కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన చైర్మన్ పైడిపాల సూరిబాబును, 24 మంది కమిటీ సభ్యులను ఎమ్మెల్యేలు నెహ్రూ, సత్యప్రభ, నవీన్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరో విశిష్ట అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాలకు సంబంధించి ఆత్మ కమిటీ కి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆత్మ కమిటీ చైర్మన్ సూరిబాబు , సభ్యులు కలిసి రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ ఆత్మ కమిటీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల మాట్లాడుతూ నూతన చైర్మన్ సూరిబాబు ఆత్మ కమిటీని సమర్ధవంతంగా నిర్వహించగలరని ఆయన గతంలో క్లస్టర్ ఇంచార్జిగా మంచి పనితనం కనబరిచారని ఆ నమ్మకంతో ఈరోజు చైర్మన్ గా నియమించమని అన్నారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఐదు డిపార్ట్మెంట్లు మీ సంస్థకు అనుబంధ సంస్థలుగా పని చేస్తాయని ఆ సంస్థల ద్వారా మీరు రైతులకు అన్ని రకాల ఆధునిక వ్యవసాయ పద్ధతులు, భూసార పరీక్షలు, లాభసాటి వ్యవసాయం కావలసిన అన్ని రకాల యాజమాన్య పద్ధతుల ద్వారా రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాలని ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకుని రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా పనిచేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వమనే దానికి ఉదాహరణ ముంతా తుఫాన్ భారీ నష్టం నుండి రైతులను, ప్రజలను, కాపాడడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, కొమ్ముల కన్నబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, జీని మణి బాబు, కొత్త కొండబాబు, తోట రవి, పోతుల మోహనరావు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు, కుంచే రాజా, అడబాల భాస్కర్ రావు, జంపన సీతారామచంద్ర వర్మ , అడబాల వెంకటేశ్వరరావు, యాళ్ల జగదీష్ , జ్యోతుల పెద్దబాబు, కందుల చిట్టిబాబు, కత్తిపూడి బాబీ,జగ్గంపేట నియోజకవర్గం, ప్రత్తిపాడు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకి చట్టాలపై అవగాహన సదస్సు




**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 7:** లీగల్ అదారిటీ కేసులు పరిష్కారమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలుకు దోహదపడుతుందని ముమ్మిడివరం లీగల్ అదారిటీ ఛైర్మెన్, జడ్జి మహమ్మద్ రహమతుల్లా పేర్కొన్నారు. నేషనల్ లీగల్ సర్వీస్ డే ను పురస్కరించుకుని స్థానిక సివిల్ జడ్జెస్,జుడీషియల్ ఫస్టు క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శుక్రవారం నిర్వహించిన అవగాహనా సదస్సుకు జడ్జి రహమతుల్లా అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, అన్యాయం జరిగినపుడు ఎటువంటి భయాందోళన లేకుండా కోర్టు దృష్టికి తీసుకుస్తే ఉచిత న్యాయ సహాయం ద్వారా న్యాయం చేయడం జరుగుతుందనన్నారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముమ్మిడివరం ప్రదాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు..

# ఘనంగా వందేమాతర గీతం 150 వసంతాల వేడుకలు



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 7:** భరత మాతను స్మరిస్తూ ఆలపించే వందేమాతర గీతాన్ని రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జగ్గంపేట కాపు సామాజిక భవనంలో వందేమాతరం 150 సంవత్సరాలు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండల సభ్యుడు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై వందేమాతరం గీతం రచయిత బకిం చంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల విద్యార్థులు వందేమాతర గీతాలపానతో సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తికి వందేమాతరగీతం స్ఫూర్తిగా నిలిచి ఒదని 150 సంవత్సరాలుగా భారతమాతకు వందేమాతరం ఒక నీరాజనం గా నిలుస్తూ వస్తుందని భారత జాతి ఉన్నంతవరకు వందేమాతరం గీతం ఉంటుందని ఆయన అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పైడిపాల సూరిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, సర్వసిద్ధి లక్ష్మణరావు, పాండ్రంగి రాంబాబు, కోట సత్యవతి, నకిరేడ్డి సూర్యవతి, శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్ తుమ్మల శ్వేత ,విద్యార్థులు పాల్గొన్నారు.

# యానాంలో ఘనంగా యూనిటీ మార్చ్ పాదయాత్ర




**యానాం (మనసులో మాట), నవంబరు 7:** వందేమాతర గీతాన్ని రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం యానంలో యూనిటీ మార్చ్ నిర్వహించారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ యానం కేంద్ర%శీ%, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి సీతమ్మ పేట, మెట్టకూరు, గణపతి నగర్ మీదుగా మెట్టకూరు హై స్కూల్ వరకు యూనిటీ మార్చ్ పాదయాత్రను నిర్వహించారు. అనంతరం మెట్టకూరు హైస్కూల్ ఓపెన్ ఆడిటోరియం నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సభను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్రోద్యమంలో పటేల్ చేసిన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, ఎన్ఎస్ఎస్ రీజినల్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్, మై భారత్ సిబ్బంది మన్నే కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు శ్రీనివాస్, శాంతరాజు, ఆనంద్, వీర కుమార్, మై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, జవహర్ నవోదయ , యానం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క మహిళా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలి




**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 7..** జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో శుక్రవారం అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు పట్టణ పరిధిలో గల సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు, ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఇందిరా నగర్ లోని పట్టణ ఆరోగ్య కేంద్రం నుండి ఈ అవగాహన ర్యాలీ ప్రారంభమై స్థానిక పోస్ట్ ఆఫీస్ వరకు కొనసాగింది. క్యాన్సర్ ను జయించడం మన చేతుల్లోనే ఉంది అంటూ, స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్ గుర్తించి ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చు అంటూ ఈ ర్యాలీ కొనసాగింది. పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు జయరాం క్యాన్సర్ రోగులకు అండగా ఉండాలని వారికి మనోధైర్యాన్ని కల్పించేందుకు అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా యూపీహెచ్సి వైద్యాధికారి డాక్టర్ బత్తుల జయరాం మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పై ప్రజలలో అవగాహన తక్కువగా ఉందన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా మొదటి దశలోనే వ్యాధిని గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటే పూర్తిగా అరికట్టవచ్చునన్నారు. చాలామంది ప్రజలు అవగాహన లేకపోవడంతో వ్యాధి తీవ్రత పెరిగిన తర్వాత ఆలస్యంగా చికిత్స చేయించుకున్న ఉపయోగం లేకుండా పోతుందన్నారు. అన్ని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలోలోనూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. 18 సంవత్సరాలు దాటిన మహిళలంతా ముఖ్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. పొగాకు వినియోగం, అనారోగ్యకరమైన జీవన శైలి వంటివి క్యాన్సర్ కి దోహదం చేస్తాయని చెడు అలవాట్లు దూరంగా ఉండి ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు ప్రజలు పాల్గొన్నారు.



## కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వెల్లడి**

**కాకినాడ (మనసులో మాట), నవంబరు 7:** కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమడి కొండబాబు పేర్కొన్నారు.రోడ్ ప్రమాదాల్లో గాయపడి మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ధోనే గంగరాజు, కంచర్ల శ్రీలక్ష్మి కుటుంబసభ్యులకు శుక్రవారం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ప్రమాద బీమాను ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఇన్సూరెన్సు ఏర్పాటు చేసి ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు 5 లక్షల గాయపడిన వారికి 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, మరణించిన కార్యకర్తల పిల్లలకు ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ద్వారా ఉచిత విద్య కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, చింతలపూడి రవి, ఒమ్మి బాలాజీ, రహీమ్, మూగు రాజు, అమలకంటి బలరాం, ఏరిపిల్లి రాము, ప్రకాష్, చోడిపిల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ కార్యాలయంలో సామూహిక వందేమాతరం గేయం ఆలాపన



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 7:** కాకినాడ: జాతీయ గేయం "వందేమాతరం" 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉద్యోగులు సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఇన్చార్జ్ కమిషనర్ కె.టి. సుధాకర్ మాట్లాడుతూ, "వందేమాతరం" గేయం స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశ ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించిందని ఆయన పేర్కొన్నారు. ఈ గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సామూహిక గానం కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్ఈ పి. వెంకటరావు, హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వి చరణ్, పి.ఆర్.ఓ. శైలజ, అకౌంటెంట్ రామశాస్త్రి, డి.సి.ఓ. కృష్ణారావు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్పొరేషన్ ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొని జాతీయ గేయానికి గౌరవం చాటారు.

## వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు




**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 7:** దేశభక్తి గీతం వందే మాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సామూహిక వందేమాతర గీతం ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ తొలి బెంగాలి ఐపిఎస్ ఆఫీసర్ బంకించంద్ర చటర్జీ, నూట యాభై ఏళ్ల క్రితం నవంబర్ 7న ఈ గేయ రచనకు శ్రీకారం చుట్టారు అన్నరు. వందే మాతరం గీతం భారత జాతీయ చైతన్యానికి ప్రతీకగా స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలకు ఉత్సాహాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.వి.ఆర్.కె.రాజు, మండల విద్యాశాఖాధికారి, పి.వి.ప్రసాదరావు, ఎపిఓ, సి.హెచ్.విజయ రెడ్డి, ఎపియం, ఆర్.యం.డి.గంగాధర్, ఆత్రేయపురం గ్రామ పంచాయితీ కార్యదర్శి, పి.వి.ఆర్.కె.ప్రసాద్, మండల పరిషత్ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు, ఉపాధి కూలీలు,విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన వేణుగోపాలస్వామి కల్యాణోత్సవాలు



**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 7 :** పట్టణంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహెూత్సవాలు శ్రీ పుష్పోత్సవంతో ఘనంగా ముగిశాయి.ఏడు రోజులపాటు జరిగిన కల్యాణ ఉత్సవాలు కన్నుల పండగగా జరిగాయి. ముగింపు ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి ఆలయంలో శ్రీ పుష్పోత్సవం నిర్వహించారు. విశ్వక్సేన పూజ,పుణ్యాహవచనం, బ్రహ్మ గ్రంది జరిపించి స్వామి అమ్మవార్లను ఉయ్యాలలో ఉంచారు. అనంతరం దంపతులకు తాంబూలాలను ఆలయ పండితులు అందించారు. శ్రీ పుష్ప యోగము సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో స్వామి అమ్మవార్లను అలంకరించారు. శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం కార్య నిర్వహణ అధికారిని ఆర్ సౌజన్య ప్రభాకరన్ సహకారంతో భారీ బాణాసంచా కాల్పు నిర్వహించారు. బాణాసంచా కాల్పు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అర్చకులు పి విజయ జనార్ధనాచార్యులు, మాధవ మణికంఠచార్యులు, కార్యనిర్వహణాధికారి నున్న శ్రీరాములు,స్థానిక వేద పండితులు, ఆలయ ధర్మకర్తలు, మల్యాల వారు, సేవా సమితి ప్రెసిడెంట్ శ్రీనివాసు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## గోవిందపురం గ్రామంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 7..** మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి,మాజీ పార్లమెంటు సభ్యుడు,జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం ,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్,తోట శ్రీ రాంజీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చెయ్యడాన్ని వ్యతిరేకిస్తూ జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు, పేద, బడుగు బలహీన వర్గాలకు, విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉంటున్నాయని విమర్శించారు.ఇలాంటి విధానాలను తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య రక్షణకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటలు చేస్తూనే ఉంటుందని అన్నారు.ఈకార్యక్రమంలో గోవిందపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సీనియర్ నాయకుడు గెద్దం వెంకటేశ్వరరావు ,గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తానాల దుర్గాప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ రామిరెడ్డి తిరుపతిరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కమ్మిల నరసింహమూర్తి, మల్లువలసల హరిబాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ పినపర్తి నాగ శేషు, వైయస్సార్ సీనియర్ నాయకుల రొబ్బలా గంగరాజు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ వార్డు మెంబర్ గుమ్మడి రాంబాబు, నాగులపల్లి రమణ రామకుర్తి రాజా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ జనరల్ సెక్రెటరీ చంద్రమల్ల వీరబాబు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ జనరల్ సెక్రెటరీ తాతపూడి సతీష్ , దొండపాటి సువర్ణరాజు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

## నేషనల్ హైవే నిర్మాణ కార్మికులకు బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలి

### ఆందోళన బాట పట్టిన నేషనల్ హైవే కార్మికులు




**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 7..** కాకినాడ అచ్చంపేట జంక్షన్ నుంచి పోర్టు వరకు నిర్మాణ పనుల్లో పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలల నుంచి జీతాలు బకాయి పెట్టారు. తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద శుక్రవారం ఆందోళన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకట రమణ కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ నేషనల్ హైవే నిర్మాణం పనులు కాంట్రాక్టుకు తీసుకున్న సంతోష్ అనే కాంట్రాక్టర్ ఈ కార్మికుల చేత పనులు చేయించుకుని ఆరు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోతే వీరి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. బకాయి జీతాలు వెంటనే చెల్లించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేయడానికి సిద్ధపడుతున్నామని హెచ్చరించారు. కార్మికుల యొక్క జీతాలు ఇప్పించడంలో జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకుని కాంట్రాక్టర్ వారితో కార్మికులు జీతాలు ఇప్పించేందుకు కృషి చేయాలని అన్నారు. గతంలో కూడా ఈ కాంట్రాక్టర్ కొంతమంది కార్మికులకు జీతాలు ఇవ్వకపోతే ఆందోళన చేపట్టగా జిల్లా అధికారులు యొక్క ఒత్తిడితో వారికి జీతాలు చెల్లించారని అదేవిధంగా ఇప్పుడు కూడా ఈ కార్మికుల యొక్క బకాయి జీతాల కోసం అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గోవిందు, వెంకటేష్, రాజశేఖర్, తరుణ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 7..** విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అవాంతరాలను తొలగించేందుకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని కాకినాడ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. ఉదయభాస్కర్ తెలిపారు . శుక్రవారం ఆర్యవటం సబ్ స్టేషన్ నందు ఉదయభాస్కర్ ఒక ప్రకటనలో తెలుపుతూ శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు 33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కే వీ ఫీడర్స్ పరిధి లోని గ్రామాలైన కాజులూరు ఐతపూడి తిప్పరాజుపాలెం గ్రామాలకు మరియు కాజులూరు ఇండస్ట్రియల్ పరిధిలో గల ఆక్వా సర్వీస్ లకు కొత్త లైన్ (కుయ్యేరు నుండి కాజులూరు) వేయుటకు సప్లై నిలిపివేయుదురు కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

## ప్రతి పౌరునికీ సమ న్యాయం, సమాన హక్కులే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) చైర్మన్ గంధం సునీత ప్రధాన అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ప్రధాన ఉద్దేశ్యం మహిళలు, పిల్లలు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్లు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ధి అందేలా చూడటమని తెలిపారు. ఆర్టికల్ 39-ఏ ప్రకారం ప్రతి పౌరుడు న్యాయ సహాయం పొందే హక్కు కలిగివున్నాడని, ఆర్టికల్స్ 1, 14, 22 ప్రకారం అందరికీ సమాన హక్కులు, సమ న్యాయం లభించాలని రాజ్యాంగం స్పష్టం చేస్తోందని వివరించారు. ఈ హక్కుల సాధనకై న్యాయ సేవాధికార సంస్థలు ఒక గొడుగు వేదికలుగా ఏర్పాటయ్యాయని ఆమె అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత వివరించిన ప్రకారం జిల్లాలో ఇప్పటి వరకు 867 మందికి లీగల్ ఎయిడ్, 3,513 అవగాహనా కార్యక్రమాల ద్వారా 1,76,678 మందికి సేవలు, 76 ర్యాలీల ద్వారా 10,415 మందికి అవగాహన, 847 ప్రదేశాల్లో (జైళ్లు, చైల్డ్ హోమ్స్, వసతి గృహాలు మొదలైనవి) పర్యటించి 10,201 మందికి ప్రయోజనం కల్పించారని తెలిపారు. అలాగే డోర్ టు డోర్ ప్రచారం ద్వారా 1,17,100 కార్యక్రమాలు, ఉమ్మడి జిల్లాలోని 1,374 గ్రామాల్లో అవగాహన చర్యలు చేపట్టినట్లు వివరించారు. వృద్ధాశ్రమాలు, వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు మొదలైన చోట్ల పర్యటించి, అందిస్తున్న సౌకర్యాలపై పరిశీలనలు చేసి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి దృష్టికి తీసుకెళ్లి, రాష్ట్ర హైకోర్టుకు నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు. "రాజీ మార్గం రాజమార్గం" అనే నినాదంతో న్యాయ సేవలు అందిస్తున్నామన్నారు. 2024 డిసెంబరు నుండి నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ల ద్వారా 20,344 కేసులు పరిష్కరించబడ్డాయి, అందులో రాజమహేంద్రవరం పరిధిలో 4,456 కేసులు ముగిసినట్లు తెలిపారు. విక్టిం కంపెన్సేషన్ స్కీమ్ కింద 51 బాధితులకు రూ.1,71,80,000 పరిహారం అందించామని చెప్పారు. అలాగే రహదారి భద్రత, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి అంశాలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల సహకారంతో ఆర్టిఫిషియల్ లింబ్స్, ట్రై సైకిళ్లు, కళ్లజోళ్లు, హెల్మెట్లు, పుస్తకాలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు వివరించారు. ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేశారు. సర్వీస్‌లో భాగంగా శ్రీకాకుళం జిల్లా కొత్తూరులో విధులు నిర్వర్తించిన సమయంలో న్యాయ సేవల కోసం పాతపట్నం వరకు వెళ్లవలసి వచ్చేదని తెలిపారు. ఆ సమయంలో న్యాయమూర్తి సత్య ప్రసాద్ సహకారంతో లీగల్ లిటరసీ క్యాంప్ నిర్వహించామని, అది తనకు మరిచిపోలేని అనుభవంగా మిగిలిందన్నారు. ప్రజలకు సులభంగా, అందుబాటులో న్యాయ సేవలు అందించే క్రమంలో న్యాయ సేవాధికార సంస్థ పాత్ర ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఏవీ సుబ్బరాజు, 9వ అదనపు జిల్లా జడ్జి ఎం మాధురి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి, బార్ అసోసియేషన్ ప్రతినిధి పీవీఎస్ కే శోభనాద్రి శాస్త్రి, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్యానల్ అడ్వకేట్లు, లీగల్ ఎయిడ్ వాలంటీర్లు పాల్గొన్నారు. అవగాహనా కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ పోటీలలో విజేతలుగా ఎల్ మహేష్ శ్రీ లక్ష్మణ్ (ఎస్‌కేవీటీ ఈఎం గవర్నమెంట్ హైస్కూల్), ఎం చరణ్ (ఎస్‌కేవీటీ ఈఎం గవర్నమెంట్ హైస్కూల్), కే జాహ్నవి (ఆనందనగర్ మున్సిపల్ హైస్కూల్) నిలిచారు.

## సమర్థులైన పౌరులను సమాజానికి అందించడమే లక్ష్యం

### -వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ






**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** విశ్వ విద్యాలయంలో డిగ్రీలు ప్రదానం చేయడం మాత్రమే కాకుండా ప్రొఫెషనల్ ప్రపంచాన్ని జయించడానికి సిద్ధంగా ఉన్న సమర్థులైన, నమ్మకంగా, వ్యక్తిత్వం మీద ఆధారపడిన వ్యక్తులను రూపొందించడమే మా లక్ష్యమని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో "క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్" ప్రోగ్రామ్ ను నవంబరు 3 నుండి 7వ తేదీ వరకు నిర్వహించారు. శుక్రవారం దీనికి సంబంధించిన ముగింపు సమావేశాన్ని యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వీసీ మాట్లాడుతూ మహీంద్రా ప్రైడ్ సీఎస్ఆర్ లో భాగంగా నాంది ఫౌండేషన్ చే విశ్వ విద్యాలయంలో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు విశేష స్పందన వచ్చిందని, ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అన్ని కళాశాలల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నాంది ఫౌండేషన్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తొలి విశ్వ విద్యాలయం ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయమని అన్నారు. దీనిలో భాగంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ లోని ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులంతా ఎంతో ఆసక్తితో ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో పాల్గొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారని చెప్పారు. లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్, ఎంప్లాయబిలిటీ స్కిల్స్, హెచ్ఆర్ రౌండ్ అధిగమించడం వంటి ఇంటర్వ్యూ స్కిల్స్ పై విద్యార్థులు పట్టు సాధించారని తెలిపారు. ఉన్నత విద్య పూర్తి చేసుకుని కార్పొరేట్ రంగంలోకి అడుగు పెట్టడానికి సిద్ధమవుతున్నప్పుడు, ఈ శిక్షణ ముగింపు కాదని, ప్రారంభం అని గుర్తు చేశారు. విద్యా నైపుణ్యం, కార్పొరేట్ విజయాల మధ్య అంతరాన్ని తగ్గించడం అనే ఏకైక, శక్తివంతమైన దృష్టితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన నాంది ఫౌండేషన్ రీజినల్ మేనేజర్ శ్రీలక్ష్మి, యూనివర్సిటీ ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఆచార్య బీ జగన్మోహన్ రెడ్డిని వీసీ అభినందించారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న 400 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి, ట్రైనర్స్ ను సన్మానించి అభినందించారు. యూనివర్సిటీ ప్లేస్ మెంట్ సెల్ తరపున వీసీ ప్రసన్నశ్రీ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఆచార్య బీ జగన్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ ఆచార్య డీ జ్యోతిర్మయి, డాక్టర్ పీ విజయనిర్మల, ట్రైనర్స్ కే గౌరమ్, వీ చైతన్య, ఎన్ తపశ్వి, బీ నాగరాజు, టీ త్రినాథ్, డీ సౌమ్య, ఎన్ అబిషా, టీ ప్రత్యూష, డీ నిరుపమ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంఘటితంతోనే హక్కుల సాధన




**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 7..** ఉపాధ్యాయులు సంఘటితంగా ఉన్నప్పుడే హక్కులు సాధించుకోవడం సాధ్యమవుతుందని జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు సూరిబాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన కాజులూరు యుటిఎఫ్ భవనంలో కాజులూరు మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సూరిబాబు మాట్లాడుతూ మండల అధ్యక్షులు గా భాను ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గా %చీ%. గణేష్, సహాధ్యక్షులు గా కె వి వి. సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు గా ఎస్. రాజేశ్వరి,గౌరవ అధ్యక్షులు గా బుజ్జిబాబు, కోశాధికారి గా ఆర్ . సుధీర్, మండల కార్యదర్శులు గా విజయలక్ష్మి, దుర్గాప్రసాద్, పాండురంగారావు, శ్రీరామ్, రమణ, స్వామి, ఎం. శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస రావు,ఫాతిమా, యుగంధర్, రవికుమార్ లు మరియు జిల్లా కౌన్సిలర్స్ గా ఎం. దుర్గారావు,మిన్నీ కుమారి, అమ్మాజీ,వీరబాబు, నాగప్రసాద్, బుల్లియ్య కాపు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు ఎన్నికల అధికారి,పరిశీలకులు గా జిల్లా కార్యదర్శి పెద్దిరాజు మరియు బి. నాగమణి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలుగా చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నగేష్, %ఖుఖీ% సీనియర్ నాయకులు ప్రభాకర్ వర్మ, సత్తిరాజు, జయప్రకాశ్, సాపే శ్రీనివాస్, మండల ఉపాధ్యాయ బృందం సుమారు 85మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మండల యూనిట్ లో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.

## మరో వెయ్యేళ్లయినా వందేమాతరం స్ఫూర్తి రగులుతూనే ఉంటుంది

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**కొత్తపేట, (మనసులో మాట) నవంబర్ 7:** భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో అజరామరమైన నినాదం వందేమాతరం అది కేవలం పదం కాదు, దేశభక్తి జ్వాలను రగిలించిన ఒక భావజాలం. అదే స్ఫూర్తితో వందేమాతరం గీతం రచించబడిన 150వ వార్షికోత్సవాన్ని గుర్తు చేసుకుంటూ వాడపాలెం పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమం లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

విద్యార్థులు వందేమాతరం గీతాన్ని, ఆలపించి, స్వాతంత్ర్య పోరాటంలో ఆ గీతం పోషించిన కీలక పాత్రను గుర్తు చేశారు. వందేమాతరం గీతం భారతీయుల గుండెల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపిన మహోన్నత గీతం. బ్రిటీష్ వాడి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన నినాదం వందేమాతరం. ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మవిశ్వాసం ఇచ్చింది. 1875 నవంబర్ 7న బంకిమ్‌చంద్ర ఛటర్జీ ఈ గీతాన్ని రచించి, దేశానికి ఒక చారిత్రక బహుమతిని అందించారు,అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950 జనవరి 24న రాజ్యాంగ సభ వందేమాతరం గీతాన్ని జనగణమనతో సమానంగా గౌరవిస్తూ జాతీయ గీతంగా గుర్తించి. ఈ గీతం దేశం కోసం ప్రాణాలు అర్పించిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తి గా నిలిచింది. మరో వెయ్యేళ్లు గడిచినా వందేమాతరం స్ఫూర్తి భారతీయుల్లో శాశ్వతంగా రగులుతూనే ఉంటుంది,అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వేడుకలు జరుగుతున్నాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నేతృత్వంలో దేశవ్యాప్తంగా ఈ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి పెంపొందించేందుకు ఈ వేడుకలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు.



## కోటి సంతకాల సేకరణ, రచ్చబండలో చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట, (మనసులో మాట) నవంబరు 7 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం అవిడి గ్రామంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్, మాజీ అమూడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, జడ్పీటీసీ గూడపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్, ఎంపీపీ మార్గాన గంగాధర్ రావు,మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, పల్లి దిలీప్ కుమార్ , పార్టీ అధ్యక్షులు యడ్ల నరేష్ , ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం దినోత్సవం వేడుకలు



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 7 :** వందేమాతర గీతాన్ని రచించి నేటికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ముమ్మిడివరం రావు బహుదూర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు డిగ్రీ, శ్రీకృష్ణదేవరాయ జూనియర్ మహిళా కళాశాలల్లో శుక్రవారం వందేమాతరం దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత జాతీయ ఉద్యమంలో భారతీయులందరినీ ఏకం చేసి దేశానికి స్వాతంత్రం సాధించడం లో వందేమాతర గీతం ప్రాధాన్యతను అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వందేమాతర గీతాన్ని ఆలపించారు. కళాశాల కరస్పాండెంట్ గణేశుల బ్రహ్మానందం, ప్రిన్సిపల్ జి.శ్రీరామ్, జగతా సురేష్, గణేష్, సతీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోగుల సేవల్లో విశ్వసనీయత పెంచాలి

### ఆర్డీఓ అఖిల



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబర్ :** ప్రాంతీయ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలను అందిస్తూ రోగుల సేవల పట్ల విశ్వసనీయ తను పెంపొందించాలని ఆర్డీవో డి అఖిల వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో పలు విభా గాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీ ప్రక్రియలో ఆసుపత్రి సేవల, సిబ్బంది హాజరు, మందుల నిల్వ, రోగుల సమస్యలు ఆసు పత్రి శుభ్రత వంటి అంశా లను పరిశీలించి లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు పలు ఆదేశాలను జారీ చేశారు. వైద్య సిబ్బంది, సిబ్బంది హాజరు పత్రాలు, మందుల సప్లై, ప్రయోగశాల, క్యాజువలిటీ, ఎమర్జెన్సీ సేవలను పరిశీ లించి రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వైద్య సేవల ప్రమాణా లు మెరుగుపరచాలని, సిబ్బంది పనితీరు మెరుగు పడాల్సి ఉందన్నారు అత్యవసర వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రాణ నష్టాలకు తావు లేకుం డా వ్యవహరించాలన్నారు. ఓ పి నమోదు చేయడానికి ఎంత సమయం పడుతు న్నది అనే విషయంపై ఆసుపత్రి సూపరింటెం డెంట్ ఎస్ .ప్రవీణ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది ఎంతమంది ఉన్నారు, ఎన్ని ఖాళీలు ఉన్నాయనీ అడిగి తెలు సుకున్నారు. ఎముకలు చర్మవ్యాధుల వైద్యుల కొరత వలన చాలా కేసులు కాకినాడకు పంపించడం జరుగుతుందని త్వరలో ఆయా పోస్టులను భర్తీ చేయాలని డిసిహెచ్ ఎస్ ని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు రోగులు పట్ల దురుసుగా ప్రవర్తించకుండా మానవతా దృక్పథంతో పవిత్రమైన వైద్య వృత్తి ద్వారా మెరుగైన వైద్య సేవలు వైద్య వ్యవస్థకు వన్నె తేవాలని సూచిం చారు. ఆసుపత్రికి వచ్చే వారందరూ పేద ప్రజలైనని వారి పట్ల మర్యాదపూర్వ కంగా వ్యవహరించాలని సూచించారు. ఏరియా హాస్పిటల్ డయాలసిస్ సెంటర్ పెట్టడానికి ఏరియా హాస్పిటల్ వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలాన్ని సందర్శించారు.ఏరియా హాస్పిటల్ కు సంబంధించిన రక్త నిధి,హెచ్ఐవి బ్లాక్ ను తనిఖీ చేసి రోగులు వివరాలు నమోదు జరుగుతున్న విధానాన్ని, రక్త పరీక్షలు చేస్తున్న విధానాన్ని ల్యాబ్ టెక్నీషియన్, ఇన్చార్జిలను అడిగి తెలుసుకొని రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ కార్తీక్,అభివృద్ధి చైర్మన్ గొల్లపల్లి కృష్ణ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వందేమాతరం గేయంకు 150 వసంతాలు




**కోటనందూరు (మనసులో మాట) నవంబర్ 7..** కాకినాడ జిల్లా పోలీసు అధికారి బిందుమాధవ్, ఐ.పి.ఎస్ మార్గదర్శకత్వంలో, పెద్దాపురం సబ్ డివిజన్ డి.ఎస్.పి శ్రీహరి రాజు పర్యవేక్షణలో, తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవరావు ఆదేశాల మేరకు, కోటనందూరు పోలీస్ స్టేషన్ లో వందేమాతరం గీతం 150 సంవత్సరాల సందర్భంగా దేశభక్తి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ తలారి రామకృష్ణ సిబ్బంది, మరియు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు వందేమాతరం గీతం పాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ స్ఫూర్తిని స్మరించారు. పోలీస్ సిబ్బంది విద్యార్థులకు దేశభక్తి, క్రమశిక్షణ, మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, వందేమాతరం గీతం మన స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తి జ్వాలను రగిలించిన ప్రేరణా గీతం ప్రతి భారతీయుడు దీనిని గౌరవంగా ఆలపించాలిఅని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా ప్రతిజ్ఞ చేస్తూ, దేశభక్తిని గర్వంగా చాటారు.

# రెడ్‌క్రాస్ చైర్మన్‌గా డాక్టర్ జీ తరుణ్ ఎన్నిక

### తూర్పు గోదావరి జిల్లా నూతన కమిటీ బాధ్యతలు స్వీకారం - అధ్యక్షత వహించిన డీఆర్ఓ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** తూర్పు గోదావరి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ బ్రాంచ్‌కు నూతన మేనేజింగ్ కమిటీ ఏర్పాటైంది. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ధవళేశ్వరంలోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తరపున జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి అధ్యక్షత వహించి సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా 11 మంది మేనేజింగ్ కమిటీ సభ్యుల వివరాలు సీల్డ్ కవర్‌లో తెలియజేయగా, సమావేశానికి హాజరైన రెడ్‌క్రాస్ సభ్యులు వారిని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ పరిశీలకుడు పీ రామచంద్ర రాజు పర్యవేక్షించారు. చైర్మన్‌గా డాక్టర్ జీ తరుణ్, వైస్ చైర్మన్‌గా డాక్టర్ కేవీ రమణ, కోశాధికారిగా డాక్టర్ జీఎస్వీపీబీఎస్ మహాలక్ష్మి ఎన్నికయ్యారు. మేనేజింగ్ కమిటీలో సభ్యులుగా డాక్టర్ ఎంఏ బేగ్, డాక్టర్ లంకా సత్యనారాయణ, బీ రామకృష్ణ, బీ పద్మావతి, జే సురేష్, డాక్టర్ జీ రాజేశ్వరి, నరేష్ కుమార్ రాజు, బల్లా శ్రీనివాసులు ఉన్నారు. ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వర్తించనున్నట్లు తెలియజేశారు. రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి మాట్లాడుతూ "రెడ్‌క్రాస్ సొసైటీ సేవా భావానికి ప్రతీక అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి సహాయం అందించాలనే ఆలోచనతో పనిచేస్తే ఈ సంస్థ నిజమైన ప్రజా సేవా వేదికగా నిలుస్తుందన్నారు. నూతన చైర్మన్ డాక్టర్ జీ తరుణ్ మాట్లాడుతూ "ఇది హోదా కాదు, బాధ్యత అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని సమాజానికి దగ్గరగా తీసుకెళ్లే లక్ష్యంతో కృషి చేస్తాం అన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో వైద్య, సహాయక, సేవా కార్యక్రమాలను విస్తరించి ప్రజలకు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకుంటాం అన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మార్గదర్శకత్వంలో ప్రతీ సభ్యుని సూచనలతో ముందుకు సాగుతాం" అని ఆయన తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ పరిశీలకుడు పీ రామచంద్ర రాజు ఎన్నికల ప్రక్రియను వివరించారు. నూతన కమిటీ సభ్యులు గౌరవ సభ్యుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. గత మూడు సంవత్సరాలు పైబడి తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ కార్యకలాపాల ఆర్థిక అంశాలు నూతన కమిటీ సభ్యులకు వివరాలు తెలియజేశారు.



యానాం లేబర్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ను

## తక్షణమే నియమించాలి

**- కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**- సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

**యానాం (మనసులో మాట), నవంబరు 7:** యానాం లేబర్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ను తక్షణమే నియమించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. స్థానిక ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ఈ ధర్నాలో కార్మికుల పట్ల పాలకులకు, అధికారులకు ఉన్న నిర్లక్ష్య వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. ఆర్ ఏ ఓ కార్యాలయానికి ర్యాలీగా వచ్చి ధర్నా చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ లేబర్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ గత సంవత్సరం కాలం నుండి పోస్ట్ ఖాళీగా ఉండటం చాలా బాధాకరం అన్నారు. ఏడాదిగా గత ఆర్ఏఓ ను 5 సార్లు కలిసి విన్నవించినప్పటికీ లేబర్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ పోస్ట్ నియమించకపోవడం బాధాకరం అన్నారు. లేబర్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ లేకపోవడం వల్ల కార్మికులు తమ సమస్యలు చెప్పుకుందామనీ లేబర్ ఆఫీసర్ లేక అనేక సమస్యలతో యానాం కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. లేబర్ ఆఫీస్ కి ఎప్పుడు వెళ్ళినా లేబర్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ లేరని లేబర్ ఆఫీస్ సిబ్బంది చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యానం ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులు కొన్ని పరిశ్రమలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా కార్మికుల శ్రమను ఫ్యాక్టరీ యాజమాన్యం దోచుకుంటున్నారని మండిపడ్డారు. యానంలో పరిశ్రమలలోపనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, అందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న గ్రాడ్యుటి చెల్లించాలని లేనియెడల ఉద్యమాన్ని తీవ్రతరమ్ చేస్తామని పరిశ్రమల యాజమాన్యానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో యానాం సిఐటియు కన్వీనర్ కుంచే సత్యనారాయణ, అనసూరీ శ్రీనివాసరావు, తీరికోటి శ్రీనివాసరావు, సబ్బతి రాంబాబు, దాసరి రాజు, కే మధుబాబు, రాజశేఖర్, సలాది నాగబాబు, బొంతు హరికృష్ణ, వాకపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఆర్ ఏఓ ఆఫీస్ లో వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, యానంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపచేయాలని, యానాం పురవీధుల్లో రోడ్లు నిర్మాణం చేపట్టాలని చేస్తున్న ధర్నాకు సిఐటీయూ కార్యకర్తలు సంఘీభావం తెలియజేశారు.

## ప్రజా చైతన్యమే లక్ష్యంగా వందేమాతర ఉద్యమ గీత లక్ష్యం : కమిషనర్



**పెద్దాపురం, (మనసులో మాట), నవంబరు 7:** ఆనాటి స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు చాటి చెప్పటమే లక్ష్యంగా వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టినట్లు సామర్లకోట మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య తెలిపారు. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సామర్లకోట మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం అధికారులు సిబ్బందితో కలిసి వందేమాతరం గీతాన్ని కమిషనర్ శ్రీవిద్య పాడారు. ఎందరో మహనీయులను, ప్రజలను చైతన్యం చేసిన ఘనత వందేమాతర గీతానికే ఉందని, అటువంటి మహత్తర గీతం యొక్క విశిష్టతను భావి తరాలకు అందించడమే మన బాధ్యత అంటూ కమిషనర్ శ్రీవిద్య తెలిపారు. మున్సిపల్ అధికారులు జానకి బాబు, ఇతర అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని అన్ని మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల్లోనూ, కార్యాలయాల్లోనూ ఒక ఉద్యమంగా వందేమాతర గీతాన్ని పాడాలని, స్వచ్ఛంద సంస్థల, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కమిషనర్ శ్రీవిద్య ఆశాభావం వ్యక్తం చేశారు.

## వారి పరిస్థితిని చూసి చలించిన ఎమ్మెల్యే గిడ్డి

### తన జేబు నుండి 5000 తో పాటు తక్షణ ప్రభుత్వ సహాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 8:** మొంథాత్ తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రంలో తలదాచుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయంగా కుటుంబానికి 3 వేలు నగదు, 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు రెవెన్యూ సిబ్బంది అందజేశారు. అయినవిల్లి మండలం అయినవిల్లిలంక గ్రామంలో తాటాకు ఇంట్లో గోడి బుజ్జమ్మ , భర్త రాములు ఐదుగురు పిల్లలు వీరంతా పునరావస కేంద్రంలో తలదాచుకున్నా వీరికి ప్రభుత్వం అందించిన తుఫాన్ సాయం అందలేదు. శుక్రవారం పీ గన్న వర్గం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తొత్తరమూడి గ్రామంలో తుఫాన్ బాధితులకు బియ్యం నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ తుఫాన్ సాయం అందుతుందని ఎవరో అధైర్య పడవద్దు అని అర్హులైన వారందరికీ తక్షణం వారి తుఫాను సాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక వీఆర్వోలను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆదేశించారు. ఇది ఇలా ఉండగా అయినవిల్లిలంక గ్రామంలో ఒక పేద కుటుంబానికి తుఫాను సాయం అందలేదని అంబాజీపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన స్పందించిన ఎమ్మెల్యే అయినవిల్లి లంక గ్రామానికి వెళ్లారు. అక్కడ గోడి బుజ్జమ్మ ఇంటిని సందర్శించగా ఆ ఇల్లు పూరిపాక వర్షం నుండి రక్షణ కోసం పైకప్పు ప్లాస్టిక్ కవరుతో కప్పుకుని ఉన్న ఇల్లు ఆ ఇంట్లో బుజ్జమ్మ కుటుంబ సభ్యులు ఉంటున్నారు. వీరిలో బొజ్జమ్మ భర్త రాములు వికలాంగుడు నలుగురు పిల్లలు కూడా వికలాంగులే వారి పరిస్థితి చూసిన ఎమ్మెల్యే చలించిపోయి తన జేబులో నుండి 5000 రూపాయలు తీసి వారికి సాయం అందించారు. అక్కడితో ఆగకుండా స్థానిక విఆర్ఓ ఎమ్మార్వోలను సంఘటనా స్థలానికి రప్పించారు. విఆర్ఓ శ్రీనివాస్ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ కంటికి పూరిపాక వికలాంగుల పిల్లల కనిపించలేదా పునరావాస కేంద్రానికి వెళ్లినప్పటికీ మీరు ఆ కుటుం పేర్లు ఎందుకు వ్రాయకుండా ప్రభుత్వ సహాయాన్ని అందించలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి మరొకసారి తప్పు జరిగితే నియోజకవర్గంలో లేకుండా బదిలీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వెంటనే తహసిల్దార్ విద్యాపతి స్థానిక డీలర్ చేత 25 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులతో పాటు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేయగా ఆ వికలాంగులు కళ్ళల్లో ఆనంద భాష్పాలు ఆ కుటుంబమంతా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే ఒక పేద కుటుంబం పై చూపిన ఆదరణ తక్షణ ప్రభుత్వ సహాయం ఇది కదా ఒక నిజాయితీగల ఎమ్మెల్యే పనితీరు అంటూ గ్రామస్తులు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మెచ్చుకుంటూ అభినందనలు తెలిపారు.

## వందేమాతరం నినాదం దేశభక్తిని మేల్కొలిపే శక్తీ



**ఏలూరు, (మనసులో మాట) నవంబర్ 7..** వందేమాతరం నినాదం మనందరిలో దేశభక్తిని మేల్కొలిపే ఒక శక్తీ అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తిగా సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో శుక్రవారం అధికారులు, సిబ్బంది, ప్రజలందరూ ఏకస్వరంతో వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ వందేమాతరం గీతం స్వాతంత్ర్య స్ఫూర్తికి మూలం అన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తిని ఇచ్చి,కోట్లాది భారతీయులలో దేశభక్తిని వెలిగించిందన్నారు. వందేమాతరం గీతం మన భారతీయులకు ఎప్పుడూ గర్వకారణమన్నారు. వందేమాతరం గీతాన్ని 150 సంవత్సరాలు పూర్తిగా సందర్భంగా ప్రజలందరూ ఈరోజు ఒకేసారి ఏకస్వరంతో వందేమాతరం గీతాన్ని ఆలపించి మన దేశానికీ గౌరవం తెలియజేస్తున్నామన్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి విలియమ్స్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, కలెక్టరేట్ ఆవరణలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ప్రజలు , ప్రభృతులు పాల్గొన్నారు.

### వాడపల్లి ఆలయ అన్నదాన ట్రస్ట్ కు

## రూ.75 వేలు విరాళం

**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 7..** ఏడు శనివారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అన్న దాన పథకానికి ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం కు చెందిన కూచిభోట్ల వెంకట ప్రభాకర్ కుమార్ , సీతకుమారి, దంపతులు, కుటుంబ సభ్యులు రూ. 75,వేలు వెంకటేశ్వర స్వామి నిత్యా అన్నప్రసాద పథకానికి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు అందజేశారు. దాతలకు ఆలయ ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం స్వామి చిత్రపటం అందజేశారు.

## ప్రభుత్వ సర్వేలు సక్రమంగా నిర్వహించాలి

**- ఎంపీడీవో రాంబాబు**



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 7..** ప్రభుత్వ పథకాల అమలులో సర్వేలు కీలక పాత్ర పోషిస్తాయనీ వాటిని సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో జే రాంబాబు ఆదేశించారు .శుక్రవారం మండలంలోని గొల్లపాలెం ఆర్యవటం జగన్నాథగిరి గ్రామాల్లో సచివాలయ సిబ్బంది చేస్తున్న సర్వేలను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు అనంతరం పంచాయతీ రికార్డులు పరిశీలించి గ్రామాలలో ఉపాధి పనులు గుర్తించే పనిలో ఉన్న క్షేత్ర సహాయకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజల అవసరాలు, అర్హతలు మరియు లబ్ధిదారుల వివరాలను సమగ్రమైన విధంగా తెలుసుకోవడం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా చేరవేయడం సాధ్యమవుతుందన్నారు సర్వేలు పూర్తిస్థాయిలో, పారదర్శకంగా మరియు బాధ్యతతో నిర్వహించాలన్నారు. మనమిత్ర , డోర్ టు డోర్ సర్వేలు ప్రజల ఇంటింటికీ చేరి ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను సేకరించే కీలక కార్యక్రమాలను ఈ సర్వేల్లో ఉద్యోగులు నిజాయితీతో, ప్రజల సహకారంతో వ్యవహరిస్తే, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సాయం సమయానికి అందుతుందనీ. ఎక్కడైనా తప్పులు, నిర్లక్ష్యం చోటుచేసుకుంటే అసలైన లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలనీ సర్వేలో సేకరించిన సమాచారం డిజిటల్ రూపంలో సరైన సమయానికి అప్‌డేట్ చేయాలనీ అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అందరూ ఒక బృందంగా పని చేస్తేనే ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రజలకు స్పష్టంగా చేరతాయన్నారు.

ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యం అని ఇంటింటికి వచ్చే సిబ్బందికి సహకరించి, సరైన సమాచారం అందించడం ద్వారా ప్రజలే ప్రభుత్వానికి సహకారం అందించాలన్నారు. ఈ విధంగా "మనమిత్ర" , డోర్ టు డోర్ సర్వేలు నిజమైన అర్హులైన కుటుంబాలను గుర్తించి, సామాజిక న్యాయం సాధించడానికి దోహదపడతాయన్నారు . ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శులు సూర్య ప్రకాష్ , కె.సూరిబాబు, మల్లెల శ్రీనివాస్, ఎన్నార్ ఈజీఎస్ ఈసీ రాజేంద్ర సచివాలయ సిబ్బంది పాబోలు భాగ్యవతి ,ప్రబంధ ,భాగ్యశ్రీ పాల్గొన్నారు.



### అధికారిక వలసదారుల గైడెన్స్ సేవలను

## సద్వినియోగం చేసుకోవాలి - కలెక్టర్

**అమలాపురం( మనసులో మాట) నవంబరు 8 :** విదేశాల్లో ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసే ప్రతి అభ్యర్థి అధికారిక వలసదారుల గైడెన్స్ ను తప్పనిసరిగా తీసుకుంటే ఆయా దేశాల్లో భద్రతతో పాటు, మంచి ఉద్యోగం, మౌలిక వసతులు పొందే అవకాశాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వలసదారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రొటెక్షన్ ఆఫ్ ఇమిగ్రేన్స్ అధికార ప్రతినిధి ఆనంద దేవులపల్లి జిల్లా కలెక్టర్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ప్రచార గోడపత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ విదేశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలనుకునే వారికి మార్గ నిర్దేశం చేసేందుకై స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కేంద్రాన్ని అధికారికంగా నలుగురు సిబ్బంది తో డిఆర్ఓ నోడల్ అధికారిగా నెలకొల్పడం జరిగిం దన్నారు. వలసదారు కేంద్రా లకు విధి విధానాలు ప్రత్యేకంగా రూపొందించ బడ్డాయన్నారు. ఈ కేంద్రా లు ప్రభుత్వాలు లేదా సంబంధిత ఏజెన్సీలు ఏర్పాటు చేసి, వలస వెళ్ళాలనుకునే వారికి పూర్తిస్థాయిలో దిశానిర్దేశం, చేస్తూ సంపూర్ణ సహకారం అందిస్తాయన్నారు. ఈ కేంద్రం ద్వారా వివిధ దేశాలలో లభ్యమయ్యే ఉద్యోగ అవకాశాలు, అర్హతలు, వేతన వసతులు, ప్రముఖ రంగాల వివరాలను అందిస్తాయన్నారు. వివిధ దేశాల్లో వీసా, పని పత్రాలు, అవసరమైన ధ్రువపత్రాల కొరకు దరఖాస్తు ప్రక్రియలో టెక్నికల్, లీగల్ సహాయం అందిస్తాయన్నారు. హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నర్సింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, కన్స్ట్రక్షన్, డ్రైవింగ్ వంటి రంగాల్లో ఎక్కువగా అవకాశాలు ఉన్నాయని వలస వెళ్ళే ముందు, అక్కడి జీవన విధానాలు, చట్టాలు, కార్మిక హక్కులు, రక్షణ చర్యలు గురించి అవగాహన ఉం డాలని సూచిస్తాయన్నారు . ఔత్సాహికులకు నమోదు విదేశాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని స్వదేశానికి తీసుకుని వచ్చేందుకు అవసరమైన సహకారం ఈ కేంద్రం పరిపూర్ణంగా అందిస్తుంద న్నారు. విదేశీ రంగాల్లో ఉద్యోగ రిక్రూట్ మెంట్లు, ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఎంపికలు, వీసా సూచన , ఇంటర్నే షనల్ ప్లేస్‌మెంట్స్ పై అవగాహన కల్పిస్తారన్నారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న కేంద్రాల ద్వారా మాత్రమే రెండు దశల్లో ప్రాసెసింగ్ పూర్తవు తుందన్నారు.మెరుగైన విదేశీ ఉపాధి కోసం సూచనలు వలసదారుల కేంద్రం లో అందిస్తారని నకిలీ ఏజెం ట్లను నమ్మి మోస పోరాదని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ నిబంధనలను తప్పునిస రిగా అనుసరించాలన్నారు. దేవులపల్లి మాట్లాడుతూ బ్రతుకు దేరువు కోసం విదేశాలకు వెళ్లే ముందు సరైన సమాచారం ఉండాలన్నారు. నకిలీ వీసాలు మోసపూరిత ఏజెంట్ల ను నమ్మి మోస పోకుండా విదేశానికి వెళ్లేముందు ఆ దేశ ఆచార వ్యవహారాలు చట్టాలు వాటి పరిధి, స్థితిగతులు తప్పనిసరిగా ముందుగానే తెలుసుకోవాలన్నారు. విదేశాలలో ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు సహాయం కోసం భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18004250488 లో సంప్రదించాలన్నారు. విదేశాలకు వెళ్లి ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో స్థిరపడి కుటుంబాలను పోషించుకోదలచిన వారు తప్పనిసరిగా కోనసీమ వలసదారుల కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో నోడల్ అధికారి కే మాధవి, వికాస పిడి కే లచ్చా రావు మేనేజర్ రమేష్, , సిబ్బంది ఎం ఎం సఫియా, కే సత్తిబాబు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ద్వారా మరింత ఆత్మవిశ్వాసం పెంచుకోవచ్చు...

### 69వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా ఎస్.జి.ఎఫ్. స్క్వాష్ ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్సీ కర్రి పద్మ శ్రీ నారాయణ రావు...




**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 7..** 69వ ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల ఎస్.జి.ఎఫ్. స్క్వాష్ ఛాంపియన్షిప్ 2025-26 లో భాగంగా అండర్ 14, 17, 19 బాల బాలికల విభాగపు పోటీలు స్థానిక డి.ఎస్.ఏ గ్రౌండ్స్‌లో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఛాంపియన్షిప్‌కు శుభారంభం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పద్మశ్రీ మాట్లాడుతూ స్క్వాష్ అనేది కేవలం క్రీడ మాత్రమే కాదు శరీరం మనసును సమానంగా శక్తివంతం చేసే ఆరోగ్యకరమైన కసరత్తు అని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన ఇండోర్ గేమ్ గుండె ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుందని, శక్తి సమన్వయాన్ని పెంపొందిస్తుందని తెలిపారు, వేగవంతమైన స్పందన సామర్థ్యాలను మెరుగుపరుస్తుందని కూడా వెల్లడించారు. స్క్వాష్ క్రీడ యువతలో దృష్టిని పదునుపెట్టి, ఒత్తిడిని తగ్గిస్తూ వ్యూహాత్మక ఆలోచనలను అభివృద్ధి చేసే ప్రత్యేకత కూడా ఈ ఆటలో ఉందన్నారు. కొత్త స్నేహాలు, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి స్క్వాష్ అందించే ప్రధాన విలువలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మెహబూబ్ భాష, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ సుధారాణి, కే.శ్రీనివాస్, హాకీ కోచ్ రవిరాజ్‌తో పాటు వివిధ జిల్లాల పీడీలు పాల్గొన్నారు.

### పాలంగి గ్రామ సచివాలయం లో

## ఘనంగా 'వందేమాతరం' గేయం ఆలాపన



**నిడదవోలు (మనసులో మాట), నవంబర్ 7..** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తుడు బకిం చంద్ర ఛటర్జీ రచించిన "వందేమాతరం" గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తిని ఇచ్చిందని రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్, గేయ రచయిత కోట రామ ప్రసాద్ వివరించారు. బకిం చంద్ర ఛటర్జీ "వందేమాతరం" గేయం రచించి నూట ఏభై సంవత్సరాలు నిండిన సందర్భంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు యావత్ భారత దేశంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం ఉదయం పది గంటలకు పాలంగి గ్రామ సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కోట రామ ప్రసాద్ పాల్గొని వందేమాతరం గేయం యొక్క ప్రాముఖ్యత వివరించారు. అనంతరం గ్రామ సచివాలయం కార్యదర్శి మహమ్మద్ హసన్ జానీ, స్థానిక రెండవ నెంబర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, గ్రామ సచివాలయం సిబ్బంది, ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, పుర ప్రజలు అందరూ కలిసి వందేమాతరం గేయం ఆలపించారు.

మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక
KANCHARLA



# వందేమాతరం గీతం దేశభక్తికి స్ఫూర్తి

**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 7..** వందేమాతరం గీతం దేశభక్తి స్ఫూర్తినిస్తుందని ఎంపీడీవో జే రాంబాబు అన్నారు శుక్రవారం వందేమాతర గీతం ప్రారంభించి 150 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా వందేమాతర గీతాన్ని రచించిన బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాంబాబు , మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో "వందేమాతరం" అనే గీతానికి ఉన్న ప్రాధాన్యత అపారమైనదనీ ఈ గీతం కేవలం ఒక పాట కాదు %-% అది దేశభక్తి, త్యాగం, ఏకత, స్వాతంత్ర్యాసక్తి యొక్క ప్రతీక. "వందేమాతరం" అనే రెండు పదాల మధ్య దాగి ఉన్న భావం అని తెలిపారు.మాతృభూమికి వందనం ు అంటే మన తల్లి అయిన భారతదేశానికి ప్రణామం చేయడం అని బంకిమ్ చంద్ర చటర్జీ 1870ల కాలంలో రాశారని. ఆయన రాసిన 'ఆనందమఠం' అనే నవలలో ఈ గీతం ప్రధాన భాగంగా ఉంటుందన్నారు. "వందేమాతరం" గీతం మొదట సంస్కృతం మరియు బంగ్లా భాషల మిశ్రమంలో రాయబడిందని ఇందులో తల్లి భారతదేశాన్ని పసిడి పొలాల, సుగంధిత గాలుల, మంగళమయ రూపంతో వర్ణించారన్నారు ఈ గీతం మనలో జాతిప్రేమను, త్యాగభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తుందన్నారు.స్వాతంత్ర్య సమర యోధులు ఈ గీతాన్ని ఒక జెండాగా, ఒక నినాదంగా ఉపయోగించారని "వందేమాతరం" అని గర్జించినప్పుడు బ్రిటిష్ పాలకులు భయపడ్డారనీ ఈ గీతం బలిదానానికి, ధైర్యానికి చిహ్నంగా మారిందన్నారు .మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, బిపిన్ చంద్రపాల్, లాలా లజపతిరాయ్ వంటి నేతలు ఈ గీతాన్ని తమ ఉద్యమాలలో గౌరవంగా వినిపించారన్నారు.

1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత, జనగణమన జాతీయ గీతంగా, వందేమాతరం జాతీయ గీతంగా గౌరవప్రదమైన స్థానం పొందిందన్నారు.. ఇది మనకు ఎప్పటికీ గుర్తు చేస్తుందన్నారు - మన దేశం మన తల్లిలా పవిత్రం, దానికోసం మన ప్రాణాలకైనా అర్పించడానికి సిద్ధంగా ఉండాలన్నారు

వందేమాతరం కేవలం ఒక గీతం కాదు, అది భారతీయుల గుండెల్లో నిత్యం ధగధగలాడే జ్వాలనీ ఇది మనకు దేశభక్తి, త్యాగం, సమైక్యత అనే విలువలను నేర్పుతుందన్నారు ఈ గీతం వినిపించిన ప్రతిసారీ మనలో దేశప్రేమ యొక్క గర్వం ఉప్పొంగుతుందని అందుకే, వందేమాతరం గీతం ఎల్లప్పుడూ దేశభక్తికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేయడమే ప్రజాదర్బార్ లక్ష్యం

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం మనసులో మాట) నవంబర్ 7..** ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేయడమే ప్రజాదర్బార్ ప్రధాన లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి పిర్యాదులు, వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని పరిష్కరించడం కోసం ప్రజాదర్బార్ వేదికగా మారిందని చెప్పారు. ఇప్పటివరకు 45 దఫాలుగా ప్రజాదర్బార్ నిర్వహించామనీ, ప్రతి సారి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు.

తాజా ప్రజాదర్బార్‌లో మొత్తం 161 వినతులు అందాయని, వాటిలో పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో చర్చించి పరిష్కరించామని ఎమ్మెల్యే వివరించారు. తమ దృష్టికి వచ్చే ప్రతీ అంశాన్ని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# గాలిలో తేలుతున్న వంతెన!

## ఎందుకీ అసంపూర్తి నిర్మాణం..

- సుమారు కోటి రూపాయల నిధులు తో నిర్మించిన వంతెన అసంపూర్తిగా వదిలేయడంతో నిరుపయోగంగా మారిన వైనం.
- రెండు వైపులా అప్రోచ్లు నిర్మాణం చేపట్టకపోవడంతో గాలిలో వేలాడుతున్న వంతెన.
- దశాబ్దం గడిచిన ఆ ప్రాంతవాసులకు తీరని కష్టాలు.. సగం సగం పనులతో ప్రజలకు అగచాట్లు.
- రోడ్డుకు సమాంతరంగా వంతెన నుండి అప్రోచ్ నిర్మిస్తే సమయం మరియు డబ్బు ఆదా అవుతుంది అంటున్న పలు గ్రామాల ప్రజలు.
- పి దొంతమూరులో అసంపూర్తి వంతెన నిర్మాణంపై (మనసులో మాట) ప్రత్యేక కథనం.





**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 7..** రహదారులు భవనాల శాఖ అధికారుల అలసత్వంతో సుమారు కోటి రూపాయల నిధులు తో నిర్మించిన వంతెన నిరుపయోగంగా మారింది. వంతెన నిర్మించి దానికి సమాంతరంగా అప్రోచ్ రోడ్లను నిర్మించకపోవడంతో ఆ ప్రాంత వాసులకు కష్టాలు తప్పడం లేదు, ఏళ్లు గడుస్తున్న నిరీక్షణకు తెరపడటం లేదు, కష్టాలు తప్పడం లేదు, సమయం మరియు డబ్బు వృధా అవుతుందంటూ ప్రజలు రైతుల ఆవేదన.

**సమస్య తీరేంతవరకు రిలే నిరాహార దీక్షలు**

పిఠాపురం మండలం పి, దొంతమూరు గ్రామ శివారులో సుద్ధ గడ్డ కాలవపై నిర్మించిన వంతెనను అసంపూర్తిగా అధికారులు వదిలేసారని, వంతెనకు అటు ఇటు అప్రోచ్ రోడ్లు నిర్మించకపోవడంతో నిరుపయోగంగా ఉందంటూ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వంతెన వద్ద రిలే నిరాహార దీక్ష కు దిగారు.

**పవన్ కళ్యాణ్ తోనే సమస్య పరిష్కారం అవుతుందంటున్న గ్రామస్తులు**

ఒకటి కాదు రెండు కాదు పది సంవత్సరాలు పైనే ఈ అసంపూర్తి నిర్మాణంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్రంగా విస్తూ పోతున్నారు. ఈ దశాబ్ద కాలంలో అనేక మంది నాయకులు ప్రభుత్వాలు అధికారం చేపట్టిన తమ సమస్యకు పరిష్కారం కావట్లేదు అంటూ దొంతమూరు గ్రామస్తుల ఆవేదన..

ఇప్పటికైనా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ఈ సమస్య పరిష్కారం అవ్వాలనే ఉద్దేశంతో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించినట్లు తెలిపిన గ్రామస్తులు.

పిఠాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాత్రమే ఈ సమస్యను గుర్తించాలన్నారు. తక్షణమే నిధులు కేటాయించి అప్రోచ్ రోడ్లను వేయించగలరని తాము బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. గొల్లప్రోలులో కొత్త కాలనీ కి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు స్వల్ప వ్యవధిలోనే వంతెన నిర్మాణం చేపట్టి అక్కడి ప్రజలకు ఉపశమనం కలిగించారని, అలాగే మా ప్రాంతంలో వంతెనను ఉపయోగం లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుని మేలు చేస్తారని పవన్ కళ్యాణ్ పై నమ్మకం ఉందంటూ ఆ ప్రాంతవాసులు తెలుపుతున్నారు..

ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ సుమారు పది సంవత్సరాల క్రితం పి. దొంతమూరు పరిధిలోని శుద్ధగడ్డ కాలవపై భారీ వంతెన నిర్మాణాన్ని పి తిమ్మాపురం, వెల్దుర్తి, దొంతమూరు, చిన్న జగ్గంపేట, తాటిపర్తి, ప్రజల సౌకర్యార్థం మొదలుపెట్టి అసంపూర్తిగా నిలిపివేశారన్నారు. వంతెన నిర్మాణం పూర్తయినప్పటికీ రెండు వైపులా రోడ్డుకు సమాంతరంగా కలిపే అప్రోచ్ రోడ్లను నిర్మించకుండానే అర్ధాంతరంగా పనులు నిలిపివేయడం జరిగిందన్నారు . దీంతో వంతెన కేవలం ఒక కట్టడంలా మిగిలిపోయిందని, ప్రజల రాకపోకలకు ఉపయోగం లేదన్నారు. ఈ సమస్య పలుమార్లు స్థానిక అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకపోవడంతో నేడు గ్రామ ప్రజలంతా నిరాహార దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. అధికార యంత్రాంగం సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.

**పలు గ్రామాల ప్రజలకు ఉపయోగకరం**

పిఠాపురం మండలంలోని పి తిమ్మాపురం, వెల్దుర్తి, పి దొంతమూరు సహా గొల్లప్రోలు మండలంలోని చిన్న జగ్గంపేట, తాటిపర్తి, గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.



ఈ వంతెనకు అప్రోచ్ లు నిర్మించడం వలన సమయము మరియు డబ్బు, శ్రమ ఆదా అవుతుందని ఆయా గ్రామస్తులు తెలుపుతున్నారు. అసంపూర్తిగా నిర్మాణాన్ని వదిలేయడం వలన ఎవరికి ఉపయోగం లేకుండా పోయిందంటూ తక్షణమే పరిష్కారం చూపించాలంటూ ప్రజలు కోరుతున్నారు.

పక్క గ్రామాలైన చిన్న జగ్గంపేట, తాటిపర్తి వెళ్ళేందుకు చుట్టూ తిరిగి వెళుతున్నాం. రైతులు కూడా పొలంలో పండించిన పంటలను తెచ్చుకునేందుకు చాలా దూరం ప్రయాణించాల్సి వస్తుంది. ఈ వంతెన సౌకర్యం అందుబాటులోకి వస్తే ఉపయోగకరంగా ఉంటుంది. పవన్ కళ్యాణ్ స్పందించి అవసరమైన చర్యలు తీసుకుని సమస్యకు పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నాం.



**- దారా సత్యవతి,**
**పి. దొంతమూరు గ్రామం**

ఈ వంతెన కాలువను దాటేందుకు చాలా ఏళ్ల క్రితం నిర్మించారు. సమానంగా రోడ్డుకు కలపకపోవడం వలన ఉపయోగించుకోలేకపోతున్నాం. వంతెనను అటు ఇటు రోడ్డుకు కలిపితే ఉపయోగకరంగా ఉంటుంది.ప్రతిరోజు కత్తిపూడి లో డ్రైవింగ్ కు వెళ్లేందుకు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది ఖర్చు మరియు సమయం కూడా వృధా అవుతుంది.



**గుండె ధర్మశేఖర్,**
**పి. దొంతమూరు గ్రామం**

# 'వందేమాతరం' గీతం అర్థాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి



**తణుకు( మనసులో మాట) నవంబర్ 7..** వందేమాతరం గీతం వచ్చి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం తారకాపురి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిద్ధార్థ కాలేజీ స్టూడెంట్స్ లైన్స్ క్లబ్ సభ్యులు మధ్యన ఈ గీతాన్ని ఆలపిస్తూ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వావిలాల సరళ దేవి మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం 150వ. సంవత్సరాల నుండి ఆనాటికి ఈనాటికి ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తిని మాతృ భూమి యొక్క గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు హృదయాల్లో నిలిచిపోయేలా ఆయన రచించారని అన్నారు. ఈ గేయం వల్ల ఆ రోజుల్లో స్వతంత్ర సమర యోధులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ప్రతి ఒక్కరిలోనూ కులమతాలకు భేదం లేకుండా ఒకటిగా నడవడానికి ఈ గేయం ఎంతో తోడ్పడింది. స్వతంత్రం రావడానికి ఈ గేయమే మూల కారణమని గొప్ప గేయాన్ని ఈ విధంగా పాడుకోవడం గొప్పతనాన్ని తెలుసుకోవడం ఎంతో మంచి కార్యక్రమంగా తెలియజేశారు. ప్రెసిడెంట్ పవన్ కుమార్ మాట్లాడుతూ గేయంలోని అర్థాన్ని ప్రతి విద్యార్థిని విద్యార్థులు తెలుసుకోవాలని ఆ గేయం యొక్క గొప్పతనం గూర్చి వివరించారు. సెక్రెటరీ రాంకుమార్ గేయాన్ని ఆలపిస్తూ అందరి చేత పాడించి గేయం లోని స్ఫూర్తిని స్టూడెంట్స్ కి వివరించారు. అదే విధంగా లెక్చరర్ విష్ణు పలు విషయాలు స్టూడెంట్స్ ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లైన్స్ సభ్యులు కె. శ్యామల, బత్తుల రమణ, వి. జ్యోతి,సిద్ధార్థ గ్రంథాలయం యాజమాన్యం, పాటకులు, కాలేజీ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# జగపతినగరంలో అన్నసమారాధన



**కిర్లంపూడి (మనసులోమాట) నవంబరు 7..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో శ్రీ శ్రీ అభయ దుర్గ అమ్మవారి ఆలయం వద్ద కార్తీకమాస అన్నసమారాధన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. జగపతినగరం మరియు చుట్టుప్రక్కల గ్రామాలప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు ఎల్లపు దొరబాబు , దాడి చిన్న బుజ్జి,గంధం ప్రభాకర్,నాగబోయిన శివ, కంద వెంకటరమణ,చిక్కాల కల్కి భగవాన్, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వ రావు,బలిజ సత్యనారాయణ, బొండా నందిబాబు, బొండా రమణ,జగ్గంపేట నియోజకవర్గం జన సైనికులు, జనసేన కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వైద్య శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గీతం

# 150 సంవత్సరాల వేడుక

## జిల్లా వ్యాప్తంగా వైద్య, మహిళా-శిశు సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో దేశభక్తి గీతాలాపన

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా వైద్య- ఆరోగ్య శాఖ, మహిళా- శిశు సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో "వందేమాతరం" గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం డీఎం అండ్ హెచ్ఓ కార్యాలయం, రాజమహేంద్రవరం వద్ద ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య -ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, పారామెడికల్ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొని దేశభక్తి నినాదాలతో వాతావరణాన్ని మార్మోగించారు. వందేమాతరం గీతాన్ని సమిష్టిగా ఆలపిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇదే సమయంలో తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్సీలు), పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూపీహెచ్సీలు), ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలోనూ కార్యక్రమం ఒకేసారి నిర్వహించబడింది. ప్రతి కేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ కే వేంకటేశ్వరరావు మాట్లాడుతూ "దేశభక్తిని ప్రోత్సహిస్తూ, వందేమాతరం గీతం 150 సంవత్సరాల వేడుకలను జరుపుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణం. ఈ గీతం మనలో ఐక్యత, దేశసేవ, త్యాగస్ఫూర్తి భావాలను నింపుతుంది. వైద్యశాఖ సిబ్బంది ఈ స్ఫూర్తిని ప్రజల్లో నింపే దిశగా కృషి చేయాలి" అన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన విద్యార్థులు

# బేటి బచావో-బేటి పడావో అవగాహన



**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 7:** ప్రభుత్వ కార్యాలయాలలో అందిస్తున్న సేవలు వాటి పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా బేటి బచావో - బేటి పడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. ఐసీడీఎస్ తాళ్ళరేవు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్షేత్రస్థాయి కార్యక్రమంలో విద్యార్థులు మండలం లోని ప్రభుత్వ కార్యాలయాలైన సామాజిక ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, ఏం.అర్.ఓ, ఎంపీడీఓ కార్యాలయం, విద్యాశాఖ వెలుగు తదితర కార్యాలయాలను సందర్శించి ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎలా చేరుతున్నాయి, అధికారులు పారదర్శకంగా ఎలా పనిచేస్తున్నారు అనే అంశాలపై అవగాహన కల్పించారు. కోరంగి పోలీస్ స్టేషన్లో జరిగిన కార్యక్రమంలో ఎస్సై పి.సత్యనారాయణ విద్యార్థులకు పలు బాలల హక్కుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు, సోషల్ వర్కర్ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బస్సులలో భద్రతా లోపాలను

# తక్షణమే సవరించాలి




**ఏలూరు, (మనసులో మాట)నవంబర్ 7..** విద్యా సంస్థల బస్సులలో భద్రతా లోపాలను తక్షణమే సవరించాలని, నిబంధనల మేరకు లేని వాహనాలను సీజ్ చేసి, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం హెచ్చరించారు. ఏలూరు నగరంలోని విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు మరియు ప్రతినిధులతో చొదిమెళ్లలోని రవాణా శాఖ కార్యాలయములో డిటిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ కరీం మాట్లాడుతూ విద్యాసంస్థల బస్సులోని భద్రతా లోపాలను తక్షణం సవరించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కమిషనరువారు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న అన్ని విద్యాసంస్థల బస్సుల్లో ఉన్న అన్ని భద్రతా లోపాలను ఈ నెల 10 వ తేదీ లోగా సవరించుకోవాలన్నారు, తదనంతరమే విద్యార్థులను తరలించాలని కరీమ్ చెప్పారు.185%+% ఎపి ఎంవిఐ రూల్ ప్రకారం నిబంధనలను ఖచ్చితముగా పాటించాలన్నారు.ఈ నెల 11 వ తేదీ నుంచి వాహన తనిఖీ అధికారులు ప్రతి పాఠశాల మరియు కళాశాల బస్సులను క్షుణ్ణముగా తనిఖీలు నిర్వహిస్తారని, తనిఖీలలో భద్రతాపరమైన లోపాలు గుర్తించినట్లయితే వెంటనే సదరు బస్సులను సీజ్ చేయడంతోపాటు, యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కరీం హెచ్చరించారు. ఈ సందర్భంగా బస్సుల్లో సవరించుకోవాల్సిన భద్రతా లోపల నోటీసులను వారికి అందించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ

**పల్నాడు, నవంబర్ 7,(మనసులో మాట):** జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దీపిక తెలిపారు.బెల్లంకొండ మండలంలోని హెల్త్ వెల్నెస్ సెంటర్ల నందు జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పై అవగాహన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ మీ గ్రామాల్లోని హెల్త్ వెల్ నెస్ సెంటర్ల నందు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ కు భయపడకుండా అవగాహనతో ముందుకు సాగాలని, చిన్న పరీక్షలు ద్వారా నోటి,రొమ్ము , గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వంటి అనుమానిత వ్యక్తులను మీ గ్రామంలోని ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు పరీక్షలు నిర్వహించి స్క్రీనింగ్ ద్వారా వైద్యాధికారికి రిఫరల్ చేస్తారని తెలిపారు. క్యాన్సర్ మహమ్మారిని తగ్గించుటకు, మొదటి దశలోనే గుర్తించి త్వరగా వ్యాధిని నయం చేయుటకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఓం శక్తి సంఘం వనసమారాధన

### పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి, (మనసులో మాట) నవంబరు 7:** శ్రీశ్రీశ్రీ వీరుళ్ళమ్మ అమ్మవారి ఓం శక్తి సత్సంగ సభ్యుల కార్తీక వన భోజన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి దంపతులు. అనపర్తి నియోజకవర్గంలోని శ్రీశ్రీశ్రీ వీరుళ్ళమ్మ అమ్మవారి ఓం శక్తి సత్సంగ సభ్యులు నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమానికి, అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మీ దంపతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కర్రి ధర్మారెడ్డి (దొరబాబు), అనపర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు సత్తి వెంకట రామా రెడ్డి, మేడిపాటి రామకృష్ణారెడ్డి, మేడిపాటి శివశంకర్ రెడ్డి, సత్తి రామారెడ్డి, మేడిపాటి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, రెడ్డి వెంకటరెడ్డి తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరానికి స్పూర్తిదాత అయిన వందేమాతరం గీతం



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 7...** భారత స్వాతంత్ర్య సమరానికి ప్రేరణగా నిలిచిన వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వందేమాతరం గీతం సిబ్బంది, విద్యార్థులు సమూహంగా ఆలపించారు.అనంతరం మహాత్మా గాంధీ మరియు డా. బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులు సమర్పించారు.డా.లావణ్య కుమారి మాట్లాడుతూ" వందే మాతరం మన దేశానికి ప్రాణస్ఫూర్తి లాంటిది. ఇది మనలో దేశభక్తి, ఐక్యత, సేవా భావాలను మేల్కొలుపుతుంది. మనమంతా ఆరోగ్యరంగంలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయడం ద్వారా దేశ సేవ చేస్తున్నాం. ఈ రోజు మనందరికీ గర్వదినం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, సీఎస్ఆర్ఎమ్వో డా.కోమల, డిసిఎస్ఆర్ఎమ్వో డా.మెహర్, నర్సింగ్ సూపరింటెంట్ గ్రేడ్-1కల్పనా మౌళి , ఇతర విభాగాల వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 7..** రామచంద్రపురం మండలం హసనబాదలో వేంచేసియున్న శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చకులు ఉండి అక్కయ్యశర్మ ,వీరభద్రశర్మ, వేద పండితుల బ్రహ్మత్వంలో దాత సత్తి సుబ్బారెడ్డి, సీతారత్నం దంపతులచే ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవముగా శుక్రవారం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో కోనసీమ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ వి.సత్యనారాయణ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ జడ్పిటిసి వైస్ చైర్మన్ శ్రీ చింతపల్లి వీరభద్రరావు హసనబాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, చింతపల్లి నాగ సత్య సూర్య శివప్రసాద్,గ్రామ వార్డు మెంబర్లు ఎంపీటీసీలు గ్రామ పెద్దలు,కే.గంగవరం గ్రూపు దేవాలయాల అధికారి,సిబ్బంది వి.బాలకృష్ణ విశేషంగా భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని కార్యనిర్వహణాధికారి యాళ్ళ సత్యనారాయణ పర్యవేక్షించారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్







**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 7..** పెద్దాపురం డిఎస్పి హరిరాజు పర్యవేక్షణలో గండేపల్లి ఎస్సై శివనాగు బాబు వారి సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా గండేపల్లి మండలం ఎస్ టి రాజా పురం రోడ్డులో ఒక మారుతి షిఫ్ట్ కారు స్వాధీనం చేసుకున్నారు. షిఫ్ట్ కార్ తో పాటు 21.7 కేజీల గంజాయి మూడు స్మార్ట్ ఫోన్లు 2000 నగదు మొత్తం 3 లక్షల 73 వేల 500 విలువగల సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు 1.తాకు నరసింహ సింగ్, వయసు 29. విజయనగరం జిల్లా (ఇతనిపై విజయనగరం జిల్లాలో నాలుగు దొంగతనం కేసులు ఉన్నాయి) 2.పున్నాన తేజ వయసు 26 విజయనగరం జిల్లా (ఇతనిపై 8 దొంగతనాలు కేసులు ఉన్నాయి) 3. మహేందర్ సింగ్. వయసు 25. విజయనగరం జిల్లా (ఇతనిపై విజయనగరం జిల్లాలో మూడు దొంగతనం కేసులు ఉన్నాయి.) మొత్తం వారి వద్దనుండి 21.7 కిలోల గజాయి, ధర 1, 08,500, ఒక షిఫ్ట్ కారు రెండు లక్షల 50 వేలు, మూడు స్మార్ట్ ఫోన్లు వాటి విలువ 15000 మరియు 2000 నగదు, మొత్తం 3 లక్షల 73 వేల ఐదు వందలు విలువ స్వాధీనం చేసుకోవడం జరిగింది వారిపై కేసు నమోదు జరిగిందని జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. జగ్గంపేట కిర్లంపూడి గండేపల్లి సామర్లకోట పెద్దాపురం మండలాలకు చెందిన 13 మంది వ్యక్తులు గంజాయి సేకరణ మరియు సరఫరా లో పాల్గొన్నట్లు పైనున్న ముగ్గురు వ్యక్తులతో పాటు ఈ 13 మంది వ్యక్తులు ప్రణయ్ ఉన్నట్లు ప్రాథమిక సమాచారం బట్టి తెలుస్తుందని అయితే మరింత లోతైన దర్యాప్తు చేసి ఈ 13 మందిపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ ముద్దాయిలను పకడ్బందీగా అరెస్టు చేసిన జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సై శివ నాగబాబు, సిబ్బంది ఎం రాజు , ఏ వీరబాబు ,కృపారావు లను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అభినందనలు తెలియజేశారు ఈ ముద్దాయిలను కోర్టుకు హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి బాలల హక్కులను కాపాడాలి



**పల్నాడు, నవంబర్ 7, (మనసులో మాట):** క్రోసూరు మండల పరిషత్ కార్యాలయంలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో బాలల హక్కులు, పిల్లలు యువతపై జరుగుతున్న హింసపై జిఓ,ఎన్జీవో ప్రతినిధులతో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత క్రోసూరు మండల ఇంచార్జ్ తండు లక్ష్మణ్ వహించారు. ముఖ్యఅతిథిగా క్రోసూరు మండల పరిషత్ అధికారి రవికుమార్ విచ్చేసి మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రభుత్వం ,స్వచ్ఛంద సంస్థలతో పాటు తల్లిదండ్రులకు కూడా పిల్లలపై బాధ్యత ఉండాలన్నారు. పిల్లలు ఇంటర్నెట్ కు దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు .
ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా బచ్పన్ బచావో ఆందోళన స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతి రావు విచ్చేసి మాట్లాడుతూ ఈ సమాజంలో పిల్లలు ముఖ్యంగా నాలుగు విధాల సమస్యలకు గురవుతున్నారు. బాల్య వివాహాలు , బాలల వేధింపులు, బాల కార్మికులు ,బాలల అక్రమ రవాణా మొదలగు వాటితో ఇబ్బంది పడుతున్నారు. జిఓ ఎంఎస్ 31 ప్రకారం గ్రామస్థాయిలో బాలల కోసం ఒక పరిరక్షణ కమిటీ వేయాలి అందులో గ్రామ ప్రెసిడెంట్ చైర్మన్ గా మహిళా పోలీస్ కన్వీనర్ గా బాలలపై పనిచేసే ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ తో పాటు ఒక స్వచ్ఛంద సంస్థ, ఒక బాలిక, ఒక బాలురు కమిటీ లో ఉండాలన్నారు. అప్పుడే గ్రామంలో పిల్లలు ఎంతమంది బడికి వెళ్తున్నారు ,ఎంతమంది కిషోర్ బాలికలు ఉన్నారు ,ఎక్కడ బాల్యవివాహాలు జరుగుతున్నాయి అనే విషయాలు మనకు తెలుస్తాయన్నారు .ఏదైనా సమస్య ఉన్నట్లయితే ఈ కమిటీ ద్వారా పరిష్కారం జరుగుతుందన్నారు. మండల ఎంపీపీ కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి గ్రామస్థాయిలో ఈ బాల్య వివాహాల పైన బాలల హక్కుల పై అవగాహన కల్పించాలన్నారు. సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ ఫోక్సో యాక్ట్ పై అవగాహన పిల్లలకు ఉండాలన్నారు. పిల్లలకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ చట్టం ప్రకారం ప్రతి మండలానికి ఒక చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ ఆఫీసర్ నియమించాలన్నారు. డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్యాలయం నుండి డిపిఓ ప్రశాంత్ విచ్చేసి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి కల్పించిన బాలల హక్కుల గురించి వివరించారు. ఆరోగ్య విస్తరణ అధికారి శాంసన్ మాట్లాడుతూ బాల హక్కుల సంబంధించిన ఆర్టికల్ 24 ప్రకారం పిల్లలకు ఆరోగ్య హక్కు ఉందన్నారు. సిస్టర్ డియానా మాట్లాడుతూ పిల్లలను ప్రేమించడం ఇంటి నుంచి ప్రారంభించాలి అప్పుడే మనం బయట పిల్లలతో పని చేసిన అదే విధంగా ప్రేమతో చూడాలి ఈ ప్రపంచంలో ప్రతి వ్యక్తి విలువైన వారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు సమస్త సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప స్ఫూర్తిని ఉద్యమ కాంక్షను రగిలించిన వందే మాతర గీతం - ఆర్డీవో అఖిల



**రామచంద్రపురం(మనసులో మాట)నవంబరు 7** బ్రిటిష్ వారి పై తిరుగుబాటు ఉద్యమాలలో వందేమాతరం గీతాన్ని పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు నినదించారని, గొప్ప స్ఫూర్తిని, ఉద్యమకాంక్షను రగిలించిన ఆ శక్తిమంతమై న గీతమే మన జాతీయ గీతం వందేమాతర గీతమని రామచంద్రపురం ఆర్డీవో డి అఖిల అన్నారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో శుక్రవారం వందేమా తరం గేయ రచన జరిగి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా స్వతంత్ర సమ రయోధుల చిత్రపటాలకు పూలమాలలతో అలంకరించి సామూహికంగా పూర్తిగా వందేమాతరం గీతాలాపన సిబ్బంది, విద్యార్థులతో చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ అకృత్యాలను చూసి, సాహిత్యం ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావాలని బంకిం చంద్ర చటర్జీ సంకల్పించి, అనేక వ్యాసాలు, నవలలు రచించారని వాటిలో వందేమాతరం గేయం భారతదేశ చరిత్రలో జాతీయోద్యమ చైతన్య జీవనాడిగా నిలిచిందనిన్నారు. నవలలోనే జాతీయ గీతంగా వందేమాతరం ఆవిర్భవించిందన్నారు. భారతమాతను ప్రస్తుతిస్తూ పాడుకున్న గీతమే వందే మాతరమన్నారు. 1866లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావే శంలో, గురుదేవ్ రవీంద్రనా థ్ ఠాగూర్ మొదటి సారి వందేమాతరం గీతాన్ని ఆలపించారన్నారు. అప్పటి నుండి వందే మాతరం పాడడం ఒక సంప్రదాయం గా మారిందన్నారు. బ్రిటిష్ వారి మెడలు వంచి న సమరమోషే వందేమాతరమన్నారు.దీన్ని 1875 నవంబరు 7 న బంకించంద్ర ఛటర్జీ రాశారనీ బ్రిటిష్ కొలు వులో భారతీయ ఆత్మతో పనిచేసిన చటర్జీ బెంగాలీ కవి, వ్యాస రచయిత, సంపాదకుడన్నారు. ఆయన రాసిన ఆనంద్ మఠ్ అనే నవల నుంచి ఈ అజరా మర వందేమాతరం గీతాన్ని సంగ్రహించారని, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో సమర శంఖంగా పనిచే సిందన్నారు. నేడు దేశవ్యా ప్తంగా వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని దేశ ప్రజలంతా జరుపుకుం టున్నారన్నారు. నవంబర్ 7న ఒక నిర్ణీత సమయంలో దేశ ప్రజలందరూ ఈ గీతా రాపన చేయాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందన్నారు వందేమాతరం అందరి నోళ్లలో నినాదంగా మారిందన్నారు. వందేమాతర ఉద్యమం ఒక నూతన శకానికి నాంది పలికిందన్నా రు.బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం స్వాతంత్ర్య పోరాటం లో ఉద్యమకారులకు ఎనలేని స్ఫూర్తినిచ్చి స్వాతంత్ర్యోద్యమకారులు, తెల్లవాళ్ల చేతుల్లో బానిస జీవితాన్ని కొనసాగించిన ప్రతి భారతీయుడి చైతన్యంలో వందేమాతరం జీవనాడి అయిందన్నారు ఈ కార్యక్రమంలో కార్యా లయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## వందేమాతరం గీతం ఆలపించడం స్వాతంత్రోద్యమ స్మృతులను స్మరించుకుంటున్నాం



**పల్నాడు, నవంబర్ 7, (మనసులో మాట):** వందేమాతరం గీతం ఆలపించడం ద్వారా ఆనాటి స్వాతంత్ర ఉద్యమ స్మృతులను స్ఫూర్తిని స్మరించుకుంటున్నాము ఇది కేవలం ఒక గీతం మాత్రమే కాదు భారతదేశము యొక్క స్వేచ్ఛ ఐక్యత గర్వం దేశభక్తికి ప్రతీక అని ఏ ఆర్ అదనపు ఎస్పి వి. సత్తిరాజు అన్నారు. జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని గుర్తుచేసేలా 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం జాతీయ గీతాన్ని పోలీసులు ఆలపించారు. ఈ సందర్భంగా ఏఆర్ ఎస్పీ సత్తిరాజు మాట్లాడుతూ 1875 నవంబర్ 7న బెంగాలీ ప్రముఖ రచయిత శ్రీ బంకిం చంద్ర చటర్జీ రచించారు తర్వాత ఆయన రచించిన ఆనందమఠం 1882 నవలలో ఇది ప్రచురించబడింది. 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గీతాన్ని అధికారికంగా జాతీయగీతంగా ఆమోదించిందన్నారు. మొట్టమొదటిసారిగా రవీంద్రనాథ్ ఠాగూర్ వందేమాతరం గీతం స్వరపరచారు. భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో ఈ గీతం యోధులకు ప్రేరణగా మారిందని, వందేమాతరం నినాదం దేశవ్యాప్తంగా ప్రజల హృదయాలలో జ్వాలలా రగిలిందన్నారు. ఈ గీతం మన మాతృభూమి పట్ల ప్రేమ త్యాగాన్ని గుర్తుచేస్తుంది. బాలగంగాధర తిలక్ సుభాష్ చంద్రబోస్ ఎందరో మహనీయ నాయకులు ప్రజలను ఐక్యపరచడానికి ఈ నినాదాన్ని వినియోగించారన్నారు. వందేమాతరం గీతం వల్ల వేరువేరు మతాల ప్రాంతాల ప్రజలందరూ ఒకే జెండా కింద ఐక్యమయ్యారు ఇది భారతీయుల మధ్య సోదరభావాన్ని బలపరచిందని నేటికీ గీతం మనలో స్వాతంత్ర్య స్ఫూర్తిని దేశభక్తిని నింపుతుందని, మన దేశ సమగ్రత ఐక్యత సార్వభౌమత్వాన్ని కాపాడడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని ఇది గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అదనపు ఎస్పీ జేవి. సంతోష్,ఏఆర్ డిఎస్పి మహాత్మా గాంధీ రెడ్డి, ఆర్ఐలు రాజా, కృష్ణ, గోపీనాథ్, యువరాజ్, ఆర్ఎస్సైలు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## దేశ ప్రజలంతా వందేమాతరం గీతం ఆలపించాలి

### - ప్రిన్సిపల్ డాక్టర్ అబ్బాయి రెడ్డి

**అనపర్తి, (మనసులో మాట) నవంబరు 7:** వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా జిబిఆర్ కళాశాల ఆవరణలో, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా దేశ ప్రజలంతా వందేమాతర గేయం ఆలపించాలని ఉద్దేశంతో, జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. ఆర్. ఎల్. స్వామి మాట్లాడుతూ, వందేమాతర గేయ రచయిత బంకించంద్ర చటర్జీ జాతీయ గేయ విశిష్టతను తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ సిహెచ్ ఆనందరావు, వెంకటేశ్వరరావు, కే. రామకృష్ణ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచితంగా షుగర్ బీపీ బ్లడ్ గ్రూపుల పరీక్షలు



**ఏలేశ్వరం (మనసులో మాట) నవంబర్ 7:** ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆద్వర్యంలో ప్రిన్సిపల్ డా. డి సునీత నేతృత్వంలో బెస్ట్ ప్రాక్టీస్ కార్యక్రమాలలో భాగంగా సి హాక్ ( సి హెచ్ ఏ సి ) కమ్యూనిటి హెల్త్ ఏవేరునెస్ కాంప్ కార్యక్రమాన్ని శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆర్ఆర్సి ( రెడ్ రిబ్బన్ క్లబ్) ద్వారా ఏలేశ్వరం పట్టణంలో ఉచితంగా సామాన్య ప్రజలకు సుగర్, బిపి , బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష, హీమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించి వారి రేపోర్ట్స్ రోగులకు ఇచ్చారు . ఈ కార్యక్రమం లో సుమారు 100 మంది పరీక్షలను చేయించుకున్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ ఆర్.ఆర్.సి కొఆర్డినేటర్ డా మదీనా పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అద్యాపకులు వి . రామా రావు సురేశ్ డా. శివ ప్రసాద్ వీరభద్ర రావు, డా. బంగార్రాజు సతీశ్, మేరీ రోజలీనా పుష్పా రాజేష్ అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ ధర్మ రాజు దివ్య,రామలక్ష్మి కమల, కళావతి ,పెద్ద సంఖ్యలో వలంటీర్లు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలు అబద్ధాలతో రాజకీయాలు చేసే

# కాలం ముగిసింది

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం, (మనసులో మాట) నవంబర్ 7...** రాష్ట్ర ప్రజలు ఇకపై వైసీపీ నేతల అబద్ధాలను నమ్మే పరిస్థితిలో లేరని, తమ తీరుతెన్నులు మార్చుకోవాల్సిన అవసరం వైసీపీ నేతలకు ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం ఆయన రావులపాలెం టిడిపి క్యాంప్ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశమై మాట్లాడుతూ, తుఫాన్ వల్ల రైతులు నష్టపోతే అండగా నిలవాల్సిన వైసీపీ నాయకులు రాజకీయ ప్రదర్శనలతో బిజీగా ఉన్నారని విమర్శించారు. అన్నదాతలు తుఫాన్‌తో నష్టపోతే, పరామర్శల పేరుతో జగన్మోహన్ రెడ్డి బలప్రదర్శన చేస్తున్నారు. ప్రజలకు సహాయం చేయకుండా డ్రామాలు ఆడటం దురదృష్టకరం అని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తుంటే, జగన్ ఆరోపణలతోనే రాజకీయాలు చేయడంలో నిమగ్నమై ఉన్నారు. నిజాయితీ పాలనకు ప్రజలు అండగా ఉన్నారు. అబద్ధాలతో రాజకీయాలు చేసే కాలం ముగిసిపోయిందని . తుఫాన్ సమయంలో ఒక్క వాటర్ ప్యాకెట్ కూడా పంపించని వైసీపీ ప్రభుత్వం, గతంలో తొమ్మిది సార్లు తుఫాన్‌ల సమయంలో రైతులకు సహాయం చేయడంలో విఫలమైందని విమర్శించారు. కోటి సంతకాలు, నకిలీ మద్యం డ్రామాలు ఆపకపోతే వైసీపీ నేతలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అని హెచ్చరించారు.

## పొగాకు క్యాన్సర్ వ్యాధికి మూలం



**పల్నాడు, నవంబర్ 7,(మనసులో మాట):** ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా బెల్లంకొండ మండలంలోని మాచాయపాలెం గ్రామం హెల్త్ వెల్ నెస్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్ ఎల్ హెచ్ పి విజయశాంతి పాల్గొని ఎస్సీ కాలనీ లో ఉన్న అరుగు వద్ద ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం క్యాన్సర్ కు ముఖ్య కారణాలేంటి అనే విషయంపై సర్వే నిర్వహిస్తుందని, గుర్తించిన సమస్యలపై ప్రజలలో విరివిగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు గుర్తుచేశారు. క్యాన్సర్ కు ప్రధానంగా గుట్కా, పొగాకు, ఖైనీలు, మద్యపానం, అధిక బరువుతో పాటు జెనెటిక్ ప్రాబ్లం కూడా ఉంటుందని ఆమె తెలిపారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఆధునిక రంగంలో క్యాన్సర్ వ్యాధికి అత్యాధునికమైన వైద్యం అందుబాటులో ఉందని మీలో ఎవరినైనా రోగిని గుర్తించిన యేడల గుంటూరులోని క్యాన్సర్ హాస్పటల్ కు పంపించి అత్యాధునికమైన వైద్యం ద్వారా వ్యాధిని తగ్గించవచ్చునని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వాణి, ఆశ వర్కర్లు కాంతమ్మ, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఇత్తడి రుద్రాక్ష మండపం బహుకరణ

**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 7..** ఆత్రేయపురం మండలం ర్యాలీ ఉమా కమాండలేశ్వర స్వామి ఆలయానికి ర్యాలీ గ్రామానికి చెందిన ర్యాలీ సుబ్బారావు, లక్ష్మీ మాణిక్యాంబ కుటుంబ సభ్యులు 65 కేజీల ఇత్తడితో తయారుచేసిన రుద్రాక్ష మండపాన్ని బహుకరించారు. ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి దాతలకు ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాసు, దత్తు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గేదెలు తొలగించండి




**పల్నాడు, నవంబర్ 7,(మనసులో మాట):** పెదకూరపాడులోని కంచర్ల వారి వీధిలో తెలుగు బాప్టిస్ట్ సమీపంలో రోడ్లపై గేదెలు కట్టి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని స్థానిక ఎస్సీ కాలనీవాసులు ఎంపీడీవో శ్రీ లీలకి వినతి పత్రం అందించారు. రోడ్డుకు ఇరువైపులా మురుగుతో కాలువ బూడిపై రోడ్డుపై వ్యర్థాలు రోడ్డుకు ఇరువైపులా మురుగుతో కాలువ పూడిపోయి రోడ్డుపై వ్యర్థపు నీరు ప్రవహిస్తుందని వారన్నారు. పంచాయతీ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ అధికారులు స్పందన లేదన్నారు. సీసీ రోడ్డుపై వ్యర్థపు నీరు ప్రవహిస్తూ, చిన్నారులు ఆటలాడుతూ కింద పడిపోయి దెబ్బలు తగిలిన సందర్భాలు ఉన్నాయన్నారు. అధికారులు స్పందించి రోడ్లపై గేదెలను కట్టి వేయకుండా చర్యలు తీసుకోవాలని, వర్షపునీరు రోడ్డుపై ప్రవహించకుండా మురుగు కాలవలో పూడుక తీయాలన్నారు. ఇరువైపులా సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేసి ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా దోమల వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ నిర్వహించాలన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో కంచర్ల సుబ్బారావు, కంచర్ల జాన్ బాబు, కంచర్ల అమర్ పాల్గొన్నారు.

## పోలవరం కాలువలో పడి వ్యక్తి మృతి



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 7..** గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన యాడల దుర్గాప్రసాద్ (21) పోలవరం కాలువ వద్ద కాలకృత్యాలు కు వెళ్ళి కాలుజారి ప్రమాదవశాత్తు కాలవలో పడి ఊపిరాడక మృతి చెందాడు అని గండేపల్లి పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు.

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాధా మోహన్ దాస్ ను కలిసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి (మనసులో మాట) నవంబరు 7:** వందేమాతరం 150 ఏళ్ళ సంబరాలు కార్యక్రమానికి కాకినాడకు విచ్చేసిన, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాధ మోహన్ దాస్ అగర్వాల్ ని, మర్యాద పూర్వకంగా కలిసి అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

# ముంపు నివారణా చర్యలపై సమగ్ర ప్రణాళిక అవసరం

- గ్రామ పంచాయతీ స్థాయిలో స్వచ్ఛంద డిజాస్టర్ వాలంటీర్ల నియామకం
- వల్నరబుల్ ప్రాంతాల గుర్తింపు, చెరువుల పటిష్ఠతపై ప్రత్యేక దృష్టి - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 7:** తూర్పు గోదావరి జిల్లాలో ఇటీవలి వరదలు, అధిక వర్షాల కారణంగా పలు గ్రామాలు ప్రభావిత మయ్యాయని, భవిష్యత్తులో ఇటువంటి ముంపు పరిస్థితులు పునరావృతం కాకుండా సమగ్ర నివారణ చర్యలను అమలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇరిగేషన్ అధికారులతో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్‌తో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల "మోంథా" తుపాను కారణంగా పలు గ్రామాల్లో పంటలు ముంపునకు గురై రైతులు నష్టపోయారని తెలిపారు. గతంలో కూడా ప్రకృతి విపత్తుల సమయంలో కూడా ఇదే నేపథ్యం ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా వల్నరబుల్ ఏరియాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువుల గట్లు పటిష్ఠంగా ఉండేలా నిరంతర పర్యవేక్షణ, బుష్ క్లియరెన్స్, గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాల గుర్తింపు, తక్షణ మరమ్మతులు చేపట్టడం వంటి చర్యలు అవసరమని అధికారులు తెలిపారు. ముంపు ప్రాంతాల గుర్తింపు, ఎగువ ప్రాంతాల నీటి ప్రవాహ నియంత్రణ, ఆర్టీజీఎస్ ద్వారా రియల్ టైమ్ డేటా వినియోగం, చెరువుల సామర్థ్య అంచనా వెయ్యడం పై సమగ్ర నివేదిక అందజేయలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా బుష్ క్లియరెన్స్ కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు కోరారు. భవిష్యత్తు కార్యాచరణ నేపథ్యంలో చెరువుల సంరక్షణ వంటి అంశాలపై నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మేజర్, మైనర్, స్మాల్ ఇరిగేషన్ చెరువులు, పంచాయతీ రాజ్ చెరువుల స్థితిగతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆటోమేటిక్ వాటర్ లెవల్ రీడింగ్ పరికరాలు ఎన్ని పనిచేస్తున్నాయి, మరమ్మత్తులు అవసరమైనవి ఎన్ని అనే వివరాలు సమర్పించాలన్నారు. మేజర్ ఇరిగేషన్ చెరువులు సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయగల సామర్థ్యం కలిగి ఉన్నాయని, ఆ సామర్థ్యాన్ని రక్షించేందుకు బండ్లు బలపరచడం, ముంపు నివారణా చర్యలపై గ్రామ పంచాయతీ స్థాయిలో డిజాస్టర్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. వారు చెరువు గట్లు పటిష్ఠతపై నివేదిక ఇవ్వాలని, అందుకు అనుగుణంగా ఒక ప్రొఫార్మా సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

వచ్చే వారంలో తహసీల్దార్లు, ఎంపీడీఓల ద్వారా మండల స్థాయిలో నోటిఫికేషన్ జారీ చేసి విలేజ్ డిజాస్టర్ వాలంటీర్ ప్రతినిధులను గుర్తించి నియమించనున్నట్లు తెలిపారు. చెరువుల గట్లు నిరంతరం తనిఖీ చేయడం, నివేదికలు సమర్పించడం, నీటి వినియోగదారుల సంఘాలు, డిజాస్టర్ వాలంటీర్లకు శిక్షణ తరగతులు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శేషుబాబు, ఎస్ఈ కే గిరిధర్, డీఈ జీ మనోజ్ కుమార్, ఈఈ ఎర్ర కాలువ రమేష్ తదితర ఇరిగేషన్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకె ప్రైవేటీకరణ కుట్ర




**పిఠాపురం, (మనసులో మాట నవంబరు) 7.** పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వైయస్సార్సీపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మండలి సభ్యుడు గండేపల్లి బాబీ అన్నారు. పిఠాపురం పట్టణం ఐదవ వార్డ్ బొజ్జ వారి తోట ఆరవ వార్డు కొత్తపేట ప్రాంతాలలో వైయస్ఆర్సీపీ శ్రేణులు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కూటమి సర్కారు మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తున్న తరుణంలో వైయస్సార్సీపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రజల వద్ద నుండి ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. బొజ్జ వారి తోట , కొత్తపేట ప్రాంతాలలో వైసీపీ శ్రేణులు ప్రైవేటు మెడికల్ కాలేజీల జీవో కు వ్యతిరేకంగా ఇంటింటా సంతకాల సేకరణ చేపట్టారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైయస్సార్సీపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మండలి సభ్యుడు గండేపల్లి బాబీ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలని కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధంగా వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు సిద్ధపడ్డారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజానీకం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రైవేటు మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా సంతకాలు కార్యక్రమానికి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఈ ప్రభుత్వాన్ని నిరోధిస్తామని ప్రజల మద్దతుతో ప్రైవేట్ వైద్య కళాశాలలను ఎట్టి పరిస్థితుల్లోని అనుమతించబోమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కొన్ని వందల ఎకరాల భూమిని కేటాయించి కేంద్ర ప్రభుత్వం అనుమతులతో మెడికల్ కాలేజీలను మంజూరీ చేయించారన్నారు. ప్రైవేటు మెడికల్ కాలేజీల జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకపోతే ఆందోళనని మరింత ఉదృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిన వందేమాతరం గేయం

### వందేమాతరం జాతీయ గేయం 150 వసంతాల సంస్మరణోత్సవ వేడుకలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 7** స్వాతంత్రోద్యమంలో వందేమాతరం గేయం కీలక పాత్ర పోషించిందని, దేశ భక్తికి ప్రతీకగా వందేమాతరం గేయం స్వాతంత్ర ఉద్యమాన్ని ఉత్తేజపరిచిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.సాలిపేట గర్ల్స్ హైస్కూల్ నందు నిర్వహించిన వందేమాతరం జాతీయ గేయం 150 వసంతాల సంస్మరణోత్సవ వేడుకలో కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ 1875 నవంబర్ 7వ తేదీన ప్రముఖ బెంగాలీ కవి బంకంచంద్ర చటర్జీ రచించారని, భారత స్వాతంత్రోద్యమంలో వందేమాతరం గేయం కీలక పాత్ర పోషించిందని, దేశభక్తికి ప్రతీకగా మారి స్వాతంత్ర ఉద్యమాన్ని ఉత్తేజపరచడం జరిగిందని, 1950 భారతదేశం గణతంత్ర దేశంగా ఆవర్ధించిన సందర్భంలో వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారని, నేడు కేంద్ర ప్రభుత్వం వందేమాతరం జాతీయ గేయం 150 వసంతాల సంస్మరణోత్సవ వేడుకలు దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రమేష్, ఎం ఈ ఓ సుబ్బారావు, కే వి వి సత్యనారాయణ, సాలిపేట గర్ల్స్ హైస్కూల్ ఆధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు -2025



**కోటనందూరు (మనసులో మాట) నవంబర్ 7..** అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు -2025 లో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ సాగిలి షాన్ మోహన్, ఐ ఏ యస్ జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు విద్యా శాఖ మరియు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ తుని, సి డి పి వో కె శ్రీలత మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కోటనందూరు మండలంలో మండల స్థాయి కార్యాలయాలు విద్యార్థులు ఒక రోజు మండల ప్రభుత్వ కార్యాలయాలను క్షేత్ర స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రజా పరిపాలనతో ప్రత్యక్ష పరిచయం మరియు క్షేత్ర స్థాయిలో అందిస్తున్న సేవలు గురించి తెలుసుకోవడం జరిగినది. తరగతి గది పౌర శాస్త్ర పాఠాలను వాస్తవ ప్రపంచ పాలనతో అనుసంధానించడంలో విద్యార్థులకు భవిష్యత్తులో సహాయపడుతుందని ఉద్దేశ్యంతో మండల స్థాయిలో సందర్శనలు నిర్వహించడం జరిగినది ఐ సి డి యస్ ప్రాజెక్ట్ అధికారి కె శ్రీలత తెలియజేసారు. దీనిలో భాగంగా కోటనందూరు మండలం లోని కొన్ని ఎంపిక చేసిన విద్యార్థినీ, విద్యార్థులు 15 మందిని ఎంపిక చేసి మండలం లో గల ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల నుండి ప్రారంభించడం జరిగినది. కోటనందూరు మండలం లో ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ హౌస్ ఆఫీసర్ మరియు చైల్డ్ వెల్ఫేర్ పోలీసు ఆఫీసర్ అయిన టి రామకృష్ణ పోలీసు స్టేషన్ నందు ప్రజలకు అందించే సేవలు గురించి మరియు బాల బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగినది. తదుపరి పోస్టాఫీసు సందర్శన చేయడం జరిగింది దీనిలో భాగంగా చీఫ్ పోస్ట్ మాస్టర్ విజయ భారతి పోస్టాఫీసు లో ప్రజలకు అందించే సేవలు గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. తదుపరి గవర్న మెంట్ హాస్పిటల్ కి వెళ్ళి అక్కడ మెడికల్ ఆఫీసర్ వారితో ఇంట్రాక్షన్ అవ్వడం జరిగినది దీనిలో భాగంగా పీహెచ్సీ నందు ప్రజలకు అందించే సేవలు గురించి మెడికల్ ఆఫీసర్ సవివరంగా వివరించడం జరిగినది. తదుపరి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శన చేసి అక్కడ ఎమ్మార్వో పి వి వి సత్యన్నారాయణ బాల బాలికాలతో ఇంట్రాక్షన్ అయి ఎమ్మార్వో ఆఫీసు ద్వారా ప్రజలకు అందించే సేవలు గురించి విద్యార్థులకు వివరించడం జరిగినది, వారియొక్క సందేశాలను నివృత్తి చేయడం అయినది. తదుపరి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం సందర్శన చేసి ఎంపీడీవో వెంకట నారాయణ బాల బలికాలతో ఇంట్రాక్షన్ అయి ఎంపీడీవో ఆఫీసు ద్వారా ప్రజలకు అందించే సేవలు గురించి విద్యార్డులకు వివరించడం జరిగినది. మరియు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం సందర్శన చేయడం జరిగినది దీనిలో భాగంగా ఏపీఎం పి సూర్య కుమారి పిల్లలతో ఇంట్రాక్షన్ అయి ఏపీఎంఓ ఆఫీసు ద్వారా ప్రజలకు అందించే సేవలు గురించి విద్యార్డులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఏసిడిపిఓ శ్రీకళ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ప్రొటెక్షన్ ఆఫీసర్ కె శ్రీనివాస రావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు ఏ వై వాణిశ్రీ, వి విజయలక్ష్మి, యు అరుణ. మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# భారత్ లో పెరుగుతున్న మధుమేహ కేసులపై ప్రత్యేక దృష్టి

**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 7..** భారతదేశ డయాబెటిస్ అధ్యాయన పరిశోధనా సంఘం, ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం కొచ్చిలో జరిగిన అవగాహన సదస్సులో పిఠాపురం జేజీఆర్ హాస్పటల్ వైద్యుడు డాక్టర్ జోగ వీర బాలాజీ పాల్గొన్నాడు. ఈ అవగాహన డాక్టర్ జాతీదేవ్ కేశవదేవ్ ఆధ్వర్యంలో నవంబరు 6 నుండి 9 వరకు జరుగునున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ జోగా వీర బాలాజీ ఒక ప్రకటనలో అవగాహన కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడారు. ఇది భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆరోగ్య సంరక్షణ నిపుణులు మరియు పరిశోధకులను ఒకచోట చేర్చుతుందన్నారు. ఈ కార్యక్రమం, తాజా వినూత్న చికిత్సలను చర్చించడానికి మరియు మధుమేహ సంరక్షణలో పురోగతులను అన్వేషించడానికి ఒక సంచలనాత్మక వేదిక అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక డయాబెటిక్ రోగుల జనాభాకు భారతదేశం నిలయంగా ఉండటంతో, ఈ విస్తృతమైన పరిస్థితిని ఎదుర్కోవడంలో దేశం ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లను పరిష్కరించడంలో ఈ సమావేశం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రీయ ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ ప్యానెల్ చర్చలు మరియు క్లినికల్ డయాబెటిస్ నిర్వహణ నుండి డయాబెటిస్ సంరక్షణ రంగంలో ప్రఖ్యాత జాతీయ మరియు అంతర్జాతీయ వక్తల నుండి వర్క్‌షాప్‌లతో సహా విభిన్న శ్రేణి సెషన్‌లు తో పాటు సమాజంపై దృష్టి సాధించే అంశాలపై అవగాహన కల్పించారన్నారు. అంతకు మించి డయాబెటిస్ నుండి సంరక్షణ కొరకు భవిష్యత్తును రూపొందించే లక్ష్యంతో ఉన్న ఒక ఉద్యమం అని పేర్కొన్నారు.





## అబ్బుర పరుస్తున్న బ్రహ్మ కమలం పువ్వులు

**అమలాపురం (మనసులో మాట) నవంబరు 8 :** సాధారణంగా బ్రహ్మ కమలం పువ్వులు నవంబరు, డిసెంబరు నెలలో ఒక చెట్టుకు ఒకటి లేదా రెండు పువ్వులు పూస్తూ ఉంటాయి. అమలాపురం పట్టణం నారాయణపేటలో యనమదుల వెంకటేశ్వరరావు ఇంటి ఆవరణలో ఒక బ్రహ్మ కమలం చెట్టుకు ఒకేసారి ఐదు పువ్వులు పూసి అబ్బుర పరుస్తున్నాయి. ఈ బ్రహ్మ కమలం మొక్క తన ఇంటి ఆవరణలో పాతి ఐదేళ్లు అవుతుందని ఇది ఎప్పుడు ఐదు పూలు ఒకేసారి పూయలేదని వెంకటేశ్వరావు చెబుతున్నారు. ప్రస్తుతం ఐదు పువ్వులు ఒకేసారి వికసించిన దృశ్యాన్ని చుట్టుపక్కల ప్రాంతాల వారు చూసి ఆశ్చర్యం చేస్తున్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించిన అదనపు కమిషనర్ కే టీ సుధాకర్



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 7...** కాకినాడ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ కెటి సుధాకర్ శుక్రవారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు. శానిటేషన్ సర్కిల్-14లోని కరణం గారి సెంటర్ మస్తరు కేంద్రం వద్ద ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల హాజరు పట్టికను పరిశీలించి, విధులకు హాజరుకాని పారిశుద్ధ్య కార్మికుల వివరాలను శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు నుంచి అడిగి తెలుసుకున్నారు. తర్వాత కమిషనర్ సుధాకర్ భానుగుడి సెంటర్, టూ టౌన్, చిన్న మార్కెట్, గాంధీనగర్ ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను సమీక్షించారు. అలాగే గాంధీనగర్ పబ్లిక్ కులాయి ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీటి నాణ్యతను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని. డ్రైనేజీల్లో చెత్త వేయకుండా, తడి చెత్త-పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి మాత్రమే అందించాలి," అని సూచించారు. శానిటేషన్ నిర్వహణలో సమర్థత పెంచేందుకు ఇన్‌స్పెక్టర్లకు పలు సూచనలు చేశారు. వివేకానంద పార్కు వద్ద గల అన్న క్యాంటీన్ ను కూడా ఆయన సందర్శించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిఇ లక్ష్మీనారాయణ, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు దుర్గారావు, సత్తిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన టీచర్లకు సర్వీస్ రిజిస్టర్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 7..** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జిల్లా యుటిఎఫ్ జగ్గంపేట మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జగ్గంపేట మండలం నూతన టీచర్ల సర్వీస్ రిజిస్టర్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ హాజరై నూతన టీచర్లకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల గడిచిన విద్యావ్యవస్థలో మెట్ట ప్రాంతం వెనకబడి ఉందని కానీ ప్రతి ఒక్కరికి చదువుకోవాలనే ఉత్సాహం ఉందని అందులో భాగంగానే తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలో కూడా చదివిస్తున్నారని ప్రైవేటు విద్యాసంస్థల నుండి ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు రావాలంటే పరిష్టమైన విద్యావ్యవస్థ ఉండాలని దీనికి కొత్త టీచర్లందరూ బాధ్యత తీసుకోవాలని అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ పట్టుదలతో విద్యా వ్యవస్థలో మార్పు తీసుకువస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మెగా డీఎస్సీకి నాంది పడింది జగంపేట నియోజకవర్గం లో అని చంద్రబాబు ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు ఒక మహిళ పెన్ను బహూకరించిందని ఆ పెన్ను తోనే మెగా డిఎస్సి కి మొట్టమొదటి సంతకం ముఖ్యమంత్రి పెట్టారని అన్నారు. అదేవిధంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఎక్కువమంది ఉపాధ్యాయులు కావాలనే మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు, దేవరపల్లి మూర్తి, ఎంపీడీవో ఏవీఎస్ చంద్రశేఖర్, ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు ఎంవి సాయిరాం, మండల యూటీఎఫ్ అధ్యక్షుడు గొర్రెల వెంకటేశ్వరరావు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు రామచంద్రపురంలో ఉద్యోగమేళా

**రామచంద్రపురం(మనసులో మాట) నవంబర్ 7..** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా నేడు ( శనివారం ) ఉదయం 9 గంటలకు రామచంద్రపురంలోని ఉపాధి భవన్లో జాబ్ మేళా జరుగుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో టీవీ సెటప్ బాక్స్, ఎలక్ట్రికల్ కార్స్, బ్యాటరీస్, ఇయర్ బడ్స్, ఐఫోన్ మ్యానుఫ్యాక్చరింగ్, సోలార్ తదితర పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు. రేడియంట్ అప్లైయన్స్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రీమియర్ ఎనర్జీస్, రినేవ్ సిస్ ఇండియన్, భగవతి ప్రొడక్ట్స్ లిమిటెడ్ మైక్రోమ్యాక్స్, ఫోక్స్ ఖాన్, ఎగ్జిమో ఎనర్జీ, సఫ్రాన్ ఎలక్ట్రానిక్స్ అండ్ పవర్ ఇండియా తదితర కంపెనీలో పనిచేయుటకు స్త్రీ,పురుష అభ్యర్థులు 10వ ,ఇంటర్ , ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన 18 నుండి 27 సంవత్సరాలు అభ్యర్థులకు హైదరాబాదులోని వివిధ కంపెనీల్లో పనిచేయుటకు రూ.15 వేలు నుండి 21 వేలు జీతముతో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. రామచంద్రపురం కేవీర్ హాస్పిటల్ వెనుక గల ఉపాధి భవన్ నందు జరిగే ఈ ఇంటర్వ్యూలు వినియోగించు కోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం గారు, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు మరిన్ని వివరములు కోసం 8143852543,8179329396 నెంబర్ ను సంప్రదించగలరు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 8 నవంబర్ 2025


# ఘనంగా వందేమాతర గీతం ఆలాపన



**ధర్మవరం నవంబర్ 7 (మనసులో మాట):**భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి వందేమాతరం గీతం ఆలాపన కార్యక్రమాన్ని కూటమి నాయకులు గణంగా నిర్వహించారు. వందేమాతరం గీతం ఉద్భవించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్క పాఠశాలలోనూ ప్రతి ఒక్క సంస్థలోనూ వందేమాతరం గీతం ఆలాపన జరిగే విధంగా తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ధర్మవరం పట్టణంలోని కూటమి నాయకులు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్ , జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కొత్తపేట రైల్వే స్కూల్ బాలుర పాఠశాల నందు వందేమాతర గేయాన్ని ఆలపించి, వందేమాతరం యొక్క గొప్పతనాన్ని స్కూల్ పిల్లలకు తెలియజేశారు. ప్రతి ఇంటా స్వదేశీ – ఇంటింటా స్వదేశీ నినాదంతో విద్యార్థుల చేత భారతమాత సేవకై గౌరవార్థం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్ మరియు జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి, టిడిపి నాయకులు వాసుదేవ్,గిర్రాజు నగేష్, కొత్తపేట రైల్వే స్కూల్ చైర్మన్ గరుగు మల్లికార్జున, దాము, రామకృష్ణ, నాగభూషణ ,ప్రవీణ్ ,మిరియాల అంజి, చెన్న ఆదినారాయణ, ఓం ప్రకాష్ గౌడ్,ప్రదీప్, మహేష్ ప్రజాపతి, మంజునాథ్ గౌడ్, వన్నూరప్ప, రాజేష్,మైనారిటీ నాయకులు నబీరసుల్ ,శేక్షావలి, ఉట్టి ప్రసాద్,మధు,అన్నం శ్రీనివాసులు, దిల్ రాజు కూటమి నాయకులు, బీజేపీ మహిళ నాయకురాళ్ళు శారదమ్మ, విజయలక్ష్మి,బీజేపీ నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన వందేమాతరం గీతం 150వ జయంతి వేడుకలు



ధర్మవరం నవంబర్ 7 (మనసులో మాట) పట్టణములో కళాశాలలు, పాఠశాలలు తదితరచోట్ల వందేమాతరం గీతం 150వ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని పీఆర్టీ వీధిలో గల ఆదర్శ పార్కు నందు సంఘ సభ్యులు సామూహిక వందేమాతరం గీతం ఆలపించి దేశభక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదర్శ పార్కు నందు అధ్యక్షులు బిమీశెట్టి కృష్ణమూర్తి, గౌరవాధ్యక్షులు చెన్నా సూర్యప్రకాష్, కార్యదర్శి గుద్దుతి నాగార్జున ,సంఘ సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.ఎంఈఓ కార్యాలయంలో వందేమాతరం జయంతి వేడుకలుబీబీ పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో వందేమాతరం జయంతి వేడుకలు విద్యార్థులతో కలిసి ఎంఈఓ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర సంగ్రామంలో ప్రజలందరినీ ఒక తాటిపైన తీసుకొచ్చి ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, సూర్య హై స్కూల్ కరెస్పాండెంట్ నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలోబీబీ పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో వందేమాతరం వేడుకలు కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి డైరెక్టర్ బాలమ్మ లక్ష్మీనారాయణ రెడ్డి ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. అధ్యాపకులు విద్యార్థులు కలిసి వందేమాతర గేయాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, ఎన్ఎస్ఎస్పిఓ. శ్రీనివాసులు అకాడమిక్ ఇంచార్జ్ కృష్ణయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.రిషి విద్యాలయంలో వేడుకలుబీబీ పట్టణములోని ఋషి విద్యాలయ పాఠశాలలో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు, సివి రామన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడి దేశ అభిమానమును వ్యక్తపరిచారు. అనంతరం ఉపాధ్యాయులు వందేమాతరం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ భాస్కర్, హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్, సీఈఓ రవీంద్ర, వైస్ హెడ్మాస్టర్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలు పట్టణములోని గుట్ట కింద పల్లి లోగల కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వందేమాతరం వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రిన్సిపాల్ గోపాల్ నాయక్ అధ్యక్షత వహించగా ఎన్ఎస్ఎస్, ఎన్సిసి విభాగాల ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి బంకిమ్ చంద్ర చటర్జీ రాసిన వందేమాతరం గీతమును వారు వివరించారు. వందే మీ మాతరం గీతాన్ని ఆలపించి, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్ కుమార్ షమీవుల్లా పావని పుష్పావతి సరస్వతి ఆనంద్ మీనా ధనుంజయ తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను తప్పక కనబరచాలి



**ధర్మవరం నవంబర్ 7 (మనసులో మాట):** గర్భిణీ స్త్రీలు అందరూ కూడా తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను తప్పక కనబరచాలని డాక్టర్ గౌతమి, మానవతా చైర్మన్ తల్లం నారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణములోని శివానగర్లో గల పట్టణ ఆరోగ్య కేంద్రం నందు గర్భిణీ స్త్రీలకు పండు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి దాతగా దేవరకొండ రామకృష్ణ సహకారం అందించడం పట్ల వారు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం డాక్టర్ గౌతమి, తల్లం నారాయణమూర్తి మాట్లాడుతూ గర్భవతిగా నిర్ధారణ అయినప్పటి నుంచి ప్రతినెల వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా ప్రసవాలను కూడా నిర్వహించుకోవాలని తెలిపారు. ఆకుకూరలు కాయగూరలు అధిక విటమిన్లు పోషక పదార్థములు ఎక్కువగా ఉన్న పండ్ల ఆహారము తీసుకున్నప్పుడే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. సుఖవంతమైన ప్రసవమునకు కావాలి అంటే చక్కటి ఆరోగ్యకరమైన భోజనం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ ,ఉపాధ్యక్షులు మంజునాథ్, కోశాధికారి చంద్రశేఖర్, కార్యదర్శి సాయిప్రసాద్ తోపాటు విష్ణు, రామకృష్ణ ,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**పలమనేరు నవంబర్ 7 (మనసులో మాట) :**నవంబర్ 7వ తేదీ 2025 క్యాన్సర్ అవేర్నెస్ డే క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఈ యుగంధర్ సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలకు విచ్చేసి ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు తన విలువైన సందేశాన్ని, కాన్సర్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఏ వయసులో ఎలాంటి క్యాన్సర్ వ్యాధులు సంభవించునో తెలియజేసి అందుకు తీసుకోవలసిన తగిన జాగ్రత్తలు డాక్టర్ విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో సాయి శ్రీ చైతన్య కళాశాల డైరెక్టర్ కిషోర్, మాట్లాడుతూ... "చదువుకున్న విద్యార్థినులుగా మీ పరిసర ప్రాంతాల్లోనూ మీ ఇళ్ళలోనూ ఎవరికైనా ఇలాంటి లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే డాక్టర్ ను సంప్రదించి క్యాన్సర్ వ్యాధి ఎక్కువ కాకముందే జాగ్రత్తలు తీసుకోవాలని" చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం.వి.ఆర్.రెడ్డి ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 7 ఏ ఆర్ కె 1హైడ్రో పవర్ ప్రాజెక్ట్

# జీవో నెంబర్ 51,13,2 రద్దు చేసే వరకు పోరాటం ఆగదు



హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దుపై అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు వినతి పత్రాన్ని అందజేసిన బస్కి గ్రామ పంచాయతీ అఖిలపక్ష నాయకులు, ప్రజలు:ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులతో శుక్రవారం అరకులోయ నియోజకవర్గం, అరకులోయ మండల కేంద్ర పరిధిలో గల స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దుపై బస్కి గ్రామ పంచాయతీ అఖిలపక్ష నాయకులు,ప్రజలతో కలిసి అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసిన అనంతరం అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూహైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు విషయంలో బస్కీ గ్రామ పంచాయతీ ప్రజలు ఇచ్చిన వినతి పత్రాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని కలిసి విషయాన్ని వివరించి,వారి ద్వారా ప్రభుత్వానికి తెలిసేలా ప్రయత్నం చేసి, 51,13, 2 రద్దు చేసేవరకు ప్రజల పక్షం పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే మత్స్య లింగం అన్నారు.ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్అమలుచేయాలంటే కచ్చితంగా స్థానిక ప్రజలు,పేసా కమిటీ మరియు గ్రామ సభ ఆమోదం ఉండాలన్నారు.గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టంలో భాగంగా గ్రామ సభ నిర్వహించి గ్రామం యొక్క అమోదం మేరకే ప్రాజెక్టులను నిబంధనలు ఉండగా చట్టాలను తుంగలో తొక్కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు జీవో జారీ చేసి ఉన్నారన్నారు. అనంతగిరి మండలంమజ్జి వలస, అరకులోయ బస్కి ప్రాంతాల ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత మేరకు ఎట్టి పరిస్థితుల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని రద్దు చేయాలని అరకులోయ ఎమ్మెల్యే మత్స్యలింగం డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వల్ల గిరిజనులకు నష్టమే తప్ప మేలు జరిగే దాఖలాలు లేవని ఈ ప్రాజెక్ట్ వల్ల గిరిజనులకు జరిగే నష్టాలను వినతి పత్రం రూపంలో ఇప్పటికే పలుమార్లు అల్లూరిజిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జరిగే నష్టం గురించివివరించిన అంశాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వల్ల మా గిరిజన ప్రాంతాల్లో ఉన్న భూములు అన్యాక్రాంతం కు గురి అయ్యే ప్రమాదం ఉందని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జీవో నెంబర్ 51,13,2 రద్దు చేసే వరకు పోరాటం సాగించేందుకు సిద్ధంగా ఉన్నామని గిరిజన ప్రజలకు వైసిపి పార్టీ ఎల్లప్పుడు అండగాఉంటుందనిఎమ్మెల్యేతెలిపారు.ఈ కార్యక్రమంలోబస్కి పంచాయతీ సర్పంచ్ పాడి రమేష్,అరకు వ్యాలీ మండలం వైస్ ఎంపీపీ కిల్లో రామన్న,పీసా కమిటీ ఉపాధ్యక్షుడు కిల్లో మాణిక్యం,బస్కి గ్రామ పంచాయతీ అఖిలపక్ష నాయకులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### 538వ భక్త కనకదాస జయంతిని

# విజయవంతం చేయండి



**కౌతాళం, నవంబర్ 7 (మనసులో మాట) :** 8వ తారీఖున జరగబోయే 538వ భక్త కనకదాస జయంతిని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల కురువ సంఘం అధ్యక్షులు కురువ సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి కురువ వీరేష్ అన్నారు. కనకదాసు జయంతిని ప్రభుత్వం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. అలాగే 8వ తారీఖున అనంతపూర్ జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జరిగే కనకదాస నూతన విగ్రహ ఆవిష్కరణకు కర్నూలు జిల్లా నుంచి భారీ ఎత్తున కురువ కులస్తులు బయలుదేరి సభను విజయవంతం చేయాల్సిందిగా పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గంలో పట్టణాలలో గ్రామాలలో కూడా కనకదాసు జయంతిని దిగ్విజయంగా ఏర్పాటు చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు శివకుమార్,హనుమేష్, దేవేంద్ర, బీరప్ప, రమేష్, వీరలింగ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచితపశువైద్యశిబిరం



**ధర్మవరం నవంబర్ 7 (మనసులో మాట):**మండల పరిధిలోని తిప్పేపల్లి గ్రామం లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక అధికారి డాక్టర్ వెంకటేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈశిభిరం లో గర్భకోశ వ్యాధులకు చికిత్స, చూలుకట్టని , సకాలం లో ఎదకు రాని పశువులకు చికిత్స , చుడి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. మొత్తం 53 పశువులకు చికిత్సచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ లో డా. శ్రీకాంత్ , చింతలపల్లి పశువైద్యధికారి డా. శేఖర్, పశువైద్య సిబ్బంది గ్రామ పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత



**ధర్మవరం నవంబర్ 7 (మనసులో మాట) :**ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత జయప్ప అని విశ్వదీప సేవా సంఘం అధ్యక్షులు గాజుల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శాంతినగర్కు చెందిన ఎస్ జయప్ప (61 సంవత్సరాలు) మృతి చెందాడు. అనంతరం విశ్వదీప సేవా సంఘం వారు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి కుటుంబ సభ్యుల సహకారంతో జిల్లా ఆందోత్వ నివారణ సంస్థ, రెడ్ క్రాస్ సొసైటీ కుళ్లాయప్ప, కంటి రిత్ ట్రావెల్ సెంటర్ టెక్నీషియన్ రాఘవేంద్ర ద్వారా నేత్రాలను సేకరించడం జరిగింది. నేత్రదానానికి సహకరించిన భార్య పకీరమ్మ కుటుంబ సభ్యులు అనిల్ కుమార్ అరుణ్ కుమారి సుకన్య వారికి విశ్వరూప సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం చంద్రశేఖర్ రెడ్డి, జూజారు రఘు, ఖమ్మం మాధవ,గాజుల శేషు, వెంకటేష్, నాగార్జున, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వానికి

# కనువిప్పు కలగాలి



**మునగపాక, నవంబర్ 7మనసులో మాట:**మెడికల్ కాలేజీలు పిపిపి విధానంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేపట్టడం దురదృష్టకరమని, కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు డిమాండ్ చేశారు.మునగపాక మండలం గంటవానిపాలెం గ్రామంలో ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా గురువారంకార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఆవశ్యకత మరియు అవసరాన్ని వివరించడం జరిగింది .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మరియు వెంకటాపురం గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ , నందవరపు భాస్కరరావు, అరిగా శ్రీనివాసరావు, కన్నబాబు , గ్రామ ఉపసర్పంచ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం



**ధర్మవరం నవంబర్ 7 (మనసులో మాట):** నియోజకవర్గమైన ధర్మవరంలో విద్యాశాఖ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. వేలాదిమంది నారా లోకేష్ పర్యటను విజయవంతం చేశారు. ఇందులో భాగంగా కళ్యాణదుర్గంలో జరగనున్న కనకదాసు మహర్షి విగ్రహ ఆవిష్కరణల భాగంగా ధర్మవరం కు మంత్రి నారా లోకేష్ రావడం జరిగింది. అడుగడుగునా నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా టిడిపి శ్రేణులు గజమాలలతో నారా లోకేషును ఘనంగా సత్కరించారు. నారా లోకేష్ ను చూడటానికి ప్రజలు మిద్దెలు, భవనాలపై ఎక్కి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా టిడిపి నాయకులు నారా లోకేష్ కు చేనేత మగ్గం నమూనాను అందజేశారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని పలు పలు పార్టీల నాయకులు వారి వారి సమస్యలను వినతిపత్రం ద్వారా నారా లోకేష్ కి అందజేశారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో కాలేజీ సర్కిల్ పసుపుమాయంగా మారింది. మొత్తం మీద మంత్రి నారా లోకేష్ కు ఇంతటి ఘనస్వాగతం రావడం పట్ల నారా లోకేష్ కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య ,చింతపల్లి మహేష్ చౌదరి, పరిసే సుధాకర్, పురుషోత్తం గౌడ్, భీమనేని ప్రసాద్ నాయుడు, సంద రాఘవ, నాగూరు షేర్, మాధవరెడ్డి, చింతపులుసు పెద్దన్న, జింకా పురుషోత్తం, అంబటి సనత్, చట్టా లక్ష్మీనారాయణ బొట్టు కృష్ణ, పల్లెం కృష్ణ, అస్లాం, టైలర్ గోపాల్, రావులచెరువు కులాయప్ప తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనారు.

# వందేమాతరం గీతాలాపన



**పలమనేరు నవంబర్ 7( మనసులో మాట) :** స్థానిక పెన్షనర్ల కార్యాలయం నందు శుక్రవారం పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రత్నారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం వందేమాతరం గీతాలాపన నిర్వహించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం గీతం ఒక ఆయుధంగా స్వాతంత్రం సాధించిన విధానం గురించి తెలిపారు. డి ఏ కు సంబంధించిన జీవోలు గురించి తెలిపారు. 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీ పెన్షనర్స్ వరల్డ్ మాస పత్రిక కొనుగోలు పై చర్చ నిర్వహించారు. అనంతరం కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ.... సంఘాలు బలంగా ఐక్యంగా ఉంటే సమస్యలు సాధించుకోవచ్చునని తెలిపారు. డిఎ కు సంబంధించిన జీవోలు ప్రభుత్వం సవరించిందని తెలిపారు. అనంతరం సీనియర్ సభ్యులు సుబ్రహ్మణ్యం పిల్లే మాట్లాడుతూ... అన్ని సంఘాలు కలిసి పలమనేరు తాలూకా స్థాయిలో జేఏసీ ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం మాజీ కార్యదర్శి దొరస్వామి మాట్లాడుతూ బకాయిలు ఈ హెచ్ ఎస్ తదితర అంశాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు నాగభూషణం, ట్రెజరర్ దవనముని, సిద్ధ మనోహర్, విజయ్ కుమార్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, గోవిందరాజులు, పొనుముడి, సూర్యనారాయణ రెడ్డి, జగన్నాథం, పాపయ్య, వెంకటేశ్వర్లు, శ్యామ్ రాజ్, మొగిలయ్య, కన్నయ్య, పురుషోత్తం, కోటీశ్వరులు, రషీద్, పయనివేల్, రాజన్న, శ్రీనివాసులు, బాలరాజు, వెంకటరమణ, సత్యనారాయణ, ప్రసాద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 14 బాలబాలికల వాలీబాల్ పోటీలు



**పలమనేరునవంబర్ 7 ( మనసులో మాట):**పలమనేరు డివిజన్ అండర్ 14 బాలబాలికల వాలీబాల్ సెలక్షన్ పోటీలు శుక్రవారం గంగవరం మండలం జిఎల్ఎస్ ఫారం జడ్పీ హైస్కూల్ నందు జరిగింది.ఇందులో సదు,సోమల, పెద్ద పంజాని,చౌడేపల్లి, పుంగనూరు,పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి,వి.కోట మండల టీములు పాల్గొన్నాయి.ఇక్కడ ఎంపిక అయిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొననున్నారు.కాగా ఈ కార్యక్రమంలో జి.ఎల్.ఎస్. ఫారం పాఠశాల హెచ్ఎం విజయశేఖర్, ఎస్ఎంసీ ఛైర్మెన్ రెడ్డెప్ప, ఉపాధ్యాయులు, డివిజన్ పరిధిలోని వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడావిద్యార్థులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ



**సబ్బవరం, నవంబర్ 7, ( మనసులో మాట) :**సబ్బవరం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గొటివాడలో వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎన్. లక్ష్మణరావు , ఎంపీటీసీ బోండా సత్తిబాబు , సాలపు సూరిబాబు , పాఠశాల చైర్మన్ నూకరాజు , అంగన్వాడి సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వి. ఆనంద్ , అలాగే పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.
విద్యార్థులు దేశభక్తితో నిండిన వాతావరణంలో సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.
ఈ సందర్భంగా వక్తలు వందేమాతరం గీతం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను, అది భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కలిగించిన ప్రేరణను విద్యార్థులకు వివరించారు.
పాఠశాల ప్రాంగణం దేశభక్తి గీతాలతో మార్మోగింది. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఉపాధి అవకాశాలు పెంపొందించడంలో వృత్తివిద్య కీలకం



ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో వృత్తివిద్య కీలకమని సర్వ శిక్ష అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్ జయప్రకాష్ పేర్కొన్నారు .మండలంలోని ఇరువాడ జిఎస్ కన్వెన్షన్ హాల్లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాస్థాయి స్కిల్ పోటీలు జరిగాయి ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 68 (9వ తరగతి నుంచి ఇంటర్ చదువుతున్న జడ్పీ హెచ్ ఎస్ లు ,ప్రభుత్వ హై స్కూలు , కేజీబివి లు,మోడల్ స్కూల్) పాఠశాల నుంచి సుమారు 500 మంది బాలబాలికలు పాల్గొని 117 ట్రేడ్స్ లో పోటీపడ్డారు 200 వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ జయప్రకాష్ అభినందించారు అత్యంత ప్రతిభను కనబరిచిన 10 మంది విద్యార్థులకు విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజేతలు 10 మంది ఈనెల 14న జరగనున్న రాష్ట్ర పోటీలు పాల్గొంటారని రాష్ట్రా స్థాయిలో విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జి సి డి వో గర్ల్ డెవలప్మెంట్ అధికారి ఏ ఎస్ డి జమియా ఎంఇఓ 2 రవీంద్రబాబు, జిల్లా కోఆర్డినేటర్స్ ఎం సుధాకర్ ,ఎస్ రమేష్ పలువురు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# హుకుంపేటలో ఘోర రోడ్డు ప్రమాదం



**హుకుంపేట, నవంబర్ 7 (మనసులో మాట):** హుకుంపేట మండల కేంద్రంలో శుక్రవారం నాడు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను షాక్‌కు గురి చేసింది. పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరికి కుడి కాలు విరిగి, తీవ్రంగా చితికిపోయినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే, పాంగి డోంబు అనే వ్యక్తి తన స్వగ్రామం నుంచి హుకుంపేట వైపు వస్తుండగా, అదే సమయంలో జి.తాడేపుట్టు గ్రామానికి చెందిన బోండా ధనుంజయ్ ఎదురుగా వస్తున్నాడు. పాత పోస్ట్ ఆఫీస్ సమీపానికి చేరుకోగానే, అతివేగం మరియు అజాగ్రత్త కారణంగా రెండు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ప్రమాద తీవ్రతకు రెండు వాహనాలు నుజ్జునుజ్జు కాగా, వాహనదారులు రోడ్డుపై పడిపోయారు. ఈ ఘటనలో పాంగి డోంబుకు కుడికాలు విరిగి తీవ్ర గాయాలు కాగా, మరో వ్యక్తి తలకు గాయమై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను అంబులెన్స్‌లో పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వారి పరిస్థితిని పరీక్షిస్తున్నారని, చికిత్స అందజేస్తున్నారని సమాచారం. స్థానికుల ప్రకారం, ప్రమాదానికి అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌తో పాటు వాహనం నడుపుతున్న వారిలో ఒకరు మద్యం సేవించి ఉండొచ్చని అనుమానం వ్యక్తమైంది. ఘటన స్థలాన్ని హుకుంపేట పోలీసులు పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన రహదారి భద్రతా చర్యల అవసరాన్ని మళ్లీ గుర్తు చేసింది. స్థానికులు హుకుంపేట ప్రధాన రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, వేగ పరిమితి బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు.

# అనకాపల్లి పుస్తక మహోత్సవం ఘనంగా ముగింపు



అనకాపల్లి, రూరల్ నవంబర్ 7 (మనసులో మాట): ఎన్టీఆర్ స్టేడియంలోని అల్లూరి సీతారామరాజు ప్రాంగణం లో నిర్వహించిన అనకాపల్లి తొలి పుస్తక మహోత్సవం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఎనిమిది రోజుల పాటు సాగిన ఈ మహోత్సవం పుస్తకప్రియులు, సాహిత్యాభిమానులు, విద్యార్థులు, కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. వడ్డాది పాపయ్య సాహిత్య వేదిక వద్ద జరిగిన చిత్రాలేఖనం, సైన్స్ వ్యాసరచన, ఏకపాత్రాభినయం పోటీలు, నృత్య ప్రదర్శనలు, దింసా నృత్య ప్రదర్శన, మ్యాజిక్ షో, గీతాలాపనలు, అలాగే జానవిజ్ఞాన వేదికలో నిర్వహించిన సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలు ఈ మహోత్సవానికి విశేష ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల, కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అనకాపల్లి బుక్ ఫెస్టివల్‌ను స్ఫూర్తిదాయక సాంస్కృతికసాహిత్య వేదికగా మలిచారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ స్థాయిలలో విజేతలుగా ఎంపిక చేసి, బహుమతులు ప్రశంసాపత్రాలు డా. గణేష్ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. పుస్తక మహోత్సవం ఎనిమిది రోజులపాటు సాహిత్య వేదికపై జరిగిన పుస్తక సమీక్షలు, పద్య కవితా చర్చా ఘోష్టులు పాల్గొన్న కవులు, రచయితలు, కళాభిమానులు, పుస్తకప్రియులు, గాయకబృంద సభ్యులకు ప్రత్యేక ప్రశంసాపత్రాలు అందజేశారు. ముగింపు సభ..ముగింపు సభను విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె. లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ం అనకాపల్లి పుస్తక మహోత్సవం మొత్తం కార్యక్రమాలు విజయవంతంగా జరిగిన తీరు, ప్రజల అద్భుత ఆదరణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ మహోత్సవంలో 100 పబ్లిషర్ల భాగస్వామతో 1,00,000 పుస్తక శీర్షికలు ప్రదర్శించబడ్డాయని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో పుస్తక పఠన సంస్కృతిని విస్తరించడం లక్ష్యంగా, అనకాపల్లి పుస్తకప్రియులు సాహిత్యవేత్తల సహకారంతో ఈ మహోత్సవం అంగరంగ వైభవంగా ముగిసిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది 2వ అనకాపల్లి పుస్తక మహోత్సవంను మరింత విస్తృత స్థాయిలో నిర్వహిస్తామని ప్రకటించారు. పుస్తక మహోత్సవం ఘన విజయానికి తోడ్పడ్డ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కి, హోం మంత్రి వంగలపూడి అనిత ,జిల్లా కలెక్టర్ శ విజయ కృష్ణన్ కి, ఎంఎల్ఏ కోణతాల రామకృష్ణ కి, జివిఎంసి జోనల్ కమిషనర్ కే. చక్రవర్తి కి, మీడియా మిత్రులకు, అనకాపల్లి పుస్తక ప్రియులకు, ప్రజలకునిర్వాహకులు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె. లక్ష్మయ్య, అనకాపల్లి బుక్ ఫెస్టివల్ కన్వీనర్ ఉమామహేశ్వరరావు, జీవివి త్రిమూర్తుల రెడ్డి, ఉదయ్ కిరణ్‌విశేష కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్.ఎస్.ఎస్.సేవలు స్ఫూర్తి దాయకం




**కె.కోటపాడు, నవంబర్ 07( మనసులో మాట):** అయ్యన్న కాలేజీల ఎన్.ఎస్.ఎస్.సేవల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా "డ్వామా" ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్.పూర్ణిమాదేవి అన్నారు. కింతాడ, జోగన్నపాలెం గ్రామాల్లో అయ్యన్న జూనియర్, డిగ్రీ కాలేజీల జాతీయ సేవా పథకం ఏడురోజుల వివిధ సేవా కార్యక్రమాలు శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం అధ్యక్షతన జరిగిన ముగిపోత్సవ సభలో పీడీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఇవాళ్టి నుంచి పాలితిన్ వినియోగంను మీరంతా మానుకోవాలని, అది ఇక్కడ నుంచే ప్రారంభం కావాలని విద్యార్థులను ఉద్దేశించి ఆమె అన్నారు. విద్యలో రాణించాలని, ఆరోగ్యంను కాపాడుకోవాలన్నారు. కింతాడలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో గార్డెనింగ్ చేసి, గేటు నుంచి షెడ్ వరకూ ఇటుకల తో తోవ ఏర్పాటు చేసిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను, అయ్యన్న కాలేజీల యాజమాన్యంను పీడీ పూర్ణిమాదేవి అభినందించారు. అంతకుముందు "వందేమాతరం" గీతం 150 సంవత్సరాలను పురస్కరించుకొని అయ్యన్న జూనియర్, డిగ్రీ కాలేజీల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ రామణి, ఎన్.ఎస్.ఎస్. పీఓలు గాడి అప్పారావు (జూనియర్ కాలేజీ), సీమునురు రమణ (డిగ్రీ కాలేజీ)టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కన్నూరు సూర్యనారాయణ, ఉప సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కశిరెడ్డి అప్పలనాయుడు, శ్రీ సత్య సాయి సేవా సంస్థల జిల్లా సహ సమన్వయ కర్త కన్నూరు అప్పలనాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి పల్ల రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ బత్తి వెంకటరమణ, బీపీఎం ఫణీంద్రపాత్రుడు, అధ్యాపకులు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గీతానికి 150 ఏళ్లు



**హుకుంపేట, నవంబరు 7(మనసులో మాట):** మండల కేంద్రంలో వందేమాతరం గీతానికి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా విద్యార్థులు భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల నుండి ప్రారంభమైన ర్యాలీ కార్యక్రమం నాలుగు రోడ్ల కూడలి వరకు నిర్వహించి మానవహారాన్ని ఏర్పాడి వందేమాతరం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎస్ చెల్లయ్య మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో అత్యంత కీలకమైన మరియు భావో ద్వేగా ప్రాధాన్యత కలిగిన జాతీయ గీతం బెంగాల్ ఉద్యమంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ గీతాన్ని బంకిం చంద్ర చటర్జీ 1875లో రచించాగా1950జనవరి24న భారత రాజ్యాంగ సభ వందేమాతర గీతాన్ని భారత జాతీయ గీతంగా స్వీకరించారని తెలిపారు. ఈ జాతీయ గీతానికి2025 నవంబర్7న 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ,మరియు ఎస్సై సూర్యనారాయణ. సర్పంచ్ వెంకట పూర్ణిమ. వైసిపి మండల అధ్యక్షులు పాంగి అనిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో విద్యార్థినికి

# లైంగిక వేధింపులు




**నర్సీపట్నం రూరల్, నవంబర్ 7, (మనసులో మాట ) :** నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో విద్యార్థినిని లైంగికంగా వేధిస్తున్నాడన్న కారణంగా అదే కళాశాల గెస్ట్ లెక్చరర్ ను అరెస్టు చేశామని నర్సీపట్నం పట్టణ సిఐ జి గోవిందరావు తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ గెస్ట్ లెక్చరర్ కోన నారాయణరావు అదే కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిని లైంగికంగా వేధిస్తున్నాడని విద్యార్థిని స్టేట్మెంట్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. దర్యాప్తులో భాగంగా కొంతమంది విద్యార్థులను, కళాశాల సిబ్బందిని విచారణ చేసి శుక్రవారం గెస్ట్ లెక్చరర్ నారాయణరావును అరెస్టు చేసి కోర్టులో హాజరపరచామని ఆయన తెలిపారు.

## అభివృద్ధి పనులలో కూటమి ప్రభుత్వం జోరు



**అనకాపల్లి రూరల్ నవంబర్ 7 ((మనసులో మాట):** స్థానిక 83వ డివిజన్ పరిధిలో గల వేల్పుల వీధిలో సీసీ రోడ్లు, కాలువలు పని సరవెగంగా సుమారు 20 లక్షల రూపాయలతో వేల్పులవీధి శ్రీ కాశీ విశ్వనాధ స్వామి గుడి ఎదురుగా గల రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి

83వ 82వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ లు బొద్దపు ప్రసాద్, పోలారపు త్రినాధ్ రోడ్డు పనులను నాణ్యతను పర్యవేక్షించచారు. ప్రజలకు సేవా చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ టిడిపి అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు రోడ్డు పనులను పర్యవేక్షణకు రావడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పొలిమేర ఆనంద్ కుమార్, అయోధ్య వాసు, కొణతాల గణేష్, ఆకుల నానాజీ, ఎస్ భానుచందర్ (అఖి), షేక్ రియాజ్, నాగు, ప్రసన్న, మరియు జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## లోతేరులో గంజాయి పై అవగాహన సదస్సు



**అరకులోయ, నవంబర్ 7 (మనసులు మాట ):** అరకులోయ మండలం మారుమూల గ్రామ పంచాయితీ లోతేరు గ్రామ కేంద్రంలో అరకులోయ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి గోపాలరావు అరకులోయ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి లోవరాజు ల ఆధ్వర్యంలో గ్రామలయ సచివాలయ సిబ్బందితో కలిసి గంజాయి పై అవగాహన సదస్సును శు క్రవారం నిర్వహించారు. గిరిజన ప్రజలు తమ గ్రామాల్లో గంజాయి పండించడం గాని అమ్మడం గానీ అక్రమ రవాణా చేయడం గాని చేయవద్దని మీ గురించి ప్రభుత్వాలు అనేక పథకాలు అందిస్తున్నారని ఆ పథకాలను ప్రతి ఒక్క గిరిజన ప్రజలు సద్వినియోగంచేసుకోవాలన్నారు. గంజాయితో పట్టుబడినట్లయితే వారిపై గంజాయి కేసు నమోదు చేయడమే కాకుండా కోర్టుకు వెళ్లి బెయిల్ పొందకుండా స్థానిక పంచాయతీ విఆర్ఓ సాల్వెంట్ ధృవపత్రం కూడా జారీ చేయకుండా నిలుపుదల చేస్తామన్నారు. అంతేకాకుండా గంజాయితో పట్టుబడినట్లయితే జైల్లోనే ఉండేటట్లు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లోకేరి పంచాయతీ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గిరిజన రైతుల శ్రేయస్సే ఎఫ్ పి ఓ ముఖ్య ఉద్దేశం




**అరకులోయ, నవంబర్ 7 (మనసులు మాట ):** ఆదివాసి గిరిజన రైతుల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం గిరిజనులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నామని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు దేవదాసు అన్నారు.. ముఖ్యంగా, గిరిజన ప్రాంతం నుంచే పండించే పంటలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకురావడమే నా ప్రధాన లక్ష్యం మన్నారు. ఈ లక్ష్యం సాధనలో భాగంగా ఈ పంటలకు స్థిరమైన మార్కెట్ ఏర్పరచడం అవసరమని దానికి అనుగుణంగా గత 25 సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో అనుభవం కలిగిన గంధం ఆగ్రో సంస్థతో ఎం ఓ యు కుదుర్చుకున్నామన్నారు. సంస్థ సీఈవో సునీత ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో, రసాయనాలు వాడకుండా ఉత్పత్తి చేసిన పంటలపై మక్కువతో ఉన్నారని అంతేకాక ఇలాంటి ఫైనల్ ప్రొడక్ట్‌లను అంతర్జాతీయంగా పరిచయం చేయాలన్న ఆశయంతో ముందుకు వెళ్తున్నామన్నారు. సంస్థఉద్దేశ్యం ప్రకారం ఆదివాసి గిరిజన రైతులు, యువత స్వహస్తాలతో తయారుచేసే ఉత్పత్తులను ప్రాధాన్యం ఇచ్చే ప్రాసెసింగ్ యూనిట్‌ను పైలట్ ప్రాజెక్ట్ గా స్థాపించేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఇది గిరిజన యువతకు ఉపాధిని కల్పించడమే కాకుండా, వారి నైపుణ్యాలను పెంపొందించే అవకాశాన్ని కూడా ఇస్తు ఆర్థికంగా అభివృద్ధి పడే అంశాలన్నిటిని, మూడు రోజుల క్రితం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ సమక్షంలో వివరించడం జరిగిందన్నారు. మన ప్రాంత గిరిజన రైతులు మరియు యువతకు శిక్షణ, ప్రోత్సాహం, క్రమశిక్షణతో కూడిన వ్యవస్థను ఏర్పరిచి వ్యవసాయ రంగాన్ని బలపరచడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి ఎఫ్ బి ఓ మరియు యువ రైతును ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మార్చే విధంగా పని చేయడం దేశంలో గిరిజన రైతుల ప్రతిష్టను పెంచడం, వారి ఉత్పత్తులకు గుర్తింపు రావడం కోసం అజెండాగా అడుగులు ముందుకు వేయడం జరుగుతుందన్నారు. అభిప్రాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని కొంతమంది గిరిజన రైతులతో కలిసి ఈ నెల 12న కొద్దిమంది ఔత్సాహిక రైతులతో కలిసి ఢిల్లీకి వెళు_న్నామన్నారు. ఢిల్లీ లో జరగబోయేకార్యక్రమంలో మన ప్రాంతంలో లభించే చిరుధాన్యాలు మరియు పంటల నమూనాలను ప్రదర్శించబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి స్వాభి. రామచంద్ర తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ గుమ్మడి అమ్మలు పేరంటాల జాతర



**రాంబిలి నవంబర్ 7 ( మనస్సులో మాట) :** మండలంలోని కొత్తూరు గ్రామంలో గ్రామ విలవేల్పుగా వర్ధిల్లుతున్న శ్రీ శ్రీ శ్రీ గుమ్మడి అమ్మలు పేరంటాల జాతర మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ పేరంటాల వారి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కుటుంబీకులు ప్రతి ఏటా జాతర మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుతారు. గ్రామస్తులు గ్రామదేవతలగా భావించి పసుపు కుంకాలు సమర్పించుకొని అమ్మవారిని పూజిస్తారు. ఈ సందర్భంగా గ్రామంలో క్రీడ పోటీలు పలు పౌరాణిక కళా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ఈ జాతరకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్, నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు, సీనియర్ టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే పప్పల చలపతిరావు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ రాంబిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పప్పల నూకన్న దొర, ధూళి రంగనాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, దిన్ బాబు, వడ్డీ కాసులు తదితరులు పేరంటాల వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ఎమ్మెల్యే సోదరుడు సతీష్ కుమార్ తో కలసి ప్రారంభించారు. ఈ పోటీల్లో 20 జట్లు పాల్గొని ఫైనల్ విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.

దిమిలి సబ్ పోస్టాఫీస్ ను సందర్శించిన పోస్టల్ ఇన్స్పెక్టర్

రాంబిల్లి నవంబర్ 7 ( మనస్సులో మాట) మండలంలోని దిమిలి సబ్ పోస్ట్ ఆఫీస్( ఎస్ ఓ)ను శుక్రవారం ఎలమంచిలి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎల్లం నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని రిజిస్టర్ పరిశీలించారు అలాగే పలు సూచనలు చేశారు పోస్టల్ బతకాలి పై ప్రజలకు అవగాహన కలిగించాలని స్థానిక సిబ్బందికి సూచించారు అలాగే ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీస్ (ఎం ఓ )కె నాయుడు ఇతర పోస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశభక్తి గీతం వందేమాతరంకు 150 ఏళ్లు



**ఎలమంచిలి నవంబర్ మనసులో మాట నవంబర్ 7:** వందేమాతరం దేశభక్తి గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పల్లెల్లో, పట్టణాలలో, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ప్రతినిధులు, ప్రజలు సమూహంగా చేరి వందేమాతర గీతాలాపన చేసి, దేశ గౌరవానికి ఐక్యతకు ప్రత్యేకగా నిలిచిన వందేమాతర గీతానికి ఘన నివాళులు అర్పించారు. ఈ వందేమాతర గీతానికి గీతాన్ని మనకు 1875 నవంబర్ 7వ తారీఖున బంకింఛంద్ర ఛటర్జీ వ్రాసి, దేశానికి అంకితం చేశారు. "దేశ హృదయ స్పందన... వందేమాతరానికి 150 ఏళ్లు జాతీయ గీతం మహోన్నత చరిత్రకు ఘన నివాళి"ఈ 150 ఏళ్ల పురస్కరించుకుని భారతదేశ వ్యాప్తంగా ఉత్సవాలు, ప్రత్యేక కార్యక్రమాలు జరిపించారు. కార్యక్రమంలో ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమాకుమారి మాట్లాడుతూ ఈ వందేమాతరం దేశ ఐక్యతకు, గౌరవానికి ప్రతీకగా నిలచిందని, శతాబ్దిన్నర గడిచిన చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం గలది వందేమాతరం చైర్ పర్సన్ రమాకుమారి అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు దేశభక్తికి నాంది అని తాసిల్దార్ వరహాలరావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో "వందేమాతరం" గీతాలపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ వరహాలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎలమంచిలి సీఐ రూరల్ మరియు టౌన్ ఎస్సైలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల్లో అజేయ స్ఫూర్తిని నింపిన జాతీయ గేయం "వందేమాతరం"కు నేటితో 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించు కోవడం మనందరికీ చాలా సంతోషకరమైన రోజు అని అన్నారు. ఈ జాతీయ గీతం మరియు జాతీయ చిహ్నమైన వందేమాతరం, జనగణమనలు మా ఉద్యోగ బాధ్యత నిర్వహించడంలో ప్రతిక్షణం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయని సిఐ ఎంతో బాగోద్వేగంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, తాసిల్దార్ వరహాలరావు , ఏఈ గణపతి రావు, హెచ్ డి టి వినయ్ కుమార్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది మెప్మా ఏపీవో పద్మావతి, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మండల రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ హాకీలో ఎలమంచిలి హాకీ క్రీడాకారులు ఉండాలి



**యలమంచిలి నవంబర్ మనసులో మాట నవంబర్ 7** :భారత దేశంలో హాకీ క్రీడ అభివృద్ధికై హాకీ ఇండియా ఫెడరేషన్ సంఘం ఏర్పడి నవంబర్ 7వ తేదీతో 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో యలమంచిలి కాలేజీ గ్రౌండ్ లో జరిగిన జిల్లా స్థాయి హాకీ పోటీలు ను స్థానిక మున్సిపల్ ఛైర్పర్సన్ పిల్లా రమా కుమారి ప్రారంభించారు. మన జాతీయ క్రీడ అయిన హాకీ లో మన ఎలమంచిలి నుండి క్రీడాకారులు ఉండాలని నాకు ఆశ. అటువంటిహాకీ క్రీడాకారుల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తానని మున్సిపల్ ఛైర్పర్సన్ పిల్లా రమా కుమారి అన్నారు. అలాగే ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తో మాట్లాడి యలమంచిలిలో హాకీ అభివృద్ధి కి తగు ప్రణాళిక చేస్తాను అని, గత లో జరిగిన హాకీ వైభవాన్ని గుర్తుకు తెచ్చి హాకీ క్రీడాకారులను పరిచయం చేసుకొని టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్ సీనియర్ హాకీ క్రీడా కారులు మరియు యలమంచిలి పంచాయితీగ వున్నప్పుడు సానిటరీ ఇన్స్పెక్టర్ గా చేసి రిటైర్ అయిన గదుల సత్యనారాయణని దుస్సాలువతో సత్కరించారు. సీనియర్ హాకీ క్రీడాకారుడు, యలమంచిలి నుండి ఇండియన్ ఆర్మీ లో మొదటి సబ్ జూనియర్ ఇండియన్ క్యాంపర్ ఉన్న బొద్దపు సత్యనారాయణకు శాలువా తో సత్కరించడం జరిగిందని, స్థానిక హాకీ క్రీడాకారిణి అయిన జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో పిఈటి గా చేస్తున్న శిరీష ను కూడా సత్కరించారు. అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ కొటారు నరేష్ విజ్ఞప్తితో మున్సిపల్ ఛైర్పర్సన్ పిల్లా రమా కుమారికి, ఎమ్మెల్యేకి హాకీ క్రీడ అభివృద్ధి కి యలమంచిలి లో టర్ఫ్ గ్రౌండ్ వచ్చేందుకు తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సోమలింగపాలెం జనసైనికురాలు కర్రి ఝాన్సీ స్పాన్సర్ చేసిన హాకీ స్టిక్స్ ప్లేయర్స్ కు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆమెకు అనకాపల్లి హాకీ అసోసియేషన్ వారు మరియు క్రీడాకారులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కర్రి ఝాన్సీ, బొద్దపు శ్రీనివాసరావు, పల్లా సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ మొటూరు గోపి, అనకాపల్లి జిల్లా అసోసియేషన్ సభ్యులు జీవి రెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలకు ప్రత్యేక రైళ్లు

- జనవరి వరకు ఏర్పాటు చేసిన దక్షిణ మధ్య రైల్వే



**హైదరాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలకు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసింది. శుక్రవారం నుంచి (నవంబర్ 7) జనవరి వరకు 60 ప్రత్యేక రైళ్లను తిప్పనుంది. చర్లపల్లి, మచిలీపట్నం, నర్సాపూర్ నుంచి శబరిమల సమీప స్టేషన్ల వరకు నడుపుతుంది. శుక్రవారం నుంచి ఈ రైళ్లకు సంబంధించిన టికెట్ల రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉంది. చర్లపల్లి నుంచి కొల్లాం (రైలు నంబర్ 07107)- నవంబర్ 17, 24 తేదీల్లో, డిసెంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో, జనవరి 5, 12, 19 తేదీల్లో చర్లపల్లి నుంచి బయల్దేరుతాయి. ఇవి మరుసటి రోజు కొల్లాం చేరుకుంటాయి. మొత్తం 10 రైళ్లను అందుబాటులో ఉంచారు. ఇవి పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి. కొల్లాం నుంచి చర్లపల్లి (రైలు నంబర్ 07108)- నవంబర్ 19, 26 తేదీల్లో, డిసెంబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో, జనవరి 7, 14, 21 తేదీల్లో కొల్లా నుంచి బయల్దేరుతాయి. మరుసటి రోజు చర్లపల్లి చేరుకుంటాయి. ఈ రైళ్లు రేణిగుంట, గూడూరు, గుంటూరు, పగిడిపల్లి మీదుగా వస్తాయి.

# అభివృద్ధికి మోకాలడ్డుతున్న బ్యాడ్ బ్రదర్స్

## ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ డెవలప్‌మెంట్

### నగరాన్ని డ్రగ్స్ అడ్డాగా చేసిందే కేటీఆర్

- 44 చెరువులను కబ్జా చేసిన బీఆర్ఎస్ నేతలు
- మూసీ పునరుద్ధరణ, మెట్రో పొడిగింపులకు కిషన్ రెడ్డి అడ్డు
- జూబ్లీహిల్స్ లో బీజేపీకి డిపాజిట్ కూడా రాదు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 7 (మనసులో మాట):**

రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఎపిలో 2004-2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి అన్నది కనిపించిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరని అన్నారు. ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేదని అన్నారు. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదని అన్నారు. హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం అని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్



సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదని అన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ రాదని...రాసిపెట్టుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. బీజేపీ ఓడితే..హిందువులంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారని ఒప్పుకుంటారా.. బండి సంజయ్ దీనిని రెఫరెండంగా భావిస్తారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలవాలని కిషన్ రెడ్డికే లేదన్నారు. బీఆర్ఎస్ ను ఓడించండి..బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు రేవంత్. ఏ ఎన్నికనైనా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటానన్నారు. ప్రతీ ఎన్నిక తమ ప్రభుత్వ పనితీరుకు పరీక్షేనన్నారు. అండగా ఉంటే పదేళ్లలో అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానన్నారు. సర్వేల గురించి తాను మాట్లాడనన్నారు రేవంత్..డబ్బులిచ్చి సర్వేలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి..కేసీఆర్,కేటీఆర్ లకు లొంగిపోయారని విమర్శించారు. హైదరాబాద్ లో చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయంటే..అవి కాంగ్రెస్ తెచ్చినవేనన్నారు.

## సీఎం రేవంత్ బ్లాక్ మెయిల్

- ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు
- 'ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వం' అని చెప్పడం దారుణం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు




**హైదరాబాద్, నవంబరు 7 (మనసులో మాట):**

బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్ అంటేనే బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలను బెదిరించిన చరిత్ర రేవంత్ ది అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడుగుతోన్న కళాశాలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను కేసీఆర్ కొనసాగించారని గుర్తుచేశారు. హైడ్రా విషయంలో డిప్యూటీ సీఎం భట్టి, సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారంటూ హరీష్ రావు మండిపడ్డారు.బీఆర్ఎస్ నేతలు మర్రి జనార్ధన్ రెడ్డి, రవీందర్ రావు ఇంటిపై దాడులను మాజీ మంత్రి ఖండించారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు గెలిచినా తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ముస్లింలను రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.

# తమాషాలు చేస్తే.. తాట తీస్తా

- ఏది పడితే అది చేస్తే ఊరుకోవాలా
- విడతల వారీగా నిధులు విడుదల చేస్తాం
- విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే ఉపేక్షించం
- ప్రైవేట్ కాలేజీలకు సీఎం రేవంత్ వార్నింగ్

**హైదరాబాద్, నవంబరు 7 (మనసులో మాట):**

ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు.అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

# విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల

## శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యసాధన భయం, అలసటను అధిగమించండి

- నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం
- నైపుణ్యంతో మరింత బలం
- శాతవాహన యూనివర్సిటీ రెండో స్నాతకోత్సవంలో గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ






**కరీంనగర్, నవంబర్ 7 (మనసులో మాట):**

నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. అవకాశం, సమానత్వం సృజనాత్మకతతో ఎదగాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో, విద్యా ప్రమాణాలు నెలకొల్పాలని తెలిపారు.శాతవాహన విశ్వవిద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు. విద్యారంగం బోర్డు, చాక్ పీస్ లకే మాత్రమే పరిమితం కావద్దు అని అన్నారు. ప్రస్తుతం విద్యా రంగం సాంకేతికతతో ముందుకు సాగుతుంది అని అన్నారు. డిజిటల్ లెర్నింగ్ భౌగోళిక అవరోధాలను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు. ప్రతీ విద్యార్థి నైపుణ్యం, నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచుకోవాలి అని వివరించారు. తెలంగాణ మట్టి పరిమళాన్ని మరువవద్దని పిలుపునిచ్చారు. అందరూ సమానంగా జీవించే సమాజమే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. ప్రతిభ ఎక్కడైనా వికసిస్తుందని,భయాన్ని, అలసటను అధికమించి ముందుకు సాగాలని అన్నారు. కృషి తో ప్రతీ విద్యార్థి అభివృద్ధి సాధ్యమే అని అన్నారు. విద్యార్థి దశ నుండే సేవా మార్గాన్నిఅనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ జె.బి. రావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్ లో గౌరవవందనం

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమం అనంతరం కలెక్టరేట్ చేరుకున్న గవర్నర్ మొదటగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, డిపార్ట్మెంట్ వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. అనంతరం వందేమాతర గేయంతో కార్యక్రమాన్ని ప్రారంభించగా తదనంతరం బాలభవన్ విద్యార్థుల శాస్త్రీయ నృత్యం, అంద విద్యార్థుల పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రట రి దానకిషోర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ ఆలం,అదనపు కలెక్టర్ లు అశ్విని తానాజీ వాకాడే లక్ష్మి కిరణ్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు

# సీఎంను కలిసిన కర్ర రాజశేఖర్

## కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన రేవంత్



**హైదరాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

ఇటీవల కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ గా ఎన్నికైన కర్ర రాజశేఖర్ శుక్రవారం జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కర్ర రాజశేఖర్ కి శుభాకాంక్షలు తెలిపి అభినందించగా, కర్ర రాజశేఖర్ బ్యాంకు అభివృద్ధి కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వినియోగదారులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన పూర్తిగా సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ప్రైవేట్ కాలేజీల సమాఖ్యకు చుక్కెదురు

## అధ్యాపక సభకు అనుమతి ఇవ్వలేమన్న హైకోర్టు



**హైదరాబాద్, నవంబరు 7 (మనసులో మాట):**

ఉన్నత విద్యా సంస్థల సమాఖ్యకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించే అధ్యాపక సభకు అనుమతి నిరాకరించింది న్యాయస్థానం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉన్నందున సెక్యూరిటీ ఇవ్వలేమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ క్రమంలో అధ్యాపక సభ అనుమతి కోసం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ శ్రవణ్ కుమార్ విచారణ జరిపారు. అధ్యాపక సభకు ఎల్బీ స్టేడియం లేదా మరోచోట అయినా ఫర్లేదని అనుమతి ఇవ్వాలని సమాఖ్య లాయర్ కోరారు. అయితే, కాలేజీల బంద్‌ని రాష్ట్ర సర్కార్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది హైకోర్టు. ఈ సభకు అనుమతి ఇవ్వడానికి ఉన్న అభ్యంతరం ఏంటని న్యాయస్థానం ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పక్రియ ముగిసే వరకు హైదరాబాద్ సిటీలో భారీ సభకు అనుమతి ఇవ్వలేమని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో అధ్యాపక సభకు వారం రోజుల తర్వాత అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# తెలంగాణలో అంతర్జాతీయ లఘు చిత్రోత్సవం

## సినీ పరిశ్రమకు ప్రోత్సాహం



**హైదరాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలో సినిమా పరిశ్రమను ప్రోత్సహించడంలో భాగంగా, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్డీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రతిష్టాత్మక లఘు చిత్రోత్సవం డిసెంబర్ 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరగనుంది. దీనిని దాదాసాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిలిం స్టడీస్ సంస్థ ద్వారా నిర్వహించనున్నారు. యువ, ఔత్సాహిక చలన చిత్ర నిర్మాతలకు మరియు షార్ట్ ఫిలిం మేకర్స్‌కు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఈ ఫెస్టివల్ ఒక చక్కటి వేదిక కానుంది. ఈ కార్యక్రమం నిర్వహణ కోసం ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ. 30 లక్షల బడ్జెట్‌ను విడుదల చేయడానికి మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు అనుమతి ఇచ్చారు. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించిన జీవోను కూడా విడుదల చేసింది. తెలంగాణలో సినిమా పరిశ్రమ మరియు కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ అంతర్జాతీయ లఘు చిత్రోత్సవం రాష్ట్ర సినీ రంగానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని భావిస్తున్నారు.

# చేవెళ్ల ప్రమాద బాధితులకు రూ. కోటి పరిహారం ఇవ్వాలి

## కల్వకుంట్ల కవిత డిమాండ్



**చేవెళ్ల, నవంబర్ 7 (మనసులో మాట):**

ఇటీవల చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో గాయపడిన బాధితులను జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె బాధిత కుటుంబాలపై సానుభూతి వ్యక్తం చేస్తూ, ప్రమాదానికి గల కారణాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రమాదం జరిగిన తీరుపై కవిత ఘాటుగా స్పందించారు. "చేవెళ్ల రోడ్డు ప్రమాదానికి కారణం ప్రభుత్వమే. రోడ్డు బాగు చేయించకపోవటంతోనే ఈ ప్రమాదం జరిగింది." అని ఆమె ఆరోపించారు. ఈ నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలు తీస్తోందని, నేషనల్ హైవే%-%163 రోడ్డు పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి, గాయపడిన వారికి రూ. 10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని కవిత డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రకటించిన రూ. 2 లక్షల సాయం కూడా బాధితులకు అందలేదని వారు చెబుతున్నారని, వెంటనే వారికి కనీసం రూ. 10 లక్షలు ఇవ్వాలని కోరారు. గాయపడిన వారిలో ఎక్కువ మంది రోజువారీ కూలీలు ఉన్నారని, వారికి జీవనోపాధి కష్టంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేసులు వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి: "రోడ్డు బాగు చేయాలని స్థానికులు పదే పదే కోరినప్పుడు, ధర్నా చేసిన వారిపై కేసులు పెట్టడం విచారకరం. వెంటనే ఆ కేసులను వెనక్కి తీసుకోవాలి," అని కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యావరణ అంశాల పేరుతో రోడ్డు మరమ్మతులు చేయకుండా ఇప్పుడు నావల్ రాడార్‌కు అనుమతి ఇవ్వడం వెనుక ఉన్న వైరుధ్యాన్ని ఆమె ప్రశ్నించారు. భారీ లోడుతో వాహనాలు నిత్యం ప్రయాణించడం వల్లే రోడ్డు కుంగిపోయి, ప్రమాదాలు జరుగుతున్నాయని కవిత పేర్కొన్నారు. ఈ రోడ్డుపై గత కొన్నేళ్లుగా దాదాపు 300 మంది ప్రాణాలు కోల్పోయారని ఆమె గుర్తు చేశారు. రోడ్ కాంట్రాక్ట్ సంస్థ 'మేఘ'పై కూడా కవిత మండిపడ్డారు. "మేఘ సంస్థ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలి. ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. బాధితులకు సరైన పరిహారం ఇవ్వకపోతే ప్రజలు ఆగ్రహంతో రోడ్డెక్కే పరిస్థితి వస్తుంది," అని ఆమె హెచ్చరించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

- రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు
- ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, నవంబరు 7 (మనసులో మాట):**

ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసే కుట్రలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే.. ప్రైవేట్ కాలేజీ యజమాన్యాలని సీఎం రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తారా..? అని ఫైర్ అయ్యారంటే అరథం చేసుకోవచ్చన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రతినెలా బకాయిలు చెల్లిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చి మోసం చేసింది నిజం కాదా? అని నిలదీశారు. బకాయిలు చెల్లించకుండా కాలేజీలను మోసం చేస్తోంది నిజం కాదా? అని అన్నారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతే... మరి టోకెన్లు ఎందుకు ఇచ్చినట్లు? అని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. చట్టసభలో ఇచ్చిన హామీకే విలువ లేకుంటే ఇక అసెంబ్లీకి విలువ ఏముందని అడిగారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్‌రెడ్డే చెప్పారు కదా? అని గుర్తుచేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే కాలేజీలు ఎలా నడవాలని నిలదీశారు బండి సంజయ్. అధ్యాపకులకు జీతాలివ్వకపోతే విద్యార్థులకు చదవు చెప్పేదెవరు..? అని అడిగారు. కాలేజీ యాజమాన్యాలపై సీఎంకు ఉన్న కోపంతో.. విద్యార్థుల జీవితాలను బలి చేయాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. చట్టం పేరుతో బెదిరింపులకు పాల్పడితే పాలన నడవదనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి చట్టం గురించి మాట్లాడితే మంచిదని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తారా? ఎత్తి వేస్తారా? ప్రజలకు స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేదాకా.. విద్యార్థులు, అధ్యాపకులు, కాలేజీ యాజమాన్యాల ఆందోళనకు బీజేపీ మద్దతు కొనసాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినియోగం

## కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు



**న్యూఢిల్లీ, నవంబరు 7 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని.. ఈ నేపథ్యంలో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈ ఉపఎన్నికను నిర్వహించాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును వారికి వివరించి.. ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్లతో ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని.. దాంతో అక్కడ మహిళా అధికారులను నియమించాలని సీఈసీని కోరినట్లు తెలిపారు. అలా కాకుంటే దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన ఈ ఉప ఎన్నిక జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. తమ తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆయా పార్టీలు పక్కా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నాయి. ఆ క్రమంలో అధికార పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. ఇక ప్రతిపక్షలు బీఆర్ఎస్, బీజేపీలు.. అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. దీంతో ఈ మూడు పార్టీలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఉపఎన్నికల్లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం మంత్రులు, అగ్రనేతలను ఈ నియోజకవర్గంలోని డివిజన్లకు ఇన్‌ఛార్జులుగా నియమించి.. గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.



# కాంగ్రెస్‌ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

- జూబ్లీ హిల్స్ ఓటర్లకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు

**జూబ్లీ హిల్స్, నవంబర్ 7 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజకవర్గ ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలోగల 61,62వ డివిజన్లలో ఆయన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశంతోపాటు పార్టీ ముస్లీం నేతలు, మానకొండూర్ మండల నాయకులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతే కాకుండా మసీదుల వద్ద శుక్రవారం నమాజు వెళ్లి వచ్చిన ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో ప్రతులతోపాటు పార్టీ అభ్యర్థి తాలూకా ఎన్నికల కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ కు ఓటేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభివద్దే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.అందుకే గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, అందులో భాగంగా ముస్లిం సామాజికవర్గానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్ కు మంత్రిపదవి కట్టబెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అనాదిగా ముస్లింల పక్షాన ఉంటున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ ఈ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, బి.మహేందర్, సహదేవ్, చిరంజీవి, కనకం కుమార్, రమేశ్, అంకూస్,తాళ్లపల్లి నరేష్ గౌడ్, కొండ్ర సురేష్, ఇర్ఫాన్, మీస సత్యనారాయణ, బోళ్ల మురళీధర్, గుజ్జ రవీందర్,వేగోళం శ్రీనివాస్ గౌడ్, దుడ్డెల కుమారస్వామి, తాళ్ల కుమార్, సంగు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలు పుష్కలం.. పెట్టుబడులు పెట్టండి

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 'తెలంగాణ' రోల్ మోడల్
- లాంగ్-టర్మ్ వాల్యూ క్రియేషన్, కో-క్రియేషన్‌కు ప్రాధాన్యం
- 'అమెరికా - యూటా' రాష్ట్ర పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు

హైదరాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన 'తెలంగాణ'లో అవకాశాలు పుష్కలమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని అమెరికా - యూటా పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ - యూటా ఎండీ, సీవోవో డేవిడ్ కార్లెబాగ్ నేతృత్వంలోని 'యూటా పారిశ్రామికవేత్తల బృందం' శుక్రవారం సచివాలయంలో ఆయనను ప్రత్యేకంగా కలిసింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, లైఫ్ సైన్సెస్, ఏఐ ఆధారిత హెల్త్ కేర్, క్లీన్ ఎనర్జీ, ఎడ్యుకేషన్, స్కిల్స్ తదితర రంగాల్లో 'యూటా%-%తెలంగాణ' మధ్య ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడికి గల అవకాశాలపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాక, గ్లోబల్ ఎకానమీకి సపోర్ట్ ఇచ్చేలా, లాంగ్-టర్మ్ వాల్యూ క్రియేషన్ కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో తీసుకొచ్చిన సంస్కరణలు, పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, ఏయే రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం, పరిశ్రమల ఏర్పాటుకు గల అనుకూలతలు, పారిశ్రామికవేత్తలకిచ్చే ప్రోత్సాహకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం టీ-హబ్, టీ-వర్క్స్, వీ హబ్ లను వరల్డ్ ట్రేడ్ సెంటర్ - యూటా, సిలికాన్ స్లోప్స్ అండ్ యూటా టెక్ స్టార్టప్‌లతో అనుసంధానించేలా చొరవ చూపాలని ప్రతినిధి బృందాన్ని ఆయన కోరారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో యూనివర్సిటీ ఆఫ్ యూటా, బీవైయూ, న్యూమాంట్ యూనివర్సిటీలతో కలిసి రాష్ట్రంలోని ప్రముఖ విద్యా సంస్థలు



ఉమ్మడి అకడమిక్, రీసెర్చ్ ప్రోగ్రామ్ లను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'యూటా' రాష్ట్రంతో పటిష్ఠమైన, దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సహకారం పెట్టుబడులకే పరిమితం కాకుండా ఇన్నోవేషన్, స్కిల్స్, టెక్నాలజీ రంగాల్లో ఉమ్మడి ఆవిష్కరణలకు దిక్సూచీగా మారాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూటా హౌజ్ ఆఫ్ రిప్రజంటేటివ్స్ జేసన్ థాంప్సన్, మాట్ మాక్‌ఫెర్సన్, నికోల్ మాక్‌ఫెర్సన్, లైఫ్ టైం ప్రెసిడెంట్ బీజే హాకే, జేకేడీ ప్రెసిడెంట్ మైక్ నెల్సన్, మోనెరె ఏఐ సీఈవో, కో-ఫౌండర్ మౌ నంది, భారత్ వ్యాలీ అడ్వైజర్లు స్టీవ్ వుడ్, సున్‌హాష్ లోడే పాల్గొన్నారు.

# ఆర్కె రైస్ మిల్ ఆకస్మిక తనిఖీ

- ధాన్యం బస్తాల అన్ లోడింగ్ లో జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం



**నిజామాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

జిల్లా కేంద్రానికి సమీపంలో ఖానాపూర్ శివారులో కొనసాగుతున్న ఆర్.కె రైస్ మిల్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల లోడ్ల ధాన్యం పంపించారు, వాటిని ఎప్పుడు దిగుమతి చేసుకున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలన జరిపారు. అంతకుముందు కలెక్టర్ డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఇప్పటివరకు ఎంతమంది రైతుల నుండి ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎన్ని లారీల లోడ్ల ధాన్యం వెళ్ళింది అని కేంద్రం నిర్వాహకులను ప్రశ్నించారు. అయితే, దొడ్డు రకం ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్ద రోజుల తరబడి దించుకోవడం లేదని, దీంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని కేంద్రం నిర్వాహకులతో పాటు స్థానిక రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి, కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలను పంపాలని, లేని పక్షంలో కాంట్రాక్ట్ రద్దు చేస్తామని అన్నారు. అక్కడి నుండి కలెక్టర్ నేరుగా ఖానాపూర్ లోని ఆర్.కె రైస్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రక్ షీట్లను తెప్పించుకుని ధాన్యం అన్ లోడింగ్ సకాలంలో చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. పలు లారీలు రైస్ మిల్ ఆవరణలో ధాన్యం బస్తాల లోడ్లతో నిలిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఎన్ని రోజుల నుండి ధాన్యం దిగుమతి చేసుకోవడం లేదని లారీ డ్రైవర్లను ప్రశ్నించారు. ఐదారు రోజులుగా దించుకోవడం లేదని వారు తెలుపగా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి చేసుకుని, వెంటవెంటనే ట్రక్ షీట్ లు అందించాలని పదేపదే సూచిస్తున్నప్పటికీ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైస్ మిల్ నిర్వాహకులను నిలదీశారు. రోజుల తరబడి ధాన్యం దిగుమతి చేసుకోకుండా మిల్లుల వద్దే వాహనాలను నిలిపి ఉంచితే కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే అకాల వర్షాల వల్ల తడిసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ లకు సంబంధించి సమగ్ర పరిశీలన చేసి, తనకు పూర్తి సమాచారం అందించాలని కలెక్టర్ తన వెంట ఉన్న డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డిలకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునే విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు.

## భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, నవంబర్ 7 (మనసులో మాట):**

ప్రభుత్వం కేటాయించిన భూమి ఆక్రమణ లకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, వివిధ శాఖల అధికారులతో కలిసి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో లక్ష్మి నగర్ లో సర్వే నెంబర్ 247, 250 లలో ఎస్. సి.కార్పొరేషన్ కు కేటాయించిన 5 ఎకరాల 30 గుంటల భూమి ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఎస్. సి.కార్పొరేషన్ నుండి హాస్టల్ నిర్మాణం కు ఎస్.సి.అభివృద్ధి శాఖ కు భూమిని అప్పగించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో విజిలెన్స్ మానిటరింగ్ పి. ఓ. ఏ చట్టం సమావేశం లో కమిటీ సభ్యులు ఎస్. సి కార్పొరేషన్ కు కేటాయించిన భూమి ఆక్రమణలకు గురి అయిందని,ఆక్రమణ లు తొలగించి భూ రక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఆర్.డి. ఓ నవీన్,అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం ,ఎస్.సి.కార్పొరేషన్ ఇంచార్జి ఈ డి వెంకట రెడ్డి,షెడ్యూల్డ్ కులాల అబివృద్ధి అధికారిణి సునీత,మున్సిపల్,సర్వే లాండ్ రికార్డ్,రెవెన్యూ సిబ్బంది తో కలిసి క్షేత్ర పరిశీలన చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లాండ్ రికార్డ్ అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని,భూమి రక్షణకు సంబంధిత షెడ్యూల్డ్ కులాల శాఖ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని,ఆక్రమణలు పై పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



## బాలికల పాఠశాలలో పారిశుధ్యంపై కలెక్టర్ ఆగ్రహం

- ప్రధానోపాధ్యాయురాలిని సస్పెండ్ చేయాలని ఆదేశం

**సంగారెడ్డి నవంబర్ 7 (మనసులో మాట):**

సంగారెడ్డి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ సమస్యపై కలెక్టర్ పి. ప్రావీణ్య, ప్రధానోపాధ్యాయులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంగారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో శానిటేషన్ సమస్య, ఎఫ్ఆర్ఎస్ సిస్టం సరిగా అమలు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండడం తో పాటు , పాఠశాలలో శానిటేషన్ సమస్య కలెక్టర్ దృష్టికి రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ను ఆదేశించారు . పాఠశాలలో సానిటేషన్ సిబ్బందిని తొలగించి నూతన శానిటేషన్ సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించారు . ఎఫ్ఆర్ఎస్ సిస్టం పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటి నుండే ఉపాధ్యాయులు, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు సిబ్బంది కృషి చేయాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

# సానుభూతి ఓట్ల కోసం కేటీఆర్ పాకులాట

- రెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

తెలంగాణ ప్రజలకు చెందిన కోట్లాది రూపాయిలను కొల్లగొట్టిన కేసీఆర్ కుటుంబం ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీత సెంటిమెంట్‌ను ప్రజలపై ప్రయోగించి పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బోరబండ డివిజన్ తో సహా వివిధ ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. బోరబండలోని సాయిబాబానగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వివిధ అసోసియేషన్ల సభ్యులు, పలువురు అర్చకులు మంత్రి పొంగులేటి సమక్షంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రెహమత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రి పొంగులేటి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ దివంగత మాగంటి గోపీనాథ్ విషయంలో కేటీఆర్ విలన్ అని సాక్షాత్తూ గోపీనాథ్ తల్లిగారే ప్రకటించారని, గోపీనాథ్ మృతి ఓ మిస్టరీ అని ఆమె చెప్పడం చూస్తే కల్వకుంట్ల కుటుంబ వైఖరి అందరికీ అర్థమవుతున్నదన్నారు. గతంలో వేలాది మంది తెలంగాణ యువతను ఉద్యమానికి ఆహుతిచ్చిన కేసీఆర్ తర్వాతి కాలంలో ఎందరో ఉద్యమ నాయకులను పాతాళానికి తొక్కేశారని గుర్తు చేశారు. తాజాగా కవితను కూడా బయటకు పంపి కాళేశ్వరంలో వచ్చిన కమీషన్లలో వాటా ఇవ్వకుండా ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. కవిత జాగృతి సంస్థ కార్యకర్తలు ఇప్పుడు బిఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధిచెబుతారన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ఇక్కడి సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు శాంతియుతంగా నిరసన తెలిపితే వారిని ఆ రాష్ట్రానికి వెళ్లిపోయి ధర్నాలు చేసుకోమన్న కేటీఆర్ ఇప్పుడు తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్ల కోసం ప్రాకులాడుతున్నారని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. దేశంలోనే ఇటువంటి పథకం ఒక్క తెలంగాణలోనే అమలు చేస్తుండగా ఈ బియ్యం పంపిణీని విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని అన్నారు. సన్నబియ్యం పంపిణీ ఆపేస్తామంటూ కాంగ్రెస్ వారు ఎక్కడా ఎవరూ చెప్పకపోయినా. కేవలం ఓట్ల రాజకీయంతో బిజేపీ కిషన్ రెడ్డి అలా మాట్లాడడం సరికాదన్నారు.

## 'డబుల్' పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**రామగుండం, నవంబర్ 7 (మనసులో మాట):**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండంలోని జంగాలపల్లిలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పెండింగ్ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జంగాలపల్లి గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పెండింగ్ ఉన్న విద్యుత్ సరఫరా కనెక్షన్ పనులు, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణ పనులు , అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్,ఈఈ మున్సిపల్ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీళ్లు ఆదర్శ ఆటగాళ్లా?

సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లపై కమిషనర్ ఆగ్రహం



**హైదరాబాద్, నవంబరు 7 (మనసులో మాట):**

ప్రజాభిమానాన్ని వ్యాపారంగా మలచుకోవడం దారుణమని క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్‌లకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటూ వీరు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకున్నారని మండిపడ్డారు. ప్రేక్షకుల అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా అని అన్నారు. సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

## రాంపూర్ పాఠశాల తనిఖీ



**నిజామాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

డిచ్ పల్లి మండలం రాంపూర్ గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, కోడి గుడ్లు, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన పదార్థాలు వినియోగించకూడదని సూచించారు. నాసిరకమైన బియ్యం, నూనె, ఇతర సరుకులు సరఫరా జరిగితే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులను సమకూర్చేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ సతీష్, పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్, స్థానిక అధికారులు ఉన్నారు.

## నైపుణ్యాభివృద్ధిలో మరో ముందడుగు

వడ్రంగి శిక్షణలో 11 సీట్లు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 7 (మనసులో మాట):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా అద్భుతమైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. కలెక్టరేట్‌లో శుక్రవారం వడ్రంగి (కార్పెంటర్) సంఘ పెద్దలతో సమావేశమైన జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ గారు, యువతకు లభిస్తున్న ఈ సువర్ణావకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజమండ్రిలో ఈ సోమవారం నుండి ప్రారంభం కానున్న రెసిడెన్షియల్ ఫర్నిచర్ అసిస్టెంట్ శిక్షణ కోసం జిల్లాకు మరో 11 సీట్లు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సీట్లను భర్తీ చేసేందుకు శనివారం (రేపు) ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని %జా%-20 గదిలో ఒరియంటేషన్ మరియు ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. శిక్షణకు ఎంపికయ్యే అభ్యర్థులకు ఒక్కొక్కరికి అయ్యే రూ. 5,000 రిజిస్ట్రేషన్ ఫీజును పూర్తిగా జిల్లా యంత్రాంగమే భరిస్తుంది. శిక్షణ సమయంలో వసతి మరియు భోజనం పూర్తిగా ఉచితంగా ఆ సంస్థ ద్వారా కల్పించబడుతుంది. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వెంటనే, అభ్యర్థులకు రూ. 15,000 నెల జీతంతో ఆరు నెలల అప్రెంటిస్‌షిప్ అవకాశం లభిస్తుంది. అనంతరం, అదే సంస్థలో 100 శాతం ప్లేస్‌మెంట్ (ఉద్యోగం) కల్పించబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లాలో ఎన్ఎస్ టీఐ%-%ఎఫ్ఎఫ్ఎస్ సీ ఆధ్వర్యంలో మొదటి విడతలో 8 మంది శిక్షణ పూర్తి చేసుకుని అప్రెంటిస్‌షిప్‌లో ఉన్నారని, రెండవ విడతలో 19 మంది అభ్యర్థులను గురువారం ఎంపిక చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. వడ్రంగి యువతతో పాటు ఆసక్తి ఉన్న ఇతర యువత కూడా ఈ 11 సీట్ల అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గారు పిలుపునిచ్చారు.

## ఘనంగా హాకీ శతాబ్ది ఉత్సవాలు



**ఆదిలాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

దేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజార్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధ్యాన్‌చంద్ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం "హాకీ ఇండియా శతాబ్ది లోగో"ను ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాకీ భారత క్రీడల గౌరవ చిహ్నం. క్రమశిక్షణ, దేశభక్తి, సమన్వయ భావనను ప్రతిబింబించే ఆట అని తెలిపారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోనూ హాకీ క్రీడలో పలువురు జాతీయస్థాయిలో ప్రతిభ చాటినట్లు గుర్తుచేశారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. అనంతరం జిల్లా హాకీ అభివృద్ధికి విశేష కృషి చేసిన సీనియర్ హాకీ క్రీడాకారులను కలెక్టర్ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఏ టి డి ఓ నిహారిక, గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, కోచ్‌లు, అధికారులు, క్రీడా పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జీఎఫ్ రాష్ట్రస్థాయి ఈత పోటీలకు 'పారమిత వరల్డ్' విద్యార్థులు



**కరీంనగర్, నవంబర్ 7 (మనసులో మాట):**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖనిలో జరిగిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ ఈత పోటీల్లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. అండర్-17 జూనియర్ ఎంపిక పోటీలలో స్థానిక పారమిత వరల్డ్ స్కూల్ లోని 9వ తరగతి విద్యార్థులు అభ్యుదయ రాజ్ శ్రీ విహాస్ , అనయ రావు, చైతన్య, అండర్ 14 విభాగంలో లాస్య , 8వ తరగతి,సౌమిత్ ,6వ తరగతి పాల్గొని అత్యధిక ప్రతిభ కనబర్చి ఈ నెలలో సెంటినరీ కాలని లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ తెలిపారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్స్, ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్ , పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, కోచ్ తోట శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయుడు, జెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం, నవంబర్ (మనసులో మాట) :**

ఈ నెలాఖరు లోపు లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ చేసేబి, డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ను పరిశీలించారు. అనంతరం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల సజావుగా జరగాలని అన్నారు.ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో 28 వేల 800 చేప పిల్లలు విడుదల చేయాల్సి ఉన్నదని, రవ్వ, బొచ్చ, బంగారు తీగ రకాల చేప పిల్లలను శుక్రవారం నల్ల చెరువులో విడుదల చేయడం జరిగిందని, అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 38 చెరువులలో 9.5 లక్షల చేప పిల్లలు నెలాఖరు లోపు విడతల వారీగా విడుదల చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కె. రవికుమార్, ఎంపీవో శ్రీదేవి, ఫిషరీస్ మండల ఇంచార్జ్ లు నవీన్, లక్ష్మణ్, సరిత, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

**కొడంగల్, నవంబర్ 7 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలో గల ఎరువుల దుకాణాలను సహాయసంచాలకులు కే. శంకర్ రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల, పురుగుమందుల స్టాకు రిజిస్టర్ లను, నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ యొక్క యాసంగి పంటలకు కావలసిన ఎరువులు, పురుగు మందులు మరియు సస్యరక్షణకు సంబంధించిన మందులను షాపులలో రైతుల కోసం అందుబాటులో ఉంచాలని డీలర్లకు తెలిపారు ఎరువులు, పురుగు మందులకు సంబంధించిన నిలువల బోర్డులు ధరల పట్టికను ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలని సూచించారు. అధిక ధరలకు ఎరువులు గాని పురుగుమందులు గాని రైతులకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తనిఖీ సందర్భంగా దుకాణ యజమానులకు ఏడీఏ కే శంకర్ రాథోడ్ హెచ్చరించారు.

# తెలంగాణ ఫుట్‌బాల్‌కు అంతర్జాతీయ సహకారం

- మంత్రి శ్రీహరితో ప్రముఖ కోచ్ రిచర్డ్ అలెన్ భేటీ



**హైదరాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలపై క్రీడాశాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి దృష్టి సారించారు. ఇందులో భాగంగా, అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన ప్రముఖ ఫుట్‌బాల్ కోచ్ శ్రీ రిచర్డ్ అలెన్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్ అభివృద్ధి కోసం పలు కీలక హోదాల్లో పనిచేసిన అనుభవం శ్రీ రిచర్డ్ అలెన్‌కు ఉంది. ఈ సమావేశంలో మంత్రి శ్రీహరి గారు రిచర్డ్ అలెన్‌ను శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ భేటీలో తెలంగాణలో ఫుట్‌బాల్ క్రీడ అభివృద్ధి, శిక్షణ, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో యువ క్రీడాకారుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి, ప్రపంచ స్థాయి పోటీలకు వారిని సిద్ధం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను ఇరువురు సమీక్షించారు. తెలంగాణలో ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి తన విలువైన సలహాలు, సేవలు అందించాలని మంత్రి శ్రీహరి గారు రిచర్డ్ అలెన్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కోరారు. ఆయన అంతర్జాతీయ అనుభవం రాష్ట్ర ఫుట్‌బాల్ రంగానికి గొప్ప మార్గదర్శనం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే శ్రీ మనోహర్ రెడ్డి, స్పోర్ట్స్ వీసీ అండ్ ఎండీ శ్రీమతి సోనీ బాలాదేవి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సమావేశం మరోసారి స్పష్టం చేసింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

- కొనుగోళ్లలో ఆలస్యం చేయొద్దని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచన



**జనగాం, నవంబర్ 7 (మనసులో మాట):**

రఘునాథ్ పల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఆకస్మికం గా సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్... కేంద్రం లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్ లను పరిశీలించి... ఎప్పటికప్పుడు వచ్చే ధాన్యం వివరాలను అలాగే కొనుగోలు అయిన వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు అకాల వర్షాల నేపథ్యంలో.. తేమ వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి... ట్యాగ్ చేసిన మిల్లు లకు తరలించాలన్నారు. సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో పెట్టుకోవాలని...వర్షం వచ్చే సూచనలు తెలిసినప్పుడు కేంద్రం లో ఉన్న ధాన్యం తడవకుండా వెంటనే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలన లో కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ ఫణి కుమార్ పాల్గొన్నారు





## అభివృద్ధిని చూపించి ఓట్లు అడుగు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

తెలంగాణ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. వెంగళరావు నగర్‌లో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన 24 నెలల పాలనలో చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూపించి ప్రజల తీర్పు కోరాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

**ఓటమిని అంగీకరించిన రేవంత్ రెడ్డి**

పోలింగ్‌కు ముందే రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారని కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఈ ఉప ఎన్నికను తన ప్రభుత్వ పాలనకు 'రెఫరెండం కాదు' అని చెప్పారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి తన పాలనపై నమ్మకం లేకపోవడం, ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకునే ఇలాంటి 'అటెన్షన్ డైవర్షన్' ప్రయత్నాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ వ్యాఖ్యలతో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమనే సంకేతం స్పష్టమైందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**అభివృద్ధి వర్సెస్ అరాచకం**

"రెండు సంవత్సరాల్లో జరిగిన అరాచకాన్ని, అంతకుముందు 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జరిగిన వికాసాన్ని చూసి ఓటు వేయండి" అని కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లలో ఐటీ, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణం, ఫ్లై ఓవర్లు, లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం వంటి అనేక రంగాల్లో హైదరాబాద్ నగరాన్ని అగ్రస్థానంలో నిలిపామని ఆయన గుర్తుచేశారు. అయితే, గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ నగరం పతనావస్థకు చేరిందని, రియల్ ఎస్టేట్ నుంచి ఆటో డ్రైవర్ల వరకు అందరి ఉపాధి దెబ్బతిందని ఆరోపించారు.

**మంత్రుల అక్రమ నిర్మాణాలపై సవాల్:**

'హైడ్రా' పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతున్న రేవంత్ రెడ్డి, దమ్ముంటే తన మంత్రులు అడ్డగోలుగా అక్రమంగా నిర్మించుకున్న ఫామ్ హౌస్‌లు, ఇళ్లను తొలగించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ అక్రమ నిర్మాణాలకు సంబంధించిన దృశ్యాలను ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా రోడ్డు షోలో ప్రజలకు చూపించారు. హైడ్రా వలన ఒక్కరికి కూడా లాభం జరగలేదని ఆయన అన్నారు.

# నేటి నుంచి తెరుచుకోనున్న కాలేజీలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కుదరిరన సయోధ్య
- భట్టితో సమాఖ్య ప్రతినిధుల చర్చలు
- వెంటనే బంద్ విరమిస్తున్నట్లు ప్రకటన



**హైదరాబాద్, నవంబర్ 7 (మనసులో మాట)::**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై నెలకొన్న సంక్షోభానికి తెరపడింది. ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు శుక్రవారం జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన యాజమాన్యాలు తమ సమ్మెను విరమించుకునేందుకు అంగీకరించాయి. దీంతో వేలాది మంది విద్యార్థులకు ఊరట లభించింది. అంగీకారం కుదరడంతో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు శనివారం తిరిగి తెరుచుకోనున్నాయి. శుక్రవారం సాయం త్రం కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశమై, తమకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో సుమారు 1500 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ప్రస్తావించారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న భట్టి విక్రమార్క, ప్రభుత్వం తరపున కీలక హామీలతో సమస్యను సత్వరం పరిష్కరించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ. 600 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. అంతేకాకుండా, తక్షణమే మరో 600కోట్లు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మిగిలిన 300కోట్లను త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విధంగా, యాజమాన్యాలు కోరిన పూర్తి బకాయిలను చెల్లించ డానికి ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. ఈ క ÷-రమంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్టు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలలను ఈనెల 3వ తేదీ నుంచి బంద్ కారణంగా మూతబడ్డాయి. ప్రభుత్వంతో కాలేజీల యాజమాన్యాలు జరిపిన చర్చలు సఫలం కావడంతో కళాశాలలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు, పలువురు ఉన్నతాధికారులు చర్చల్లో పాల్గొన్నారు. బకాయిల చెల్లింపుతో ప్రస్తుత సమస్య పరిష్కారమైనప్పటికీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో భవిష్యత్తులో ఇలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి, సకాలంలో పారదర్శకంగా చెల్లింపులు జరిగేలా కొత్త మార్గదర్శకాలను సూచించడానికి త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కమిటీ నివేదిక ఆధారంగా పరిష్కారాన్ని అమలు చేయనుంది.

# ఇది విజనరీ ప్రభుత్వం

- పేదలకు మంచి చేయడమే తెలుసు
- ప్రజారోగ్యం మా బాధ్యత
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (మనసులో మాట):**

ఇది విజనరీ ప్రభుత్వం అని, పేదలకు మంచి చేయడమే తెలుసునని వేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో రూ.1.06 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక సుద్దపల్లి డొంకకు చెందిన షేక్ దరియావలికి రూ.40 వేలు, వాసవి నగర్ కు చెందిన తన్నీరు అంకమ్మరావుకు రూ66 వేలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పేదల ఆరోగ్యమే పరమావధిగా పని చేస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రులపాలైన కుటుంబాలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. నియోజవర్గంలో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తామున్నామనే ధైర్యం కల్పిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ రంగాలలో ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలందిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను చెప్పింది చెప్పినట్లుగా అమలు చేశామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వరంగా మారిందని చెప్పారు. సూపర్ సేవింగ్స్ సూపర్ జీఎస్టీ ద్వారా పేద మధ్య తరగతి వర్గాలకు కూటమి ప్రభుత్వం మేలు చేసిందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మనసారా ఆశీర్వదిస్తున్నారని పేర్కొన్నారు.

## సైబర్ నేరాల కట్టడికి చర్యలు

**వికారాబాద్ పోలీసులకు సీడీఆర్ అనాలిసిస్‌పై ప్రత్యేక వర్క్‌షాప్!**



**వికారాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా పోలీసుల నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరిచే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం మరో ముందడుగు వేసింది. పెరుగుతున్న సైబర్ నేరాలు మరియు వాటి విశ్లేషణపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం నిపుణులతో ఒకరోజు ప్రత్యేక వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలో సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే పోలీసు సిబ్బంది తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంచుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా, కాల్ డేటా రికార్డు విశ్లేషణ ద్వారా నేరాలను ఛేదించడంలో మరింత వేగం మరియు స్పష్టత సాధ్యమవుతుందని వివరించారు. జిల్లాలో సైబర్ క్రైమ్ సంఘటనలను గణనీయంగా తగ్గించడానికి, ప్రజల్లో సైబర్ నేరాలపై పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాల్సిన ఆవశ్యకత గురించి అధికారులకు, సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు. సాంకేతిక శిక్షణతో పాటు, నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ ముఖ్యమైన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ బి. రాములు నాయక్, డీఎస్పీలు శ్రీ ఎస్. శ్రీనివాసులు, శ్రీ శ్రీనివాస్ రెడ్డి (వికారాబాద్), శ్రీ జానయ్య సహా నలుగురు సీఐ అధికారులు మరియు తొమ్మిది మంది ఎస్సైలతో కలిపి మొత్తం 34 మంది పోలీసు సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా జిల్లా పోలీసు యంత్రాంగం నేర పరిశోధనలో మరింత సాంకేతిక నైపుణ్యాన్ని సాధించి, నేరాలను వేగంగా ఛేదించేందుకు సిద్ధమైంది.



## లంచం ఇస్తే ఏ పని అయిన 'ఓ.. యస్'

**ఆ సచివాలయంలో వారిదే హవా..!**

**విజయనగరం (మనసులో మాట):**

వడ్డించేవాడు మనవాడు అయితే కడ పంక్తిలో కూర్చున్న ఫర్వాలేదు. అలాగే అయిన వాళ్ళకి కంచాలు, కానీ వారికి ఆకులు" ఇవన్నీ రోజూ అందరికీ అనుభవంలో ఉన్నవే. కూటమి సర్కార్ వచ్చింది. ఇక కాస్త తగ్గుదామని సచివాలయ వ్యవస్థకు భయం లేదు. వారికి లంచాలకు అలవాటుపడిన చేతుల దురద మామూలుగా పోదు.. ఏసిబి వాడి రంగు పులమాల్సిందే!. ఇది విజయనగరం 2వవార్డులో ఉన్న పూల్‌బాగ్‌లోని సచివాలయ సిబ్బంది "అవస్థ". వారి ఆశకు హద్దు ఉండదు. ఏ పని అయినా వాటి మౌలిక అంశాలు పరిశీలించి..వాటి అర్హత..అనర్హత నిర్ణయించి చూడరు. గుడ్డిఎద్దు చేలో పడినట్టు వారి చేతికి 'నోట్లతడి' అంటగానే ఆ ఫైలు కదిలిపోతుంది. నాలుగేళ్ళుగా ఇదే వ్యవహారం నడుస్తున్నాదని స్థానికులు వాపోతున్నారు. ఉదాహరణ కావాలా? అంటే అక్కడ ఒక పెద్ద మనిషి ఆ వార్డుకు తెలుగు దేశం ప్రధాన కార్యదర్శి...అంటూ అందరిమీద వాల్తాడు. చివరకి పెంక్షన్ ల మంజూరులో కూడా తన హవా సాగుతుంది. పోనీఅతని కాళ్ళే పట్టుకుందామంటే ....అతనికి ఒక ఫింఛను ఉంది. బెడ్ పింఛను అంటే మంచం మీంచి లేవలేనివాళ్ళకు ఇచ్చేది. అది ఏ వైకల్యం లేకపోయినా... ఏ రోగం పీడించక పోయినా గత నాలుగేళ్ళుగా నెలకి రూ.15వేలు అక్షరాల అతనికి ముట్టచెప్పాల్సిందే!. సదరన్ సర్టిఫికెట్టు...ఆరోగ్య ధృవపత్రాలతో సంబంధం లేదు. టింగురంగా అని తిరుగుతాడు. ఏమంచాన పట్టలేదు. నాలుగేళ్ళ క్రిందట ఐరీస్ కొనసాగింపే ఇది. ఇదిలా సాగుతున్నా అక్కడ వార్డు ఇన్‌ఛార్జి కౌన్సిలర్ అడ్డుచెప్పరు.. వారి వాటా వారిదే. సచివాలయ కార్యదర్శి ఇద్దరికి కాస్త చేరో వాటా వెళ్ళాకా...వారి వాటా వారు తీసుకుని నెలనెలా గడిపేస్తున్నారు. ఈ మధ్య వారి మధ్య ఒక పేచీ వచ్చింది. సదరం సర్టిఫికేట్ మేనేజ్ చేస్తున్నాము కదా...6వేల రూపాయలే ఇస్తామని...అంటే....అబ్బే అదేం కుదరదు అంటూ పేచీకి దిగాడు. ఆ పెద్ద మనిషి మాత్రం విలాసవంతంగా రోడ్లు మీద తిరుగుతాడు. ఇలా ఇంకొందరున్నారు. వీరిదంతా ఒక కూటమి ప్రభుత్వం. కానీ...వాలినో...కిలాన వారినో పట్టుకోండి పని అయిపోతుందని అక్కడ వారు భరోసా ఇస్తున్నారు. ఏళ్ళ తరబడి పింఛను కోసం పెట్టిన దరఖాస్తులకు మోక్షం రావటం లేదు. మీరు కాస్త ప్రయత్నం చేయండి.. త్వరగా వస్తుంది.. అంటూ ఉచిత సలహా ఇస్తున్నారట అక్కడి వారు.

## డైరెక్ట్ సెల్లింగ్ తో యువతకు స్వయం ఉపాధి



**కరీంనగర్, నవంబర్ 7 (మనసులో మాట):**

డైరెక్ట్ సెల్లింగ్ తో యువతకు స్వయం ఉపాధి పొందవచ్చని ఎనాజిక్ కంగన్ వాటర్ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్లు అన్నవేని రమేష్, జాప సతీష్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరెక్ట్ సెల్లింగ్ మార్కెట్ తో యువత స్వయం ఉపాధిని పొందవచ్చని తెలిపారు. ఎనాజిక్ కంపెనీ కి సంబంధించిన కంగన్ వాటర్ తో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నీరు కలుషితం అయిందని తెలిపారు. కంగన్ వాటర్ మనిషి ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకపాత్ర వహిస్తుందని వివరించారు. కంపెనీ స్థాపించి 51 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. ఆర్థికంగా ఎదిగేందుకు, ఆరోగ్యంగా ఉండేందుకు డైరెక్ట్ సెల్లింగ్ లో కంగన్ వాటర్ బిజినెస్ ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజలకు మరింతగా చేరువ అయ్యేందుకు ఇక్కడ కస్టమర్లకు సర్వీస్ ప్రకారంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా, మెరుగైన సేవలు అందించేందుకు ఆఫీసును ప్రారంభించినట్లు వారు చెప్పారు. ప్రస్తుతమున్న తరుణంలో యువతకు ఒక్క సువర్ణ అవకాశం ఎనాజిక్ కంగెన్ వాటర్ బిజినెస్ అని వారు సూచించారు.

## పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా

**మేడ్చెల్, నవంబర్ 7 (మనసులో మాట)::**

కబ్జారాయుళ్ల నుంచి పార్క్ స్థలాన్ని హైడ్రా స్వాధీనం చేసుకుంది. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి చౌదరిగూడలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక శ్రీనివాస కాలనీలో 400 గజాల పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుంచి హైడ్రా అధికారులు రక్షించారు. లే అవుట్ చేసిన సమయంలో ఈ స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. దాన్ని అభివృద్ధి చేయకపోవడంతో కొందరు తప్పుడు పత్రాలతో కబ్జా చేశారు. కాలనీవాసులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా వారి నుంచి స్పందన రాలేదు. దీంతో హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు విచారణ చేపట్టారు. కబ్జాకు గురయినట్లు తేలడంతో శుక్రవారం అధికారులు పార్కులో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. హైడ్రా చర్యల పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రూ. 18 లక్షల ఫోన్లు రికవరీ




**ఆదిలాబాద్, నవంబర్ 7 (మనసులో మాట)**

ఆదిలాబాద్ పోలీసులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీలో అద్భుతమైన విజయాన్ని సాధించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక రికవరీ బృందం, కేవలం నెల రోజుల వ్యవధిలో దాదాపు రూ. 18 లక్షల విలువైన 117 మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టింది. వీటిలో చాలా ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండగా, ప్రత్యేక బృందం చాకచక్యంగా వాటిని తిరిగి సంపాదించింది. ఇప్పటివరకు జిల్లాలో 1150 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగిందన్నారు. మొబైల్ ఫోన్లు తిరిగి పొందిన మధ్యతరగతి మరియు బీద కుటుంబాలకు చెందిన బాధితులు, ఎస్పీ అఖిల్ మహాజన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈ రికవరీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రతి నెలా పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే ప్రజలు సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. అలాగే, మొబైల్ దుకాణాల యజమానులు దొంగిలించబడిన ఫోన్లను కొనుగోలు చేయకూడదని, చట్టప్రకారం చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు.

## విద్యార్థుల వసతిపై ప్రత్యేక శ్రద్ధ

**కోస్గి హాస్టల్స్‌ను సందర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బ లక్ష్మి**

**కోస్గి, నవంబర్ 7 (మనసులో మాట):**

నారాయణ పేట జిల్లా, కోస్గిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికలు మరియు బాలుర వసతి గృహాల నిర్వహణను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (హైదరాబాద్) ఎస్. సుబ్బా లక్ష్మి శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సౌకర్యాలు, వసతి గృహాల నిర్వహణపై ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపారు. కోస్గి బాలికల వసతి గృహంలో శ్రీమతి సుబ్బా లక్ష్మి వంటగది, నిత్యావసర సరకుల నిల్వ, మరుగుదొడ్లు మరియు స్నానపు గదుల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు వండిన అల్పాహారాన్ని స్వయంగా పరిశీలించి, వసతి గృహ విద్యార్థినులతో కలిసి అల్పాహారం స్వీకరించడం విశేషం. అనంతరం గుండుమల్‌లోని బాలుర వసతి గృహాన్ని కూడా సందర్శించి పరిశీలన చేశారు.

### స్కాలర్‌షిప్‌ల మంజూరుపై కీలక ఆదేశాలు

తరువాత, ఆమె నారాయణపేట కలెక్టరేట్‌లోని ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులు మరియు ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీ అబ్దుల్ ఖలీల్‌కు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు: పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థుల బ్యాంక్ ఖాతాల సీడింగ్ మరియు ఆధార్ సీడింగ్‌లను వేగంగా, ఖచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రీమెట్రిక్ హాస్టళ్లకు సంబంధించి స్కాలర్‌షిప్‌ల మంజూరు కోసం విద్యార్థుల లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈపాస్ లాగిన్‌లో విద్యార్థుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోస్గి బాలికల హాస్టల్‌లో టాయిలెట్ల మరమ్మతులు మరియు విద్యుత్ వైరింగ్‌కు సంబంధించిన చిన్న పనులను వెంటనే చేపట్టాలని ఆమె సూచించారు. నారాయణపేట జిల్లా ఆవిర్భావం తర్వాత ఎస్సీ, ఎస్టీ కళాశాల వసతి గృహం లేనందున, కళాశాల విద్యార్థుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని హాస్టల్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని ఖలీల్‌ను ఆదేశించారు. అలాగే, అన్ని హాస్టళ్ల మరమ్మతులకు సంబంధించిన పూర్తి అంచనాలను విడిగా అందిస్తే, కలెక్టర్ ద్వారా పరిపాలనా అనుమతులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు వసతి గృహ వార్డెన్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, నవంబర్ 7 (మనసులో మాట):**

ప్రతి మండలంలోని మండల విద్యాశాఖ అధికారి తన పరిధిలోని పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యాశాఖ సంబంధించి జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పురోగతి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయకపోవడం వల్ల పెద్దపల్లి జిల్లా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా పాఠశాలలను ఫీల్డ్ విజిట్ చేస్తూ సదరు వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి, ధర్మారం, పాలకుర్తి మండలాల ఎం.ఈ.ఓ లు మినహాయించి ఎవరు వారి మండల పరిధిలో 100 శాతం పాఠశాల తనిఖీలు చేపట్టలేదని కలెక్టర్ తెలిపారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న పాఠశాలలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ మెరుగైన విద్యాబోధన అందాల చూడాలని అన్నారు. పాఠశాలల తనీఖీ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల పరిధిలో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల వివరాలు నవంబర్ 10 వరకు అందించాలని, ప్రభుత్వ పాఠశాలలో పాత సామాగ్రి, బీరువాలు, కుర్చీలు ,ఫ్యాన్లు విరిగిపోయిన బెంచీలు, స్క్రాప్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలల సమీపంలో పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఎక్కడైనా ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి తో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని అన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్, ఇంటెర్నెట్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని దీనికి పాఠశాల సిబ్బంది సహకారం అందించాలని అన్నారు. యూ.ఐ.డి.సి లో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి సంపూర్ణ సమాచారం ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం భోజనం సంబంధించి వంట చేసేవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు.పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించడంలో నాణ్యత పాటించాలని, 5 శాతం ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఇన్స్ పెక్టర్ ల ద్వారా ఆకస్మికంగా తనకి



నిర్వహించి నాణ్యతను చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రతి నెల 10వ తారీఖు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ పక్కాగా నమోదు చేయాలని, ఉపాధ్యాయుల 95శాతం, స్టూడెంట్ 85శాతం హజరు తప్పకుండా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుల సెలవులు ఆన్ లైన్ లో నమోదు అయ్యేలా హెడ్ మాస్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మండల విద్యాధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం సామూహిక గీతాలాపన

• 150 ఏళ్లు పూర్తి చేసుకున్న జాతీయ గీతం • రాష్ట్రవ్యాప్తంగా కళాశాలలు, పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు • పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



**ఆదిలాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

జాతీయ గేయం "వందే మాతరం" రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కలెక్టరేట్‌లో శుక్రవారం ఉదయం ఘనంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా పాల్గొని అధికారులతో కలిసి వందే మాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వందే మాతరం" భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మలాంటిదని, స్వాతంత్ర్య సమరయోధుల్లో దేశభక్తిని జ్వాలంతం చేసిన గీతమిదేనని పేర్కొన్నారు. దేశ చరిత్రలో వందే మాతరం గీతం ప్రాధాన్యత అపారమైందని, ప్రతి భారతీయుడి హృదయంలో దేశాభిమానాన్ని మేల్కొలిపిన శక్తి ఈ గీతమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల్లో అధికారులు, సిబ్బంది సామూహికంగా పాల్గొని వందే మాతరం గీతాన్ని ఆలపించారని తెలిపారు. మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ భారతీయ సంస్కృతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ కీర్తించారు. ఈ గీతం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల రణ నినాదం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్, నవంబర్ 7 (మనసులో మాట):**

స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తికానున్నాయని, ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని తెచ్చిందన్నారు. వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు. 150వ వార్షిక వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా నేటి నుండి నవంబర్ 26 వరకు జిల్లా లోని అన్ని మండల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి బిజెపి శ్రేణులు తగిన విధంగా కార్యాచరణ చేపట్టి ప్రోగ్రాంను సక్సెస్ చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా చేపడుతున్న వందేమాతర కార్యక్రమాలలో బిజెపి సైతం పాలుపంచుకుంటుందని, అదే విధంగా బిజెపి ఆధ్వర్యంలో ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.






## ఎంజేపీ గురుకులంలో..



**పటాన్ చెరు, నవంబర్ 7 (మనసులో మాట):**

భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి కోట్ల మంది భారతీయుల్లో,స్ఫూర్తి నింపిన వందేమాతరం,జాతీయగీతం అని, భారతీయుల హృదయాల్లో దేశప్రేమను, రగిలించే ఉద్యమ నినాదం,వందేమాతరం, అని బీసీ గురుకుల ఎంజేపీ ఐనోల్, అల్లాదుర్గ్ గురుకుల ప్రిన్సిపాల్ స్రవంతి అన్నారు .శుక్రవారం వందే మాతరం జాతీయ గీతం150 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులతో కలసి వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ.. వందే మాతరం జాతీయ గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంవత్సరం పొడువున అనగా నవంబర్ 7 నుండి 2026 నవంబర్ 7 వరకు స్మారక కార్యక్రమాల ద్వారా వందేమాతరం 150,వసంతాల ఉత్సవాలను జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని,వందేమాతర గీతాన్ని బంకిమ్ చంద్ర చటర్జీ గారు 1875లో రాశారు.వందే మాతరం,అంటే మాతృభూమికి వందనం, అని అర్థం.వందే మాతరం, నినాదం బ్రిటిష్ పాలనకు వ్యతిరేక పోరాటంలో ఒక స్ఫూర్తి నినాదంగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ రేఖ, ఉపాధ్యాయులు,పీడీ,పిఈటి, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ 'కమిషనరేట్'లో..

**కరీంనగర్, నవంబర్ 7 (మనసులో మాట):**

భారత జాతీయ గేయం అయిన 'వందేమాతరం' గీతాన్ని మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించి శుక్రవారానితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కమీషనరేట్ కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొని, వందేమాతర గేయాన్ని ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, వందేమాతర గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తినిచ్చిందని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే గొప్ప శక్తి ఈ గీతంలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ ఐ కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గేయాన్ని ఆలపించారు.






## మేడ్చల్ కలెక్టరేట్ లో..

**మేడ్చల్, మల్కాజిగిరి నవంబర్ 7 (మనసులో మాట):**

"వందే మాతరం" జాతీయ గీతాన్ని బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ గేయాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియతో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గేయాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టిఎస్ఎస్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక గీతాలాపనలో మంత్రులు పొన్నం, జూపల్లి



**హైదరాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

జాతీయ గేయం "వందేమాతరం" రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నాంపల్లి ఆబిడ్స్ మహబూబియా గర్ల్స్ హై స్కూల్ నందు శుక్రవారం ఉదయం సామూహిక గీతాలాపన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, సాంస్కృతిక శాఖ సంచాలకులు నరసింహారెడ్డి , విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్, జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల్లో దేశభక్తి పెంపొందించడంలో వందేమాతరం గేయం కీలక పాత్ర పోషించిందని మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓఆర్ రోహిణి, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్, ఉపాధ్యాయులు , విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్‌నగర్ కలెక్టరేట్ లో..

**మహబూబ్ నగర్, నవంబర్ 7 (మనసులో మాట):**

"వందే మాతరం" జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అందరూ స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తి భావాన్ని చాటారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. సామూహిక గీతాలాపనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ సువర్ణ రాజ్,అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జలమండలిలో..

**హైదరాబాద్, నవంబర్ 7 (మనసులో మాట):**

వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జలమండలి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం అధికారులు, సిబ్బంది వందేమాతర గీతం ఆలపించారు. ఈ కార్యక్రమానికి జలమండలి పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రాజెక్టు డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి హాజరై.. వందే మాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# శుభ్‌మన్ గిల్‌పై వేటు పడేనా?

**ఆస్ట్రేలియాతో ఆఖరి పోరుకు భారత్ సిద్ధం**

**బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియాతో నాలుగో టీ20**

**సంజూను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్**

**ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యం**





ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచిన భారత జట్టు ఆఖరి పోరుకు సిద్దమైంది. శనివారం బ్రిస్బేన్ వేదికగా జరిగే మ్యాచ్‌లో ఆతిథ్య ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. నాలుగో టీ20లో అద్భుత విజయాన్ని అందుకున్న టీమిండియా ఆఖరి మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించి సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటుంది. మ-రోవైపు యాషెస్ సిరీస్ నేపథ్యంలో సీనియర్లు దూరమైన వేళ యువ ప్లేయర్లతో ఆడుతున్న ఆసీస్.. సిరీస్ సమం చేయడంపై కన్నేసింది. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహకంలో భాగంగా ఆఖరి మ్యాచ్‌లోనూ మార్పులు చేసే అవకాశం ఉంది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డితో పాటు సంజూ శాంసన్‌ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరి కోసం వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు శివమ్ దూబేకు విశ్రాంతి ఇవ్వవచ్చు.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్‌ను టీమిండియా ప్రయోగాలకు ఉపయోగించుకుంది. హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్‌లకు అవకాశాలు కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. నాలుగో టీ20లో జితేశ్, సుందర్ విఫలమైనా.. ఆఖరి మ్యాచ్‌లో కొనసాగించనున్నారు. రెండు మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది. ముఖ్యంగా సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లతో పాటు స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తీ,వాషింగ్టన్ సుందర్‌లు పంచుకోనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి కూడా అండగా నిలవనున్నాడు.

**ఆస్ట్రేలియాతో నాలుగో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తీ.



# ఎమ్మెస్కే ప్రసాద్‌కు ఘోర అవమానం!

టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్, తెలుగు తేజం ఎమ్మెస్కే ప్రసాద్‌కు ఘోర అవమానం ఎదురైంది. ప్రపంచకప్ విన్నర్, తెలుగు తేజం శ్రీచరణికి ఘన స్వాగతం పలికేందుకు గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ఎమ్మెస్కే ప్రసాద్‌ను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకుంది. ఈ వ్యవహారంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెస్కే ప్రసాద్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మాజీ క్రికెటర్, చీఫ్ సెలెక్టర్‌గా తనకు ప్రోటోకాల్ ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెస్కే ప్రసాద్.. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ప్రతినిధులపై కూడా బీసీసీఐకి ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా ఎమ్మెస్కే ప్రసాద్ అద్భుత పనితీరు కనబర్చాడు. 2009 నుంచి 2014 వరకు ఈ బాధ్యతలు నిర్వర్తించిన ఎమ్మెస్కే ప్రసాద్.. క్రికెటర్లకు అనేక మౌళిక వసతులు కల్పించాడు. ఏసీ క్రికెట్ అకాడమీలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఏసీఏ మైదానాల అభివృద్ధికి కృషి చేశారు. ఈ పని తీరుకు రివార్డ్‌గానే అతనికి చీఫ్ సెలెక్టర్ పదవి దక్కింది. అలాంటి ఆటగాడిని సెక్యూరిటీ అడ్డుకోవడంపై క్రికెట్ అభిమానులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ అయిన ఎమ్మెస్కే ప్రసాద్.. 1999-2000 మధ్య భారత్ తరఫున ఆరు టెస్టు మ్యాచ్‌లు మరియు 17 వన్డేలు ఆడాడు. 2016 నుంచి 2019 వరకు భారత చీఫ్ సెలెక్టర్‌గా పని చేశారు.

# ప్రతీకా రావల్‌కు దక్కనున్న గౌరవం



మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో భారత ఓపెనర్ ప్రతీకా రావల్ అద్భుతంగా రాణించింది. అయితే సెమీఫైనల్‌కు ముందు బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో గాయపడిన ప్రతీక జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. దీంతో ఫైనల్ మ్యాచ్ అనంతరం ప్రతీకకు వరల్డ్‌కప్ విన్నర్ మెడల్ ఇవ్వలేదు. . ఫైనల్ మ్యాచ్ దాకా జట్టులో ఉన్నవాళ్లకే మెడల్ అందిస్తారు. ఈ కారణంగానే ప్రతీకకు మెడల్ అందలేదు. దీంతో నెటిజన్లు అసంతృప్తి చెందారు. టోర్నీ ఆసాంతం ఆడిన ప్లేయర్‌కు మెడల్ ఇస్తే బాగుండేది అన్న వాదనలు వినిపించాయి. అయితే తనకు కూడా ఐసీసీ వరల్డ్‌కప్ విన్నర్ మెడల్ రానున్నట్లు ప్రతీక తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఐసీసీ ఛైర్మన్ జైషా చొరవతో తనకు మెడల్ లభించనున్నట్లు చెప్పింది. అలాగే ఇటీవల ప్రధాని మోదీతో మీటింగ్‌లో తాను మెడల్ ధరించి కనిపించింది. దీంతో ఆమెకు మెడల్ వచ్చేసిందేమో అని అంతా అనుకున్నారు. కొంతమంది మాత్రం అది టీమ్‌మేట్ అమన్‌జోత్ కౌర్ మెడల్ అని పోస్టులు షేర్ చేశారు. కానీ, ఈ మెడల్ సపోర్టింగ్ స్టాఫ్ మెంబర్‌ది అని ప్రతీక తాజా ఇంటర్వ్యూలో పేర్కొంది. 'ఈ విషయంలో ఛైర్మన్ జై షా చొరవ తీసుకున్నారు. నాకు మెడల్ తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మా మేనేజర్‌కు మెసేజ్ పంపారు. అలా ఎట్టకేలకు నేను నా మెడల్‌ను పొందబోతున్నాను. ప్రస్తుతం సపోర్టింగ్ స్టాఫ్ మెడల్ ఇచ్చారు. ఈ మెడల్‌ను తొలిసారి చూడగానే ఎమోషనల్ అయిపోయా, కళ్లలో నీళ్లు తిరిగాయి. నా మెడల్ రావడానికి కొంచెం టైమ్ పట్టొచ్చు. త్వరలోనే నేను దాన్ని అందుకుంటాను' అని ప్రతీకా రావల్ వెల్లడించింది.కాగా, ఈ టోర్నమెంట్‌లో ప్రతీకా రావల్, స్మృతి మంధానతో కలిసి ఓపెనర్‌గా ఆడింది. ఆమె 6 ఇన్నింగ్స్‌లలోనే 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీ సహా 308 పరుగులు చేసింది. మొత్తం 37 ఫోర్లు, 4 సిక్సర్లు కొట్టింది. ఆమె అత్యధిక స్కోరు 122. దీంతో టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో బ్యాటర్‌గా నిలిచింది. ఇక భారత్‌లో స్మృతి తర్వాత ఎక్కువ పరుగులు బాదింది ప్రతీకనే. అయితే బంగ్లాదేశ్‌తో లీగ్ చివరి మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా మోకాలికి తీవ్ర గాయమైంది. దీంతో ఆమె జట్టుకు దూరమైంది. అయినా ఫైనల్ మ్యాచ్‌కు ప్రతీక స్టేడియానికి వచ్చింది. డగౌట్ నుంచే టీమ్‌ఇండియా ప్లేయర్లను ప్రోత్సహించింది.రీసెంట్‌గా దిల్లీలో మోదీను కలిసిన టీమ్‌ఇండియా జట్టులో ప్రతీక కూడా ఉంది. నడవలేని స్థితిలో ఉన్న ఆమె ప్రధాని దగ్గరకు వీల్ ఛైర్‌లోనే వెళ్లింది. ఇక స్నాక్స్ టైమ్‌లో ఆమె నడవలేదని గుర్తించిన మోదీ, స్వయంగా ఆమెకు ఫుడ్ అందించారు. ఇది అక్కడున్న వాళ్లందరినీ ఆకట్టుకుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ఆస్ట్రేలియాపై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్

## జస్‌ప్రీత్ బుమ్రాకు అరుదైన ఘనత



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో ఆస్ట్రేలియాపై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. నవంబర్ 6న క్వీన్స్‌లాండ్ వేదికగా ఆసీస్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఓ వికెట్ పడగొట్టడం ద్వారా బుమ్రా ఈ ఘనత అందుకున్నాడు. ఈ క్రమంలో అతడు పాకిస్తాన్ మాజీ స్పిన్నర్ సయీద్ అజ్మల్ ను అధిగమించాడు.ఆసీస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌ల్లో అజ్మల్ 11 ఇన్నింగ్స్‌ల్లో 19 వికెట్లు తీశాడు. ఇక బుమ్రా 17 ఇన్నింగ్స్‌ల్లో 20 వికెట్లు సాదించాడు. ఈ జాబితాలో వీరిద్దరి తరువాతి స్థానాల్లో పాక్ ఆటగాడు మహ్మద్ అమీర్, న్యూజిలాండ్ స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ ఉన్నారు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46), అభిషేక్ శర్మ (28), శివమ్ దూబె (22), అక్షర్ పటేల్ (21 నాటౌట్) రాణించారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు.అనంతరం 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30), మాథ్యూ షార్ట్ (25) లు పర్వాలేనిపించగా.. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. టీమ్‌ఇండియా బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు, అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రాలు తలా ఓ వికెట్ పడగొట్టారు.

**టీ20ల్లో ఆసీస్ పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు వీరే..**

1. జస్‌ప్రీత్ బుమ్రా (భారత్)- 20 వికెట్లు (17 ఇన్నింగ్స్‌ల్లో)
2. సయీద్ అజ్మల్ (పాకిస్తాన్) - 19 వికెట్లు (11 ఇన్నింగ్స్‌ల్లో)
3. మహ్మద్ అమీర్ (పాకిస్తాన్) - 17 వికెట్లు (10 ఇన్నింగ్స్‌ల్లో)
4. మిచెల్ సాంట్నర్ (న్యూజిలాండ్) - 17 వికెట్లు (12 ఇన్నింగ్స్‌ల్లో )



# చరిత్ర సృష్టించిన ఆర్చర్ శీతల్ దేవీ

ఒలింపిక్ మెడల్ విన్నర్, భారత స్టార్ పారా ఆర్చర్ శీతల్ దేవి కెరీర్‌లో మరో మైలురాయిని సాధించింది. ఇటీవల జాతీయ ట్రయల్స్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత, జెడ్డాలో జరగనున్న ఆసియా కప్ స్టేజ్- 3 పోటీలకు శీతల్ ఎంపికైంది. అయితే ఈ పోటీలో ఆమె, శారీరకంగా ఫిట్? గా ఉన్న అథ్లెట్లను ఎదుర్కోనుండడం విశేషం. సౌదీ అరేబియా జెడ్డా వేదికగా వచ్చే నెలలో వివిధ ఈవెంట్లలో స్టేజ్- 3 పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు శీతల్ దేవి, శారీరక సామర్థ్యం ఉన్న జూనియర్ జట్టుకు ఎంపికైంది. ఈ జట్టులో పారా అథ్లెట్ అయిన శీతల్ చోటు దక్కించుకోవడం చరిత్రాత్మకం. శారీరక సామర్థ్యం ఉన్న జూనియర్ జట్టుకు ఎంపికైన మొదటి భారతీయ పారా ఆర్చర్‌గా కూడా ఆమె ఘనత సాధించింది. ఈ మేరకు శీతల్ సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తం చేసింది. "నేను విలు విద్య ప్రారంభించినప్పుడు, నాకు ఒక కల వచ్చింది. ఏదో ఒక రోజు నేను ఉత్తమ ఆర్చర్లతో పోటీ పడాలనుకున్నాను. నేను నా శాయశక్తులా ప్రయత్నించాను. కానీ, నేను నా కలను ఎప్పుడూ వదులుకోలేదు. ప్రతి ఓటమి నుంచి నేను పాఠాలు నేర్చుకున్నాను. ఫలితంగా ఈ రోజు నా కల నిజమైంది" అని శీతల్ దేవీ పోస్టులో రాసుకొచ్చింది. హరియాణాలోని సోనిపట్‌లో రీసెంట్?గా జరిగిన జాతీయ ఎంపిక ట్రయల్స్‌లో 18ఏళ్ల శీతల్ పోటీ పడింది. దాదాపు 60 మందికి పైగా ఉత్తమ ఆర్చర్లతో పోటీపడిన ఆమె మూడో స్థానం దక్కించుకుంది. అర్హత రౌండ్‌లో ఆమె మొత్తం 703 పాయింట్లు (352 ం 351) సాధించింది. 15.75 అదనపు పాయింట్లతో తేజల్ మొదటి స్థానం, వైదేహి జాదవ్ 15 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది. 11.75 పాయింట్లతో శీతల్ మూడో స్థానంలో దక్కించుకుంది. మహారాష్ట్రకు చెందిన జ్ఞానేశ్వరి గాధే (11.5) నాలుగో స్థానంలో నిలిచింది.

# బంగ్లాదేశ్ మాజీ సెలెక్టర్ వల్లే కెరీర్ నాశనమైంది

**మంజురుల్ ఇస్లాం నన్ను లైంగికంగా వేధించాడు**

**తన కోరిక తీర్చకపోవడంతోనే అవకాశాలు రాలేదు**

**బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ సంచలన ఆరోపణలు**



బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ జహనారా ఆలమ్ సంచలన ఆరోపణలు చేసింది. బంగ్లాదేశ్ మాజీ సెలెక్టర్ మంజురుల్ ఇస్లాం తనను లైంగికంగా వేధించాడని ఆరోపించింది. ఆయన కోరిక తీర్చకపోవడంతోనే తన కెరీర్ నాశనమైందని చెప్పుకొచ్చింది. ఓ యూట్యూబ్ ఛానెల్ వేదికగా జహనారా ఆలమ్ చేసిన ఈ వ్యాఖ్యలు బంగ్లాదేశ్ క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టించింది.'బంగ్లాదేశ్ క్రికెటర్‌గా నేను ఒకసారి కాదు.. చాలా సార్లు అసభ్యకరమైన ప్రతిపాదనలు ఎదుర్కొన్నా. మేం జట్టులో ఉన్నప్పుడు చాలా విషయాల గురించి మాట్లాడలేం. నిరసన కూడా తెలియజేసే అవకాశం ఉండదు. బంగ్లాదేశ్ బోర్డ్‌లోని చాలామంది సీనియర్ అధికారుల మద్దతు కోరడానికి ప్రయత్నించాను. మహిళా కమిటీ ఛైర్‌పర్సన్ నాదెల్ చౌదరి, బీసీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నిజాముద్దీన్ చౌదరి దృష్టికి కూడా తీసుకెళ్లా. కానీ ఎలాంటి ఫలితం దక్కలేదు. రెండో ప్రతిపాదన 2022 ప్రపంచకప్ సమయంలో మంజు భాయ్ లైంగికంగా వేధించాడు. ఈ విషయాన్ని బోర్డు దృష్టికి కూడా తీసుకెళ్లాను. అయితే వారు తాత్కలిక పరిష్కారాన్ని చూపేవారు. మా ప్రీ క్యాంప్ సమయంలో మంజురుల్ ఇస్లామ్ అసభ్యకరంగా తాకేవాడు. ఇతర మహిళా క్రికెటర్లతోనూ అతను ఇలాగే వ్యవహరించేవాడు. షేక్ హ్యాండ్ సమయంలోనూ అనుచితంగా ప్రవర్తించేవాడు. నా నెలసరి గురించి కూడా ఇబ్బందికరమైన ప్రశ్నలు వేసేవాడు.'అని జహనారా ఆలమ్ చెప్పుకొచ్చింది. బంగ్లాదేశ్ మహిళా కెప్టెన్.. యువ ప్లేయర్లపై చేయి చేసుకుంటుందని కూడా జహనారా ఆరోపించింది. ఈ ఆరోపణలను మంజురుల్ ఇస్లాంతో పాటు బీసీబీ ఖండించింది. జహనారా ఆలమ్ మానసిక స్థితి బాలేక గతంలో ఆటకు బ్రేక్ ఇచ్చిందని గుర్తు చేసింది. అయితే ఈ లైంగిక ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని పేర్కొంది.



# 'పెద్ది' నుంచి 'చికిరి' సాంగ్ వచ్చేసింది..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ అందింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'చికిరి చికిరి' పాట పూర్తి వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. కేవలం లిరికల్ వీడియో కాకుండా నేరుగా పూర్తి వీడియో సాంగ్‌ను విడుదల చేయడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ పాటలో రామ్ చరణ్ వేసిన హుక్ స్టెప్స్ సింప్లీ సూపర్బ్ అనే చెప్పాలి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో రామ్ చరణ్ 'పెద్ది' అనే పాత్రలో కనిపించనుండగా, ఆయన సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా విడుదలైన పాటలో, తన ప్రేయసి 'చికిరి'ని ఊహించుకుంటూ 'పెద్ది' కొండ అంచున నిలబడి నృత్యం చేసే సన్నివేశాలను అద్భుతంగా చిత్రీకరించారు. "ఆ చంద్రుల్లో ముక్క జారిందే దీనక్క... నా ఒళ్లంతా ఆడిందే తైతక్కా" అంటూ సాగే సాహిత్యం మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. సాధారణ ఫ్యాంటు, షర్టు ధరించి మెడలో కర్చీఫ్ కట్టుకుని చరణ్ వేసిన సిగ్నేచర్ స్టెప్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం పాటకు ప్రాణం పోసింది. మోహిత్ చౌహాన్ గాత్రం ఆకట్టుకుంది. "కాటుక అక్కర్లేని కళ్లు... అలంకరణ అక్కర్లేని అరుదైన నా చికిరి" వంటి పంక్తులు సాహిత్యం విలువలను చాటిచెబుతున్నాయి. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు, మీర్జాపూర్ ఫేం దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.



# రాజమౌళి మార్క్ విలన్.. భయపెడుతున్న 'కుంభ' ఫస్ట్ లుక్!

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంబినేషన్ ఎస్.ఎస్. రాజమౌళి-సూపర్ స్టార్ మహేశ్ బాబు. వీరిద్దరి కలయికలో రాబోతున్న భారీ చిత్రం 'ఎస్ఎస్ఎంబీ29' (వర్కింగ్ టైటిల్) నుంచి ఓ క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ 'కుంభ' అనే పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన లుక్ అత్యంత క్రూరంగా, భయంకరంగా ఉంది. దీన్ని బట్టి చూస్తే, ఈ చిత్రంలో మహేశ్ బాబుకు దీటైన ప్రతినాయకుడిగా పృథ్వీరాజ్ నటించనున్నట్లు స్పష్టమవుతోంది. ఆయన పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఫస్ట్ లుక్‌తోనే రాజమౌళి చెప్పకనే చెప్పారు. ఈ నెల 15న ఈ సినిమాకు సంబంధించి 'గ్లోబ్ ట్రాటర్' పేరుతో ఓ భారీ ఈవెంట్‌ను నిర్వహించడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ ఈవెంట్‌లో సినిమా టైటిల్ లేదా ఇతర వివరాలు వెల్లడిస్తారని అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఆ ఈవెంట్‌కు ముందే ఇలా సడన్‌గా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి రాజమౌళి అందరికీ పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ ఒక్క లుక్‌తో సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపయ్యాయి.

# అనసూయ ట్రీసమ్ రొమాంటిక్ సాంగ్!?

ఒక్కసారిగా అనసూయ మళ్ళీ హాట్ టాపిక్ అయింది. అందుకు ప్రధాన కారణం ఓ వీడియో సాంగ్. ప్రభుదేవా, రాయ్ లక్ష్మీ, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వోల్ఫ్' మళ్లీ వార్తల్లో నిలిచింది. 2023 ఆగస్టులో టీజర్‌ను విడుదల చేసిన ఈ చిత్ర బృందం, ఇన్నాళ్ల విరామం తర్వాత తాజాగా ఓ కొత్త అప్డేట్ ఇచ్చింది. తాజాగా విడుదలైన "సాసా సాసా" అనే తమిళ లిరికల్ వీడియో సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పాటలో ప్రభుదేవా తన సొగసైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటూ కనిపిస్తారు. ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న హీరో జీవితంలో ముగ్గురు అందమైన యువతులు ఒక్కొక్కరిగా ప్రవేశించడం, వారంతా చాటుగా మొబైల్‌లో వీడియోలు తీయడం, హీరోను ఆటపట్టించడం వంటి రొమాంటిక్ సన్నివేశాల మధ్య ఈ పాట సాగుతుంది. మెలోడీకి తోడు స్టైలిష్ విజువల్స్, ప్రభుదేవా ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్‌గా మారాయి. ఇప్పటికే ఈ ట్రీసమ్ రొమాంటిక్ సాంగ్ యువతలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రెజెంటేషన్‌లో ఉన్న క్లాస్ టచ్, సంగీతంలో ఉన్న మోడర్న్ బీట్‌లు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. అయితే అనసూయ భరద్వాజ్ ఇలాంటి సాంగ్‌లో నటించడం కొంతమందిని ఆశ్చర్యపరిచింది. ఆమె ఓ తాంత్రికురాలి పాత్రలో కనిపించబోతున్నారని, ఆ రోల్ హర్రర్%-%రోమాన్స్ మిక్స్‌గా ఉంటుందని సమాచారం. అయినా, నెటిజన్లు "ఇలాంటి పాత్రలో అనసూయ ఎందుకు నటించింది?" అంటూ సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది ఆమెపై వ్యంగ్యంగా ట్వీట్లు చేస్తుండగా, మరికొందరు మాత్రం ఆమె కొత్త ప్రయోగాన్ని మెచ్చుకుంటున్నారు. ఏదేమైనా, "సాసా సాసా" పాటతో ఈ సినిమా మీద మళ్లీ చర్చ మొదలైంది. వినూ వెంకటేష్ దర్శకత్వంలో రూపొందిన 'వోల్ఫ్' చిత్రం ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమాగా నిలవబోతోంది. సందేశ్ నాగరాజు, సందేశ్ ఎన్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే తమిళంతో పాటు తెలుగు మరియు ఇతర భాషల్లో విడుదల కానుంది.



# భూత వేటగాడిగా ఆకట్టుకున్న సుధీర్ బాబు

సుదీర్ బాబు, సొనాక్షి సిన్హా నటించిన 'జటాధర' సినిమాపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ధన పిశాచిని పాత్రలో సొనాక్షి చేసిన నటన ఈ చిత్రానికి ప్రధాన హైలైట్‌గా నిలిచిందని ప్రేక్షకులు అంటున్నారు. భూత వేటగాడిగా సుదీర్ బాబు తీవ్రతతో కూడిన ప్రదర్శనను అందించి ఆకట్టుకున్నారు. కథలో పౌరాణికత, భావోద్వేగం, భయం సమతూకంగా మిళితమైందని, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా వాతావరణాన్ని మరింత బలవంతం చేసిందని స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. సినిమా పూర్తయ్యాక కూడా కథ ఇమేజ్ మైండ్‌లో నిలిచిపోతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. థియేటర్‌లో చూస్తూనే ఈ అనుభూతిను ఎక్స్‌పీరియన్స్ చేయగలరని అంటున్నారు.సుధీర్ బాబు హీరోగా, బాలీవుడ్ బ్యూటీ సొనాక్షి సిన్హా కీలక పాత్రలో నటించిన సూపర్ నేచురల్ మైథలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ' జటాధర '. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ చిత్రం తెలుగు, హిందీ భాషల్లో శుక్రవారం (నవంబర్ 7) ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఘోస్ట్ హంటింగ్, బ్లాక్ మ్యాజిక్, మైథలాజికల్ ఎలిమెంట్స్ అన్నీ కలగలిపి ఈ చిత్రాన్ని తీసినట్లు ప్రమోషన్లలో మేకర్స్ చెబుతూ వచ్చారు. సుధీర్‌బాబు నటన బ్యాలెన్స్‌గా ఉంది. ఆయనకు, సొనాక్షి మధ్య వచ్చే సీన్లు స్క్రీన్‌పై ఎనర్జీతో నిండిపోయాయి. ఈ కథ 'భక్తి - శక్తి' మధ్య జరిగే పోరును లోతుగా చూపించింది. సినిమా చూస్తున్నప్పుడు కనీసం ఒక్క క్షణం కూడా దృష్టి మళ్లించడం కష్టమే. 'జటాధర' సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను కట్టిపడేసే అనుభవాన్ని ఇస్తుంది. సొనాక్షి సిన్హా పోషించిన 'ధన పిశాచి' పాత్ర ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇప్పటివరకు చేసిన పాత్రల్లో ఒక అత్యంత ప్రభావవంతమైన పాత్రగా నిలుస్తుంది. రొమాంటిక్ పాత్రల నుండి డార్క్ హారర్ పాత్రకి ఆమె తీసుకున్న ఛేంజ్ స్క్రీన్‌పై అద్భుతంగా కనిపించింది. ధన పిశాచిగా సొనాక్షి, భూత వేటగాడిగా సుధీర్‌బాబు పోటాపోటీగా నటించి గూస్‌బంప్స్ తెప్పించారు. సుధీర్‌బాబు లుక్, యాక్టింగ్ మెప్పించేలా ఉంది. స్క్రీన్‌ప్లే టైట్‌గా ఉంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకుల్ని భయపెడుతూ హారర్ వాతావరణాన్ని మరింత వేడెక్కించేలా ఉంది. బ్లాక్ మ్యాజిక్‌పై సందేశాన్ని చూపించినా ఎక్కడా బోర్ కొడుతున్నట్లు అనిపించదు. మొత్తానికి, 'జటాధర' థియేటర్‌లో చూడటానికి పర్ఫెక్ట్ మూవీ. ఈ సినిమా కేవలం హారర్ మాత్రమే కాదు.. మనుషుల మనసుల్లో పాతుకుపోయిన లోభం, ఆశ, ధర్మం, న్యాయం లాంటి భావాలను తాకుతుంది. కథనం సహజంగా ఉంటుంది. సినిమా చూసిన తర్వాత కూడా దాని ప్రభావం మనసుని వెంటాడుతూ ఉంటుంది. పౌరాణికం, భావోద్వేగం, హారర్ ఈ మూడింటినీ అద్భుతంగా మిళితం చేసిన చిత్రం ఇది. లోభం వర్సెస్ త్యాగం అనే అంశం బలంగా తాకుతుంది. సొనాక్షి సిన్హాకి చాలాకాలం పాటు గుర్తుండిపోయే పాత్ర ఇది. ఈ సినిమాను భారీ బడ్జెట్, హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో తెరకెక్కించినందుకు మేకర్స్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. దర్శకులు వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ భారతీయ ఆధ్యాత్మికత, పౌరాణికతను ఆధునిక హారర్ షేడ్‌లో చూపించారని కొనియాడుతున్నారు. మొదటి ఫ్రేమ్ నుంచే సినిమాలో టెన్షన్ పెరిగిపోతుందని,. సుధీర్ బాబు పోషించిన 'శివ' పాత్ర శాపం, 'ధన పిశాచిని'తో అనుబంధమైన రహస్యాలను అన్వేషించే గమనంలో సాగిందని చెబుతున్నారు.క్లైమాక్స్‌లో సుధీర్ బాబు ప్రదర్శన కెరీర్ బెస్ట్‌గా నిలిచిందని అంటున్నారు. సొనాక్షి యాక్టింగ్ భయంకరంగా, ఆకర్షణీయంగా, చెరగని ముద్ర వేసిందని చెబుతున్నారు. బీజీఎం, విజువల్ ఎఫెక్ట్స్, ప్రొడక్షన్ డిజైన్ అన్నీ టాప్ క్లాస్‌గా ఉన్నాయని ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తానికి 'జటాధర' సూపర్ నేచురల్ యాక్షన్ థ్రిల్లర్‌తో తెలుగు సినిమాల్లో ప్రత్యేక స్థానం దక్కించుకోవడం ఖాయమని చూసిన వారు చెబుతున్నారు. చాలామంది నెటిజన్లు ఈ చిత్రానికి ఐదుకు గాను నాలుగు పాయింట్లు ఇస్తూ సూపర్ బ్లాక్‌బస్టర్ అంటూ తెగ పొగిడేస్తున్నారు. మొత్తానికి సుధీర్‌బాబు చాలాకాలం తర్వాత బ్లాక్‌బస్టర్ అందుకున్నాడని కామెంట్లు చేస్తున్నారు.

